ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 142, పేజీలు : 10+6 వెల : 6.50

రేపు పాట్నాలో ప్రతిపక్షాల భేటీ 5లో

గొలుసులతో బంధించి కూలీలతో వెట్టిచాకిరి

## 'యోగా' మార్గం


బుధవారం న్యూఢిల్లీలో యోగాలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్మ

## ప్రపంచానికి భారత్ బహుమతి యోగా
### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, జూన్21:** ప్రపంచవ్యాప్తంగా తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి వేదికగా జరగనున్న యోగా కార్యక్రమానికి నేతృత్వం వహించనున్నారు. మరోవైపు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యోగా కార్యక్రమాల్ని ముందుండి నడిపిస్తున్నారు. మంచుకొండల్లో ఆర్మీ నిర్వహించిన యోగా దినోత్సవ చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ, ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. యోగా అనేది మన నాగిరకత సాధించిన గొప్ప విజయాల్లో ఒకటియోగా శరీరం, మనస్సు మధ్య సమతౌల్యం ఏర్పరుస్తుంది. యోగా మన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. అందుకే యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని కోరుతున్నారు.


యోగాడేలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై రక్షణమంత్రి యోగా

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై యోగా డే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత్ తొలిసారి స్వదేశీపరిజ్ఞానంతో నిర్మించిన యుద్ధవిమాన వాహకనౌకపై నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో రక్షణ మంత్రి ఇతర అధికారులు సిబ్బందితోకలిపి ఆసనాలు వేసారు. ర్యాంకులు, హోదాలతో పనిలేకుండా రక్షణ సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 900 మందికిపైగా ఈ యోగాడేలో పాల్గొన్నట్లు నావికాదళం ప్రకటించింది. నేవీచీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ ఇతర సీనియర్ అధికారులు రక్షణరంగ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉనన టాప్ స్థాయి అధికారులు మొత్తం పాల్గొన్నారు.


ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై రాజ్‌నాథ్ యోగా


న్యూఢిల్లీ యోగాడేలో పాల్గొన్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి


బుధవారం సూరత్‌లో యోగాడే సందర్భంగా లక్షమందిపైగా పాల్గొని ప్రపంచ రికార్డు సాధించిన దృశ్యం


న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో యోగాడేలో పాల్గొన్న ప్రధాని మోడీ


బుధవారం రాజ్‌భవన్‌లో యోగసాధన చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## ఆరోగ్యవంతమైన జీవనానికి 'యోగా'
### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
### రాజ్‌భవన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్య వంతమైన జీవన విధానం ప్రతిమనిషికి అవసరమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. యోగ సాధన ద్వారా మానసిక, శారీరక ఉత్తేజం లభిస్తోందన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందన్నారు. యోగా ద్వారా అనేక అద్భుతాలు జరుగుతున్నాయన్నారు. 9వ అంతర్జాతీయ యోగాదినోత్సవాలు రాజ్‌భవన్‌లో అత్యంత ఘనంగా జరిగాయి.జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ≫2

# 'సురక్ష'లో 15 సేవలు

- సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం ప్రజా ప్రతినిధుల కనీస బాధ్యత
- పనితీరు బాగుండని ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు రావు
- జులై 1 నుంచి అన్ని సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు: సిఎం జగన్



**విజయవాడ,జూన్21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం పథకాలను,వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించడం కనీస బాధ్యతగా ప్రజా ప్రతినిధులు గుర్తించాలని సిఎం జగన్ అన్నారు.రాష్ట్రంలో కొత్తగా అమలులోకి తీసుకుని 'జగనన్న సురక్ష,', ఇప్పటికే అమలులో ఉన్న 'గడప,గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాలపై సిఎం జగన్ బుధవారం ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు ఇతర ప్రజాప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం నెల రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా జూలై 1 నుంచి 15వేల వరకు శిబిరాలు (క్యాంపులు) గ్రామ,వార్డు సచివాలయాల దగ్గర నిర్వహిస్తామన్నారు. అప్పటికప్పుడు 11 రకాల పౌర సేవలు, వివిధ అంశాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తరువాతఅనుసరణగా మరోకార్యక్రమం ఉంటుంది. ప్రజల దగ్గరకు నేరుగా ప్రజా ప్రతినిధులు వెళ్లడం వలన సంక్షేమాభివృద్ధి ఫలాలు పూర్తి స్థాయిలో వారి అందించగలుగుతామన్నారు. గడప.గడపకు కార్యక్రమం ద్వారా మనం అనుహ్య ఫలితాలను సాధించామన్నారు. తాము ఎన్నుకున్న ప్రజాప్రతినిధి, తమ ఇంటికి రావడాన్ని ప్రజలు ఎంతో గర్వంగా భావిస్తారన్నారు.వారిని తమ కుటుంబ సభ్యులుగా ఆదరిస్తారన్నారు.
ప్రజా ప్రతినిధులు గడప,గడపకు కార్యక్రమాల్లో బాధ్యతగా పాల్గొంటున్నందునే వారిని ప్రజలు విశేషంగా గౌరవిస్తున్నారు. గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారామనం మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలని సిఎం జగన్ ఆదేశించారు. మనకు గడప,గడపకు కార్యక్రమం అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.ఇది మనకు చాలా ఉపయోపడే కార్యక్రమం అన్నారు.175కి 175 సీట్లు కచ్చితంగా గెలవాలన్నారు.పనితీరు బాగుంటే ఎంఎల్‌ఏలను కొనసాగిస్తాం. కొన్ని కోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారన్నారు. కోట్ల మంది పేదలకు మంచి జరుగుతుందన్నారు. మళ్లీ,మళ్లీ చెబుతున్నాను,కొంత మంది ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోకపోతే వారిని కొనసాగించడం కష్టమన్నారు. వారి వలన పార్టీకి నష్టమన్నారు.పార్టీకే కాదు వారికి నష్టమన్నారు. సర్వే చేసినప్పుడు మీ,మీ గ్రాఫ్‌లు బలీయంగా ఉండాలన్నారు.దీని కోసం గడపగడపకుకార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు చేరువగా ≫2

# సమస్యలు పరిష్కరిస్తా
## జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి: పవన్


బుధవారం రైతు నేతలతో సమావేశమైన పవన్

**ముమ్మిడివరం, జూన్ 21, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ కోరారు. వారాహి విజయ యాత్రలో భాగంగా బుధవారం ముమ్మిడివరం మెయిన్‌రోడ్‌లో పెద్ద వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. నా సభలకు జనం భారీ ఎత్తున హాజరవుతున్నారని, కానీ ఓట్లు వేసే వాళ్ల తక్కువగా ఉన్నారని, ఈ సారి జనసేనకు ప్రతీ ఒక్క ఓటరు ఓటేసి అభ్యర్థులను అసెంబ్లీకి పంపిస్తే మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చే అవకాశం ఉంటుందని పవన్ అన్నారు.
స్వర్గీయ జిఎంసి బాలయోగి ఈ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. బుధవారం ఉదయం స్థానిక మేధావులు, రైతులు, కార్మిక సంఘాలు వ్యాపార వేత్తలతో సమావేశం నిర్వహించినప్పుడు ఈ ప్రభుత్వం వల్ల వారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెల్సిందన్నారు. జగన్‌ది రాజకీయ కుటుంబం ఆళ్ల తాతల నుండి రాజకీయాల్లో ఉన్నారు కోట్లు సంపాదించారు కానీ నేను రాజకీయ కుటుంబం నుండి రాలేదు నా దగ్గర కోట్లు లేవు బలగం లేదు గుండె ధైర్యం మాత్రం ఉంది. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఉంది నాకు. కేంద్ర ప్రభు త్వంతో సంబంధాలు మెరుగ్గాఉన్నాయి. ఈ ప్రాంతంలో రైతు ≫2


అనంతపురంలో బుధవారం జరిగిన రైతుగర్జన సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## ప్రాజెక్టుల సాధనకై రాష్ట్రవ్యాప్త ఉద్యమం
### 26న పోలవరం వద్ద భారీగా సభ
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో :** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో సీఎం జగన్ ఇద్దరూ రైతులకు ద్రోహం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండి పడ్డారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని, హంద్రీనీవా కాలవను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలని, సమాంతర కాలువ నిర్మించాలని, కర్ణాటకలో అప్పర్ భద్రా, నవలీ ప్రాజెక్టులను ఆపాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని, పండిన ≫6

## గిరిజన యువతితో సహాజీవనం, హత్య
### హత్యకు పాల్పడిన యువకుడితో పాటు నలుగురు అరెస్టు

**పాడేరు, జూన్ 21,ప్రభాతవార్త:** ఉంటే నాతోనే ఉండు ఎక్కడికైనా వెళతానంటే చంపేస్తానంటూ సుమారు ఏడు నెలలుగా సహజీవనం చేస్తున్న యువతిని బెదిరించి హెచ్చరించినా పట్టించుకోకుండా తన ఇంటి వెళ్లడానికి యువతి బయలుదేరుతుండగా సహజీవనం చేసిన గిరిజన యువతిని చున్నీతో మెడచుట్టీ దారుణంగా హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా యువకుడు పాంగి గణపతి మరో నలుగురు సహకారంతో యువతి మృతదేహాన్ని పాతిపెట్టి పాతిపెట్టిన ప్రదేశ భాగంపై కర్రలతో మృతదేహాన్ని దహనం చేసినట్టు చిత్రీకరించి హత్యను సహజ మరణంగా చిత్రీకరించడానికి ప్రయత్నించిన యువకుడ్ని, హత్యకు సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ హత్య సంఘటన వివరాలను వెల్లడించారు. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామానికి చెందిన కొరాబు త్రిమూర్తి కూతురు కొరాబు బోడకొండమ్మను జి.మాడుగుల మండలం రుడిబయలు గ్రామానికి చెందిన పాంగి గణపతి ఇదివరకూ రెండు పెళ్లిళ్ల చేసుకొని ఉన్న గణపతి బోడకొండమ్మను ≫2

### అడవులదీవి కేసులో 13 మందికి యావజ్జీవం

**తెనాలి,జూన్ 21, ప్రభాతవార్త :** సామూహిక దాడి కేసులో సుదీర్ఘకాలం వాద ప్రతివాదనలు కొనసాగిన క్రమంలో తుది తీర్పుగా బుధవారం తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి 13మందికి జీవిత ఖైదు, 4గురిపై కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామంలో 2016న జూన్ 18వ తేదీన షేక్ జాస్మిన్ అనే యువతి ప్రేమాయణంలో చోటు చేసుకున్న కారణాల వల్ల ఇంట్లో పెద్దలు వేరే సంబంధం చూస్తున్న విషయాన్ని ప్రేమికుడికి ఫోన్ ద్వారా తెలియజేసి ఆత్మహత్యకుపాల్పడింది. ఈక్రమంలో విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రేమికుడు షణ్ముక శ్రీసాయి, అతని ≫2

## యాసిడ్ దాడి మహిళ ఆస్పత్రిలో మృతి
### ఏలూరులో విషాద ఛాయలు

**ఏలూరు, జూన్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన యాసిడ్ దాడిలో తీవ్ర గాయాల పాలై విజయవాడ మణిపాల్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఎడ్ల ప్రాంచీన బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. ప్రాంచీన తిరిగి సాధారణ స్థితికి వచ్చేందుకు ప్రభుత్వం వైద్యానికి అయ్యే ఖర్చులను పూర్తిగా తామే భరిస్తామని వెల్లడించింది. అయితే ఊహించని విధంగా గత 8 రోజులుగా మణిపాల్ ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతూ మంగళవారం తుది శ్వాస విడవడంతో ఏలూరు జిల్లాలో విషదఛాయలు అలుముకున్నాయి.ఈ సంఘటనలో వారి కుటుంబికులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోగా యాసిడ్ దాడికి పాల్పడిన నిందుతులను కఠినంగా శిక్షించాలని పలువురు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఏలూరులోని విద్యానగర్‌కు చెందిన ఎడ్ల



ప్రాంచీన తన భర్తతో మనస్పర్ధలు వచ్చిన కారణంగా గత రెండు సంవత్సరాల నుండి ఏలూరు నగరంలోని శ్రీరామ నగర్ 9 వ రోడ్డలో ఉన్న తన పుట్టింట్లో ఉ ంటున్నారు.అమె స్థానిక బిషప్ చర్చి దగ్గర ప్రైవేట్ దంతవైద్యశాలలో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ≫2



హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి యోగాడేలో పాల్గొన్న దృశ్యం

# సహజీవనం, హత్య

మూడవ భార్యగా చేసుకోవడానికి తీసుకొని వెళ్లి కొన్నాళ్లు ఒంగోలులో కాపురం చేస్తుఉంటుండగా బోడకొండమ్మ తన తల్లిదండ్రుల ఇంటికి వద్దకు తీసుకొని వెళ్లమని అడగ్గా నిందితుడు పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ తియ్యగెడ్డ గ్రామంలో ఉన్న తన పిన్ని ఉండే గ్రామానికి ఇద్దరూ ఈనెల 14వ తేదీవచ్చారు. మృతురాలు బొడకొండమ్మ తన ఇంటికి వెళ్లిపోతానని కొరబు గణపతితో చెప్పగా దానికి గణపతి అంగీకరించకుండా నువ్వు ఉంటే నాతోనే ఉండు లేకపోతే నిన్ను చంపేస్తానని బెదిరిస్తూ హెచ్చరించాడు.దీంతో బోడకొండమ్మ ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల సమయంలో తన ఇంటికి వెళ్లిపోవడానికి బయలుదేరుతుండగా పాంగి గణపతి ఆగ్రహం వ్యక్తంచేస్తూ బోడకొండమ్మ చుడిధర్‌పై ఉన్న చున్నీని మెడకు చుట్టి గట్టిగా బిగించి దారుణంగా హత్య చేసాడని సిఐ సుధాకర్ తెలిపారు. దీంతో ఈ హత్యను అనారోగ్యంతో మృతి చెందినట్టు చిత్రీకరించడానికి పధకం పన్నీ జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయితీ రుడిబయలు గ్రామనికి చెందిన పాంగి శోభన్‌బాబు(21) పాంగి మహేష్‌బాబు(23), పాంగి లక్ష్మమ్మ(45),పాంగి భారతి (23) సహకారంతో గ్రామ సమీపంలో బోడకొండమ్మ మృతదేహాన్ని గొయ్యి తీసిపాతిపెట్టారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేలా శవాన్ని పాతిపెట్టిన పై ప్రదేశాన్ని దహనం చేసినట్టు కర్రలను ముట్టించి మృతదేహాన్ని దహనంచేస్తే ఏవిధంగా బూడిద ఉంటుదో అలాగే చిత్రీకరించారు. అనంతరం బోడకొండమ్మ గాయత్రి అనారోగ్యంతో మృతి చెందిందని మృతురాలు తండ్రి కొరాబు త్రిమూర్తికి పాంగి గణపతి సమాచారం ఇచ్చాడు.దీంతో తండ్రి త్రిమూర్తి తన కుమార్తెను దహనం చేసిన ప్రదేశాన్ని పరిశీలించి కుమార్తె మరణంపై అనుమానం ఉందని దీనిపై ధర్యాప్తు చేయాలని పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు సిబ్బందితో తియ్యగెడ్డ గ్రామానికి వెళ్లి దహన సంస్కారాలుచేసిన స్థలాన్ని పరిశీలించగా శవాన్ని పాతిపెట్టి పైన కాల్చినట్టుగుర్తించి పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్‌కు ఫోన్‌లో ద్వారా సమాచారం ఇవ్వగా సిఐ స్థానిక మండల తహాశీల్దార్‌ను సంఘటనా స్థలానికి తీసుకువెళ్లి తహాశీల్దార్ సమక్షంతో పాతిపెట్టిని బోడకొండమ్మ శవాన్ని బయటకు తీసారు.దీంతో అనుమాన స్పదంగా పమోదుచేసిన కేసును హత్య కేసుగా నమోదు చేసి పాంగి గణపతి(30) ఈ హత్యకు సహకరించిన పైన పేర్కొన్న ఇద్దరు మహిళలు,ఇద్దరు యువకులను మొత్తం ఐదుగురును అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు.

# ఆరోగ్యవంతమైన జీవనానికి 'యోగా'

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చొరవతో ఐక్యరాజ్యసమితి యోగా ప్రాధాన్యతను గుర్తించిందన్నారు.జూన్21ని అంతర్జాతీయ యోగదినోత్సవం ప్రకటించింది. ఇది భారతీయ సంప్రదాయక సాధనకు విశ్వవ్యాప్త గుర్తింపును ఇచ్చిందన్నారు. 177దేశాల్లో యోగాభ్యాసం జరుగుతుందన్నారు.తాను యోగసాధన పట్ల ఆసక్తి కలిగి ఉన్నానన్నారు.

# 'సురక్ష'లో 15 సేవలు

ఉండేందుకు చాలా ఉపయోగపడుతుం దన్నారు. దీని వల్ల మీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. పార్టీకి మేలు .జరుగుతుందన్నారు. అలా జరగక పోతే మార్చక తప్పని పరిస్థితులుంటాయన్నారు. జగనన్న సురక్ష కార ్యక్రమంలో భాగంగా జూలై1 నుంచి అన్ని గ్రామ,వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక కా ్యంపులు నిర్వహించాని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు.ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు.నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అనుసరణగా అన్ని రకాల ప్రజా వినతులను సంతృప్త స్థాయిలో పరిష్కరిఒంచడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షను అందుబాటులోకి తీసుకుని వస్తోంద న్నారు.

ముందుగా మనం ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లుతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఈ కార్యక్రమాన్ని వివరిస్తారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల ఆరీకి వినతులను కుడా సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్,వెరిఫికేషన్,సర్వీసు రిక్వెస్ట్ డెస్క్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అలాగే ఆయా డెస్క్‌ల్లో మండల స్థాయి అధికారులు,సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కూడా పొందుపరిచి నట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్(భూకొనుగోలు అనంతరవం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ దృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు.సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమం టున్నారు.ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమ స్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయ నుందన్నారు.ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిస్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పి స్తారన్నారు. రాష్ట్రంలోని 1,6కోట్ల కుటుంబాల వద్దకే అధికారులు వెళ్లనున్నారు.ఈ సురక్షా క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహిస్తా మని సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ముందుగా గుర్తింపబడిన పత్రాలకు సంబంధించిన సమస్య లను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూప డమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తారు.

ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు, 26 మంది ప్రత్యేక అధి కారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటిని సంద ర్శించనున్నారు. 2.6 లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, 1.6 కోట్లు కుటుంబాలను కలువను న్నారు. మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు.75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. రెచ్చగొట్టే మాటలు, ప్రసంగా లను పట్టించుకోవద్దు.మనం ఎన్నికల సమయం లోనే రాజకీయాలు గురించి ఆలోచిస్తాం,సంక్షేమ పథకాలను లబ్ధిని అందించే విషయంలో అందరికి రాజకీయాలు,కుల,వర్గం,మతం అనే తేడాలు లేకుండా అందరికి మంచి చేస్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో మనం అధికారంలోకి తిరిగి వస్తా మన్నారు.

అయితే 175కి 175 స్థానాలు ఎందుకు గెలవలేమనే దిశలో మనం పనిచేయాలన్నారు. ప్రజలను మనం నమ్ముతున్నాం,వాళ్ళు మనపై విశ్వసనీయతను పెంచుకున్నారు,ఆ దిశలోనే మనం పనిచేయాలన్నారు.మనం ప్రజల మధ్య ఉందాం,వారితో మమైకం అవుదాం,వారే మనకు బలమన్నారు.ప్రజల కోసం మనం పనిచేయాలనే లక్ష్యంతో వచ్చిన వారం, ఆ దిశలోనే మనం ముందుకు వెళ్తున్నామన్నారు. మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీలు.వివిధ నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో అత్యంత ఉత్తేజ భరితంగా ప్రజా ప్రతినిధులకు మార్గదర్శనం చేసారు.వారితో కలిసి చలోక్తులు వేస్తూ మాట్లాడారు.



గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సిఎం జగన్ కొండపల్లి బొమ్మను బహుకరిస్తున్న దృశ్యం

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్త ప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం సాయంత్రం బేటీ అయ్యారు. ప్రభుత్వం ఇటీవలి వరకు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేసి,.పదోన్నతిపై సుప్రీంకోర్టు జడ్జిగా వెళ్లిన ప్రశాంత్‌కుమార్ మిశ్రాను గురువారం విజయవాడలో ఘనంగా సత్కరించ నున్నది. ఈ సందర్భంగా ప్రముఖులకు విందును ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కావాల్సి ందిగా సిఎం జగన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానిం చారు. దాదాపు గంట పాటు సిఎం జగన్, గవర్నరుల నడుమ భేటీ జరిగినట్లు సమాచారం. వర్తమాన సామాజిక, రాజకీయ పరిస్థితులు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వారి మధ్య సంభాషణ కొనసాగినట్లు చెబుతున్నారు.ఇటీవల ఉద్యోగులకు సిపిఎస్ రద్దు, ప్రత్యామ్నాయంగా జిపిఎస్ విధానం అమలు,సుమారు 10వేల మంది ఒప్పంద ఉద్యోగుల క్రమబద్దీకరణ తదితరంశాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టెన్త్, ఇంటర్ తరగతుల్లో సాధించిన ప్రగతి గురించి సిఎం జగన్ గవర్నర్‌కు వివరించారు.

నగర శివారుల్లోని తాడేపల్లిలోని తన ఇంటినుంచి సిఎం జగన్ రాజ్‌భవన్‌కు చేరుకొగానే ఆయనకు అక్కడి సిబ్బంది నుంచి స్వాగతం లభించింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో బేటీ సందర్భంలో ఆయనను సీఎం జగన్ ఘనంగా సన్మానించి, కొండపల్లి ఎనుగు అంబారీ బొమ్మను బహు కరించారు.

# హైకోర్టుకు హాజరైన సిఆర్డీఎ కమిషనర్

**విజయవాడ,జూన్21, ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టుకు చేరుకునే రహదారుల్లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు అంశంపై వివరణ ఇచ్చేందుకు సీఆర్టీఏ కమీషనర్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి హాజర య్యారు.హైకోర్టు ఉద్యోగ సంఘ ప్రతినిధి వర్గాల సమాచారాన్ని అనుసరించి విజయవాడ నుంచి హైకోర్టుకుచేరుకునే సీడ్‌యాక్సెస్ రోడ్డులో మాత్రమే వీధిదీపాలు ఏర్పాటు చేసారని న్యాయ స్థానంలో దాఖలైన పిటిషన్‌లో ఫిర్యాదు పేర్కొన్నారు.అయితే గుంటూరు,మంగళగిరి నుంచి హైకోర్టుకు చేరుకునే రహదారుల్లో దీపాలు ఏర్పాటు చేయలేదని అభియోగించారు.వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,సురక్షితమైన రహదారుల నిర్మాణం, భద్రత చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించా లని కోరారు.ఈ కేసు విచారణ సందర్భంలో వివరణ ఇచే ్ందుకు సీఆర్టీఏ కమీషనర్ వివేక్ యాదవ్ హైకోర్టు హాజరయ్యారు,.ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ వీధి దీపాల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికు 95శాతం పూర్తయిం దని తెలిపారు.కమీషనర్‌కు కోర్టు హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.దీనిపై హైకోర్టు జస్టిస్ డి,రమేష్ స్పందిస్తూ, తమ ముందు హాజరు కావాలని కమీషనర్‌ను ఆదేశించాకే పనుల్లో పురోగతి కనిపించిందన్నారు.ఈ కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 187359
2nd Prize Rs.7000/- 69049
3rd Prize Rs.3500/-
22773 25338 28528 34243 42181
48571 50188 52986 65427 79961
4th Prize Rs.200/-
0562 0698 1252 2707 2962 3942 4056
4490 4521 8353
5th Prize Rs.100/-
0180 0387 1122 1300 1985 4205 5238
5530 5760 9199
6th Prize Rs.50/-
0534 2165 3796 5007 6391 7829 9562
0535 2192 3919 5028 6891 8072 9675
0586 2221 3930 5124 6896 8132 9690
0604 2533 3959 5194 6905 8248 9691
0632 2623 3990 5240 6961 8283 9722
1002 2898 4391 5243 6972 8373 9779
1052 3041 4409 5246 7006 8388 9790
1164 3098 4588 5268 7140 8670 9806
1545 3100 4591 5465 7289 8703 9933
1593 3289 4592 5541 7344 8757 9992
1748 3296 4661 5575 7397 8902
1868 3427 4711 5629 7533 8956
1874 3483 4738 5727 7615 8968
2016 3500 4771 6100 7620 9135
2064 3635 4929 6336 7779 9407

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 336337
2nd Prize Rs.7000/- 97308
3rd Prize Rs.3500/-
00272 04260 19868 20797 31988
34353 37072 39724 45399 58885
4th Prize Rs.200/-
0842 1705 2505 2569 3830 4809 5679
6789 7154 9967
5th Prize Rs.100/-
1506 2267 2590 3311 3726 6092 6150
6257 7673 9107
6th Prize Rs.50/-
0152 1960 3328 4593 5660 7152 8538
0290 2126 3400 4778 5835 7484 8772
0474 2156 3465 4786 5845 7537 9006
0576 2224 3507 4841 5896 7590 9183
0621 2333 3595 4905 5993 7592 9268
0717 2493 3665 4907 6124 7714 9540
0871 2706 3763 4930 6225 7722 9620
1185 2869 3799 4998 6331 7780 9844
1347 2870 4234 5032 6371 7817 9920
1398 2880 4238 5049 6478 7909 9941
1419 2909 4371 5068 6664 7927
1436 3007 4401 5084 6755 7931
1482 3115 4514 5295 6886 8033
1583 3237 4518 5451 7003 8510
1687 3292 4521 5587 7066 8511

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689297
2nd Prize Rs.7000/- 90552
3rd Prize Rs.3500/-
00897 02533 47735 52369 60004
67009 70169 86973 93080 97855
4th Prize Rs.200/-
1541 1693 2167 3119 3505 6118 6277
6398 7514 9341
5th Prize Rs.100/-
2685 2880 3441 3765 3874 5181 5326
6830 8363 8608
6th Prize Rs.50/-
0162 1525 3761 5513 6782 7661 8918
0191 1660 3763 5523 6862 7724 9082
0212 1736 3863 5557 6928 7879 9346
0474 1753 3940 5647 6929 7902 9484
0513 1785 4290 5784 6933 8016 9689
0686 1856 4380 5809 6941 8075 9748
0709 2009 4526 5964 7048 8229 9753
0776 2122 4605 5987 7052 8256 9850
0858 2454 4620 5992 7197 8405 9918
0978 2627 4665 6102 7287 8475 9987
1168 2877 4688 6218 7370 8505
1310 3103 4802 6230 7444 8539
1446 3380 4838 6408 7466 8607
1450 3541 4894 6418 7546 8757
1461 3588 5141 6576 7613 8879

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 263415
2nd Prize Rs.7000/- 15186
3rd Prize Rs.3500/-
04944 12439 20397 55682 63470
63714 78965 89786 94977 97960
4th Prize Rs.200/-
2007 2618 2717 2882 5544 6675 7063
8161 8997 9469
5th Prize Rs.100/-
0293 0640 3304 4280 4766 6979 7524
9137 9139 9712
6th Prize Rs.50/-
0038 1691 3669 5069 6122 7710 9095
0106 1767 3688 5080 6149 7729 9126
0259 2199 3930 5264 6169 7749 9132
0393 2478 3969 5317 6221 7771 9478
0442 2520 3981 5347 6279 7887 9586
0611 2685 3998 5721 6370 8036 9686
0662 2801 4149 5729 6385 8069 9714
0663 2844 4358 5736 6661 8076 9894
0721 2852 4424 5793 6810 8153 9908
0774 3040 4522 5814 6913 8317 9918
1031 3053 4541 5871 6977 8538
1340 3198 4605 5921 7318 8558
1434 3398 4661 5936 7444 8572
1526 3494 4920 6043 7572 8772
1547 3556 5032 6110 7679 9035

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 954243
2nd Prize Rs.7000/- 64984
3rd Prize Rs.3500/-
06193 11684 27100 44644 48775
48877 51302 57802 67231 79690
4th Prize Rs.200/-
0858 3416 3629 4684 6027 7033 7342
7728 7840 9842
5th Prize Rs.100/-
0155 1380 1525 3752 3851 4087 5952
6888 7591 8500
6th Prize Rs.50/-
0083 1270 2452 4692 5933 7618 9186
0095 1299 2611 4831 6118 7657 9220
0282 1409 2813 4908 6148 7705 9392
0329 1422 2988 4996 6168 7751 9484
0410 1509 3007 5024 6246 7927 9541
0438 1714 3126 5074 6615 7966 9570
0454 1787 3184 5225 6620 8308 9579
0615 1866 3265 5343 6695 8331 9673
0621 2030 3628 5402 6846 8410 9810
0679 2059 3643 5444 6873 8419 9987
0805 2160 3916 5499 7113 8547
0811 2306 4016 5566 7157 8610
1100 2380 4034 5614 7378 8929
1171 2420 4085 5823 7421 9072
1255 2445 4681 5840 7586 9130

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 462782
2nd Prize Rs.7000/- 43160
3rd Prize Rs.3500/-
05768 12331 15952 16428 46526
53231 53965 63234 85594 87567
4th Prize Rs.200/-
0511 0847 1211 1338 2676 2972 4082
4233 6426 6472
5th Prize Rs.100/-
0454 0920 2681 4462 4581 5642 6863
7032 9015 9236
6th Prize Rs.50/-
0149 1478 2674 3930 6037 7331 9124
0216 1491 2760 4029 6106 7402 9136
0236 1564 2883 4332 6349 7424 9204
0356 1578 2950 4384 6361 7570 9329
0528 1677 3098 4668 6415 7963 9440
0591 1909 3118 4738 6478 8003 9561
0660 1922 3197 4968 6594 8259 9616
0726 1956 3369 5044 6738 8329 9638
0751 2296 3386 5289 6745 8608 9680
0807 2392 3424 5362 6998 8667 9726
0826 2409 3451 5459 7002 8726
1337 2474 3622 5531 7064 8738
1372 2478 3798 5555 7108 8907
1455 2607 3852 5660 7251 9087
1465 2654 3921 6013 7276 9116

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 667765
2nd Prize Rs.7000/- 46697
3rd Prize Rs.3500/-
00803 02496 12850 16736 23942
24826 29648 61589 67691 90379
4th Prize Rs.200/-
0923 2905 3071 3153 3999 5877 6412
6647 8603 8674
5th Prize Rs.100/-
2107 2224 2448 4839 5346 6306 7482
7872 7977 8962
6th Prize Rs.50/-
0140 1464 3405 4968 6525 7776 9447
0193 1475 3480 5044 6560 8018 9499
0201 1644 3568 5128 6577 8056 9654
0320 1734 3713 5206 6614 8059 9655
0432 2045 3736 5338 6715 8108 9701
0492 2425 3818 5462 6745 8152 9743
0500 2536 3887 5620 6753 8164 9790
0521 2594 4283 5639 6809 8309 9830
0656 2739 4484 5680 6933 8365 9846
0935 3101 4513 5755 7234 8394 9848
1004 3143 4601 5944 7311 8662
1157 3177 4678 6138 7392 8887
1203 3221 4684 6374 7425 9110
1263 3244 4881 6449 7556 9395
1284 3361 4935 6481 7746 9406

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 583634
2nd Prize Rs.7000/- 72853
3rd Prize Rs.3500/-
35711 40798 42997 57189 65995
74715 90044 98121 99158 99211
4th Prize Rs.200/-
0179 1545 2117 2553 4406 6130 6327
6671 6701 9558
5th Prize Rs.100/-
0010 1303 1804 2475 2860 2931 3194
5305 7120 9139
6th Prize Rs.50/-
0013 1380 2773 4150 6216 8024 8853
0076 1409 2803 4180 6347 8045 8980
0196 1424 2809 4232 6371 8092 9016
0206 1454 2859 4267 6495 8212 9230
0406 1491 2895 4558 6636 8234 9339
0425 1576 2898 4636 6666 8322 9362
0511 1668 2958 4646 6673 8332 9577
0694 1720 3001 4909 6769 8397 9656
0719 1880 3045 5079 6905 8459 9910
0755 1940 3266 5221 6975 8609 9946
0911 2184 3305 5263 7028 8617
0998 2409 3682 5572 7086 8728
1188 2495 3789 5923 7175 8760
1234 2500 3973 5981 7486 8777
1378 2753 4133 6126 7977 8797

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 227938
2nd Prize Rs.7000/- 52515
3rd Prize Rs.3500/-
21864 26635 33660 37881 55226
69355 72806 79606 83907 92679
4th Prize Rs.200/-
2093 2107 2300 3118 3422 3898 3934
5646 8880 9595
5th Prize Rs.100/-
1382 4604 4744 5349 6420 6749 7225
7400 9560 9624
6th Prize Rs.50/-
0171 1951 3728 5081 6713 7684 8675
0257 2073 3752 5140 6720 7729 8865
0519 2362 3781 5142 6743 7752 8873
0692 2372 3797 5348 6902 7902 8919
0963 2442 3816 5376 6907 7903 8987
1367 2664 4153 5876 6910 7957 9373
1399 2721 4460 6009 6956 7961 9517
1454 2868 4532 6198 7066 8158 9525
1533 2869 4550 6327 7104 8282 9695
1552 2981 4637 6375 7274 8303 9790
1589 3034 4701 6384 7305 8322
1630 3066 4803 6519 7307 8456
1762 3132 4812 6537 7460 8464
1787 3343 4817 6655 7480 8471
1903 3572 4874 6676 7651 8564

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 736161
2nd Prize Rs.7000/- 78227
3rd Prize Rs.3500/-
28338 37929 41379 44486 54289
61109 70829 71390 79281 91873
4th Prize Rs.200/-
0055 1565 1724 2125 3256 3754 3777
5026 7137 9020
5th Prize Rs.100/-
0196 0329 1377 3806 4686 4901 5377
6134 6280 7178
6th Prize Rs.50/-
0098 1856 3199 5083 6036 7942 9384
0466 1858 3208 5168 6095 7962 9407
0584 1890 3991 5170 6318 8027 9426
0607 2152 4126 5228 6338 8035 9549
0957 2204 4138 5263 6445 8230 9615
1129 2266 4365 5266 6557 8516 9664
1135 2362 4546 5401 6618 8553 9785
1185 2377 4785 5493 6722 8895 9801
1229 2420 4849 5530 6969 8909 9831
1235 2509 4863 5560 7268 9032 9939
1392 2551 4895 5664 7371 9049
1563 2818 4944 5696 7446 9055
1711 3051 5030 5750 7556 9073
1742 3075 5066 5856 7670 9189
1766 3152 5080 6006 7694 9258

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 454362
2nd Prize Rs.7000/- 87200
3rd Prize Rs.3500/-
19827 21534 32337 32610 43774
54872 65171 76710 87649 98347
4th Prize Rs.200/-
0043 1668 2400 4573 5509 6835 7899
7939 7965 9147
5th Prize Rs.100/-
0563 1970 2507 2913 3327 3371 4192
5102 5510 7389
6th Prize Rs.50/-
0008 1541 2884 4380 6525 7984 9391
0071 1765 2987 5008 6601 8044 9517
0127 1821 2998 5087 6720 8202 9557
0276 2043 3120 5122 6729 8216 9591
0577 2252 3158 5154 6803 8404 9716
0675 2318 3325 5799 6894 8536 9741
0802 2338 3422 5903 7069 8638 9764
0809 2376 3649 5932 7114 8893 9858
0879 2534 3765 6004 7202 8908 9982
0902 2545 3784 6010 7207 8968 9988
1027 2561 3824 6083 7215 9034
1214 2604 3951 6086 7279 9124
1295 2746 3973 6443 7669 9202
1420 2769 4009 6458 7823 9366
1496 2874 4095 6466 7902 9389

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 929514
2nd Prize Rs.7000/- 42389
3rd Prize Rs.3500/-
18925 29746 31642 42841 53905
64251 75465 86416 86892 97641
4th Prize Rs.200/-
0708 0726 2875 2980 4044 4075 6142
7860 8240 9260
5th Prize Rs.100/-
0956 1484 2165 2192 2498 3738 4761
6675 8042 8358
6th Prize Rs.50/-
0120 1331 3056 4992 6788 8207 9445
0193 1417 3111 5030 6793 8244 9545
0215 1439 3118 5048 6817 8287 9557
0272 1672 3181 5056 7012 8328 9570
0461 1767 3375 5131 7061 8387 9629
0490 1791 3841 5672 7113 8515 9798
0625 1916 3931 5760 7175 8560 9846
0639 2088 4017 5782 7247 8710 9876
0644 2136 4058 5880 7318 8812 9920
0775 2280 4193 6129 7362 8965 9979
0874 2285 4270 6297 7502 9081
0963 2333 4309 6335 7608 9210
1018 2638 4819 6540 7814 9371
1157 2757 4874 6653 7818 9397
1325 2928 4887 6704 7903 9432

# సమస్యలు పరిష్కరిస్తా

లకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. ఉభయ గోదావరి జిల్లాలు ధాన్యాగారంగా పేరు ఉందని, రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలకు కూడా ఈ ప్రాంత వాసులు కడుపు నింపుతున్నారని , మీ రుణం తీర్చుకోలేదని అన్నారు. 2008 నుండి రాజకీయాల్లోకి వచ్చానని ఈ స్థాయికి రావడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం రైతులు కంట కన్నీరు పెట్టి ్స్తు ్ందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి కుటుంబం అన్ని రంగాల్లో అవినీతిమయంగా మారిందని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో కనీసం మంచినీటి సౌకర్యం అందించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు.

మహారాష్ట్రలో చెరకు రైతులకు శరత్ పవర్ అండగా నిలిచారని కానీ ఇక్కడ రైతులను ప్రభుత్వమే అన్ని విధాలుగా ఇబ ్ందులు పెడుతుందని దుయ్యబట్టారు. సమర్థత తెగువ కలిగిన మహిళలు యువత ఈ కోనసీమలో ఎక్కువగా ఉన్నారని వారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన విమర్శలు వల్ల కొంతమంది వైఎస్సార్సీ పెద్దలకు ఇబ్బంది కలుగుతుందని తాను చేసిన ఆరోపణలను లెక్కల రూపంలో చూపెట్టి తీరుతానని పవన్ సవాల్ విసిరారు. ఈ సమావేశం అనంతరం ముమ్మిడివరంలో నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు పితాని బాలకృష్ణ, పలువురు జిల్లా నాయకులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో మృతి

ఈమె సోదరి సౌజన్య కూడా భర్తతో గొడవ పడి పుట్టింట్లో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది.అయితే స్థానిక వన్ టన్ ప్రాంతానికి చెందిన బోడ నాగ సతీష్ అలాయాస్ సాగర్ అనే వ్యక్తి సౌజన్యతో పరిచయం పెంచుకుని తరచూ ఇంటికి వస్తుండేవాడు.దీన్ని గమనించిన ప్రాంచిన తమ ఇంటికి రావద్దని తమ చెల్లెలి జోలికి రావద్దని బోండ నాగ సతీష్ ను మందలించింది.దీంతో తమకు అడ్డుగా ఉన్న ప్రాంచీనను అంతమొందించాలని బోడా నాగ సతీష్ భావించాడు.ఇందులో భాగంగానే ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీకి చెందిన బెహరా మెహన్,బూడాద ఉషాకిరణ్ లను సతీష్ సంప్రదించాడు. ప్రాంచీనపై యాసిడ్ చేస్తే డబ్బు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. అనుకున్నదే తడవుగా వీరు ముగ్గురు కలిసి ఏలూరునకు చెందిన ఖాజా అనే వ్యక్తి వద్ద నుంచి గాఢ సల్ఫ్యూరిక్ యాసిడ్ కొనుగోలు చేశారు.ఈ నెల 13 న రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రాంచీన డెంటల్ ఆసుపత్రికి విధులు ముగించుకుని మోపెడ్ పై ఇంటికి వస్తున్న విషయాన్ని బొడా నాగ సతీష్ సెల్ ఫోన్ ద్వారా బెహరా మెహన్,ఉషా కిరణ్‌లకు చేరవేశాడు.దీంతో ప్రాంచీన రాక కోసం వీరిద్దరూ చీకట్లో చెట్ల పొదల్లో మాటు వేసి ఉండి అప్పటికే సిద్ధం చేసుకున్న యాసిడ్‌ను ప్రాంచీన శరీరంపై పోసి అక్కడి నుండి టూ వీలర్‌పై పరారయ్యారు.యాసిడ్ దాడిలో త్రీవంగా గాయపడిన బాధితురాలు ప్రాంచీన అతి కష్టం మీద ఇంటికి చేరి జరిగిన విషయాన్ని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, ఏలూరు జిల్లా ఎస్పి డి మేరీ ప్రశాంతి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన చేరుకుని బాధితురాలని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని మణిపాల్ హాస్పటల్‌కి తరలించారు.ఏలూరు రేంజ్ డీఐజీ,ఎస్పీల అధ్వర్యంలో పోలీసులు ఎనిమిది బృందాలుగా ఏర్పాడి నిందుతులను పట్టుకునేందుకు ముమ్మరంగా గాలించి కేవలం 24 గంటల వ్యవధిలో ముగ్గురు నిందుతులను పోలీసులు ఏలూరులో అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.దర్యాప్తులో మరో ముగ్గురు మొత్తం ఆరుగురు పట్టుబడిన ముద్దాయిలపై రౌడీషీట్ తెరుస్తామని ఎస్పి మేరి ప్రశాంతి చెప్పారు.ఈ నేపధ్యంలో అప్పటినుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రాంచీన బుధవారం మృతి చెందింది.

# 13 మందికి యావజ్జీవం

స్నేహితులు పవన్‌లు జాస్మిన్ ఇంటికి రాగా, జాస్మిన్ మృతికి ఆ యువకులే కారణమంటూ స్థానికంగా ఉన్న వారు ఆ ఇరువురిని చెట్టుకు కట్టేసి దాడి చేశారు. ఈ దాడిలో షణ్ముక శ్రీసాయి మృతి చెందాడు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం రేకెత్తించింది. అప్పటి నిజాంపట్నం సిఐ పెంచలరెడ్డి ప్రాథమిక దర్యాప్తు అనంతరం 21మందిని నిందితులుగా పేర్కొంటూ చార్జిషీటు దాఖలు చేశారు.

వారిలో షేక్ సైదుల్లా, షేక్ ఆసిఫ్, షేక్ నాగూర్‌బాషా, షేక్ ఫజల్, షేక్ ఖాదర్, షేక్ మహ్మద్ ఖాజా, షేక్ మౌలాలి, షేక్ ఖలీలుల్లా, షేక్ మీరా, షేక్ నూరుల్లా, షేక్ బుడా, షేక్ జుబ్బార్, షేక్ జైనుల్లా, షేక్ జైబున్నాసియా, షేక్ కౌసర్‌బి, షేక్ సులేమా, షేక్ మాలిన్‌బి, షేక్ అబ్దుల్ గౌస్, షేక్ నజమ్, షేక్ అబిబుల్లా, షేక్ కాలేషావలిలను నిందితులుగా పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాట్ల మోహన్‌రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. సుమారు ఏడు సంవత్సరాల పాటు వాద ప్రతివాదనలు కొనసాగిన కేసులో 13మందికి జీవితఖైదు విధిస్తూ తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి తీర్పు వెల్లడించారు. ఈ కేసు విచారణలోఉండగా, నలుగురు నిందితులు మృతి చెందారు. మరో నలుగురిపై నేరం రుజువు కాకపోవడంతో వారిపై కేసును కొట్టివేశారు.

## వారం - వర్జ్యం

**22-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర

చవితి మ.12-35; ఆశ్లేష రా.02-08

వర్జ్యం మ.01-43 ల 03-29

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విశేష వస్తువులు కొనుగోలు.

**కన్య:** శారీరక శ్రమ అధికం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. చర్చలు వాయిదా.

**మకరం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## ఏఎన్‌యు జాబ్‌మేళాకు అమెజాన్, విప్రో, బైజూస్ రాక

### ఏఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్21, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో నేడు, రేపు జరుగనున్న మెగా జాబ్‌మేళాకు గ్లోబల్ కంపెనీలుగా ఉన్న అమెజాన్, విప్రో, బైజూస్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలు వస్తున్నాయని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పేర్కొన్నారు. జాబ్‌మేళాకు 100కి పైగా కంపెనీలు రానున్నాయని వాటిల్లో దాదాపు 16వేల ఉద్యోగాలు ఉన్నట్లు వివరించారు. వీటిల్లో 10వేల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరాలను వెల్లడించారు. ఈ జాబ్‌మేళాకు వర్సిటీ విద్యార్థులతో పాటు, అనుబంధ కళాశాలల విద్యార్థులు, రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులుగా ఉన్న వారు, ఉద్యోగాలు అవసరమైన వారు జాబ్‌మేళాకు హాజరుకావచ్చునని ఇక్కడ అన్ని రకాల ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. ఈ జాబ్‌మేళాను ప్రతీఏడాది నిర్వహించేదుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ జాబ్‌మేళాను ఉదయం 10గంటలకు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రారంభిస్తారన్నారు. ప్లేస్‌మెంట్ సెల్, హెచ్‌ఆర్‌డి, సిడిఇల డైరెక్టర్ డాక్టర బట్టు నాగరాజు మాట్లాడుతూ సిసిఐ సీనియర్ డైరెక్టర్ అయ్యల రెడ్డి కిరణ్ బాబు సహకారంతో ఈజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు వచ్చే అభ్యర్థుల కోసం అన్ని రకాల మౌలిక సదు పాయాలు కల్పించామన్నారు.

ఏయే కంపెనీలు వస్తున్నాయి, వాటిల్లో ఉన్న ఉద్యోగాల సంఖ్య, ఉద్యోగాలకు అవసరమైన అర్హతలకు సంబంధించి నోటీస్‌బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ అండ్ మెకానికల్, ఇసిఇ అండ్ ఈఈఈ/ ఎన్ఐడి బ్లాక్‌లలో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 10వేల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జాబ్‌మేళాకు రిజి స్ట్రేషన్ ఫీజు లేదని, నేరుగా అభ్యర్థులు వారికి అర్హతలున్న కంపెనీల వద్దకు నేరుగా వెళ్ళి ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చునన్నారు. అభ్యర్థులు చాలా మందికి చాలారకాల ఉద్యోగాలకు అర్హతలు ఉంటాయని ఎక్కువ బయోడేటాలు వెంటతెచ్చుకో వాలని సూచించారు.

## శ్రీవాణి ట్రస్ట్ నిధుల ఆరోపణలపై దైవసన్నిధిలో ప్రమాణానికి రండి

### బోర్డు సభ్యుడు పోకల



**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్ దర్శన టిక్కెట్లపై ఆరోపణలు చేస్తున్న వాళ్ళు ఎవరైనా దైవ సన్నిధిలో ప్రమాణానికి సిద్ధమా అంటూ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ సవాల్ విసిరారు. ప్రతిపైసాకు ఆధారాలున్నాయి. టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ ట్రస్ట్ నడుస్తుంది. ఆరోపణలు చేసేవాళ్లు ఆలయ మహద్వారం వద్ద ప్రమాణానికి సిద్ధంగా రావాలని, లేకుంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీవాణి ట్రస్ట్‌కుప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్‌ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతాయన్నారు . టిటిడి నుంచి ఒకరూపాయి కూడాపక్కదారి పట్టించే ప్రసక్తేలేదని వివరించారు. శ్రీవాణితో బాటు ఇతర ఏ ట్రస్టుల్లో అయినా అవినీతి జరుగుతోందనే అనుమానం ఉంటే ఎవరైనా వివరాలు తెలుసుకోవచ్చున్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులు, ఈ నిధులతో నిర్మిస్తున్న, నిర్మించిన, నిర్మించబోయే ఆలయాల వివరాలు పూర్తిగా టిటిడి వెల్లడిస్తున్నా, కొందరు పదేపదే ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.

## మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మోడల్ స్కూళ్ల (ఏపీఎంఎస్) ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షా ఫలితాలు (ఏపీఎమ్‌సెట్) విడుదలయ్యాయి. 2023-24 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి (ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశాల కోసం జూన్ 11న పరీక్ష నిర్వహించింది. తాజా అధికారులు ఈ పరీక్ష ఫలితాలను ప్రకటించారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకుని సీట్లు కేటాయిస్తారు. ఈ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. కేవలం 10రోజుల వ్యవధిలో ఏపీఎంఎస్ ఆరో తరగతి ప్రవేశ పరీక్షలను నిర్వహించారు.

## షార్‌లో చంద్రయాన్-3 ప్రయోగానికి ముమ్మర ఏర్పాట్లు

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో సన్నాహాలు



**శ్రీహరికోట (తడ), జూన్ 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3 ప్రతిష్టాత్మక ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. అన్నీ అనుకూలిస్తే ఇక్కడి సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఎల్‌విఎం-3 రాకెట్ ద్వారా జూలై 12న ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ఇప్పటికే చంద్రయాన్-3కి సంబంధించిన వివిధ పరీక్షలు, పరిశోధనలు పూర్తయ్యాయి. గతంలో రెండుసార్లు ఇస్రో చంద్రయాన్‌ను ప్రయోగించి ఉంది. గ్రహాల అన్వేషణకు పదేపదే ఉపగ్రహాలు రూపొందించి ప్రయోగించడం ఇస్రో శాస్త్రవేత్తలకు కొత్త కాదు. ఇటీవల శ్రీహరికోట నుంచి విభిన్న తరహా రాకెట్లను విజయవంతంగా ప్రయోగించగలిగారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్, పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్, జియో సింక్రనస్ లాంచ్ వెహికల్, ఎల్‌విఎం3 భారీ రాకెట్లు షార్ నుంచి ప్రయోగించి ఉన్నారు. ప్రస్తుతం ఎల్‌విఎం3ని చంద్రయాన్-3 కోసం రూపొం దించారు.

**ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ రాక**

శ్రీహరికోటకు ఇస్రో ఛైర్మన్ కె.సోమనాథ్ చేరుకున్నారు. రాకెట్ ప్రయోగ సన్నాహాలు పర్యవేక్షించడమే కాకుండా వివిధ విభాగాల ఇస్రో డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎంతో కీలకమైన ప్రయోగం కావడంతో ఏమాత్రం ఏమరుపాటు లేకుండా ఎల్‌విఎం3 ద్వారా చంద్రయాన్-3ని నిర్ణీత కక్ష్యకు చేర్చడం ఇస్రో లక్ష్యంగా ఉంది. ఇదిలావుంటే చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని షార్‌కు తీసుకొచ్చి ఎన్నో కీలక పరీక్షలు నిర్వహించిన తర్వాత ప్రస్తుతం అందరి దృష్టి ఎల్‌విఎం3 రాకెట్ నిర్మాణంపై పడింది.

## శుకబ్రహ్మాశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



యోగా తరగతుల్లో పాల్గొన్న శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త:** మనిషికి ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదని తిరుపతిజిల్లా శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో ప్రత్యేకంగా ప్రతి రోజూ యోగా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్‌కుమార్‌లు హాజరయ్యారు. వారు ప్రతి రోజూ యోగా తరగతులకు హాజరై శిక్షణ పొందుతున్నారని ఆశ్రమ పీఠాధిపతి వివరించారు. ఈ ప్రాంతంలో ఆశ్రమం నిర్వహిస్తున్న యోగా తరగతులకు విశేష స్పందన వస్తుందన్నారు. ఈ

**ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదు: ఆశ్రమ పీఠాధిపతి**

సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి పూజ గురువు విద్యాస్వరూపానందగిరి స్వామి పరమాత్మనందస్వామీజి యోగగురువులు మార్కండేయులు, భాస్కర్‌లకు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి ప్రముఖులు, న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు, రాజేశ్వరరావు, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి మండలంలో...**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి,ఏర్పేడు మండలాల్లోని పలు ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఏర్పేడు మండలంలోని బండారుపల్లి పంచాయతీ పరిధిలో గల అమృతసరోవర్ వద్ద యోగా దినోత్సవంను నిర్వహించారు. ఇక్కడ ఉపాధి హామీ పథకం కూలీలకు,గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులకు యోగా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను డ్వామా సంచాలకులు సివి శ్రీనివాస్ ప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అముదూరు పెరుమాళ్, ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్స్ రవిచంద్ర, వెంకటేష్, మునేంద్ర వర్మ, రవీంద్రుడు, బాలాజీరావు, అవిలాలదేవరి, సిసి భాను,గురు,చందుల పర్యవేక్షణలో నిర్వహించారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని అటవీశాఖ రేంజి పరిధిలోని చింతల పాళెం, నర్సరీయందు నిర్వహించారు. అటవీక్షేత్రాధికారి పి.లోకేష్, సారథ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీట్ అధికారులు, సెక్షన్ అధికారఉులు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## జనసేన రైతు, మహిళా నేతలతో పవన్ సమావేశం

**ముమ్మిడివరం/కాట్రేనికోన, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ సామాజిక వర్గాల సమస్యలు పరిష్కారం కోసం జనసేన ప్రయత్నం చేస్తుందని జనసేన అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం ముమ్మిడివరం మండలం కొమనాపల్లిలోని ఒక ప్రైవేటు గెస్ట్ హౌస్‌లో రైతు, కార్మిక సంఘాలు, వాణిజ్య విభాగాల ప్రతినిధులతో పవన్ ముచ్చటించారు. ఆయా రంగాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ముందు ఏకరువు పెట్టారు. ఆ తర్వాత జనసేన వీర మహిళలలతో మాట్లాడారు. కుటుంబ సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన మహిళలు జనసే వాణిని ముందుకు తీసుకెళ్ళాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముమ్మిడివరంలో బహిరంగ సభకు బయలుదేరారు. ఈయన వెంట జనసేన నాయకులు , అభిమానులు, ర్యాలీగా వెళ్లారు.

## అంగరంగవైభవంగా పానగల్ గంగమ్మ జాతర

### పాడిపంటలతో కాపాడు తల్లి!



**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పానగల్‌లో వెలసిన గంగమ్మ తెట్టురాయి వద్ద బుధవారం జాతర సంబరాలు మిన్నుముట్టాయి. ఆధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తున్న పుణ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది. బుధవారం పానగల్ జాతరలో ఎటు చూసినా గుంపులు గుంపులుగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర సంబరాలను నిర్వహించటంలో కమిటి నిర్వాహకులు వారి సిబ్బంది ప్రణాళికా బద్ధంగా వ్యవహరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారెను అందించటం ప్రత్యేకతగా ఉంది. అయితే ఈ ఏడాది అలంకారాలు వేయి కళ్లు అయినా చాలవన్నట్లు ఆకట్టుకున్నాయి. పూల మాలల సోయగాలు వర్ణించనలవి కాదు. మంగళవారం రాత్రి స్థావరం వద్ద చక్కగా గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని అలంకరించారు. కన్నులు మిరుమిట్లు గొల్పు విధంగా అమ్మవారిని తీర్చి దిద్ది ముసుగు తీసి బలి సమర్పించారు. సాధారణంగా తిరుపతి జాతర తరువాత పానగల్‌లో జాతర నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో జాతరను నిర్వహించారు. గతంలో జాతరను వృద్ధ తరం నిర్వహించే వారు. ప్రస్తుతం జాతరను యువతరం నిర్వహిస్తున్నారు. దాంతో ఉత్సాహంతో పాటు భక్తి భావం వెల్లి విరుస్తుంది. మేళ తాళాలు,మంగళవాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు సాగింది. జాతర సందర్భంగా పానగల్‌లోని పొన్నాలమ్మగుడి వరకు రోడ్డుకిరువైపులా విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేశారు.

**స్థావరం వద్ద మొక్కులు తీర్చుకున్న భక్తులు:**

పానగల్ గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టణానికి చెందిన కమిటి అధ్యక్షుడు సారె ఉభయదారులుగా అందజేశారు. ఈ సారెతో ఆమ్మవారిని ముస్తాబు చేశారు. సప్పరాన్ని తయారుచేయుటకు నిర్వాహాకులు తమిళనాడు నుంచి ప్రత్యేక నిపుణుల్ని రప్పించారు. అలాగే అమ్మవారిని స్థానికంగా ఉన్న ఆలయంలో స్వామి అమ్మవార్లను అలంకరించే రాజేష్ సలహాతో ముస్తాబు చేశారు. రాత్రంతా నిర్ణీత ప్రాంతాల్లో పర్యటింపజేసిన గంగమ్మను ఉదయం 8గంటల ప్రాంతంలో స్థావరమైన గంగమ్మ తెట్టురాయి వద్ద ప్రతిష్టించారు. ఇక్కడ భక్తులు భారీఎత్తున మొక్కులు తీర్చుకున్నారు. పలువురు వేయి కళ్ళదత్తల్ని నెత్తిన పెట్టుకొని మొక్కులు తీర్చుకోగా మరి కొందరు వేపాకు చీరలు ధరించి అమ్మవారి కృపా కటాక్షాలు ప్రసాదించాలని మొకరిల్లారు. జాతర సంబరాల నిర్వహణలో కమిటి గౌరవాధ్యక్షులు ఆర్కాటుముత్తు, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్ యాదవ్,మధు, కోశాధికారి అత్తిరాల మోహన్, సహాయ కార్యదర్శులు అత్తిరాల శ్రీరాములు, బాలమురళి,కార్యవర్గ సభ్యులుపుణ్యం ఢిల్లికుమార్, మేకలసుధీర్, సుబ్రమణ్యం రెడ్డి పర్యవేక్షిం చారు. వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్కాటు ముత్తు వారి సహచరులు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## విశ్వనేతగా గణుతికెక్కిన ప్రధాని మోడీ

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్




బహిరంగ సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్

**కావలి (నెల్లూరు), జూన్ 21 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల సేవా సుపరిపాలన పట్ల ప్రపంచంలోనే విశ్వ లీడర్‌గా పేరు ప్రఖ్యాతలు గడించిన ఘనత మన ప్రధానిదేనని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణం మున్సిపల్ క్రీడా మైదానంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం మోడీ 9 ఏళ్ల సుపరిపాలన పేదల సంక్షేమం మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. అమెరికాలో ఇటీవల జరిగిన సర్వేలో ప్రపంచ వ్యాప్తంగా 67 శాతం మంది ప్రజలు మన ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు ఇచ్చి విశ్వ లీడర్‌గా గుర్తింపు పొందడం భారతదేశ ప్రజల గర్వకారణమన్నారు. నేడు ప్రపంచంలో టెర్రరిజం, తదితర సంఘటనలు ఎక్కడ జరిగినా మన ప్రధాని నరేంద్ర మోడీని సలహాలు, సంప్రదింపులు అడిగే స్థాయికి గుర్తింపు పొందారన్నారు. ఈ ఘనత నరేంద్ర మోడీతో పాటు 130 కోట్ల ప్రజలదన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో శాంతి చర్చలే ఏకైక మార్గమని తేల్చి చెప్పిన మన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కాశ్మీర్‌లో ఎటువంటి అల్లర్లు, గందరగోళాలు లేకుండా 370 ఆర్టికల్‌ను రద్దు చేసి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసిన ఘనత మోడీకి దక్కిందన్నారు. కాశ్మీర్‌లో టెర్రరిజాన్ని అణిచివేసి జనజీవన ప్రశాంతతకు చర్యలు చేపట్టారన్నారు. 2014 ముందు రైల్వేలో ఎదుగుబొదుగు లేకుండాపోయిందన్నారు. మోడీ 9 ఏళ్ల పాలనలో రైల్వేలో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. పాకిస్థాన్ టెర్రరిజానికి అడ్డుకట్ట వేసిన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

ప్రపంచమంతా ఒకటే కుటుంబంగా మోడీ భావించి కరోనా సమయంలో మన దేశ సురక్షితకు వాక్సిన్ తెప్పించి ప్రజలకు అందజేసిన ఘనత దక్కిందన్నారు. అమెరికా, జపాన్ దేశాలకు కూడా వాక్సిన్‌ను ఉచితంగా పంపిన ఘనత మోడీదేనన్నారు. ప్రధాని మోడీ నాలుగు గంటలు మాత్రమే విశ్రాంతి తీసుకుంటూ మిగిలిన 20 గంటలు భారతదేశ ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతిమయమన్నారు. ఈ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి జాతీయ, రాష్ట్ర నేతలు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, కాకు విజయలక్ష్మి,సురేంద్రరెడ్డి, కందుకూరి వెంకట సత్యనారాయణ, కోలా ఆనంద్, కమల, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్, తదితర నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభ జనంతో కిక్కిరిసిపోవడంతో జాతీయ, రాష్ట్ర బిజెపి నేతల ప్రశంసల్ని బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ అందు కోవడం చర్చనీయాంశమైంది. ఈ సభలో దుష్యంత్‌కుమార్ గౌతమ్, సోము వీర్రాజు, భరత్‌కుమార్ యాదవ్‌లను గజమాలతో సత్కరించారు.



## 'శ్రీనివాసకల్యాణం ప్రాజెక్టు' సేవలు విస్తృతం

### కోమలమ్మ సత్రంలో నూతన ప్రాంగణం

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీనివాస కల్యాణం,వైభవోత్సవాల ప్రాజెక్ట్ సేవలు మరింత విస్తృతం చేసే దిశలో భాగంగా నూతన ప్రాంగణంలోకి కార్యాలయాలు మార్పుజరిగాయి. ఈ రెండు ప్రాజెక్టులను బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడికి చెందిన భవనం కోమలమ్మ సత్రం ప్రాగణంలోకి మార్చారు. టిటిడి జెఇఒ సదాభార్గవి కోమలమ్మ సత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బా రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచనలమేరకు 1.5 ఎకరాల విస్తీర్ణంలోని కోమలమ్మ సత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు శ్రీశ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్‌లోని స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఇక్కడ ఉంచి నిత్యపూజ, కైంకర్యాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నిర్వహించే శ్రీవారి కల్యాణం, వైభోత్సవాలకు ఇక్కడి నుండే ఉత్సవర్లను తీసుకువెళ్ళనున్నట్లు ఆమె తెలిపారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పంచమి తీర్థం రోజున శ్రీవారి ఆలయం నుండి అమ్మవారికి తీసుకువచ్చే సారెను కోమలమ్మ సత్రంలో ఉంచి పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, విజిఒమనోహార్, డిపిపి కార్యక్రమాధికారి రాజ గోపాలరావు, డిపిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## మొదటి ఘాట్‌లో లోయలో పడిన పోలీసువాహనం

### నలుగురు ఎపిఎస్‌పి పోలీసులకు గాయాలు



**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో మళ్లీ ప్రమాదం జరిగిపోయింది. ఈ సారి బుధవారం మధ్యాహ్నం ఏకంగా పోలీసులు ప్రయాణిస్తున్న వాహానం అదుపుతప్పి సమీపంలోని లోయలోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు మొదటిఘాట్‌లో 58వ మలుపు వద్ద ఈ ప్రమాదం జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కొంచెం ముందుకు వచ్చి ఉన్నా పోలీసువాహానం పెనుప్రమాదంలో చిక్కుకునేది. తిరుమలలో విధులు నిర్వహించుకుని తిరుపతికి నలుగురు ఏపిఎస్‌పి పోలీసులు వాహనంలో దిగుతున్నారు. 58వ మలుపువద్ద వాహానం అదుపుతప్పి చిన్నపాటిలోయలోకి దూసుకెళ్లింది.

దీంతో నలుగురు ఏపిఎస్‌పి కానిస్టేబుళ్లు పెద్ద ప్రమాదం నుంచి బయటపడి స్వల్పగాయాలకు గురయ్యారు. ప్రమాదం విషయం తెలియగానే తిరుమల విజిలెన్స్,ట్రాఫిక్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులైన ఏపిఎస్‌పి పోలీసులను తిరుమల అశ్వనీకి తరలించారు. వీరంతా తిరుమలలో ఆలయం ప్రాంతంలో విధులు ముగించుకుని తిరుపతికి దిగుతుండగా ఈసంఘటన జరిగింది.

## యోగా సాధనతో శారీరక మానసిక ఆరోగ్యం

### ఆస్థానమండపంలో ఐటిబిపి బెటాలియన్‌తో అందరికీయోగా



**తిరుమల, జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యజీవితంలో యోగా సాధన చేసి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందాలని ఐటిబిపి ఇన్స్పెక్టర్ వైవి రెడ్డి సూచించారు. బుధవారం భారత ప్రభుత్వ హోంశాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో తిరుమల ఆస్థాన మండపంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 45 నిమిషాల పాటు యోగాచేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరికీ యోగా కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలి పారు. అంతకుముందు ఐటిబిటి యోగా శిక్షకులు యోగాసనాలు చేసి అవగాహన కల్పించారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.Short/NIT No.456/07/E/TO/2023-24, Dt.19-06-2023/Dt.20-06-2023

CC Drains, Roads, Culverts, Mollamamba statue, Community toilets, Horizontal split casing pumps with motors & Manning,O&M of HWW etc., under BPS, General funds & GGMP.

| | | |
|---|---|---|
| Approx. No.of works & Est.cost | 39 Works, Rs.162.58 Lakhs. | 18 Works, Rs.315.46 Lakhs. |
| Download start date & time | 22-06-2023 from 3.30 P.M. | 24-06-2023 from 3.30 P.M. |
| Download end date & time | 30-06-2023 upto 3.30 P.M. | 10-07-2023 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 30-06-2023 upto 4.00 P.M. | 10-07-2023 upto 4.00 P.M. |
| Bid opening date & time | 30-06-2023 after 4.30 P.M. | 10-07-2023 after 4.30 P.M. |

Contact Nos.9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in.

COMMISSIONER



**జిల్లా ఇన్‌చార్జిలు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు దిగువ తెలిపిన జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**జిల్లా ఇన్‌చార్జిలు కావలెను**

విజయనగరం, పార్వతీపురం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 28-06-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 9848997281, 8500297996

22-6Pg4 :Layout 1 6/22/23 12:17 AM Page 1



వార్త

నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము, విన్న దానిని దేనినీ నమ్మవద్దు.

- దీనా ములక్ క్రాక్

## ఎన్నాళ్లీ చిలక జోస్యం?

రూపం, వేషం, భావంకంటే చెప్పేమాటలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉంటాయో దాన్నిబట్టి వ్యక్తులపై కానీ, సంస్థలపైకానీ నమ్మకం విశ్వాసం ఏర్పడి అభిమానం పెరిగి అనుకరణీయంగా అవుతాయి. బాధ్యతలు పెరిగే కొద్దీ మాటలకు విలువ పెరుగుతుంది.సంస్థలైతే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కోట్లాది రైతాంగ కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన వాతావరణ పరిశీలన కేంద్రం ఎందుకోఏమోకాని సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. కోట్లాది మందిరైతులను తప్పుతోవ పట్టించడానికి కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడంలేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైనసమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్న మాట వాస్తవం.ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాలపట్ల రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ సరైన సమాచారం ఎందుకు ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. ఈ యేడాది సకాలంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎంతోముందుగానే అంచనాలు వేసింది. కానీ రోహిణికార్తెతో ఆరంభం కావాల్సిన వానా కాలం వర్షాల జాడలేకపోవడంతో ఈసారి మృగశిర కార్తె పూర్తికావస్తున్న దశలో వానలు తెలుగు రాష్ట్రాలను తాకు తున్నాయి. కర్ణాటక, ఎపి సరిహద్దుల్లో తిష్టవేసిన నైరుతి రుతుపవనాల కదలిక ప్రారంభమైందని గురువారం తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగానైనా ప్రవేశించినా ఏమేరకు వర్షపాతం అంది స్తాయో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈ యేడాది మే చివరివారంలో రుతుపవనాలు కేరళ రాష్ట్రంలోకి ప్రవేశించి జూన్ మొదటి వారంలో తెలుగురాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయనే అంచనాలు తలకిందులయ్యాయి. ఇక్కడ మరో విషయం పంచాంగ కర్తలు ,మరికొందరు వేదపండితులు కూడా మొన్న ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం చేస్తూ ఈసారి మంచివర్షాలు కురుస్తాయని సెలవిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమం లో పోటీపడి పాలకులను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడమే కాదు వారి నాయకత్వంలో నెలకు మూడు వానలు కురుస్తాయని, సుభిక్షంగా వర్ధిల్లుతుందని సెలవిచ్చారు. పంచాంగాల మీద చాలామందికి విశ్వాసం ఉండకపోవచ్చు. అందుకు వారికి ఉండే కారణాలు వారికి ఉన్నాయి. కానీ వందలాది కోట్ల రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న వాతావరణ పరిశీలన కేంద్రాల మాటేమిటి? సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న ఈ దశలో వర్షాలను సృష్టించి కురిపించలేకపోతే పోయారు కానీ ఎప్పుడు వస్తాయో అంచనా వేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు ఎన్నోసార్లు బయటపడింది. అమెరికా వంటి దేశాల్లో వాతావరణ శాఖ అత్యంత చేరువగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వింబుల్డన్ టెన్నిస్ క్రీడలకురించి అక్కడ వర్షాలుఎప్పుడు కురుస్తాయో ఎంతోముందుగా వాస్తవానికి దగ్గరగా అంచనాలు వేయగలుగుతున్నారు. భారత్‌లో మాత్రం ఈ పరిస్థితి ఎందుకు వస్తుందో సామాన్యులకు అంతుచిక్కని ప్రశ్నగా తయారైంది. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్రఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్రమైన నష్టం కలిగించడంతో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం ఆందోళనచెందింది అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫానులు, వరదలు, ఎండలతోపాటు రుతుపవనాలు, వర్షపాతాల వంటి సమాచారాన్ని ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడా నికి 1875లో కోల్‌కత్తా కేంద్రంగా వాతావరణ పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అంచెలంచెలుగా అభివృద్ధిచెంది శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇందుకోసం యేటా వందలాదికోట్లు వెచ్చిస్తున్నారు.అయితే అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపడం లేదనేది కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. మనదేశానికి సంబంధించి నైరుతి, ఈశాన్య రుతుపవనాలతోపాటు వాయువ్యరుతుపవనాలు కూడా వర్షాలు ఇస్తాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు అధికరాష్ట్రాలు నైరుతి ఈశాన్య రుతుపవనాల మీదనే ఆధారపడి ఉంటా యి. తెలంగాణ వరకు జూన్ నుంచి సెప్టెంబరు వరకు నైరుతి రుతుపవనాల మీదనే రైతులు ఆధారపడతారు. అయితే ఈకాలంలోనే ఐదారు అల్పపీడనాలు, వాయు గుండాలు ఏర్పడి వర్షాలు వస్తాయి.అందులో కొన్ని తుఫాన్లుగా మారి భారీ వర్షాలను కురిపిస్తాయి. ఈసారి నైరుతి రుతుపవనాలు ఆలస్యంకావడంతో ఆ ప్రభావం రైతులపై కొంతమేరకు పడింది. వేసిన కొద్దిపాటి మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. దీనికితోడు అకాల వర్షాలు కూడా రైతులకు ఇటీవల కాలంలో తీవ్రనష్టం చేకూరుస్తున్నాయి. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇప్పటికే దేశంలో అధిక శాతం జనాభా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంది. ఏదో కాకిలెక్కలు చెప్తున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై పాలకులు దృష్టి పెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను ఖచ్చితంగా అంచనా వేయగల శాస్త్ర పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. అంతేకానీ ఇదిగో అదిగో అంటూ కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసంకాదు.

# ఆహార కల్తీని కట్టడి చేయలేమా?

**ఆహార నాణ్యత ప్రమాణా లపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నిం టిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, విని యోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి.**



మేకిరి దామోదర్

మనిషిని నాశనం చేసేది అతని బుద్ధి. అందులో ఉద్భవించే ఆలోచనలే. శత్రువులు కానేకాదు. నాలుకకు ఇష్టమైన ఆహారం కాకుండా శరీరానికి అవసరమైన బలవర్ధకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. కానీ నేడు మనిషి ఉరుకులు పరుగుల జీవితం మూలంగా రెడీమేడ్ బయటి ఆహారానికి అలవాటు పడిపోవడంతో ఆ ఆహారానికి గిరాకీ పెరిగిపోతుంది. మహానగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ఆహార పదార్థాల విక్రయాలు భారీగా పెరిగిపోయాయి. ఎంతగా పెరిగిపోయాయి అంటే అడుగడుగునా రహదారుల వెంట ఎక్కడ పడితే అక్కడ బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లు, బార్ల ముందు తినుబండారాల సెంటర్లతో వినియోగదారులకు ఎలాంటి శ్రమ, ప్రయాస లేకుండా డబ్బులు పడేస్తే రెడీమేడ్‌గా తయారైన ఆహారాన్ని రాత్రి పగలు అనే తేడా లేకుండా అందిస్తున్నాయి. వినియోగదారులు అది కల్తీదని తెలిసో, తెలియకో మొత్తం మీద తింటున్నారు. ఈ తయారీదారులు ఏ జీవనోపాధి లేకపోవడంతో వినియోగదారుల విపరీతజిహ్వా చాపల్యం (నాలుక రుచి) కోరికల మేరకు అందిస్తున్నారు. ఇది ఇలాఉంటే మహానగరాలు, పట్టణాల ప్రజానీకం నిత్యం ఇంట్లో వంటలకు స్వస్తిపలికి ఉదయం టిఫిన్లు, సాయంత్రం మందు రాయుళ్లకు వేడి వేడి బజ్జీలు, మిర్చీలు, గారెలు, తదితర జంక్‌ఫుడ్, వెజ్, నాన్‌వెజ్, ఫాస్ట్‌ఫుడ్లతో కాలం వెళ్లదీస్తున్నారు. వీకెండ్ పార్టీల పేరిట కుటుంబ సమేతంగా రెస్టారెంట్లు జనాలతో కిటకిటలాడుతున్నాయి. ఇంతగా ప్రజలు ఆహారం కోసం ఇంట్లో తయారు చేసుకోకుండా రెడీమేడ్ స్పైసీ జిహ్వా చాపల్యం (నాలుక రుచి) కోసం నాణ్యతను పట్టించుకోకుండా ఆహారానికి అలవాటుపడుతూ ఈ విక్రయ కేంద్రాల వద్ద నిలబడి బార్లు కడుతుంటే, పొట్ట గడవడం కోసం ఈ వ్యాపారం చేస్తున్న వారు కొందరైతే వినియోగదారుల కోరికలే వ్యాపారంగా ఎంచుకొని ఆహార భద్రతకు, ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తూ పొట్ట కొడుతున్న వారు ఉన్నారు. పాలకులకు ప్రజారోగ్యంపై, వినియోగదారులకు ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాల మీద కనీస స్పృహ లేకుండాపోతుంది. బతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకోవచ్చు. కానీ ఏ వ్యాపారం చేయాలన్నా ఆ పరిధిలోని సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల వద్ద లైసెన్సులు, అనుమతులు తీసుకోవాలి. అంతేకాదు మరీ ఆహార పదార్థాల తయారీలో కల్తీలేని నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాల్సిన బాధ్యత ఆహార పదార్థాల వ్యాపారస్తులపై మెండుగా ఉంది. అలాగే వినియోగదారులకు పాలకులు ఆహార భద్రతను కల్పిస్తూ, కల్తీ ముప్పు నుండి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఉంది. ఒకవైపు వాతావరణంలో కాలుష్య కారకాలు పెరిగిపోయి ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారింది. మరోవైపు పాలకుల ఉదాసీనత, వినియోగదారుల విచ్చలవిడి రెడీమేడ్ ఫుడ్‌కు అలవాటుపడుతున్న తీరుతో కట్టడిలేని కల్తీ శృతిమించిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే విధంగా వ్యాపారస్తులు తెగబడుతున్నారు. ఆహార పదార్థాల తయారీలో నిలువలో, ప్యాకింగ్లో, వాటిలో వాడే నూనెలు, కారంపొడి, పిండి పదార్థాలు, పసుపు, మసాలా లాంటి వాటిలో కల్తీ కరాళనృత్యం చేస్తుంది. అధికారులు నిబంధనలకు పాతరేస్తూ నామమాత్రపు తనిఖీలు, పరిశీలించకుండానే లైసెన్సులు ఇవ్వడాలు జరుగుతుంది. లైసెన్సు లేకుండా నడుస్తున్న ఆహారపదార్థాల వ్యాపారం జోరును ఆపలేని పాలకుల కళ్ల ఉండీ



చూడలేని విధానాలతో కల్తీ ఆహార పదార్థాలు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. సోమరితనం, అమాయకత్వం, ఆరోగ్యంపై నిర్లక్ష్యంతో మూడించుల నాలుక రుచికి బానిసలై ప్రజలు కుమ్మేస్తున్నారు. పోనీ అవి తినేవారికైనా ఆహార పదార్థాల నాణ్యత గురించి తెలుసుకోవాలనే ధ్యాస లేదు. ఎందుకంటే వాళ్లకు అంత సమయం లేదు. ఆరోగ్యం మీద శ్రద్ధ లేదు. ఉంటే ఇంట్లోనే తయారు చేసుకునేవారు కదా! ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)వారు ఆహార భద్రతకు సంబంధించి మనదేశంలోని రాష్ట్రాలకు ఇటీవల ఇచ్చిన ర్యాంకులు ఇలా ఉన్నాయి. తెలంగాణ 15, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచాయి. దీనికి కారణం మన రాష్ట్రంలో ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండానే ఆహార పదార్థాలను విక్రయిస్తున్న సంస్థలైన హోటళ్లు, రెస్టారెంట్లు, తినుబండార విక్రయ కేంద్రాలు. అవి కూడళ్లలో రహదారుల పొడవునా ఉన్న బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, పానీపూరి, బజ్జీల బళ్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ మేరకు తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేయలేకపోవడంతో ఆహార కల్తీకి కట్టడి లేకుండాపోతుంది. 2021-22 సంవత్సరంలో విడుదల చేసిన ఆహార నాణ్యతసూచీలో దేశంలోని 17 పెద్ద రాష్ట్రాల్లో,మన తెలంగాణ రాష్ట్రానికి 15వ స్థానం దక్కడం చూస్తే కల్తీ వ్యాపారం ఏమేరకు నడుస్తుందో తెలిసిపోతుంది. ఈ ఆహార నాణ్యత సూచీలో వంద మార్కులకు గాను తెలంగాణకు 34.5 శాతం మార్కులు వచ్చాయి. అంటే మనరాష్ట్రంలో ఆహార నాణ్యత ప్రమాణాలు 34.5 శాతం ఉన్నట్లు లెక్క. తొలి మూడు స్థానాల్లో మొదటి స్థానం తమిళనాడు 82 శాతం, రెండోస్థానం గుజరాత్ 77.5 శాతం, మహారాష్ట్ర 70శాతంగా నిలిచాయి. ఆహార పదార్థాల తయారీలో నాసిరకం సరుకులు, కల్తీ నూనెలు వాడి నాణ్యత లేని వాటిని తక్కువ ధరలకు అమ్ముతూ ఆఫర్లు పెట్టడంతో ఎక్కువ మంది వినియోగదారులు ఆకర్షితులై ఇంట్లో వంటలు మానేసి ఎగబడితింటూ రోగాలబారినపడుతున్నారు. ఇలా కల్తీ ఆహారం మూలంగా గుండె, కాలేయం, చర్మ, మూత్రపిండాలు, స్పైసీ జంక్‌ఫుడ్ లాంటి వాటితో జీర్ణాశయ వ్యాధులు, అల్సర్లు, కేన్సర్ లాంటి వ్యాధులు వచ్చేఅవకాశాలు ఉన్నట్లు వైద్యులు అంటున్నారు. ఆహార భద్రతకు, కల్తీ ముప్పు నివారణకు తయారీ ప్రదేశాల్లో శుభ్రత, తనిఖీలు, నాణ్యత పర్యవేక్షణ చేయాల్సిన ఆహార తనిఖీ అధికారులు రాష్ట్రంలో 50మంది మాత్రమే ఉన్నారు. వారిలో జిహెచ్ఎంసిలో 26 మంది, మిగిలిన రాష్ట్రమంతా మరో 24 మంది పనిచేస్తుండటం గమనార్హం. సిబ్బంది కొరత మూలంగా కల్తీ వ్యాపారం మూడు పువ్వులు ముప్పైఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. మనదేశంలోని రాష్ట్రాల్లో ఆహార నాణ్యత సూచీలో తొలిస్థానంలో ఉన్న తమిళనాడులో తనిఖీ వ్యవస్థ పక్కాగా పనిచేస్తుంది. వారి విధానాల నుండి మన పాలకులు స్ఫూర్తిని పొంది ఆహార నాణ్యత ప్రమాణాలను పెంచాలి. మన రాష్ట్రంలోని ఈ శాఖ సిబ్బందిని, తనిఖీ అధికారుల నియామకాలను చేపట్టాలి. ప్రయోగశాలలు, శాంపిల్ పరీక్షలు పెంచి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ఆహార నాణ్యత ప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నింటిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, వినియోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి. ●

> యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.
>
> రామకృష్ణ పరమహంస



> ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.
>
> థామస్ ఫుల్లర్



# డిజిటల్ యుగంలో వ్యాధుల సంక్షోభం!

**బి. మధుపాళి**

నేటి ఆధునిక వేగవంతమైన యాంత్రిక డిజిటల్ తెరల జీవితాల్లో గుండెజబ్బులు, వెన్ను నొప్పులు, టైప్-2 మధుమేహం, కేన్సర్, ఉబ్బసం, కీళ్లనొప్పులు, అకాల మరణాలు, ఎముకల బలహీనతలు, కండరాలు బలహీనపడడం, కణజాల వ్యవస్థలు అవస్థపడడం, స్థూలకాయ సంబంధరుగ్మతలు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు లాంటివి సర్వసాధారణం అయ్యాయి. అందువల్లనే సిట్టింగ్ ఈజ్ కిల్లింగ్ (అల్ప చలన శీలత లేదా నిశ్చల స్థితి ప్రాణాంతకం) అనే నినాదం తరుచుగా తీవ్ర స్వరంతో వినిపిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 25 శాతం జనాభా రోజుకు 8 లేదా అంతకన్న ఎక్కువ గంటలు సీట్లకు అతుక్కుపోతున్నారని తెలుస్తున్నది. శారీరక వ్యాయామం కొరవడడంతో యేటా ఆరుశాతం మరణాలు సంభవిస్తున్నాయని,3.2 మిలియన్ అభాగ్యులు మరణిస్తున్నారని తెలుస్తున్నది. నిత్య జీవనశైలిలో శారీరక కదలికలు లేదా వ్యాయామాలు తగ్గడంతో అల్పచలన వ్యాధులు లేదా హైపోకైనెటిక్ డిసీజెస్ మానవాళిని ఉప్పెనలా ముంచనున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 'హైపో' అనగా 'అల్ప' అని, 'కైనెటిక్' అనగా 'చలనం' అని అర్థం చేసుకోవాలి. మన వయస్సు, అనువంశికత, లింగం లాంటివి మన చేతుల్లో ఉండవు. వాటిని మనం ప్రభావితం చేయలేం. ఇలాంటి చలనశీల రహిత జీవన విధానంలో ప్రతి ఒక్కరు కొన్ని మార్పులు చేసుకొన్న యెడల సంపూర్ణ ఆరోగ్య భాగ్యాలతో జీవితాలు సాఫీగా సాగుతాయని గమనించాలి. ప్రతి రోజు మన దైనందిన జీవితాల్లో కనీసం 30-60 నిమిషాల పాటు శారీరక వ్యాయామానికి తప్పనిసరిగా కేటాయించాలి. మన వయసు, ఆసక్తులను బట్టి కాలినడక, రన్నింగ్, మైదాన క్రీడలు, సైక్లింగ్, యోగా, ప్రాణాయామం, ధ్యానం, జిమ్ వ్యాయామాలు లాంటివి ఎంచుకొని తప్పనిసరిగా పాటించాలి. శారీరక శ్రమకు దూరమైతే హైపోకైనెటిక్ రుగ్మతలకు దగ్గరవుతామని తెలుసుకోవాలి. మనం నిత్యం తీసుకున్న ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయని గమనించాలి. అధిక సంతృప్త కొవ్వులు (సాచురేటెడ్ ఫాట్స్), అధిక లవణ వాడకం, అపరిమిత మాంసాహారం, కూరగాయలు, ఆకుకూరలను తక్కువగా తీసుకోవడం, చక్కర వాడకాన్ని తగ్గించడం లాంటి అసాధారణ ఆహారపు అలవాట్లు మన రుగ్మతలకు కారణం అవుతాయి. నిత్యం దినచర్యలో మార్పులు, పోషకాహారం తీసుకోవడంలో అశ్రద్ధ లాంటివి రోగాలకు దగ్గర చేస్తాయి.అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, అల్పసాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు, రక్తంలో గ్లూకోజ్, రక్తపోటు లాంటివి అనారోగ్య హేతువులుగా గుండె జబ్బులకు, మధుమేహ సమస్యలకు దారి తీస్తాయని మరిచిపోవద్దు. పొగతాగే దురలవాటుతో ఐదు రెట్ల గుండె జబ్బుల బారిన పడాల్సివస్తున్నదని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తూ హెచ్చరికలు చేస్తున్నాయి. పొగాకు దురలవాటుతో అధిక బిపి, కేన్సర్ లాంటి పలు ఇతర తీవ్ర జబ్బులు కలుగుతాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటుకు దూరం అయితే హైపోకైనెటిక్ వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలుస్తున్నది. తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన వ్యక్తుల్లో హైపోకైనెటిక్ వ్యాధుల సమస్యలు పలు రెట్లు పెరుగుతాయి. తీవ్ర ఒత్తిడితో హృద్రోగ సమస్యలు, వెన్ను నొప్పులు దరి చేరతాయని మరువకుండా జాగరూకతతో ఉండాలి. నిత్యం శారీరక శ్రమలేదా వ్యాయామం చేయని యెడల ఆరోగ్య సంక్షోభం ఏర్పడి వైద్యఖర్చులు పెరగడం,పేదరిక ఊబిలోకి జారకపోవడం జరుగుతుందని గమనించాలి. మన జీవనశైలిలో శారీరక కదలికలకు చోటివ్వడం, అనవసర హైరానాకు తావివ్వకుండా, క్రమశిక్షణ కలిగిన ఆరోగ్యకర సమాజస్థాపనకు మనం కూడా కారణం అవుదాం.ఆరోగ్యభారతాన్ని నిర్మించుకుందాం.కాలుష్యం, గ్రీన్‌కవర్ తగ్గడం, మోటారు వాహన రవాణాకు మొగ్గుచూపడం,తీరిక సమయాల్లో డిజిటల్ తెరల విషవలయంలో దూరం, క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్ సౌకర్యాలు లోపించడం లాంటి కారణాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి.●

## ప్రజావాక్కు



### క్షీణిస్తున్న శాంతి భద్రతలు!

రాష్ట్ర పాలనా రాజధానిగా విశాఖపట్టణాన్ని రాష్ట్ర పాలకులు ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో అధికార పార్టీకే చెందిన విశాఖ పార్లమెంట్ సభ్యుని కుటుంబ సభ్యులు కిడ్నాప్‌కు గురికావడం, ఆ దరిమిలా సదరు పార్లమెంటు సభ్యుడు తన వ్యాపార కార్యకలాపాలను విశాఖలో ముగించి హైదరాబాద్‌కు తరలుతున్నట్లు ప్రకటించారు. చాలాకాలం నుంచి నరసాపురం పార్లమెంటుసభ్యులు రఘురామకృష్ణంరాజు ప్రాణహాని భయంతో ఢిల్లీలోనే తలదాచుకుంటున్నారు. ఈవిధంగా పార్లమెంటు సభ్యులకే రక్షణ లేకుంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలు పొట్టకూటి కోసం, వ్యాపార కార్యకలాపాల కోసం పెద్దఎత్తున రాష్ట్రంనుంచి తరలిపోతున్నారు. అ

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతుల సమస్యలను తీర్చాలి

రైతులు పండించిన ఆహార ధాన్యాలకు మద్దతు ధర విషయంలో యేటా ప్రభుత్వానికి, రైతాంగానికి వివాదం తలెత్తుతోంది. ఈ యేడాది రాజకీయ కారణాల వలన కొద్ది రోజుల క్రితం వరి, వాణిజ్య పంటల మద్దతు ధరను పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే పెరిగిన పెట్టుబడి వ్యయంతో పోలిస్తే ప్రభుత్వం పెంచిన మద్దతు ధర ఏపాటిదంటూ రైతులు పెదవి విరిచారు. పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో ప్రభుత్వంఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తల డిమాండ్లను అంగీకరిస్తోందనీ,వ్యవసాయదారుల విషయంలో అన్యాయం చేస్తోందని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరి సాగు వ్యయం ఎకరానికి 38వేల రూపాయలు అవుతుండగా, కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 22 వందల రూపాయలు ఏమాత్రం సరిపోదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పక్షుల దాహం తీర్చుదాం

ఎండాకాలం ముగిసినా ఇంకా ఎండలు దంచికొడుతున్నాయి.జూన్ మూడోవారంలో కూడా ఎండలు మరీ విపరీతంగాఉన్నాయి.ఫలితంగా భూమిమీద అనేక జీవరాసులు దాహానికి ఆహారానికి తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో సంఘజీవిగా మనిషి పక్షుల దాహం, ఆకలి తీర్చేందుకు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలి. ఎవరి ఇంటి దగ్గర వారు పక్షుల కోసం నీటి పాత్రల్ని ఏర్పాటు చేసి తిండి గింజల్ని చల్లి వాటి దాహం, ఆకలి తీర్చండి.

- ముక్కుపల్లిసాగర్, సిద్దిపేటజిల్లా

### భద్రతా మండలిని విస్తరించాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణుఆయుధాలు ఉండకూడదు. వీటితోపాటు పది తాత్కాలిక సభ్య దేశాలుకూడా ఉంటాయి.వాటికి వీటో అధికారంఉండదు.కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించినా ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ, బ్రెజిల్ దేశాలు జి-4 కూటమిగా ఏర్పడ్డాయి. వీటి చేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### సాగునీరు పారేదెలా?

విత్తనాలు, నారుమళ్లలేకుండా,ముందుగానే సాగునీరు విడుదలచేసి అదేదో పెద్ద ఘనకార్యంగా అమాత్యులు భావిస్తున్నారు. మరల మరమ్మత్తులు, వర్షాలు వెనకాడడంతో నీటి విడుదలనిలుపుచేశారు.ఎప్పుడు,ఎంతనీరు వదులుతారో తెలియదు. చెప్పరు. గతనాలుగు సంవత్సరాలుగా పెద్ద పెద్ద జలాశయాలు మొదలుకొని పంటకాలువల వరకు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా డెల్టాలో కాలువల లాకులు, షట్టర్లు తుప్పుపట్టి పనిచేయడం లేదు. డ్రెయిన్లు, కాలువలు వ్యర్థ పదార్థాలతో నిండిపోయి పంట పొలాలకు సాగునీరు పారే పరిస్థితి లేదు. పాలకులు ఆర్భాటపు ప్రకటనలు తప్పిస్తే క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏమిటో విచారణ చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల రైతులను మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తుంది.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పదవుల గౌరవం పోతుంది!

రాష్ట్రంలో మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్చరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్య సమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలు చదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. విద్యావంతులు కుసంస్కారులు ప్రజాప్రతినిధు లు కాకుండా అప్రమత్తం

# పదేళ్లలోనే సర్వతోముఖాభివృద్ధి సాధించిన రాష్ట్రం

**జుర్రు నారాయణ యాదవ్**

సుదీర్ఘపోరాటమనంతరం తెలంగాణ సాకారం అయింది. నేడు దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంది. ఈ దశాబ్ది కాలంలో తెలంగాణ ఎన్నో లక్ష్యాలను సాకారం చేసుకుంది. దాశరథి గారు ఆకాంక్షించిన కోటి రత్నాల వీణను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు భగీరథ ప్రయత్నంతో సాకారం చేశారు. వలసల జిల్లా పాలమూరుకే నేడు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నాయి. కరవు కోరల కబంధహస్తాలలోని పాలమూరు ఎటు చూసినా పచ్చని పొలాలతో ' భూమికే రంగేసినట్లు' అనే పాటను తలపిస్తుంది. తెలంగాణ వస్తే చిమ్మచీకట్లు అలుముకుంటాయని, విద్యుత్ సంక్షోభం ఏర్పడి రైతులకు, పారిశ్రామికవేత్తలకు కరెంటు కష్టాలు ఏర్పడతాయని అబద్ధపు విష ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచింది. పల్లెల్లో, పట్టణాల్లో, పరిశ్రమల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పారిశ్రామిక రంగం అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కుతుంది. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశ సగటును తలదన్నేలా తలెత్తుకొని నిలబడింది. సినిమాలో తెలంగాణ భాష, రౌడీల భాషగా చూపించే రోజులు పోయి హీరోల భాషగా మారింది. ఈ దశాబ్ది కాలంలోనే తెలంగాణ తన చరిత్ర, సాంస్కృతిని పునర్నిర్మాణం చేసుకోవడం ప్రారంభించి ఈ దశాబ్ది కాలం నుంచే మనకు మాత్రమే ఉన్న ఒక ప్రత్యేక సాంస్కృతిక పండుగ బతుకమ్మను దేశానికే కాదు యావత్ ప్రపంచానికి తెలియచేస్తూ ఖలీఫా బుర్జ (దుబాయిలోని ప్రపంచంలోనే ఎత్తైనభవనం)పైప్రదర్శించగలిగింది. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అవకాశం కల్పించిన రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసి రుణం తీర్చుకుంది. దుర్గంచెరువు తీగల వంతెనతో, రింగురింగులు తిరిగిన ఫ్లైఓవర్ బ్రిడ్జిలతో, అందమైన భవనాలతో, నగరానికి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ మెట్రోరైళ్లతో డల్లాస్‌ను తలపించేలా అభివృద్ధి చెందింది హైదరాబాద్ ఈ దశాబ్ది కాలంలోనే. కొత్త రాష్ట్రానికి తగ్గట్లు సరికొత్త సెక్రటేరియేట్ నిర్మించుకొని సమీకృత పాలనకు శ్రీకారం చుట్టింది. పాలన వికేంద్రీకరణ కోసం పరిపాలన సంస్కరణలు ప్రతిపాదిస్తూ 10 జిల్లాలను 33 జిల్లాలకు పెంచి పాలనను ప్రజల ముందుకే తెచ్చారు కెసిఆర్ గారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కెజి టు పిజి విద్యా విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 299 మాత్రమే ఉన్న గురుకులాలను సుమారు ఒకవెయ్యివరకూ నెలకొల్పి ఆంగ్ల మాధ్యమంలోబోధిస్తూ గురుకుల వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అందులో సుమారు 4.5 లక్షల వరకు విద్యార్థులు 475 కెజిబివిలలో సుమారు 1.5 లక్షల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.అధునాతనమైన వసతులు, ఆధునిక ల్యాబ్‌లు, అత్యాధునిక కంప్యూటర్ సౌకర్యాలు, మంచి



గ్రంథాలయం,మంచి ఆటస్థలం, పరిశుభ్రమైన కిచన్‌షెడ్లు, చక్కటి డైనింగ్‌హాల్స్ మొదలైన వసతులతో గురుకులవ్యవస్థ అంతర్జాతీయ రికార్డులు నెలకొల్పులా పరుగులు తీస్తుంది. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో సంవత్సరానికి ఒక్క విద్యార్థికి సుమారు ఒకలక్ష 20వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అట్టడుగు పేదవారికి కూడా అభివృద్ధిఫలాలు అందాలంటే ఆంగ్ల విద్య అవశ్యకతను గుర్తించి అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించింది. దీంతో పాఠశాల రూపురేఖలు మార్చడానికి మన ఊరు- మనబడి పథకాన్ని ప్రవేశపెడుతూ 7,289 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మొదటి విడతలో 9,123 పాఠశాలలకు 3,497కోట్ల రూపాయలు,రెండవ విడతలో 9,123 పాఠశాలకు, మూడవ విడతలో 7,826 పాఠశాలకు మిగిలిన నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. తెలంగాణ పల్లెల్లో బుక్కెడు మంచినీళ్ల కోసం మహిళలు గంటల తరబడి నిరీక్షించేవారు. వారానికి ఒకసారి కూడా మంచినీళ్లు వచ్చేవి కావు. ముఖ్యమంత్రి ఆలోచన నుంచి వచ్చిన మిషన్ భగీరథ ఈ రోజు పల్లెల్లో, పట్టణాల్లో నిరంతరం సురక్షిత మంచినీటి సరఫరాతో దేశానికే ఆదర్శంగా నిలిచింది. కాకతీయులూ, కుతుబ్ షాహిలా,నిజాం షాహిలా అభివృద్ధి నమూనాను కొనసాగిస్తూ మిషన్ కాకతీయతో నేడు రాష్ట్రవ్యాప్తంగా చెరువులు కళకళలాడుతున్నాయి. ఉత్తరాన గోదావరి ఉరకలకు కళ్లెం వేస్తున్న కాళేశ్వరం, దక్షిణాన కృష్ణమ్మ పరుగులకు పగ్గలేస్తున్న పాలమూరు ప్రాజెక్టులు తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చుతున్నాయి. తెలంగాణ పల్లెలు, పట్టణాలు పచ్చదనం పరిశుభ్రతలో పతాకస్థాయిలో నిలుస్తూ అవార్డులు, రివార్డులతో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. ఐటి రంగంలో వృద్ధిపథంలో ప్రయాణిస్తూ ప్రపంచస్థాయి అగ్రసంస్థలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనే దుస్థితిలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు ఆధునిక హంగులను కల్పించి ఆరోగ్య రంగంలో దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తుంది. ఏడు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి నేడు ముప్పైయినాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వ వైద్యరంగం బలోపేతం అయింది. రైతు సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని, రైతు అభివృద్ధే దేశ అభివృద్ధి అని గుర్తించిన కెసిఆర్ రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతు కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నారు. 'గల్లీ చిన్నది గరిబోల్ల కథ పెద్దది' అన్న పాటలోని పేదవారి ఇంటి కష్టాలు ఎరుగని ముఖ్యమంత్రి డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పేదవారి సొంత ఇంటికలను సాకారం చేస్తున్నారు.ఆడపిల్ల పెళ్లికష్టాలు తెలిసిన కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబార్క్‌తో ప్రతి ఇంటికి మేనమామ అయ్యారు.జీవితాంతం కష్టపడినా తనకోసం రూపాయి మిగిలించుకోలేని, అవసానదశలో అష్టకష్టాలు పడుతున్న వృద్ధులకు ఆసరా పెన్షన్‌తో ఆదుకుంటున్నారు. దివ్యాంగుల, ఒంటరి మహిళ లకు, వృత్తి కళాకారులకు పెన్షన్ మంజూరు చేస్తూ సంక్షేమంలో ప్రపంచానికే పాఠాలు నేర్పుతుంది తెలంగాణ. గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ,గౌడ కులస్తులకు కల్లుగీత పెన్షన్, దళితులకు దళితబంధు, బిసికుల వృత్తులకు లక్ష రూపాయల చేయూత ఇలా సబండ వర్గాలకు చేయూతనిస్తుంది తెలంగాణ. ఏలక్ష్యం కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందో ఈ దశాబ్ది కాలంలో ఆ లక్ష్యాలను సాధించి సర్వతోముఖాభివృద్ధి తో ముందుకు సాగుతుంది తెలంగాణ. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

22-06Pg5:Layout 1 6/22/23 12:18 AM Page 1



# మకరసంక్రాంతి రోజు అయోధ్య రామమందిరం సంప్రోక్షణ

## ఆలయ ట్రస్టు కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా

**న్యూఢిల్లీ, జూన్ 21:** అయోధ్య రామమందిరంలో వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ ప్రధాన మందిరంలో సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని మకర సంక్రాంతిరోజున జరిగే ఈకార్యక్రమంలోప్రధానిమోడీని ఆహ్వానిస్తున్నట్లు రామ్‌మందిర్ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఈ సంప్రోక్షణ కార్యక్రమం పది రోజులపాటు జరుగు తుంది. ఈ వేడుకను ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యక్షప్రసారానికి ఏర్పా ట్లు చేస్తున్నట్లు మిశ్రా తెలిపారు. అయోధ్య రామ



మందిర నిర్మాణం నమూ నాను ఆయన విడుదల చేసారు. మందిరం దిగువ అంతస్తు మొత్తం అక్టోబరు నాటికి పూర్తి అవుతుందని, ఈ మొత్తం ప్రాంతం రామ్‌కథకోసం నాలుగు అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేంతవరకూ రిజర్వుచేస్తామన్నారు. దిగువ అంతస్తులోనే 360అడుగులు పొవడు, 235 అడుగుల వెడల్పు ఉన్న కట్టడం పూర్తవుతోందని, దిగువభాగంలో 160 స్తంభాలు,మొదటి అంతస్తులో 132 ఉంటాయన్నారు. రెండో అంతస్తులో 74 సంతభాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఐదు మండపాలు,గర్భగుడి దర్శనమార్గం ఏర్పాటుచేసామన్నారు. నాలుగు లక్షల క్యూబిక్ అడుగుల రాళ్లు, మార్బుల్ రాజస్థాన్‌నుంచి వచ్చినవాటిని వినియోగించామన్నారు. మొత్తం టవర్ 161 అడుగుల ఎత్తుగా ఉంటుందని, స్టీల్, ఇటుకలు వినియోగంలేని మందిరం నిర్మాణం అవుతున్నదన్నారు. నాగారాశైలిలో ఈ మందిరనిర్మాణంజరుగుతోందని, 46 టేకుతో చేసిన ద్వారాలు ఉంటాయన్నారు. పవిత్ర మందిరం ప్రధాన ద్వారా బంగారం పూతతో నిర్మితం అవుతుందన్నారు. కొత్త మందిరం కనీసం వెయ్యేళ్లపాటు నిలుస్తుందని మిశ్రా తెలిపారు. ప్రధాన మందిరం మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉందని మొత్తం మందిరప్రాంగణం తొమ్మిది ఎకరాల కాంప్లెక్స్ అని అన్నారు. రామాయణాన్ని వర్ణించే చిత్రాలతో గోడలు ఉంటాయని, మందిరానికి ఏర్పాటుచేసిన మూడు గేట్లు, మందిర శిఖరం బంగారుపూతతో ఉంటుందని మిశ్రా వివరించారు.

టెంపుల్ కాంప్లెక్స్‌లో యాత్రీకుల వసతి కేంద్రం, ప్రదర్శనశాల, ప్రాచీన గ్రంథాలు, పరిశోధన కేంద్రం, ఆడిటోరియం, గోశాల, క్రతువులు నిర్వహించే వేదశాల, పరిపాలనా భావనాలు, అర్చకులకు వసతి కూడా ఉంటుందన్నారు.



# రేపు పాట్నాలో ప్రతిపక్షాల భేటీ

**న్యూఢిల్లీ, జూన్21:** విపక్షాల ఐక్యతకు తొలి అడుగు ఈ నెల 23న పడనుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన 15 ప్రతిపక్షాల నేతలు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఇంట్లో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు జరిగాయని సమాచారం. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో బిజెపిని కలిసికట్టుగా ఎదుర్కొనే విషంపై ఈ భేటీలో చర్చించ నున్నారు. పాట్నాలోని నితీశ్‌కుమార్ అధికారిక నివాసం నెక్ సంవాద్ కక్షాలో జరగనున్న ఈ సమావేశానికి కాంగ్రెస్, టిఎంసి, ఆప్, ఎన్సీపి, ఎస్పీ, ఎన్సీ తదితర పదిహేను పార్టీల అధినేతలు, ముఖ్యనేతలు హాజరుకానున్నారు. ఇందుకోసం విపక్ష నేతలంతా పాట్నాకు చేరుకుంటారని సమాచారం. శుక్రవారం ఉదయం 11 గంటలకు సమా వేశం ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని జెడియూ వర్గాలు వెల్లడించాయి. తొలుత నితీశ్‌కుమార్ కీలక ప్రసంగం చేస్తారు. మోడీ పాలనలో దేశం ఎదుర్కొంటున్న సమస్యలపైన, విపక్షాలు ఐక్యతపైనా ప్రధానంగా మాట్లాడనున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, ఆప్ చీఫ్ కేజ్రీవాల్ మాట్లాడుతారు. ఈ సమావేశానికి హాజరయ్యే నేతలు వరు సగా నితీశ్ కుమార్ (జెడియు), మల్లికార్జున్‌ఖర్గే (కాం గ్రెస్), రాహుల్ గాంధీ (కాంగ్రెస్), మమతాబెనర్జీ (టిఎంసి), అర్వింద్ కేజ్రీవాల్ (ఆప్), శరద్‌పవార్ (ఎన్సీపి), ఉద్ధవ్ థాక్రే (శివసేన), అఃలేశ్ యాదవ్ (సమాజ్‌వాది), ఫరూఖ్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), మెహబూబా ముఫ్తీ( పిడిపి).

# ప్రధానిపేరు చెప్పలేదని వరుడిని వద్దన్న వధువు

## పెళ్లిమరుసటిరోజే తమ్ముడిని వివాహమాడిన యువతి

**ఘాజీపూర్(యుపి):** జూన్ 21: నేటితరం యువతీయువకుల్లో విషయ పరిజ్ఞానం లేకపోతే అటు వధువు అయినా ఇటు వరుడు అయినా ఇట్టే పెళ్లిళ్లను రద్దుచేసుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో ఇదే సంఘటన జరిగింది. భారతప్రధానమంత్రి ఎవరు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాడని అవమానంగా భావించిన వధువు ముందురోజు చేసుకున్న పెళ్లిని రద్దుచేసుకుంది. అంతేకాకుండా ఆతడి తమ్ముడిని మనువాడి అందరినీ విస్తుపోయేలా చేసింది. ఘాజీపూర్‌లో శివశంకర్ అనే వ్యక్తితో రంజన అనే యువతి పెళ్లి ఈనెల 11న జరిగింది. మరుసటిరోజు ఉదయం పెళ్లివేడుకల్లో భాగంగా వధువు ఇంట్లోచిన్న కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంజన చెల్లెలు ఆమె సోదరుడితో వరుడు మాటలు కలిపాడు. ఈ సందర్భంగా దేశప్రధాని ఎవరని రంజన సోదరి శివశంకర్‌ను ప్రశ్నించింది. దీనికి శివశంకర్ సమాధానం చెప్ప లేకపోవడంతో పెళ్లికి వచ్చిన బంధువులు ఆతడిని హేళనచేసారు. ఇదంతా చూసిన వధువు రంజన అవమానంగా భావించింది. శివ శంకర్‌తోపెళ్లిని రద్దుచేసుకుని అక్కడికక్కడే ఆతడి తమ్ముడు అనంత్‌ను పెళ్లిచేసుకుంది.

# పాక్ వర్సిటీల్లో హోలీ నిషేధం

**ఇస్లామాబాద్, జూన్ 21:** పాకిస్థాన్ ఉన్నత విద్యాసంస్థల్లో హోలీ వేడుకలను నిషేధించింది. ఆదేశ ఉన్నత విద్యాకమిషన్ మంగళవారం ప్రత్యేక మార్గదర్శకాలు జారీచేస్తూ దేశవ్యాప్తంగా వర్సిటీ క్యాంపస్‌లలో హోలీ వేడుకలు నిర్వహించకూడదని ఆంక్షలు ప్రవేశపెట్టింది. కమిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ షైష్టా సోహైల్ మాట్లాడుతూ సర్వసమానత్వ సామా జానికి ఎలాంటి భిన్న వేడుకలు అడ్డంకి కారాదని చెపుతూ వివిధ జాతులు, మతాలు,సంస్కృతి సాంప్ర దాయాలు సమ్మిళిత సమాజానికి దోహదం చేసేవిధంగా ఉండాలని, అన్ని జాతుల విశ్వాసాలను కూడా పాక్ గౌర విస్తుందని చెపుతూనే ఇక నిర్దిష్టమైన విధానంల నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు వారి స్వప్రయోజనాల కోసం ఈ వేడుకలను వేదిక చేసుకోకూడదని, అందు వల్లనే అన్ని ఉన్నతవిద్యా సంస్థలు కూడా ఇలాంటి వేడుకల నిర్వహణకు దూరంగా ఉండాలని కోరారు. దేశ ప్రతిష్ట గుర్తింపు, సామాజిక విలువలను పరిగణనలోనికి తీసుకుని వారి విద్యార్థులు, బోధనా విభాగం ముందు విద్యాభ్రివృద్ధికి కృషిచేయాలని, మేధోపరమైన చర్చలు కొన సాగాలని, అంతేకాకుండా ఉద్రిక్తతలకు తావిచ్చే అదనపు కార్యక్రమాలకు వేదికలు కాకూడదని అన్నారు. అందువల్లనే వర్సిటీల్లో హోలీపై ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఇస్లామాబాద్‌లోని క్వైద్ ఇ ఆజమ్ యూనివర్సిటీలో విద్యార్థులు నిర్వహించిన హోలీ వేడుకలు వైరల్ కావడంతో విద్యామండలి స్పందించింది.





# గొలుసులతో బంధించి కూలీలతో వెట్టిచాకిరీ

**ముంబయి, జూన్21:** మహారాష్ట్రలోని ఉస్మానాబాద్‌లో అమానవీయ ఘటన వెలుగు చూసింది. బావులు తవ్వడం కోసం మూడు నెలల క్రితం వెళ్లిన కూలీలతో సంతోశ్ జాదవ్, కృష్ణ శిండే అనే కాంట్రాక్టర్లు దారుణంగా ప్రవర్తించారు. రాత్రి సమయంలో కూలీలు ఎక్కడికీ పోకుండా వారిని గొలుసులతో బంధించారు. రోజుకు 12 గంటలు పని చేయించి ఒకసారి మాత్రమే భోజనం పెట్టేవారు. మలమూత్ర విసర్జన కూడా వారు తవ్వే బావిలోనే చేయమనేవారు. ఆ మలాన్ని మళ్లీ బకెట్లకు ఎత్తించి బయటకు పోయించేవారు. హింగోలీకి చెందిన 12 మంది కూలీల చేత ఇలా చేయించి ఒక్క రూపాయి కూలీ కూడా ఇవ్వలేదు. ఇలాగే బందీలుగా ఉంచి బావులు తవ్వించేవారు. ఈ కూలీల్లో ఒకరు తప్పించుకుని పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు దాడులు నిర్వహించి 11 మంది కూలీలను బావుల నుంచి బయటకు తీసి వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో ఇద్దరు కాంట్రాక్టర్లు సహా నలుగురిని అరెస్ట్ చేశారు.

# స్టార్ హోటల్‌లో 603 రోజులు బస 58 లక్షల బిల్లు ఎగ్గొట్టి పరార్

**న్యూఢిల్లీ, జూన్21:** ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఒకరోజు ఉండాలన్నా సామాన్యులకు ఖరీదైన వ్యవహారం. అలాంటిది ఒక వ్యక్తి ఏకంగా ఏడాదిన్నరకు పైగా ఉన్నాడు. అదీ బిల్లు చెల్లించకుండానే. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా జరిగింది అదే. ఈ వ్యవహారంపై తాజాగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్‌లోని వివరాల ప్రకారం ఐజిఐ ఎయిర్‌పోర్టుకు సమీపంలోని ఏరోసిటీలో రోజెట్ హౌస్ అనే ఫైవ్‌స్టార్ హోటల్ ఉంది. దీంట్లో అంకుశ్ దత్తా అనే వ్యక్తి 2019 మే 30న ఒకరోజు నిమిత్తం చేరాడు. కానీ దాన్ని ఆయన 2021 జనవరి 22 వరకు పొడిగించుకుంటూ వచ్చాడు. మొత్తం 603 రోజులు ఉన్నాడు. చివరకు బిల్లు చెల్లించకుండానే తప్పించుకున్నాడు. ఫలితంగా అతను రూ.58 లక్షలు హోటల్‌కు బకాయిపడ్డాడు. దీనికగాను హోటల్ సిబ్బందిలో కొంత మంది అంకుశ్ దత్తాకు సహకరించినట్లు హోటల్ ప్రతినిధి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ మేరకు హోటల్ లాగిన్ సాఫ్ట్‌వేర్, అకౌంట్స్‌లో భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలిపారు. వాస్తవానికి ఒక వ్యక్తి బిల్లు చెల్లించకుండా తన స్టేను 72 గంటలకు పైగా పొడిగించుకుంటు ఆ విషయాన్ని వెంటనే సిబ్బంది హోటల్ సిఇఒ, ఫైనాన్షియల్ కంట్రోలర్ దృష్టికి తీసుకెళ్లాలి. కానీ, ఈ విషయాన్ని ఎవరూ పై స్థాయికి తీసుకెళ్లలేదని సదరు వ్యక్తి వెల్లడించారు. ఈ వ్యవహారం మొత్తంలో హోటల్ చెకిన్ సాఫ్ట్‌వేర్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించే ప్రేమ్ ప్రకాశ్ అనే ఉద్యోగి హస్తం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇతడు కావాలనే దత్తా బకాయి బిల్లులను ఇతర పెండింగ్ బిల్లులతో కలిపి రిపోర్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే నిందితుడికి అనుకూలంగా అనేక నకిలీ బిల్లులను సృష్టించినట్లు తెలిపారు. మధ్యలో అంకుశ్ మూడు సార్లు వరుసగా రూ.10 లక్షలు, రూ.7 లక్షలు, రూ.20 లక్షలు విలువచేసే చెక్కులను ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ అవి బౌన్స్ అయినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కూడా సిబ్బంది దాచిపెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో హోటల్ ప్రతినిధి పేర్కొన్నారు. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నేరం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీనిపై ఇంకా లోతైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 92 - మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 92 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,671 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,987మంది కోలుకోగా 1786 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,898 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,702కి చేరగా,80,21,010మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,878కి చేరింది. అందులో 68,33,834మంది కోలుకున్నారు. 71,938మంది మరణించారు.

# ఆదిత్య థాక్రే, సంజయ్ రౌత్ సన్నిహితుల ఇళ్లలో ఇడి సోదాలు

**ముంబై, జూన్ 21:** కొవిడ్ సమయంలో ఫీల్డ్ ఆసుపత్రుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు ముంబైలోని 15 చోట్ల దాడులు నిర్వహించారు. వీటిల్లో ఐఎఎస్ అధికారి సంజయ్ జైస్వాల్ ఇల్లు, శివసేన యుబిటి వర్గం నేత ఆదిత్య థాక్రేకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సూరజ్ చవాన్ గృహం కూడా ఉన్నాయి. దీంతోపాటు మరోనేత సంజయ్‌రౌత్ మిత్రుడు సుజిత్ పాట్‌కర్ ఇంట్లో కూడా ఇడి తనిఖీలు చేస్తోంది. కొవిడ్ ఫీల్డ్ ఆసుపత్రి కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈ గాలింపు జరుగుతోంది. గతంలో జైస్వాల్ థానే కమిషనర్‌గా విధులు నిర్వహించారు. దీంతోపాటు కొవిడ్ సమయంలో ముంబై డిప్యూటీ కమిషనర్ పదవిలో కూడా పనిచేశారు. ఈ కేసుకు సంబంధించి జనవరిలో బిఎంసి కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్ వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. ఇక సుజిత్ పాట్‌కర్‌పై గతంలోనే ఇడి మనీలాండరింగ్ అభియోగాలను నమోదు చేసింది. హెల్త్‌కేర్ రంగంలో ఎటువంటి అనుభవం లేకపోయినా, కొవిడ్ సమయంలో అతడికే ఫీల్డ్ ఆసుపత్రి కాంట్రాక్టు దక్కింది. దీనిపై గతేడాది బిజెపి నేత కీర్తి సొమయ్య ఆజాద్ మైదాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. దీని ఆధారంగా లైఫ్‌లైన్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, పాట్‌కర్, అతడి ముగ్గురు సన్నిహితులపై కేసులు నమోదు చేశారు. తప్పుడు విధానంలో వీరు ఫీల్డ్ ఆసుపత్రుల కాంట్రాక్టులు దక్కించుకొన్నారన్నవి అభియోగాలు.



# మణిపూర్‌లో దారుణ పరిస్థితులు

## ఆయుధాలు చేపట్టి బంకర్లలో నివసిస్తున్న ప్రజలు

## 45 రోజులుగా మండుతున్న రాష్ట్రం

**ఇంఫాల్, జూన్ 21:** హింసాత్మక ఘటనలతో గత 45 రోజులుగా కంటిమీద కునుకులేకుండా గడుపుతున్న మణిపూర్ ప్రజలు ఇప్పుడు ఆయుధాలు చేతబట్టి బంకర్లలో తలదాచుకుంటున్నారు. జాతుల మధ్య ఘర్షణతో మే 3 నుంచి అట్టుడుకుతున్న రాష్ట్రంలో పరిస్థితులు రోజురోజుకు మరింత దిగజారుతున్నాయి. కుటుంబాలను, ప్రాణాలను, ఊళ్లను కాపాడుకునేందుకు కుకీ, మెయిటీ తెగల ప్రజలు ఇప్పుడు ఆయుధాలతో బంకర్లలో తలదాచుకుంటున్నారు. కాలేజీ కుర్రాళ్లు, ఉద్యోగస్తులు ఇప్పుడు అన్నీ పక్కనపడేసి తమ గ్రామాల రక్షణకు ఆయుధాలు చేపబట్టారు. యువత స్వచ్ఛందంగా ఆయుధాలు చేపట్టగా, పెద్దలు గ్రామాల్లో పహారా కాస్తున్నారు. మహిళలు వారికి వండిపెడుతూ పిల్లలను రక్షించుకుంటున్నారు. జాతుల మధ్య చెలరేగిన ఈ ఘర్షణల్లో ఇప్పటి వరకు 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా దాదాపు 2వేల ఇళ్లు, దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. 50వేల మంది ప్రాణాలు అరచేత పెట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ఆర్మీ, అస్సోం రైఫిల్స్, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసులు, మణిపుర్ పోలీసులు పెద్ద ఎత్తున మోహరించినప్పటికీ, రాష్ట్రంలో ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. అల్లర్లు తీవ్రంగా ఉన్న కంగ్‌పోక్సి జిల్లాకు చెందిన 48యేళ్ల మాజీ సైనికోద్యోగి బాబీ సింగ్ తన కుటుంబాన్ని వేరే ప్రాంతానికి పంపించేసి ఆయన మాత్రం తుపాకులు కాల్చడంలో యువతకు శిక్షణ ఇస్తున్నారు. 21యేళ్ల కాలేజీ కుర్రాడు గ్రామాన్ని రక్షించుకునే పనిలో పడ్డాడు. ఇలాంటి పరిస్థితి ఒకటి వస్తుందని తానెప్పుడూ ఊహించలేదని వాపోయాడు. ఇంచుమించు ఇలాంటి పరిస్థితులే కుకీ గ్రామాల్లోనూ ఉన్నాయి. హోవోపు గుయెటి అనే ప్రైవేట్ ఉపాధ్యాయుడు తుపాకి, పేలుడు పదార్థాలు ధరించి తిరుగుతున్నాడు. ఇప్పుడు తనకు ఏడుపు తప్ప మరేమీ మిగలలేదని కన్నీరుపెట్టుకున్నాడు. మణిపుర్‌లో ఏ గ్రామంలో చూసినా ఇప్పుడు ఇలాంటివి సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి.





# నాలుగు రోజులు కూడా నిలవని సఖ్యత

## జిన్‌పింగ్‌ను నియంతతో పోల్చిన బైడెన్

**వాషింగ్టన్, జూన్ 21:** అమెరికా-చైనా మధ్య ఆదివారం కుదిరిన సఖ్యత రోజుల్లోనే మాయమైపోయింది. ఇరు దేశాల నేతలు పరస్పరం నిందించుకొంటున్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను నియంతగా అభివర్ణించారు. అంతేకాకుండా ఈ యేడాది మొదట్లో నిఘా బెలూన్‌ను పేల్చివేసిన సమయంలో ఆయన ఇబ్బందిపడ్డాడని బైడెన్ వెల్లడించారు. చైనాతో సంబంధాలను కుదుట పర్చేందుకు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ బీజింగ్‌లో పర్యటించిన రోజుల్లోనే ఈ వ్యాఖ్యలు రావడం విశేషం. 'ఈ యేడాది రెండు కార్ల సైజులోని నిఘా పరికరాలతో ఉన్న బెలూన్‌ను పేల్చి వేయించాను. ఆ సమయంలో ఆయన ఇబ్బందిపడ్డారు. బెలూన్ వెళ్లాల్సి చోటుకు వెళ్లలేదు. దాని తప్పింది. అది అక్కడ ఉందని ఆయనకు తెలియదు. ఏం జరుగుతుందో వారు తెలుసుకోలేని స్థితిలో ఉంటే, ఇలాంటివి నియంతలకు పెద్ద ఇబ్బందికర పరిస్థితిగా మారతాయి' అని బైడెన్ కాలిఫోర్నియాలో జరిగిన నిధుల సేకరణ కార్యక్రమంలో పేర్కొన్నారు. చైనా ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంని వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న పోటీ వివాదంగా మారకుండా చూసుకోవాలని నిర్ణయించారు. ఈ పర్యటనపై బైడెన్ మాట్లాడుతూ, ఇరు దేశాల సంబంధాలు సరైన మార్గంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. బ్లింకన్ పర్యటనలో ఇరు దేశాల సంబంధాల మధ్య పురోగతి కనిపించిందన్నారు. కానీ చైనా నుంచి మాత్రం ప్రతికూల ప్రకటన వచ్చింది. భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనపై చైనా అక్కసు వెళ్లగక్కింది. బీజింగ్‌కు వ్యతిరేకంగా న్యూఢిల్లీని ఒక అడ్డుగోడలా ఉపయోగించు కోవాలని వాషింగ్టన్ భావిస్తోందని తీవ్ర పదజాలం ఉపయోగించిన విషయం విదితమే.

# ఒడిశా రైలు ఘటన దర్యాప్తులో కీలక పరిణామం

## పరారీలో ఉన్న ఉద్యోగిని పట్టుకున్న సిబిఐ

**భువనేశ్వర్, జూన్21:** దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చిన ఒడిశా రైలు ప్రమాద ఘటన దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పరారీలో ఉన్న సిగ్నల్ జూనియర్ ఇంజనీర్ అమీర్‌ఖాన్‌ను సిబిఐ అధికారులు పట్టుకున్నారు. అనంతరం తదుపరి విచారణను జరుపుతున్నారు. కేసు విచారణలో భాగంగా గతంలో అమీర్‌ఖాన్‌ను ప్రశ్నించిన అధికారులు మరోసారి విచారణ జరిపేందుకు వెళ్లగా ఇంటికి తాళం వేసి ఉంది. దాంతో ఆ ఇంటిని సీజ్ చేసిన సిబిఐ అధికారులు వేట కొనసాగించి ఎట్టకేలకు అమీర్‌ఖాన్ ఆచూకీ గుర్తించారు. అసలు రైలు ప్రమాదం జరగడానికి కారణాలేంటి. దానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం గతంలోనే అమీర్‌ఖాన్‌ను సిబిఐ ప్రశ్నించింది. అయితే ఆ తర్వాత అమీర్‌ఖాన్‌పై సిబిఐ బృందానికి పలు అనుమానాలు ఉండగా అతని కదలికలపై నిఘా వేసింది. దీంతో మరోసారి ప్రశ్నించేందుకు వెళ్లగా అతను కుటుంబంతో సహా పారిపోయాడని గుర్తించారు. దీంతో సోరో ప్రాంతంలో అన్నపూర్ణ రైసు మిల్లు వద్ద ఉన్న అమీర్‌ఖాన్ అద్దె ఇల్లును సీజ్ చేశారు. అమీర్‌ఖాన్ స్వస్థలం సహా మిగిలిన వ్యక్తిగత వివరాలను సిబిఐ అధికారులు బయటికి వెల్లడించలేదు. అనంతరం సోరో ప్రాంతంలోని తెంటెయ్ ఛక్‌లో ఉన్న బాహనాగా స్టేషన్ మాస్టర్ ఇంటికి సైతం సిబిఐ వెళ్లింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైల్వేస్టేషన్‌లో అమీర్‌ఖాన్ సిగ్నల్ జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. అయితే రూళ్ల రాకపోకల విషయంలో సిగ్నల్ ఇంజనీర్ల పాత్ర కీలకంగా ఉంటుంది. సిగ్నల్స్, ట్రాక్ సర్క్యూట్‌లు, పాయింట్ మెషీన్‌లు, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లతో సహా సిగ్నలింగ్ పరికరాల రిపేరింగ్, నిర్వహణ వంటి వాటిని ఈ సిగ్నల్ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటారు. దీంతో దర్యాప్తులో కీలకంగా భావిస్తున్న సిగ్నల్ ఇంజనీర్‌ను సిబిఐ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలోనే అమీర్‌ఖాన్ పారిపోవడతో ఇప్పటికే అతనిపై సిబిఐ అధికారులకు ఉన్న అనుమానాలు మరింత తీవ్రమయ్యాయి.



# ఉగ్రవాదులకు అండగా చైనా భారత్ మండిపాటు

**న్యూఢిల్లీ, జూన్ 21:** పాకిస్థాన్ కేంద్రంగా విద్రోహ చర్యలకు పాల్పడుతున్న లష్కరే తోయిబా ఉగ్రవాది సాజిద్ మిర్‌ను నిషేధిత వ్యక్తుల జాబితాలో చేర్చకుండా చైనా అడ్డుపుల్ల వేసింది. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. చైనాపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అనేక సభ్యదేశాలు మద్దతు ఇచ్చినప్పటికీ, ఈ ప్రతిపాదన విజయవంతం కాకపోతే, గ్లోబల్ కౌంటర్ టెర్రిజం ఆర్కి టెక్చర్‌లో నిజంగా ఏదో తప్పు ఉందని నమ్మడానికి మాకు న్యాయమైన కారణాలున్నాయి. అల్పమైన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను నిషేధిత జాబితాలో చేర్చలేకపోతే, మనకు ఉగ్రవాదంపై పోరాడే నిజమైన సంకల్పం లేనట్టే అని చైనాపై తీవ్రంగా మండిపడింది. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా ఉగ్ర ముఠాలో సాజిద్ మీరు 2001 నుంచి కీలక సభ్యుడిగా పనిచేస్తున్నాడు. 2006 నుంచి 2011 వరకు ఈ ముఠా విదేశాల్లో జరిపిన దాడులకు మీర్ ఇంఛార్జ్‌గా వ్యవహరించాడు. 2008లో ముంబైలో చోటు చేసుకున్న 26/11 పేలుళ్లలో ఇతడే కీలక సూత్రధారి. అతడిపై అమెరికా 5 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది. కాగా గతంలో సాజిద్ మీర్ చనిపోయినట్లు పాకిస్థాన్ ప్రచారం చేసింది. కానీ పశ్చిమ దేశాలు నమ్మలేదు. అతడి మృతిపై ఆధారాలు చూపించాలంటూ డిమాండ్ చేశాయి. దీంతో వెనక్కి తగ్గిన పాక్, గత యేడాది జూన్‌లో అతడికి 15యేళ్ల జైలు శిక్ష విధించింది. మరోపక్క భారత్ సాజిద్‌ను మోస్ట్‌వాంటెడ్ జాబితాలో చేర్చింది. సాజిద్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలని కోరుతూ భారత్, అమెరికా సంయుక్తంగా ఓ ప్రతిపాదననూ సిద్ధం చేశాయి. దీనిని ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలికి చెందిన్ ఆల్‌ఖైదాపై ఆంక్షల కమిటీ' సమావేశంలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించగా చైనా అడ్డుకుంది.





# ఇంజనీర్‌పై చేయి చేసుకున్న మహిళా ఎమ్మెల్యే

**ముంబయి, జూన్21:** మహారాష్ట్రలో ఓ మహిళా ఎమ్మెల్యే అందరి ముందు ఓ ఇంజినీరును దూషించడమే కాకుండా చెంప ఛెళ్లుమ నిపించారు. ఇందుకు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. థానే జిల్లా మీరా భయందర్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని ఆక్రమణనలు అధికారులు నేలమట్టం చేశారు. వీటి కూల్చివేతతో వర్షంలో చిన్నారులు, వృద్ధులు రోడ్డున పడ్డారంటూ మీరా భయందర్ ఎమ్మెల్యే గీత భరత్ జైన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలను ఎలా కూలుస్తారంటూ ఇద్దరు ఇంజినీర్లపై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న జూనియర్ సివిల్ ఇంజినీర్ శుభమ్ పాటిల్‌పై చేయిచేసుకున్నారు. కాషిమిరాలోని పెంకర్‌పదా ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలను శుభమ్ పాటిల్ ఆధ్వర్యంలో కూల్చివేశారు. వర్షం కురుస్తున్నప్పుడే కూల్చివేతలు చేపట్టడంతో ఓ ఆరునెలల చిన్నారి, వృద్ధులు వర్షంలో తడిసి ముద్దయ్యారు. సమాచారం అందుకున్న గీతా జైన్ ఇంజనీర్లు శుభమ్ పాటిల్, సోనీతో వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో శుభమ్‌పై చేయి చేసుకున్నారు.

# హోండురస్ మహిళా జైలులో మారణహోమం - 41 మంది కాల్చివేత

**టెగుసిగలప్ప, జూన్21:** హోండురస్ మహిళా జైలులో చెలరేగిన అల్లర్లు 41 మంది ప్రాణాలు తీశాయి. మరెంతోమంది గాయపడ్డారు. 26 మంది మహిళలు అగ్నికి ఆహుతికాగా, మిగతా వారిలో కొందరిని కాల్చి, కత్తితో పొడిచి చంపేశారు. హోండురస్ రాజధాని టెగుసిగలప్పకు 50 కిలోమీటర్ల దూరంలోని టమారా జైలులో ఈ దారుణం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఏడుగురు ఖైదీలకు టెగుసిగల్ప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటివరకు 41 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఫోరెన్సిక్ బృందం తెలిపింది. హింస తర్వాత జైలు నుంచి పలు తుపాకులు, పెద్ద పెద్ద కత్తులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హింసాకాండపై హోండురస్ అధ్యక్షుడు సియోమరా కాస్ట్రో విచారం వ్యక్తం చేశారు. జైలులో ఆధిపత్యం కలిగిన మరాస్ వీధి ముఠాల పనేనని అన్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. బారియో 18 ముఠా జైలులోని ఖైదీల సెల్ బ్లాకుల్లోకి చొరబడి కొందరిని కాల్చి చంపింది. మరికొందరిని తగలబెట్టింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి



## తమిళనాడులో నేటినుంచి 500 మద్యంషాపులు బంద్

**చెన్నై,జూన్ 21:** తమిళనాడు రాష్ట్రం మొత్తంగా గురువారం నుంచి 500 రిటైల్ లిక్కర్‌షాపులు మూతపడనున్నాయి. అసెంబ్లీలోచేసిన ప్రకటన మేరకు మొత్తం లిక్కర్‌షాపులను మూసివేయాలని ఉత్తర్వులు జారీచేసినట్లు తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ప్రకటించింది. ఇడి అరెస్టుచేసిన మంత్రి సెంథిల్ బాలాజీ గత ఏప్రిల్‌లోనే అసెంబ్లీలో ఈ ప్రకటన చేసారు. ప్రభుత్వరంగపరిధిలోపనిచేస్తున్న తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈఉత్తర్వులు అమలుకానున్నాయి. తమిళనాడుముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చేసిన ప్రకటన మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు గత ఏప్రిల్ నెల 20వ తేదీనే విడుదలయ్యాయి.

# వైఎస్ షర్మిలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నాం

## - కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 లక్షల వరకు బ్యాంకు లోన్లు రద్దు - టిడిపి, వైఎస్సార్సీ మేనిఫెస్టోల కంటే కాంగ్రెస్ మేనిఫెస్టోనే బెటర్ - సీఎం వైఎస్ జగన్ అవినీతిపై కేంద్రం ఎందుకు స్పందించ లేదు - కాంగ్రెస్ నేత తులసి రెడ్డి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కాంగ్రెస్ పార్టీలోకి హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి వెల్లడించారు. దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తెగా గౌరవించి, కాంగ్రెస్ పార్టీకి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను గుర్తుంచుకుని వైఎస్ శర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన వెల్లడించారు. అయితే వైఎస్ శర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని ఆమె స్వయంగా చెప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ తరుపున ఏఐసిసి నుంచి కానీ, ఎపి కాంగ్రెస్ పార్టీ తరుపున కానీ ఎలాంటి సమాచారం తమ వద్ద లేదన్నారు. తాను కూడా వైఎస్ శర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నట్లు సోషల్‌మీడియాలోనూ పత్రికల్లో ప్రచారం జరుగుతున్నట్లు నేను కూడా మీ మాదిరిగానే చూశానని, తనకు ఎలాంటి అధికారిక సమాచారం లేదని విలేకర్లు అడిగిన ప్రశ్నకు తులిసరెడ్డ సమాధానం ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టిడిపి మేనిఫెస్టోల కంటే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఎంతో బెటర్ అన్నారు. వాళ్ల మేనిఫెస్టోల గురించి ఆ రెండు పార్టీలు డప్పు కొడుతూ గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనే ఎంతో బెటర్ అని ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్నదాతలను ఆదుకునే విధంగా ఆరు లక్షల వరకు వ్యవసాయ బ్యాంకు రుణాలను రద్దు చేస్తామని ఇదొక్కటి చాలు టీడీపీ, వైసీపీ మేనిఫెస్టోల కంటే బ్రహ్మాస్త్రం లాంటిదని ఆయన వెల్లడించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తామని ఆయన వివరించారు. జాతీయ స్థాయిలో రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానం ఆంధ్రప్రదేశ్‌కు దక్కిందన్నారు. అప్పుల ఊబి నుంచి రైతులను బయటకు తెచ్చేందుకు 6 లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500లకే వంట గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6వేల చొప్పున సంవత్సరానికి 70వేల రూపాయలు ఇస్తామని ఆయన వెల్లడించారు. అదే విధంగా రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమలు పెరిగే విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాను అమలు చేస్తామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్తీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేస్తామన్నారు. అదే విధంగా విభజన చట్టంలో పేర్కొన్న అనేక సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయని అలాంటి వాటిలో కడపలో ఉక్కు కర్మాగారం, విశాఖ, విజయవాడలో మెట్రో రైలు, విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే పరిష్కరిస్తామన్నారు. ఈ విధంగా వైసీపీ, టీడీపీ మేనిఫెస్టోల కంటే ఎంతో గొప్పగా ఉన్న కాంగ్రెస్ మేనిఫెస్టోను గుర్తించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**సీఎం వైఎస్ జగన్ అవినీతిపై కేంద్రం ఎందుకు స్పందించ లేదు :** బిజెపి, వైసీపీ పార్టీల వ్యవహారం చూస్తే కేంద్రంలో దోస్తీ, రాష్ట్రంలో కుస్తీ పోటీలు అన్నట్లు ఉందని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇతర రాష్ట్రాల్లో బిజెపి తన అధికారాన్ని ఉపయోగించి ఇడి (ఎన్‌ఫోర్స్‌టమెంట్ డైరెక్టరేట్), సిబిఐలను ప్రయోగించి దాడులు చేస్తోందని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలపై స్పందించడం లేదని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై ఏపి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతోందని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదు లేకపోయినప్పటికీ విచారణల పేరుతో ఇక్కట్లకు గురి చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చట్టానికి లోబడే మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై విచారణ చేసినట్లు విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. విలేకర్ల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ సాకే శంకర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డి.వాసు, ఇతర నాయకులు రవికృప రామానాయుడు, నిశంత్‌రెడ్డి, పి.ఓబిరెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢం సారె సమర్పణలో వెల్లువెత్తిన భక్తబృందాలు



**ఇంద్రకీలాద్రి, జూన్ 21, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహారాజ మండపము 6వ అంతస్థులో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మూర్తి శ్రీ కనకదుర్గమ్మకు సారె సమర్పించడానికి శ్రీ కనకదుర్గ లలితాపారాయణ బృందం 300 మంది భక్తులతో చిట్టినగర్‌లోని నగరాల దేవాలయమైన శ్రీ సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి గుడి నుండి సంస్థ అధ్యక్షులు లింగిపిల్ల అప్పారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులతో 200 మంది బృంద సభ్యులు, నరస రావుపేట నుండి రమా దేవి బృందం మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందములు వారు మొత్తం 700 మందికి పైగా బృందం సభ్యులతో సారె సమర్పణకు రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించారు. అమ్మవారి దర్శనమునకు భుజముపై తీసుకు వచ్చిన దివ్యాంగుడికి అమ్మవారి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దర్శన ఏర్పాట్లు గావించారు.

**- అమ్మ సేవలోమంత్రి పినిపే విశ్వరూప్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు స్వామిఅమ్మవార్ల దర్శనార్థం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కుటుంబ సభ్యులతో రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, అలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. కార్యక్రమ ములో ఆలయ ఏఈవో పి.గురుప్రసాద్ ఎండో మెంట్ డిప్యూటీ కమీషనర్ రత్నంరాజు, ట్రస్టు బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ సహాయ ఈవో పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అమెరికా ప్రముఖులతో మోడీ బిజీబిజీ!

**న్యూయార్క్, జూన్ 21:** అమెరికాపర్యటనలో భాగంగా న్యూయార్క్‌నగరానికి చేరుకున్న ప్రధానిమోడీకి ఘనస్వాగతం లభించింది. అమెరికా పర్యటన మొత్తం బిజీగా గడిపారు. వివిధ కంపెనీల సిఇఒలు, మేధావులు, విద్యావేత్తలు, నోబెల్ పురస్కారగ్రహీతలతోను, ఆర్థికరంగ నిపుణులు, కార్పొరేట్‌ప్రతినిధులతో అత్యంత బిజీగా గడిపారు. ప్రధానిమోడీతో టెస్లా అధిపతి ఎలాన్‌మస్క్ కలిసారు.మోడీతో భేటీ తర్వాత ఆయన ప్రధానిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇన్వెస్టర్లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా సత్వరమే భారత్‌కు తమ టెస్లా వస్తుందని, భారత్‌లో పెట్టుబడులకు తాము సిద్ధమేనని ప్రకటించారు. ఇంధనరంగంనుంచి ఆధ్యాత్మికతవరకూ భిన్న అంశాలపై చర్చలుజరిగాయని, మోడీతో మరోసారి భేటీ కావడం ఎంతో గౌరవంగా ఉందన్నారు. అలాగే ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్‌గ్రహీత పాల్‌ర్రోమెర్‌తో కూడా భేటీ అయ్యారు. మానవజీవితాలు మరింత మెరగయ్యేందుకు సాంకేతికత ఏవిధంగా దోహదపడుతోంది అన్న అంశంపై మన నగరాలను మరింతసుస్థిరంగా ఎలా తీర్చిదిద్దగలమనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. అలాగే రచియత ఇన్వెస్టర్ రే డాలియోతోకూడా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంస్కరణలపై చర్చించడంతోపాటు భారత్‌తోమరింతపెట్టుబడులుపెట్టాలని డాలియోను మోడీ కోరారు. ప్రముఖ పరిశోధకుడు రాబర్ట్ ఎఫ్ దుర్‌మ్యాన్‌తో కూడా మోడీ చర్చలుజరిపారు. భారత్‌లో బౌద్ధమతం, ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లు ఎదుర్కొనేందుకు బౌద్ధ మతం ఏవిధంగా దోహదపడుతుందన్న అంశాలను చర్చించారు. అలాగే ప్రముఖ ఖగోళ శాస్త్రజ్ఞుడు నీల్ టైసన్‌తోకూడా భేటీ అయిన మోడీ అంతరిక్ష రంగంలో సంస్కరణలకోసం భారత్ తీసుకుంటున్న చర్యలు ఈరంగంవైపు యువతను ప్రోత్సహించేందుకు చేస్తున్న కృషి ఇతర అంశాలపై మాట్లాడినట్లు మోడీ తెలిపారు. విద్యావేత్తల బృందంతో కూడా మోడీ సమావేశం అయ్యారు. భారత్‌లో విద్యారంగం పటిష్ఠంచేసే అంశాలపై వారి అభిప్రాయాలను కోరారు.



జాతీయ విద్యావిధానంపై వారికి తెలిపినట్లు మోడీ ట్వీట్‌చేసారు. వైద్యరంగనిపుణులతో చర్చించిన మోడీ భారత్‌లో ఆరోగ్యవ్యవస్థ అమలవుతున్న తీరుతెన్నులు, మరింత మెరుగుపరిచే మార్గాలపై అభిప్రాయాలు కోరారు. వైద్యరంగంలోప్రవేశపెట్టిన సంస్కరణలు సాంకేతికతను ఉపయోగించి క్షయవ్యాధులవంటి వ్యాధులనిర్మూలనకు జరుగుతున్న కృషిని వివరించానని మోడీ తెలిపారు. మేధావులతో జరిగిన భేటీలో పరిస్థితులకు అనుగుణంగా విధివిధానాల రూపకల్పనపై చర్చించినట్లు వెల్లడించారు. భారత్‌లో వస్తునన సానుకూల మార్పులు వాటిలో యువతపాత్రగురించి మేధావులకు వివరించినట్లు మోడీ ట్వీట్‌చేసారు. అమెరికా ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌తోకలిసి నేషనల్ సైన్స్ ఫౌడేషన్‌ను మోడీ సందర్శిస్తారు. అక్కడ భారత అమెరికా విద్యార్థులతో భేటీ అయ్యారని శ్వేతసౌధం ప్రకటించింది. వాటితోపాటే మోడీ న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి కేంద్ర కార్యాలయంలోజరిగే యోగాడే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత కాలమానం ప్రకారం ఉదయం ఎనిమిదినుంచి తొమ్మిది గంటలవరూ జరిగింది. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మోడీ నివాళులర్పించాక యోగాడేనుప్రార:భించారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలోని నార్త్‌లాన్‌లో ఈ యోగాడే కార్యక్రమాలుజరిగాయి. 180 దేశాలప్రతినిదులు యోగాడేలో పాల్గొన్నారు.

# కోనేరులను అందంగా తీర్చి దిద్దుతాం

## అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న పట్టణంలోని నారదపుష్కరణి,జయరామారావువీధిలోని వైష్ణవ కోనేరులను కొత్త అందాలు సంతరింపజేయటానికి ఆహ్లాందంగా మార్చుతామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.బుధవారం చైర్మెన్ ఇఇ నూకారత్నంతో కలసి కోనేరులను పరిశీలించారు. పురాతనమైన కోనేరుల్లోని వైష్ణవ కోనేరు వద్ద రాత్రి వేళల్లో అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో స్పందించిన చైర్మెన్ శ్రీనివాసులు అధికారులతో కలసి పర్యటించారు. అక్కడి పరిస్థితిని పరిశీలించారు. శ్రీకాళహస్తి పట్టణం రాజుల పాలనలో సాగింది. గతంతో ఇక్కడ నాలుగుమాడావీధుల్లో ఒకటి నగరి వీధిగా ఉండేది. పాతికేళ్ళ క్రితం వరకు కూడా ఇక్కడ రాజుల నివాసమున్న భవనాలు, అంతేకాక అద్దాల మహల్ ఉండేది. అలాగే పట్టణానికి చుట్టూ భూగర్భ జలాలు సజావుగా ఉండటానికి రాజులు కోనేరులను తవ్వించారు.ఈ నేపథ్యంలో దేవస్థానంకు అనుబంధంగా పట్టణ నడిబొడ్డులోని బాబూ అగ్రహారం వద్ద 'నారద పుష్కరణి' జయరామారావు వీధిలో వైష్ణవ కోనేరును ఏర్పాటు చేసారు. నారద పుష్కరిణిలో ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి అమ్మవార్లను తెప్పోత్సవం నిర్వహిస్తారు.అలాగే ఆడికృత్తిక సందర్భంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి తెప్పోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక వైష్ణవ కోనేరులో తై అమావాస్య సందర్భంగా శ్రీ ప్రసన్న వరదరాజస్వామి వారి తెప్పోత్సవాలు నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది. 1992కి పూర్వం ఈ కోనేరులో శిథిలావస్థకు చేరుకున్నాయి. అప్పటి పాలకులు శాంతారాంజెపవార్, బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలు ప్రాధాన్యతను గుర్తించి మరమ్మత్తులు చేయించారు. పాడుపడిన కోనేరుల్లా ముళ్ళ పొదలు, పాములకు నిలయంగా ఉన్న వాటిని వాడుకలోకి తెచ్చారు.చుట్టు ఫెన్సింగ్ వేయించారు. కానీ పర్యవేక్షణ కొరవడింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుంబంధంగా ఉన్న నారదపుష్కరణి, వైష్ణవ కోనేరులను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నూకారత్నంతో కలసి పరిశీలించారు. ఈ రెండు కోనేరులను ఆధ్మాత్మిక చింతనతో కూడిన వాతావరణం కల్పించాలని పరిశీలించారు. ఇక్కడ వృద్ధులకు వాకింగ్ ట్రాక్‌గాను ప్రతి రోజూ ఆధ్యాత్మిక ప్రసంగాలు,అలాగే ధార్మిక కార్యక్రమాలు నిర్వహణకు నైరుతి మూల వేదిక ఏర్పాటు చేయాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని యువతీయువకులకు సంగీతం,నృత్యం,నాట్యం,యోగా శిక్షణకు అనుకూలంగా వేదికను రూపకల్పన చేయాలని సూచించారు.ఇక కోనేరులోపల లైటింగ్‌తో పాటు సౌండ్ సిస్టమ్‌ను ఆధునీకరణ చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని కోరారు.ఈ మేరకు ఇఇ నూకారత్నం తమ శాఖకు ధర్మకర్తల మండలి చైర్మెన్ ప్రతిపాదనలను అంచనాలు తయారుచేయాలని సూచించారు.ఇక కోనేరుల చుట్టు కన్నుల విందుగా కుండీలను ఏర్పాటు చేసి పచ్చదనం పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,సెక్యూరిటిని నియమించినట్లు వివరించారు.పరిశీలనలో చైర్మెన్ శ్రీనివాసులు, సభ్యులు పసల సుమతి,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఏఇఇ రాజేశ్వరి, వర్క్ ఇన్సెపెక్టర్ బాలాజి సుదర్శనం రెడ్డి, మాజీ కౌన్సిలర్ కంఠాఉదయ్‌కుమార్,ముదిరాజ్ భాస్కర్, యతి రాజులు,పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కనకదుర్గ లలిత పారాయణ బృందం ఆషాఢం సారె

**విజయవాడ, జూన్ 21, ప్రభాతవార్త :** శ్రీ కనకదుర్గ లలిత పారాయణ పారాయణ బృందం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో కొలువైన కనకదుర్గమ్మకు కొత్తగుళ్ల సమీపంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆర్యవైశ్య కళ్యాణ మందిరం నుండి కేరళ డప్పు, సన్నాయి మంగళ వాయిద్యాల నడుమ శ్రీ కనకదుర్గ లలిత పారాయణ పారాయణ బృందం అధ్యక్షులు గ్రంధి రాము, రాధికాలు ఆషాడం సారె సమర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, కన్యకా పరమేశ్వరి కమిటీ సభ్యులు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కమిటీ పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ , కేసరి నాగమణి, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పోలేపల్లి సుబ్బు, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు కన్యకాపరమేశ్వరి సత్రం అధ్యక్షుడు మరియు కార్యదర్శులు బచ్చు వెంకట లక్ష్మీ వరప్రసాద్, బయన రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గ లలిత పారాయణ పారాయణ బృందం ఆధ్వర్యంలో ఆషాడమాస సారె సమర్పించడం హర్షనీయమని, లోకకళ్యాణార్ధం ప్రతి కుటుంబం అమ్మవారికి సారె సమర్పించి, జగన్మాత అనుగ్రహం పొందాలని కోరారు. అనంతరం గ్రంధి రాము, రాధికమాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ఆషాడ మాసం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో దుర్గమ్మకు సారె సమర్పిస్తున్నామన్నారు. వారంలో రెండు రోజులు దుర్గమ్మ సన్నిధిలో వందలాది భక్తులచే పారాయణం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్తీక మాసంలో అమ్మవారికి 10లక్షల గాజులు సమర్పిస్తున్నామని తెలిపారు.

# అందరి ఆశీస్సులతో 1700 కిలోమీటర్లు పాదయాత్ర చేశా

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**వెంకటగిరి, జూన్ 21, ప్రభాతవార్త:** అందరి ఆశీస్సులతోనే యువగళం పాదయాత్ర 1700 కిలోమీటర్లు నడిచానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర డక్కిలికి 1700 కిలోమీటర్లు రావడంతో మైలురాయిని ఆయన ఆవిష్కరించారు. 1700 కిలోమీటర్ల పైలాన్ ఆయన పరదా తొలగించి ఆవిష్కరించారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంతో అలవోకగా 1700 కిలోమీటర్లు నడిచినట్లు లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర ప్రజా శ్రేయస్సు కోసమేనని తెలిపారు. అడుగడుగునా గ్రామాల్లో ఆయనకు హారతులు పట్టి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహాయాదవ్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులుంరెడ్డి, నాయకులు మస్తాన్‌యాదవ్, చంచలబాబుయాదవ్, జి.నాగేశ్వరరావు, కోటేశ్వరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాలన్నీ ఏకమైనా పాలకపక్షం మళ్లీవైస్సార్సీదే

## - రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** మరో పదినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఆంధ్రప్రదేశ్ రాజకీయ దృశ్యంలో ఎలాంటి గందరగోళం లేదని, ముఖ్యంగా పాలకపక్షమైన వైకాపా కిందటి రెండు సాధారణ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటరిగానే ముందుకెళ్తుందని రాజ్యసభ సభ్యుడు , వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఈ అంశంపై సోషల్‌మీడియాలో అనేక విషయాలు వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడే గుండె నిండా ఉన్న ఆత్మవిశ్వాసం, పాలక పార్టీగా అవతరించాక, వైకాపాలో రెట్టింపయ్యిందన్నారు. సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలోగానీ, ఆయన పార్టీలోగానీ, వచ్చే ఎన్నికలపై ఎలాంటి అస్పష్టత లేదా గందరగోళం ఏమాత్రం కన్పించవని అన్నారు. అయోమయం, ఎటూ తేల్చుకోలేని పరిస్థితులు, ఇవన్నీ తెలుగుదేశం, ఇతర ప్రతిపక్షాల్లోనే దర్శనమిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభకు జరిగే 16వ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం తెదేపాకు, ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతినిధ్యం లేని మరో రెండు పార్టీలకు మధ్య ఎన్నికల పొత్తు గురించి దాదాపు ఏడాది నుంచి మీడియాలో ఊహాగానాలు, చర్చలు నడుస్తూనే ఉన్నాయని, ఈవిషయంలో ఏదీ తేలకుండా సస్పెన్స్ కొనసాగుతోందని అన్నారు. అయితే ప్రతిపక్షాల ఎత్తులు, జిత్తులు ఏమాత్రం పట్టించుకోకుండా పాలకపక్షమైన వైకాపా పూర్తిగా పాలనపైన, ప్రజాసంక్షేమంపైనే గత నాలుగేళ్లుగా దృష్టి కేంద్రీకరించిందని, ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత జననేత వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్, వరుసగా రెండు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించినట్టుగానే నవ్యాంధ్ర ప్రదేశ్‌లో కూడ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైకాపా వరుస విజయాలతో అధికారం కైవసం చేసుకుంటుందనే మాట సర్వత్రా విన్పిస్తోందన్నారు. మీడియా, ఎన్నికల నిపుణులు, రాజకీయ పండితులు సైతం ఎపి పాలనపక్షానికి దాని సంక్షేమ కార్యక్రమాల పట్ల తిరుగులేని ప్రజాదరణుందని, జనం తీర్పు మరో రెండు దశాబ్దాల వరకూ వైకాపా పక్షానే ఉంటుందని అంచనా వేస్తున్నారని అన్నారు. ఎపిలో వైకాపాకు, ప్రభుత్వానికి అత్యధిక తెలుగు ప్రజానీకానికి సుపరిపాలన అందించటం, తాము రూపొందించి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించటం మినహా మరో ధ్యాస లేదనేది రాజకీయ చైతన్యం ఉన్న ఎవరిని అడిగినా చెబుతారని విజయసాయిరెడ్డి చెప్పారు. ఈ ఏడాది ప్రవేశపెట్టిన 2023-24వార్షిక బడ్జెట్‌లో ప్రత్యక్ష ప్రయోజన (నగదు) బదిలీ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.54,000 కోట్లకు పైగా సొమ్ము కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. మొత్తం బడ్జెట్ వ్యయంలో(రూ.2.79 లక్షల కోట్లు) ఇది దాదాపు 20శాతం, జన సంక్షేమ నగదు బదిలీ పథకాలకు ఇంత మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్రం దక్షిణాది ఎపి ఒక్కటే అంటే అతిశయోక్తి కాదని అన్నారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇంకా ఆంధ్రాను అప్పుల ఊబిలోకి ప్రభుత్వం నెట్టేస్తోందని ప్రతిపక్షాలు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున ఆన సిఎం జగన్ ప్రభుత్వం పట్టించుకోకుండా సత్యనిష్టతో , అకుంఠిత దీక్షతో ఈ ప్రజాసంక్షేమ పథకాలను (నగదు బదిలీ ప్రక్రియ)తో కొనసాగిస్తోందని అన్నారు. ప్రజాశ్రేయస్సే సర్వస్వమని భావించే సర్కారుకు అవసరమైన సొమ్మునకాలంలో అందుతుందని వైకాపా పాలనలో రుజువైందని అన్నారు. అలాగే అసంతృప్తితో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రగిలిపోతున్నారనే దుష్ప్రచారం మధ్య వారికి తన శాయశక్తులా సర్కారు అండగా నిలుస్తోందని , కొత్త ప్రయోజనాలు వారికి అందేలా చూస్తోందని అన్నారు.

ఇటీవల వారికోసం ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ స్కీమ్ కూడ ఉద్యోగులకు నచ్చేవిధంగా ఉందని అన్నారు.. ఇన్ని సానుకూలాంశాలతో 2024 వేసవిలో జరిగే పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా గెలుపు నల్లేరుపై నడక మాదిరి ఉంటుందన్న రాజకీయ పండితుల అంచనాలు నిజం కాబోతున్నాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# ప్రాజెక్టుల సాధనకై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

≫పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు రుణమాఫీలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీగా రైతు గర్జన సభ నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తులసిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని సిఎం జగన్ రైతు సంక్షేమాన్ని విస్మరించి వ్యవసాయ రంగం, నీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశ్శారు. వ్యవసాయ రంగానికి నిధులు ఖర్చు చేయకపోవడమే కాకుండా రాష్ట్రంలో ఒక్క పిల్ల కాలువ సైతం తవ్విన దాఖలాలు లేవని ఏకరువు పెట్టారు. దీంతో వెనుక బడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలు పూర్తిగా నష్టపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా రాష్ట్రానికి వరప్రదాయినిగా చెప్పుకునే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సైతం అతీగతీ లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో హెచ్ఎల్‌సి ద్వారా నీటి సరఫరా గగనమై పోయిందని గోరుచుట్టు మీద రోకలిపోటులా కర్ణాటకలో అప్పర్‌భద్రా లిఫ్ట్ ఇరిగేషన్, నవలి ప్రాజెక్టులు నిర్మిస్తే రాయలసీమ ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యం 10వేల క్యుసెక్కులకు పెంచుతామని ఎన్నికల సమయంలో నమ్మబలికిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు సీఎంగా బాధ్యతలు చేపట్టి హామీని విస్మరించి రైతులకు తీరని ద్రోహం చేశాడని విరుచుకు పడ్డారు. ఇటీవల అకాల వర్షాలకు పంటలు పూర్తిగా నష్టపోయి ఆర్థికంగా చితికిపోయిన రైతులను సీఎం జగన్ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఓ వైపు సీఎం జగన్ రాష్ట్రంలో రైతులను వ్యతిరేకిస్తుంటే మరోవైపు కేంద్రంలో ప్రధాని మోదీ అన్నదాతల పట్ల మరితం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని దుయ్యబట్టారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన ప్రధాని మోదీ 2023 వచ్చినా వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతుల నష్టాల ఊబలో పడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రధానికి చీమ కుట్టినట్లైనా లేదని ఏకరువు పెట్టారు. కనీస మద్దతు ధర కల్పించే క్రమంలో డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల దయనీయ స్థితిని గుర్తించకుండా మద్దతు ధర ఇటీవల క ్వింటాల్‌కు 140 రూపాయలు పెంచారని ఇంతకంటే దుర్మార్గమైన చర్య మరొకటి లేదని అసహనం వ్యక్తం చశారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతులకు తీరని ద్రోహం చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడ బలుకుని రైతులకు చేస్తున్న అన్యాయంపై సీపీఐ, రైతు సంఘం పోరాటం ఉదృతం చేస్తామని ఆ క్రమంలోనే ఈ నెల 26న పోలవరం నిర్వసితులను సమీకరించి అక్కడే భారీసభకు శ్రీకారంచుట్టామన్నారు. జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, లక్ష కుటుంబాలకు పైగా ఉన్న నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శిచిన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కేశవరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, రంగయ్య, రమణ, నారాయణ స్వామి, గోపాల్, సంతోష్‌కుమార్, రాజేష్‌గౌడ్, చిరంజీవి, నాగరాజు, వీరభద్రస్వామి, నాగార్జున, మల్లికార్జున, పెద్దయ్య, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, ఎపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శిలు, మండల కార్యదర్శిలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాది రైతులు, ప్రనజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గంజాయి ముఠా అరెస్టు



**ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),జూన్ 21 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రాలకు గంజాయి సరఫరా చేస్తూ యువతను నేరాలకు ప్రోత్సహిస్తూ, సమాజంలో అసాంఘీక కార్యక్రమాలు పెచ్చుపెరుగుటకు కారకులైన గంజాయి విక్రయించే ముఠాను బుధవారం ఏర్పేడు పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఏర్పేడు పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఐయస్‌పి భవ్యకిషోర్ వివరాలను మీడియాకు వివరించారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1.33లక్షల విలువ కల్గిన 10.17కిలోల గంజాయిని ఐదుపాకెట్ల రూపంలో స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అంతేకాక నిందితులనుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.3వేల నగదు, ఆరు ఎటిఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో అదనపుఎస్‌పి రాజేంద్ర పర్యవేక్షణలో నిందితులను ఏర్పేడు సిఐ శ్రీహరి ఏర్పేడు పోలీసు సిబ్బంది ఏర్పేడు సమీపంలోని హెచ్‌పి గ్యాస్‌గోదాము సమీపంలో అదుపులో తీసుకున్నట్లు వివరించారు. ఈ స్మగ్లింగ్‌కు సంబంధించి అందిన రహస్య సమాచారం మేరకు గోదము వద్దకు చేరుకొని నిందితులు కేరళలోని త్రిశూల్ జిల్లాకు చెందిన రవీంద్రనాథ్,రంజిత్,నీలికల్‌మోహనన్ విష్ణులను అదుపులో తీసుకొని వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గంజాయి స్మగ్లింగ్‌కేసులో ఈ నెల 13న ముగ్గుర్ని అరెస్టు చేసినట్లు వివరించారు.ఇంకా ముగ్గురు పరారిలో ఉన్నట్లు తెలిపారు.ఈ కేసును ఛేదించటంలో ఉత్తమ సేవలందించిన సిఐ శ్రీహరి, హెడ్‌కానిస్టేబుల్ దామోదరం, జయశంకర్, కానిస్టేబుల్ ఢిల్లిబాబు, చక్రీనాయక్, హరిబాబు, క్రాంతికుమార్,మారిముత్తు, ప్రసాద్‌లను అభినందిం చారు. రివార్డులను ప్రకటించారు.ఈ సమావేశంలో డివైయస్‌పి భవ్యకిషోర్, ఏర్పేడు సిఐ శ్రీహరి,ఎస్‌ఐ జగన్మోహన్, హాబీబుల్లా, హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌బాబు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.







# మత్స్యావతారంలో శ్రీ జగన్నాథుడు





విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

స్థానిక టర్నర్ సత్రం కళ్యాణమండపంలో జరుగు తున్న శ్రీ జగన్నాథస్వామి వారి రథోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ స్వామివారి మత్స్యావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచి శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో శ్రీస్వామి వారిని దర్శించుకునానర. గురువారం శ్రీజగన్నాథ స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఫెస్టివల్ ఆఫీసర్ సహాయ కమిషనర్ కె శిరీష ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి అర్చకులు జగన్నాథచార్యులు రంగనాథ చార్యులు ఉత్సవ ఏర్పా ట్లను పర్యవేక్షించారు మధ్యాహ్నం దాతలు సహాయంతో అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శిరీష జగ న్నాథ దేవస్థానం ఈవో టి రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో అందరూ ఒక్కటైనా పాలకపక్షం మళ్లీ వైఎస్సార్ కాంగ్రెసే



### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

మరో పదినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఆంధ్రప్రదేశ్ రాజకీయ దృశ్యంలో ఎలాంటి గందరగోళం లేదు ముఖ్యంగా పాలకపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కిందటి రెండు సాధారణ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటిరిగానే ముందుకెళుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గుండె నిండా ఉన్న ఆత్మవిశ్వాసం పాలక పార్టీగా అవతరించాక వైఎస్సార్సీపీలో రెట్టింపయ్యిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వంలో గాని ఆయన పార్టీఈలో గాని వచ్చే ఎన్నికలపై ఎలాంటి అస్పష్టత లేదా గందరగోళం ఏమాత్రం కనిపించవని అన్నారు. అయోమయం ఎటూ తేల్చుకోలేని పరిస్థితులు ఇవన్నీ తెలుగుదేశం, ఇతర ప్రతిపక్షాల్లోనే దర్శనమిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగే 16వ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేని మరో రెండు పార్టీలకు మధ్య ఎన్నికల పొత్తు గురించి దాదాపు ఏడాది నుంచి మీడియాలో ఊహాగానాలు చర్చలు, నడుస్తూనే ఉన్నాయని ఈ విషయంలో ఏదీ తేలకుండా సస్పెన్స్ కొనసాగుతోందని అన్నారు. ప్రతిపక్షాల ఎత్తులు, జిత్తులు ఏమాత్రం పట్టించుకోకుండా పాలకపక్షమైన వైఎస్సార్సీపీ పూర్తిగా పాలనపైన ప్రజా సంక్షేమంపైనే గత నాలుగేళ్లుగా దృష్టి కేంద్రీకరించందని ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మిగతా 8లో

# రాజకీయం తగదు

- కిడ్నాప్ ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలి
- ఐదేళ్ల ఫోన్ రికార్డ్స్ పరిశీలించుకోండి - హేమంత్‌తో ఎప్పుడూ మాట్లాడలేదు - డబ్బుల కోసమే కిడ్నాప్ పథకం
- వందల నిర్మాణాల్లో ఎక్కడా చెడ్డపేరు లేదు - రఘు రామకృష్ణరాజు ఓ గజ్జికుక్క - పవన్ కళ్యాణ్ బాగా మాట్లాడారు
- కిడ్నాప్ వెనుక రాజకీయ కారణాలు, రియల్ ఎస్టేట్ లావాదేవీలేమి లేవు - ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకూడదనే హైదరాబాద్‌కు షిఫ్ట్ : విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ



11లో

# మారండి.. లేదంటే నో చాన్స్

- రౌడీలపై సీపీ త్రివిక్రమ వర్మ స్పెషల్ ఫోకస్ - 'ఏ' కేటగిరి రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్
- పద్ధతి మార్చుకోవాలంటూ స్ట్రాంగ్ వార్నింగ్







11లో

## వైసీపీ ప్రభుత్వానికి మహిళలపై గౌరవం లేదు

### పొలిట్ బ్యూరో సభ్యురాలు అనిత



విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

విశాఖ టిడిపి కార్యాలయంలో బుధవారం విశాఖ టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు ఘోరంగా జరుగుతున్నాయి. పది రోజుల్లో పది దారుణ సంఘటనలు జరుగుతున్నాయి. ఏపీ సిఐడీ చీఫ్ సంజయ్ మాటలు దారుణంగా ఉన్నాయి. హత్యాచార ఘటనను మార్గదర్శి ఖాతాదారులతో పోల్చడం దారుణం మైనర్ బాలిక కేక్ చాకలైట్ కోసం లొంగిపోతుంది మాట్లాడటం నీచంగా వుందన్నారు. సంజయ్‌కి మైనర్ బాలికపై గౌరవం లేదన్నారు. హత్యాచార బాధితులరాలితో పోల్చడం జుగుపస్సకరం ఇలాంటి అధికారులు ఉండటం వల్ల 52000 దాడులు కాదు 6000 వేలు దాడులు జరుగుతాయి. ఏపీ సీఐడీ చీఫ్ ఆడపిల్లలు కోసం మాట్లాడితే ఏపీ మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ ఏం చేస్తున్నారు. సీఐడీ చీఫ్ మాటలు వినిపించలేదా కనిపించలేదా అని ప్రశ్నించారు. ఐపీఎస్ సంజయ్‌కి ఐపీఎస్ సెక్షన్ మార్చిపోయి వైసీపీ సెక్షన్ గుర్తుకొచ్చాయి. మహిళలకు సిఐడి చీఫ్ సంజయ్ క్షమాపణ చెప్పాలి అని అన్నారు.

## జూలై 2న సింహాచల 'గిరిప్రదక్షిణ'

- భక్తులకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలి
: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



11లో



## ప్రేమసమాజం ఆడిటోరియం నూతన టెక్నాలజీ విధానంతో పునఃప్రారంభం

### ప్రేమ సమాజం అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

ప్రేమ సమాజం ఆడిటోరియం నూతన టెక్నాలజీ విధానంతో పున: ప్రారంభించడం జరిగిందని ప్రేమ సమాజం అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం డాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలోని మొదటి అంతస్తులో నూతన టెక్నాలజీతో నిర్మించిన ఆడిటోరియంను ఆయన ముఖ్యఅతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటినుంచో ఉన్న ప్రేమ సమాజం ఆడిటోరియం నగర కళాకారులకు పేద కళాకారులకు కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉండేది అన్నారు. ఆధునాతన రీతిలో ఏసీ సౌకర్యంతో సౌండ్ సిస్టంతో ఆడిటోరియం కొత్త రూపు సందరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ అధ్యక్షులు కంచర్ల రాంబ్రహ్మం, కార్యదర్శి కోన జగదీష్వరరావు, కోశాధికారి మట్టపల్లి హనుమంతురావు ఉపాధ్యక్షులు బుద్ధ శివాజీ కే నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యోగా నిత్యజీవితంలో భాగం కావాలి

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



11లో

## ఆస్తిపన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడండి




### కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ

11లో

## గ్రీన్ ఛానెల్ ద్వారా అవయవాల తరలింపు



11లో

# గిరిజన యువతితో సహజీవనం చేసి హత్యచేసిన గిరిజన యువకుడు

- హత్యను అనారోగ్యంతో మృతి చెందినట్టు పదకం - కూతురు మృతిపై అనుమానంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు - శవం పాతిపెట్టి పైన దహనం చేసినట్టు చిత్రీకరణ - హత్యకు పాల్పడిన యువకుడితో పాటు నలుగురు అరెస్టు - పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్







పాడేరు, జూన్ 21,ప్రభాతవార్త

ఉంటే తనతోనే ఉండూ ఎక్కడికైనా వెళతానంటే చంపేస్తానంటూ సుమారు ఏడు నెలులుగా సహజీవనం చేస్తున్న యువతిని బెదిరించి హెచ్చరించినా పట్టించుకోకుండా తన ఇంటి వెళ్లడానికి యువతి బయలుదేరు తుండగా సహజీవనం చేసిన గిరిజన యువతిని చున్నీతో మెడచుట్టీ దారుణంగా యువతిని హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా యువకుడు పాంగి గణపతి మరో నలుగురు సహకారంతో యువతి మృతదేహాన్ని పాతిపెట్టి పైన మృతదేహాన్ని దహనం చేసినట్టు పాతిపెట్టిన ప్రదేశ భాగంపై కర్రలతో మృతదేహాన్ని దహనం చేసినట్టు చిత్రీకరించి హత్యను సహజ మరణంగా చిత్రీకరించడానికి ప్రయత్నించిన యువకుడ్ని, హత్యకు సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ హత్య సంఘటన వివరాలను వెల్లడించారు. సిఐ సుధాకర్ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామానికి చెందిన కొరాబు త్రిమూర్తి కూతురు కొరాబు బోడకొండమ్మ ను జి.మాడుగుల మండలం రుడిబయలు గ్రామానికి చెందిన పాంగి గణపతి ఇదివరకూ రెండు పెళ్లిళ్ల చేసుకొని ఉన్న గణపతి బోడకొండమ్మను మూడవ భార్యగా చేసుకోవడానికి తీసుకొని వెళ్లి కొన్నాళ్లు బోడకొండమ్మతో ఒంగోలులో కాపురం చేస్తుఉంటుండగా బోడకొండమ్మ తన తల్లిదండ్రుల ఇంటికి వద్దకు తీసుకొని వెళ్లమని అడగ్గా మిగతా 8లో

## డిజిటల్ క్లాస్ రూమ్లు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



11లో

## ఆంధ్రప్రదేశ్‌లో అందరూ ఒక్కటైనా పాలకపక్షం మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్

7వ పేజీ తరువాయి

రాష్ట్రంలో దివంగత జననేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ వరుసగా రెండు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించనున్నట్టగానే నవ్యాంధ్రప్రదేశ్‌లో కూడా జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ వరుస విజయాలతో అధికారం కైవసం చేసుకుంటుందనే మాట సర్వత్రా వినిపిస్తోందని అన్నారు. మీడియా ఎన్నికల నిపుణులు, రాజకీయ పండితులు సైతం ఏపీ పాలకపోక్షానికి దాని సంక్షేమ కార్యక్రమాల వల్ల తిరుగులేని ప్రజాదరణ ఉందని జనం తీర్పు మరో రెండు దశాబ్దాల వరకూ వైఎస్సార్ కాంగ్రెస్ పక్షానే ఉంటుందని అంచనా వేస్తున్నారని అన్నారు.

**ఆసరాగా ఉన్న పాలకపక్షానికే తెలుగు జనం పట్టం:**

ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి అత్యధిక తెలుగు ప్రజానీకానికి సుపరిపాలన అందించడం తాము రూపొందించి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడం మినహా మరో ధ్యాస లేదనేది రాజకీయ చైతన్యం ఉన్న ఎవరిని అడిగినా చెబుతారని విజయసాయిరెడ్డి చెప్పారు. ఈ ఏడాది ప్రవేశపెట్టిన 2023-2014 వార్షిక బడ్జెట్లో ప్రత్యక్ష ప్రయోజన (నగదు) బదిలీ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 54,000 కోట్లకు పైగా సొమ్ము కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. మొత్తం బడ్జెట్ వ్యయంలో (రూ.2.79 లక్షల కోట్లు) ఇది దాదాపు 20శాతం జనసంక్షేమ నగదు బదిలీ పథకాలకు ఇంత మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్రం దక్షిణాదిన ఏపీ ఒక్కటే అంటే అతిశయోక్తి కాదని అన్నారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇంకా ఆంధ్రాను అప్పుల ఊబిలోకి ప్రభుత్వం నెట్టేస్తుందని ప్రతిపక్షాలు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకుండా సత్యనిష్టతో అకుంఠిత దీక్షతో ఈ ప్రజా సంక్షేమ పథకాలను (నగదు బదిలీ ప్రక్రియతో) కొనసాగిస్తోందని అన్నారు. ప్రజా శ్రేయస్సే సర్వస్వమని భావించే సర్కారుకు అవసరమైన సొమ్ము సకాలంలో అందుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రుజువైందని అన్నారు. ఈ సంతృప్తితో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రగిలిపోతున్నారనే దుష్ప్రచారం మధ్య వారికి తన శాయశక్తులా సర్కారు ఆసరాగా నిలుస్తోందని కొత్త ప్రయోజనాలు వారికి అందేలా చూస్తోందని అన్నారు. ఇటీవల వారి కోసం ప్రభుత్వం ప్రకటించినకొత్త పెన్షన్ స్కీము కూడా ఉద్యోగులకు నచ్చే విధంగా ఉందని అన్నారు. ఇన్ని సానుకూలాంశాలతో 2024 వేసవిలో జరిగే పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడక మాదిరి ఉంటుందన్నా రాజకీయ పండితుల అంచనాలు నిజం కాబోతున్నాయని విజయసాయిరెడ్డి తెలిపారు.

## యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం


పాయకరావుపేట, జూన్ 21 ప్రభాతవార్త



యోగాతో పరిపూర్ణఆరోగ్యం సాధ్యమని యోగాగురువులు మద్దూరి సూర్యప్రకాష్ తెలియచేసారు. యోగా డే సందర్భంగా మద్దూరి పలుయోగాసనాల విశిష్టత తెలియజేశారు. మద్దూరి పలుయోగాసనాలు స్వయంగా వేసి తద్వారా కలిగే ప్రయోజనాలను విపులంగా వివరించారు. యోగా ప్రాణాయామం వల్ల మనస్సుప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యం పెంపొందించుకునేందుకు యోగాసనాలు అత్యవసరంకావాలన్నారు. యోగా రోగనిరోధకశక్తిని పెంచుతుందన్నారు. క్రమ తప్పకుండా యోగా ఆచరించడంవలన రోగాలబారిన పడేందుకు ఆస్కారం ఉండదన్నారు. యోగాసనాలు పట్ల ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఇందులో ముఖ్యంగా ధ్యానం ఎంతో శ్రేష్టమైనదిగా తెలిపారు. మనస్సు ప్రశాంతంగా ఉండుకుని ఉచ్ఛ్వాస నిశ్వాసల నడుమ శ్వాసనే గమనిస్తూ ఉంటూ శ్వాసమీదే ధ్యాస ఉంచితే అనేక ప్రయోజనాలు పొందవచ్చునని యోగా గురువులు మద్దూరి తెలియజేశారు.

## శ్రీప్రకాష్‌లో యోగా దినోత్సవ వేడుకలు

పాయకరావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలలో బుధవారం అంతర్జాతీయ యోగాదినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో స్కూల్ ప్రిన్స్‌పాల్ ఎంవివిఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యపరిరక్షణ పెంపొందించుకోవడానికి మానసికవికాసం కలుగచేసుకోవడానికి మనసు సంకల్పించిన పనులను ఉత్సాహంగా పూర్తిచేయడానికి యోగా ఉపయోగపడుతుందని అందువల్ల యోగా దినచర్యలో తప్పనిసరిగా భాగంకావాలని యోగాసనాల ద్వారా విద్యార్థులలో చక్కనిపరివర్తన కలుగుతుందని తెలియచేసారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన అనేక యోగాసనాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డివిశ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షా పథకం ద్వారా సమస్యల పరిష్కారం

**ఎంపిడీఓ సాంబశివరావు**




పాయకరావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్షపథకమును అంతా సద్వినియోగం చేసుకోవాలని పాయకరావుపేట ఎంపిడీఓ సాంబశివరావు పథకం యొక్క ప్రయోజనాలను విపులంగా వివరించారు. బుధవారం పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామంలో ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిడీఓ సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. అవసరమైన కుల, ఆదాయ, జనన, డెత్, ఫ్యామిలీమెంబర్ తదితర సర్టిఫికెట్ల సంబంధించిన సమస్యను ఫీల్డులెవెల్లోనే సులభంగా జగనన్న సురక్షపథకం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈపథకంద్వారా వాలంటీర్లు, సచివాలయసిబ్బంది, మండలలెవెల్ అధికారులు భాగస్వామ్యులౌతారన్నారు. వాలంటీర్లు, ఎమ్మెల్యే, ఎంపీ పాత్ర తెలియచేసారు. వాలంటీర్లు ఫీల్డులెవెల్లోనే సంబంధిత అధికారుల ద్వారా సమావేశం నిర్వహించి అనంతరం ప్రతి ఇంటికివెళ్ళి వాళ్ళకు అవసరమైన ధృవపత్రాల సమస్యలు ఉంటే తెలుసుకుని వాటిని ఈ ప్రక్రియలో భాగంగా సమస్య పరిష్కారానికి తోడ్పడాలన్నారు. సమస్యపరిష్కారం జటిలమైతే సంబంధిత జిల్లా, మండలస్థాయిఅధికారుల వారి దృష్టికి తీసుకెళ్ళవలసి ఉంటుందన్నారు. మొదటిరోజు వాలంటీర్లు గృహసారధులు అలాగే సచివాలయకన్వీనర్లుకు ఎమ్‌డిఓ ఎంఎల్ఓల ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందని తర్వాతరోజు వాలంటీర్లు గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వపధకాలు పత్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కావలసిన పత్రాలను సేకరించడం, జగనన్న సురక్షా క్యాంపులో భాగంగా మండలస్థాయి అధికారులు ప్రతి సచివాలయంలో ఒకరోజు ఉండి అక్కడికక్కడే పథకాల సమస్య పరిష్కారంలో భాగంగా పత్రాలు జారీచేస్తారని ఈపథకం యొక్క వివిధవిధానాలను తెలియచేసారు. వాలంటీర్ యాప్‌లో ఫారం నింపాలని, పాకెట్ క్యాలెండర్ ఇవ్వాలని, ఇమ్మీడియేట్‌గా అప్‌లోడ్‌చేయాలని, వారికివ్వాల్సిన పత్రాలు సేకరించాలని, పత్రాలను సచివాలయంలో జమచేసి టోకెన్ తీసుకోవాలని, ఆటోకేసినంబర్‌ను సంబంధిత వ్యక్తికి ఇవ్వాలని ఎంపిడీఓ సాంబశివరావు ఈసందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.


## 180 మంది యోగసాధకులకు పోటీలు

పాయకరావుపేట, జూన్ 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా సందర్భంగా శ్రీశ్రీశ్రీదండి విశ్వశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి వారి ఆదేశాలమేరకు పాయకరావుపేట, తునిలో వికాసతరంగిణి ఆధ్వర్యంలో 180మంది యోగసాధకులకు పోటీలు నిర్వహించారు. వికాసతరంగిణి తునిశాఖ అధ్యక్షులు కుసుమంచి సుబ్బారాయులు సహాయ సహకారాలతో 24 మందికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జ్ఞాపికలు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట వికాసతరంగిణి తుని, పాయకరావుపేట కోఆర్డినేటర్ యుక్తినివాసవర్మ, సభ్యులు చిక్కాలశ్రీనివాస్, ఆండాళ్ కొండాదేవి, వెంకటలక్ష్మి, మంగమ్మ, యోగా గురువులు చక్కా కామేశ్వరరావు, కెవిఎస్ఎన్‌మూర్తి, వదరంశివాణి, మామిడి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరాజు, పాయకరావుపేట, తుని వికాసతరంగిణి సభ్యులు, యోగసాధకులు తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యల చెరువుల సాగుపై అధికారుల చర్యలు భేష్



పాయకరావుపేట, జూన్ 21 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం రాజానగరంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుచేస్తున్న చెరువులసాగు అధికారుల ఆదేశాలతో నిలిపోయింది. రాజానగరంలో చేస్తున్న ఈ చెరువుల సాగువల్ల వెంకటనగరం, రాజానగరం గ్రామాల్లో భూగర్భజలాలు ఉప్పు నీటిమయం అయ్యాయని ఈ రెండు గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో సర్పంచ్ వంకా వెంకటరమణ రొయ్యల చెరువుల యజమాన్యాలపై పోరాటం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మత్స్యశాఖ అధికారులు, ఎంఆర్ఓ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 15 ఎకరాల్లోని ఈచెరువులసాగు చేయకుండా చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. సాగునిలిపివేసినప్పటికీ రొయ్యలచెరువులను మామూలు భూమిగా మార్చలేదు. అధికారులు రొయ్యలచెరువులు తొలగించాలని ఆదేశించారు. సాగునిలిపివేసిన రొయ్యలసాగు యజమాని మాత్రం చెరువులు తొలగించకుండా యథాతథంగా ఉంచేసారు. రొయ్యలచెరువుల యజమాని మళ్ళీ ఈ చెరువులో రొయ్యలపెంపకానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసినట్లు గ్రామస్థులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఆ పొలంలో ఈ చెరువుల వల్ల పైపులైన్ పాడైపోయిన విషయం తెలిసిందే. ఈపైపులైన్‌లోకి గ్రామస్థులు 50రోజుల పాటు మంచినీటికిసమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది. ఆదేవిధంగా శ్మశాన వాటిక ఉప్పునీటిమయమైంది. ఈ శ్మశానవాటికకోసం గ్రామస్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని శ్మశాన వాటికను బాగుచేసుకున్నారు. మళ్ళీ రొయ్యల చెరువుల సాగు చేస్తే పైసమస్యలు పునరావృతమై గ్రామస్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అధికారులు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని గ్రామస్థుల శ్రేయస్సు దృష్ట్యా అధికారుల ఆదేశాల ప్రకారం చెరువులు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. కోర్టుద్వారా కూడా తాత్కాలిక రొయ్యలసాగు ప్రయత్నాలు చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఆదేశాల ప్రకారం రొయ్యల చెరువు సాగు నిలిపివేయడంతో పాటు చెరువులు కూడా తొలగించాలని గ్రామసర్పంచ్ వంకావెంకటరమణ కోరుతున్నారు.

## గిరిజన యువతితో సహజీవనం చేసి హత్యచేసిన గిరిజన యువకుడు

7వ పేజీ తరువాయి

నిందితుడు గణపతి పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ తియ్యగెడ్డ గ్రామంలో ఉన్న తన పిన్ని ఉండే గ్రామానికి ఇద్దరూ బోడకొండమ్మ,గణపతి ఈనెల 14వ తేదీ (బుధవారం) వచ్చారు. మృతురాలు బోడకొండమ్మ తన ఇంటికి వెళ్లిపోతానని కొరబు గణపతితో చెప్పగా దానికి గణపతి అంగీకరించకుండా నువ్వు ఉంటే నాతోనే ఉండు లేకపోతే నిన్ను చంపేస్తానని బెదిరిస్తూ హెచ్చరించాడు.దీంతో గణపతి మాట వినకుండా బోడకొండమ్మ ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల సమయంలో తన ఇంటికి వెళ్లి పోవడానికి బయలుదేరుతుండగా పాంగి గణపతి ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోడకొండమ్మ వేసు కున్న చుడిధర్‌పై ఉన్న చున్నీని మెడకు చుట్టి గట్టిగా బిగించి ఆమెను దారుణంగా హత్య చేసాడని సిఐ సుధాకర్ తెలిపారు. దీంతో ఈ హత్యను అనారోగ్యంతో మృతి చెందినట్టు చిత్రీకరించడానికి పథకం పన్నీ బోడకొండమ్మ మృతదేహాన్ని పాతిపెట్టడానికి జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయితీ రుడిబయలు గ్రామనికి చెందిన పాంగి శోభన్‌బాబు(21) పాంగి మహేష్‌బాబు(23),పాంగి లక్ష్మమ్మ(45),పాంగి భారతి (23) సహకారంతో గ్రామ సమీపంలో బోడకొండమ్మ మృతదేహాన్ని గొయ్య తీసిపాతిపెట్టారు.అంతేకాకుండా ఎవరికీ అనుమానం రాకుండా బోడకొండమ్మ మృతదేహాన్ని దహనం చేసినట్టు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేలా శవాన్ని పాతిపెట్టిన పై ప్రదేశాన్ని దహనం చేసినట్టు కర్రలను ముట్టించి మృతదేహాన్ని దహనం చేస్తే ఏ విధంగా బూడిద ఉంటుదో అలాగే ఎవరికీ అనుమానం రాకుండా చిత్రీకరించారు.అనంతరం బోడకొండమ్మ గాయత్రి అనారోగ్యంతో మృతి చెందిందని మృతురాలు తండ్రి కొరాబు త్రిమూర్తికి పాంగి గణపతి సమాచారం ఇచ్చాడు.దీంతో తండ్రి త్రిమూర్తి తన కుమార్తెను దహనం చేసిన ప్రదేశాన్ని పరిశీలించి తండ్రి త్రిమూర్తి కుమార్తె మరణంపై అనుమానం ఉందని దీనిపై ధర్యాప్తు చేయాలని పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.దీంతో మరుసటి రోజు పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు సిబ్బందితో తియ్యగెడ్డ గ్రామానికి వెళ్లి బోడకొండమ్మ మృతదేహానికి దహన సంస్కారాలు చేసిన స్థలాన్ని పరిశీలించగా శవాన్ని పాతిపెట్టి పైన కాల్చినట్టు గుర్తించి పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్‌కు ఫోన్‌లో ద్వారా సమాచారం ఇవ్వగా సిఐ స్థానిక మండల తహశీల్దార్‌ను సంఘటనా స్థలానికి తీసుకువెళ్లి తహశీల్దార్ సమక్షంతో పాతిపెట్టిని బోడకొండమ్మ శవాన్ని బయటకు తీసారు.దీంతో అనుమాన స్పదంగా పమోదు చేసిన కేసును హత్య కేసుగా నమోదు చేసి బోడకొండమ్మను చున్నీతో మెడను చుట్టి హత్య చేసిన పాంగి గణపతి(30) ఈ హత్యకు సహకరించిన పైన పేర్కొన్న ఇద్దరు మహిళలు,ఇద్దరు యువకులను మొత్తం ఐదుగురును అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు ఎస్ఐలు జి.లక్ష్మణరావు,రంజిత్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జగన్నాథ స్వామి రథయాత్ర

చోడవరం, జూన్ 21, ప్రభాతవార్త



చోడవరం కేశవ స్వామి వారి ఆలయంలో జగన్నాథ స్వామి ఇంద్రజుమ్న ప్రవేశంతో జగన్నాథ స్వామివారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. జగన్నాథ స్వామి వారి రథయాత్రను వైసీపీ సీనియర్ నాయకుడు జయదేశ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈరోజు మొదలుకొని 30వ తేదీ వరకు స్వామివారి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు తెలిపారు. స్వామివారు 21వ తేదీ మత్స్యావతారంలోనూ, 22వ తేదీ శ్రీ కూర్మావతారంలోనూ, 23వ తేదీ శ్రీ వరహా అవతారంలోనూ 24న శ్రీ నరసింహ అవతారంలోనూ, 25న శ్రీ వామన-శ్రీ పరశురామ అవతారంలోనూ, 26న శ్రీ రామ అవతారంలోనూ 27న శ్రీ కృష్ణావతారంఓలనూ 28న శ్రీ వెంకటేశ్వర అవతారంలోనూ 20న శ్రీ శేషపాన్పు(సయన ఏకాదశి) అవతారంలోనూ 30న స్వామివారి మారు రథయాత్ర సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం అవుతుందని ముఖ్యఅతిథిగా వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతులు మీదుగా ప్రారంభం అవుతుందని ప్రధాన అర్చకులు తెలిపారు. రెండో తేదీ ఉదయం నుంచి ప్రత్యేక అర్చనలు పూజలు జరుపుతామని మధ్యాహ్నం భారీగా అన్న సమారాధన కార్యక్రమంతో జగన్నాథ స్వామి వారి ఉత్సవాలు పూర్తవుతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కార్యక్రమంలో కేశవ స్వామి వారి ఉత్సవ కమిటీ చైర్మన్ అలమండ ఈశ్వరరావు, ఉప్పలబాబు, ఎండోమెంట్ కార్యనిర్వహణాధికారి సీవీవీసత్యనారాయణ, శివాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గునూరు సత్యనారాయణ, వారాది నరేంద్ర, ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చోడవరంలో అంతర్జాతీయ యోగా డే అవగాహన ర్యాలీ

చోడవరం, జూన్ 21, ప్రభాతవార్త



చోడవరం వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం బుధవారం నిర్వహించారు. కోఆపరేటివ్ కాలనీలో గాంధీ విగ్రహం నుంచి ప్రధాన రహదారి మీదుగా స్వయ ంభూ విఘ్నేశ్వరుడు ఆలయం వరకు వెళ్లి అక్కడ నుంచి మళ్లీ గాంధీ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆసనాలు వేద్దాం ఆరోగ్యంగా వుండాం, నడవండి అందరినీ నడిపిద్దాం అనే నినాదాలు చేశారు. యోగా ఆవశ్యకత గురించి యోగా గురువు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి ఆర్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పీవీరమణమూర్తి మాట్లాడారు. వందన సమర్పణ క్లబ్ కోశాధికారి తటవర్తి సూరిబాబు చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, ఉపాధ్యక్షుడు గుడవాడ అప్పారావు, సంయుక్త కార్యదర్శులు మనోహన్, పైడారావు, పీఎస్‌కేగుప్త, సుగ్గ అప్పలరాజు, రామకృష్ణ, నాగూర్ పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

చోడవరం, జూన్ 21, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి స్మార్ట్ మీటర్లు బిగించడానికి వ్యతిరేకంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చోడవరం వాకర్స్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షత వహించారు. సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ హాజరయ్యారై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేటర్ కంపెనీలకు కొమ్ముకాస్తూ విద్యుత్ చార్జీలను మరియు తర్ఫీ చార్జీలను పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం వుందన్నారు. రేపు 30వ తేదీన లక్షలపక్ష పార్టీల ఆధ వ్యర్యంలో సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని పెంచిన చార్జీలు తగ్గించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. జనసేన నాయకులు జెర్రిపోతు నానాజీ రైతు కూలి సంఘం కోన మోహన్, రాజన్న దొరబాబు, కాసుబాబు, విసనప్రు నాగూరు గోవాడ కనకమాలక్ష్మీ ్మ, ద్వారపూడి నాగేశ్వరరావు, మల్లునాయుడు మరియు మహిళ సమైక్యా నాయకులు రమేష్ పాల్గొన్నారు.

## ఆహ్వాన యాత్రలో విశాఖ విచ్చేసిన 'సామజవరగమన' చిత్ర యూనిట్

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త



హాస్యమూవీస్ బ్యానర్‌పై ఎకె ఎంటర్టైన్‌మెంట్స్ తోకలిసి రాజేష్ దండా నిర్మిస్తున్న సామజవరగమన చిత్రయూనిట్ బుధవారం డాబాగార్డెన్స్‌లో గల హోటల్ విప్రయిడ్‌లో మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కథానాయకుడు శ్రీవిష్ణు మాట్లాడుతూ ఆహ్వాన యాత్రలో భాగంగా విశాఖ వచ్చామన్నారు. అభిరుచిగలప్రేక్షకులు విశాఖలో ఉన్నారన్నారు. విశాఖవాడిగా నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది పూర్తికుటుంబ కథా చిత్రమని తెలిపారు. చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. యువతకు మంచి సందేశాన్నిచ్చే కథతో దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారన్నారు. ఈనెల 29న రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ సినిమా విడుదల అవుతుందన్నారు. ఇది కొత్త పాయింట్‌తో తీసినచిత్రం అన్నారు. చిత్రమాటల రచయిత భాను కూడా విశాఖవాసేనన్నారు. గోపి సుందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాగా వచ్చిందన్నారు. సినిమాలో నాలుగు పాలుంటాయన్నారు. తన చిత్ర టైటిల్స్ కింద అల్లు అర్జున్ సంతకం సెంటిమెంట్‌గా మారిందన్నారు.డైరెక్టర్ రామ్ అబ్బరాజు మాట్లాడుతూ యాత్రల ద్వారా ప్రేక్షకులను కలుస్తున్నామన్నారు. కుటుంబ సమేతంగాచూసే హాస్యభరిత చిత్రం అన్నారు. గోపి సుందర్ మంచి సంగీతం అందించారన్నారు. హీరోయిన్‌రెబ్బ మోనికా మాట్లాడుతూ తనకు ఈ సినిమా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుందన్నారు. పక్కింటి అమ్మాయి మాదిరి పాత్రలో చేసారనన్నారు. చిత్రకథలో తనపాత్రకు ప్రాధాన్యత ఉందన్నారు. ఈ మీడియాసమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని జయించడం 'యోగా'తోనే సాధ్యం

### 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' యోగా దినోత్సవంలో తహాశీల్దార్, కొయ్యూరు సిఐ

కొయ్యూరు, జూన్21, ప్రభాతవార్త



మానవుడు మానసికఒత్తిడిని జయించి ప్రశాంతత పొందడానికి యోగా ఒక్కటే మార్గమని తహశీల్దార్ తిరుమలరావు, కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు అభిప్రాయపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని కొయ్యూరు పోలీసుస్టేషన్ గ్రౌండ్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఉపాధ్యాయులు జలుమూరి వెంకటగిరిబాబు, దుబాసి వెంకటగిరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా యోగా, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. ఈ సంధర్భంగా ముఖ్యఅతిధులుగా పాల్గొన్నవారు మాట్లాడుతూ-రోజువారీ దినచర్యలో యోగాను ఒక భాగంగా మార్చుకుంటే ఒత్తిడిని జయించడం సులభమన్నారు. యోగా నిత్యసాధనతో మానసికప్రశాంతత, ఆరోగ్యం సిద్ధించి, జీవప్రమాణాన్ని పెంచుకునే వీలుంటుందన్నారు. ఇదిలా ఉండగా మారుమూల గ్రామంలో ఇటువంటి అరుదైన కార్యక్రమం నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థప్రతినిధులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, గురుకులకళాశాల ప్రిన్సిపాల్ సత్యరాజులు, పలువురు ఉపాధ్యాయులు, పాత్రికేయులు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయంగా కొత్త రకాల వరి విత్తనాలు వేసుకోవాలి

**-వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్**

నక్కపల్లి, జూన్ 21 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం కాగిత గుల్లిపాడు రైతుభరోసా కేంద్రాలను వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ ఆధ్వర్యంలో క్షేత్రపర్యటన చేశారు. రైతులకు వరిలో విత్తనశుద్ధి యొక్క ఆవశ్యకతను వివరించారు. విత్తనశుద్ధివలన భూమికి పారగమ్యత అలాగే ఆక్సీజన్ అందడం వలన రోగనిరోధకశక్తి పెరిగి వరిలో ఆశించే అగ్గితెగులు పొడతెగులు ఎండుతెగులు నివారణలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ ప్రాంతానికి అనుకూలమైనప్పటికీ శ్రీకాకుళం సన్నాలు ఆర్‌జిఎల్ 2537, సాంబమసూరి బిపిటి 5204 పాతరకాలు అవ్వడం వలన చీడలు తెగుళ్ల ఎక్కువై పంటపెట్టుబడి పెరగడంతో పాటు దిగుబడులు తగ్గుతాయన్నారు. రైతులు కొంతవరకూ వరిలో కొత్తరకాలైన స్వర్ణకు ప్రత్యామ్నాయంగా ఎంటియు 1318 సాంభమసూరికి ప్రత్యామ్నాయంగా ఎంటియు 1224, ఆర్‌జిఎల్‌కు ఎంటియు 1061, ఎంటియు 1064 వంటి కొత్తరకాలను కూడా రైతులు ఎంచుకోవాలన్నారు. వీటివలన తెగుళ్ళు చీడలు నియంత్రణ మీద ఖర్చులు తగ్గడంతోపాటు అధికదిగుబడులు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజాప్రతినిదులు ఆర్‌బికె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రైతుకు సకాలంలో విత్తనాలు రైతు బరోసా ఇచ్చి సాగును ప్రోత్సాహిస్తున్న ప్రభుత్వం



**సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ**

రాజవొమ్మంగి, జూన్ 21, ప్రభాతవార్త

రైతుకు సకాలంలో విత్తనాలుతో బాటు రైతు బరోసా ద్వారా సాగుకు ఆర్థిక తోడ్పాటును అందించి అన్ని విధాలుగా రైతన్న ప్రభుత్వం ఆదుకొంటున్నదని రాజవొమ్మంగి మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద వ్యవసాయ మండల చైర్మన్ బొడ్డు వెంకటరమణ అద్యక్షతన ఏఓ పెరవలి రమేష్‌నాయుడు ఆద్వర్యంలో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యులు విత్తనాలను రైతులకు పంపిణీ చేసారు. ఈసందర్భంగా యంపిపి మాట్లాడుతూ గిరిజన రైతులకు 90శాతంన సబ్సిడీ, ఇతర రైతులకు కిలో విత్తనాలకు రూ.5లు వంతున సబ్సిడీని ఇచ్చి సకాలంలో విత్తనాలను ప్రభుత్వం అందిస్తున్న వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ ఎల్ .యాదగిరేశ్వరరావు, ఏఓ పెరవలి రమేష్‌నాయుడు, మండల వైస్‌యంపిపి చప్పా సత్యచంద్రరాణి, జిల్లా వ్యవసాయశాఖ బోర్డు మెంబరు చీడిపల్లి అప్పారావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ,మిరియాల గణిలక్ష్మి, సవిరాల చంద్రుడు, మిరియాల సత్యవతి, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన మునలయ్య, నాగులపల్లి కుశరాజు, కనిగిరి వీరబాబు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రదీప్‌కుమార్, భరద్వాజ్, శివకుమార్, సతీష్, ప్రవీణ్, కోటేశ్వరరావు, దుర్గాప్రసాద్, రామరాజు, మౌనిక, శాంతి, నూకరత్నం, దుర్గాభవాని, రైతులు పాల్గొన్నారు.

## జగన్నన సురక్షపై ఇంటింటా తెలియజేయండి : ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, జూన్ 21, ప్రభాతవార్త



జూలై ఒకటో తేదీ నుండి 19 తేదీ వరకూ రాజవొమ్మంగి మండలంలో సచివాలయాల వారీగా నిర్వహించే జగన్నన సురక్ష కార్యక్రమంపై ఇంటింటా తెలియజేయాలని విఓఏలకు రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ ఆదేశించారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి వెలుగు భవనంలో చికిలింత, కొమరాపురం, జెడ్డంగి క్లష్టర్లసిసిలు, విఓఏలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏపియం ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలల్లో అర్హత ఉండి అందనివారు తిరిగి లబ్ధి పొందటానికి రూపొందించిన కార్యక్రమమే జగన్నన సురక్ష అని అన్నారు. ఇంటింటా వలంటీర్లు పథకాలను పొందని వారి వివరాలను ఆన్‌లైన్ ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఆర్జీలను సచివాలయాల వారీగా టీమ్‌లు సూచించిన తేదీల్లో సచివాలయాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకూ ఉండి అక్కడి సమస్యలను అక్కడే పరిష్కరిస్తారన్నారు. ప్రజలకు వివరించాలని ఏపియం అన్నారు. అనంతరం వెలుగు ద్వారా ఇచ్చే రుణాలు రికవరీ, కొత్తగా ఉన్నతి లబ్ధిదారులను గుర్తించడంపై చర్చించారు. రుణాలు సకాలంలో చెల్లించిన వారికి రుణాల లబ్ధిదారులను గుర్తించడంలో మొదటి ప్రాదాన్యతను ఇవ్వాలన్నారు. వెలుగు ఏపియం ఆదినారాయణ, సిసిలు సూర్యనారాయణ, సింహాచలం, పూర్ణిమ, గౌరమ్మ, విఏఓలు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో సవరణలు సరిచేయాలి..18ఏళ్ళ నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలి



**ఆర్‌డిఓ హెచ్‌డి జయరాం**

గొలుగొండ జూన్ 21, ప్రభాతవార్త

ఓటరు జాభితాలో సవరణలు పరిశీలించి సరిచేసేయాలని నర్సీపట్నం అర్‌డిఓ హెచ్‌డి జయరాం బిఎల్ఓలను అదేశించారు. గొలుగొండ మండల పరిషత్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన బిఎల్ఓల సమావేశంలో ఓటరు జాబితా సవరణపై పలు సూచనలు చేసారు. ఇంటివలే వస్తున్న అరోపనలు నివృత్తి చేయాల్సిన భాద్యత సిబ్బందిపై ఉందన్నారు. ఫారం6,7,8యెక్క నమోదులు, సవరణలు చూడాలన్నారు. మరీ మఖ్యంగా ఓటరు జాభితాలో ఉన్న మరణాలు గుర్తంచి ఉంచాలన్నారు. అలాగే జనవరి 1నాటికి 18ఏళ్ళు నిండిన ప్రతీఓక్కరికి ఓటు హక్కు కల్పించాలని బిఎల్ఓలకు అదేశించారు. జనాబా ప్రాధికిన ప్రతీ 1000కి 720ఓట్లు నమెదు కావాలని, 1000ఓట్లు మంగవారు ఉంటే 1020 ఓట్లు అండవారు ఉండాలన్నది ఏన్నికల నియమావళి ప్రకారం ఉండాలన్నారు. ఇలా ఓటరు సవరణలు చేసి తగిన విదంగా సిద్దం చేయాలన్నారు. మండలంలో అన్ని పోలింగ్ భూత్‌ల్లో ఓటరు జాబితా సంస్దింగా ఉండాలన్నారు. మరే విదమైన అరోపనలు అక్షేపన్లుకు తావు లేకుండా చూడాల్సిన బాద్యత బిఎల్ఓలదే అన్నారు. తాహాశీల్ధార్ జి అనందరావు, బిఎల్ఓలు పల్గోన్నారు.

## అదపురెడ్డి కుటుంబానికి టిడిపి రుణపడిఉంది

**మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు**

గొలుగొండ జూన్ 21, ప్రభాతవార్త



చోద్యం అదపురెడ్డి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఏప్పటికీ రుణపడే ఉటుందని మాజీ మంత్రి చింతకాల అయ్యన్నపాత్రుడు అన్నారు. గొలుగొండ మండలం మాజీ ఎంపిపి దివంగత నాయకులు అదపుర్డెడ్డి సత్యనారాయణ బార్య సత్యవతమ్మ ఇటవలే మరణించారు. బుదవారం ఏర్పాటు చేసిన పెద్దకర్మకు విచ్చేసి నివాళులు అర్పించారు. అనతరం మాట్లడుతూ అదపురెడ్డి కుటుంబం తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి నేటి వరకు అండగా నిలిందన్నారు. పార్టీ ఉన్నత కాలం కుటుంబానికి రుణపడే ఉంటుదన్నారు. తెలుగుదేశం పార్టీ అవిర్భావంలో అదపురెడ్డి సత్యనారాయణ పార్టీని అదరించి తన బజాలపై నడిపించారని అన్నారు. మండలానికి మెట్టమెదటి ఎంపిపిగా పనిచేయడం అనతి కాలంలో పార్టీనీ మండలంలో విస్తరించి తిరుగులేని రీతీలో నడిపించారన్నారు. అదపురెడ్డి కుటుంబంతో తనకు ఉన్న అనుబందాన్ని గుర్తిచేస్తు పలు జ్ఞాపకాలు పంచుకోన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాయల రాజేష్, దనిమిరెడ్డి మదు,మాజీ ఎమ్మెల్యే యంవివి సత్యనారాయణ కుమారుడు మెట్టడం ప్రసాద్, వివిద మండలాల నాయుకులు, కార్యకర్తలు, అభిమానలు బారీగా తరలివచ్చి సత్యవతమ్మకు నివాళులు, సర్పంచ్ గోపాలకృష్ణ కుటుంబానికి పరామర్సించారు.

## పరవాడపాలెం పాల సంఘం అధ్యక్షునిగా ఈశ్వరరావు- అభినందనలతో సత్కరించిన వైసీపీ నాయకులు



కశింకోట,జూన్ 21 ప్రభాతవార్త

పరవాడపాలెం పాల సంఘం అధ్యక్షుడిగా డొప్ప ఈశ్వరరావు పరవాడ చిన్న రమణ పై తొమ్మిది ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.పరవాడపాలెం పాల సంఘం ఎన్నికలు బుధవారం ఎన్నికల అధికారి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.82 మంది సభ్యులు వున్న ఈ పాల సంఘం అధ్యక్షులు గా టోపీ గుర్తు పై పరవాడ చిన్నరమణ,జగ్గు గుర్తు పై డొప్పా ఈశ్వరరావు పోటీ చేయగా.82మంది సభ్యులు ఉన్న ఈ పాల సంఘంలో 79 మంది పాల సంఘం చేరి అభ్యర్థులను బలపరిచారు.అందులో గెలుపొందిన ఈశ్వరరావును 44 మంది బలపరచగా,పరవాడ చిన్నరమణ ను 35 మంది బలపరిచారు.ఈ విధంగా 9మంది ఎక్కువగా ఈశ్వర్ రావు ను బలపరచడంతో పరవాడ పాల సంఘ ం అధ్యక్షులుగా ఈశ్వర్ రావు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కె,రామకృష్ణ ప్రకటించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు,వైసీపీ నాయకులు ఈశ్వరరావును వైసీపీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమునాయుడు,మార్కెట్ కమిటీ డైరెక్టర్,గ్రామ పార్టీ అధ్యక్షులు గొంతిన శివ బాబు,తదితరులు పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు. గోంతిన శివ బాబు,మాట్లాడుతూ వైసీపీ నాయకుడు ఈశ్వర్ రావు గెలుపు అందరికీ ఆనందకరమన్నారు.పాల సంఘం అభివృద్ధికి ఆయన కృషి చేపి ఉత్తమ పాల సంఘం అధ్యక్షుడిగా పేరు తెచుకోవాని కోరారు.గ్రామం నుంచి ఆయనకు మా అందరి సహకారం ఉంటుందన్నారు.పాల సంఘం అధ్యక్షలు ఈశ్వర రావు మాట్లాడుతూ ఈ అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నరు.మీ ఈందరికి సహకారంతో పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.అనంతరం గ్రామ పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పందిరి కొండల రావు,గోంతున శివ మాజీ ఎంపీటీసి సారిపల్లి అప్పారివు,చెంచు నాయుడు,గల్లా ప్రసాద్,పరవాడ కామేశ్వరరావు,బర్నికాన రమణ పాల సంఘం సూపర్వైజర్ ఆర్.రమణ పాల్గోన్నారు.

# సినీ పక్కీలో దారి దోపిడీ...

## 24గంటల్లో నిందితులు పట్టుకున్న రూరల్ పోలీసులు -సిబ్బంది అభినందించిన ఎస్పీ



అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

సినీ పక్కీలో దారిదోపిడి దొంగలను 24గంటల్లో పట్టుకున్న రూరల్ పోలీసులు బుధవారం జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూర్ణమార్కెట్ కు చెందిన వస్త్ర వ్యాపారులు ముప్పిడి మహేష్, తండ్రి పెద్ద బోయలు సంతలో బట్టలు అమ్ముతూ ఉంటారు సంత అయిపోయిన తర్వాత విశాఖ వస్తుండగా వారి వెనుక ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఫాలో అవుతూ వచ్చారు. బవులు వాడ వద్ద వచ్చేసరికి మరోఎనిమితి మంది ఇద్దరితో జత కలిసి కారు ఆపి డ్రైవర్ తోపాటు వ్యాపారం లను కొట్టి అనకాపల్లి హైవేకి దగ్గర్లో లే అవుట్ లోకి తీసుకొచ్చి వారి దగ్గర ఉన్న 25వేల రూపాయల నగదు తీసికొని పరారయ్యారు భాదితులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్పీ ఆదేశాలతో డిఎస్పీ సుబ్బరాజు పర్యవేక్షణ రూరల్ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి 24గంటల్లో నిందితులను పట్టుకున్నారు. ఈసందర భంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ డిఎస్పీ సుబ్బారాజును, రూరల్ సీఐ రవికుమార్, కసింకోట ఎస్సై ఆధినారాయణ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

# ఘనంగా యోగా దినోత్సవం

## యోగాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

తొమ్మిదవ అంతర్జా తీయ యోగా దినోత్సవం స్థానిక గవరపాలెంలో ఉన్న రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం నందు ఆయుష్మాన్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మురళీకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసారి యోగా ధీమ్ వసుదైవ కుటుంబకమ్ అని తెలియజేశారు. మొదటగా కామన్ యోగ బ్రోచర్‌ను ఆవిష్కరించి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి బ్రహ్మ కుమారీలచే నిర్వహించబడిన ధ్యానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి వెంకటరమణ, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ వరాహ సత్యవతి మున్సిపల్ జోనల్ కమిషనర్ వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శారదాబాయి. స్పోర్ట్స్ ఆధారిటీ చీఫ్ కోచ్ ఆనందలక్ష్మి 81వ వార్డు కార్పొరేటర్ పి లక్ష్మి, సౌజన్య ఆయుష్‌వైద్యాధికారులు ఎం అరుణ్ ప్రకాష్, డాక్టర్ పిఎన్ వినయ్‌కుమార్, డాక్టర్ టి జయలక్ష్మి, డాక్టర్ పి పద్మ, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ రామలక్ష్మి డాక్టర్ కళావతి ఆయుష్ పారామెడికల్ సిబ్బంది అనకాపల్లి జిల్లా వివిధ విద్యాసంస్థలు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

# అనకాపల్లి సుందరీకరణపై చిత్తశుద్ధి ఉందా

## టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణాన్ని అభివృద్ధి పనులతో పాటు సుందరీకరణ పనులు చేపడుతామని పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పడం చూస్తుంటే దెయ్యాల వేదాలు వల్లించిన చందంగా ఉందని ఎన్నికల సమీపిస్తున్న సమయంలో ప్రజలను మరొక్కసారి మోసం చేయడానికి ఇది ఒక ఎత్తుగడ తప్ప అభివృద్ధికి ఏనాడూ నోజుకోలేదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు మంత్రి అమర్నాథ్ అబద్దాలను తిప్పుకొట్టారు 2022-23 సంవత్సరం ప్రతి కార్పొరేటర్ పరిధిలో కోటి యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరు అయిన వాటికి కొన్ని పనులు చేపట్టారని చేపట్టిన పనులకు బిల్లులు రావలేదని దాని కారణంగా ప్రతి కార్పొరేటర్ పరిధిలో 80 లక్షల రూపాయలకు టెండర్లు పిలిచిన ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడం జీవీఎంసీ దుస్థితికి నిదర్శనంగా ఉందని పనిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇప్పించలేని అసమర్ధ మంత్రిగా మిగిలిపోతారని ఇది చేతకాక అధికారుల వైఫల్యం వల్లే పనులు జరగడం లేదని చెప్పడం మంత్రి రెండు నాలుకల ధోరణికు నిదర్శనమని ఎన్నికల సమీపిస్తున్న వేళ సమస్యలన్నీ గుర్తుకొస్తున్నాయని విలీన గ్రామాలకు తాగునీరు అందించే అమృత పథకాన్ని వేగవంతం చేయమనడం జలగలమదము నుంచి అనకాపల్లికి వెళ్ళే రహదారిని సుందరీకరణ చేయమనడం పెరుగు బజార్ నుంచి స్టేషన్ రోడ్డుకి విస్తరణ పనులు వేగవంతం చేయమని చెప్పడం, పట్టణానికి ఐమాక్స్ దీపాల 32 అమర్చమని చెప్పడం ఈ నాలుగు సంవత్సరాలు కనీసం జ్ఞాపకం లేని పనులు అర్ధాంతరంగా జ్ఞాపకం రావడం కేవలం ఎన్నికలు స్టంట్ మాత్రమేనని ఇతనికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పనులను స్థానికంగా ఉండి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకటించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని నాగజగదీష్ సవాల్ విసిరారు. స్థానిక గాంధీనగర్ ప్రాంతంలో అమర్నాథ్ నిర్మిస్తున్న ఇంటికి ఆగమేఘాల మీద తారు రోడ్ల వేయించుకున్న పెద్దమనిషికి మిగతా ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న రోడ్డు జ్ఞాపకం లేకపోవడం మీ కంటికి కనపడవా? నాగజగదీష్ ప్రశ్నించారు. 84వ వార్డు పరిధిలో కొప్పాక ప్రజలు వినియోగిస్తూ మురుగనీరు అవుట్ లేట్ ఏలేరు కాలువలోకి వెళ్లడం వల్ల స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఇబ్బందులు పెడుతున్నారని కొప్పాక ప్రజలు ఆ మురుగనీరును తాకుతూ రోజు గ్రామాల్లోకి వెళ్తున్నారని దీనిల్ల అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని సదరు కార్పొరేటర్ చినతల్లి అనేక పర్యాయాలు విశాఖ జీవీఎంసీ ఇంజనీర్ అధికారులు వద్ద మొరపెట్టుకున్నప్పటికి ఫలితం లేకపోయిందని తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నానని ఆవేదన వ్యక్తపరిచారు. తోటాడ ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని దీనివల్ల పట్టణ ప్రాంత వాసులకే ప్రజలకు కూడా మరో మార్గం లేక అవస్థలు పడుతు తక్షణమే రహదారి విస్తరణ పనులు చేపట్టాలని నాగజగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించిన ఎంఈఓ



అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

ఉడ్‌పేట జివిఎంసీ ప్రైమరీ స్కూల్ నందు అనకాపల్లి స్కూల్ పూర్వ విద్యార్థి బొండా వాసు ఇచ్చిన 50వేల రూపాయల ఆర్ధిక సహాయంతో సైన్స్ లాబ్, లైబ్రరీ ను ఎంఈఓ ఎస్ కోటేశ్వరరావు, బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకున్న స్కూల్ ను గుర్తుపెట్టుకొని నేడు ఇలా సహాయ సహకారములనను అందిస్తున్న బొండా వాసు అందిరికీ ఆరదృప్రాయులని కొనియాడారు. అవసరం ఐతే స్కూల్ కు విద్యా వాలంటీర్ నియామకం కోసం బోండా వాసు ముందుకొస్తామని తెలియజేయడం ఆనందకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బొండావాసుకి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సతీష్ విద్యార్థులనుద్దేశించి లైబ్రరీని లాబ్‌ని చక్కగా వినియోగించుకొని విద్యార్థులందరూ సత్ఫలితాలను సాధించాలనీ భవిష్యత్తులో పాఠశాలను మరింత ఉన్నతంగా తీర్చి దిద్దడానికితమ వంతు సహాయ సహకారాలను అందించగలమని తెలియజేశారు.

# ఫలితం తేలని అగ్రజట్ల సమరం

## ఆఖరు క్షణంలో టాలన్స్ టై గోల్



ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త

ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్ఎల్) అగ్ర జట్ల నడుమ ముఖాముఖి పోరు 'టై' గా ముగిసింది. ఆఖరు క్షణం వరకు ఉత్కంఠగా సాగిన తెలుగు టాలన్స్, మహారాష్ట్ర ఐరన్‌మెన్ గ్రూప్ దశ మ్యాచ్ 30-30తో ముగిసింది. చివరి నిమిషంలో 30-28తో ఐరన్ మెన్ రెండు గోల్స్ ఆధిక్యంలో నిలిచి గెలుపై దీమాగా కనిపించినా.. చివరి 60 సెకండ్లలో తెలుగు టాలన్స్ అసమాన ప్రదర్శన చేసింది. రాహుల్ నైన్ మెరుపు గోల్‌తో 'టై' ఆశలు సజీవంగా నిలువగా.. ఆఖరు క్షణంలో కైలాస్ పటేల్ కండ్లు చెదిరే గోల్‌తో మెరిశాడు. దీంతో 30-30తో ఐరన్‌మెన్‌తో టాలన్స్ మ్యాచ్ టైగా ముగిసింది. తెలుగు టాలన్స్, మహారాష్ట్ర ఐరన్‌మెన్ చెరో పాయింట్ పంచుకున్నాయి. 9 మ్యాచుల్లో ఏడు విజయాలు, ఓ టైతో 15 పాయింట్లతో ఐరన్‌మెన్ పాయింట్ల పట్టికలో అగ్రహస్థానంలో నిలువగా 9 మ్యాచుల్లో ఆరు విజయాలు, ఓ టైతో తెలుగు టాలన్స్ 13 పాయింట్స్ సాధించి రెండో స్థానంలో కొనసాగుతుంది. తెలుగు టాలన్స్ గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌లో నేడు గార్విట్ గుజరాత్‌తో పోటీపడనుంది.

# వెలిగిన తెలుగు తేజం



జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఐసిఎస్‌సి-2023 పరీక్షా ఫలితాల్లో మన ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంకుచెందిన దొగ్గా తేజ ఉత్తమ ఫలితాలను పొందాడు. 98.4 శాతం మార్కులు తీసుకొచ్చి స్కూలుకు తల్లిదండ్రులకు సంతోషాన్ని అందచేసారు. అంతేకాక ఇంగ్లీష్ లిటరేచర్‌లో నూటికి నూరుశాతం, హిస్టరీ అండ్ సివిక్స్‌లో నూటికి నూరుశాతం, కంప్యూటర్ సైన్స్‌లో నూటికి నూరు శాతం, తెలుగు 99 శాతం మార్కులు సాధించి ఉపాధ్యాయులను సంతోష పరిచాడు. ఈమధ్య ఐసిఎస్‌సి బోర్డు విడుదల చేసిన స్టేట్‌వైస్ లిస్టులో తేజ 98.4శాతం మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా తేజ చదువుతున్న టింపనీ స్కూల్‌లో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తేజకు అభినందనలు తెలిపి, ప్రశంసాపత్రాలు అందచేశారు. స్కూల్ అడ్వయిజర్ నలిని నెల్సన్‌మాట్లాడుతూ నెల్సన్ మాట్లాడుతూ ఈ ఏడాది టింపని స్కూల్ విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని, ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుని మున్ముందు మరెన్నో విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచనలు చేసారు.

# ఆత్మను,శరీరాన్ని పరస్పరం అనుసంధాన్నించేది యోగా

జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త

స్థానిక శ్రీకశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంది. యోగా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు యోగాపై వివరిస్తూ జ్ఞానోదయానికి దగ్గరగా అడుగు పెట్టడానికి మనస ఉస, రీరం , ఆత్మను పరస్పరం అనుసంధానించే ర్గంగా యోగా అభివృద్ధి చేయబడింది.విద్యార్థులు యోగా గురువు పర్యవేక్షణలో సూర్యనమస్కారాలు, ప్రాణాయామం చేసారు. కళాశాలల కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రేణులకు అవగాహన కల్పించి మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దీని వల్ల యోగాతో తమ దైనందిన జీవితాన్ని తీర్చిదిద్దుకునేందుకు దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ఎన్‌మూర్తి, ఇతర అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



రుషికొండ, జూన్ 21, ప్రభాతవార్త

అంతార్జతీయ యోగా దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. విశ్వ విద్యాలయం లోని కోడి రామమూర్తి ఇండోర్ స్టేడియంలో జరిగిన యోగా దినోత్సవంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం కేంపస్ లైఫ్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, ఎన్‌సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ పరిమళవేణు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమణరావు తదితరులు పాల్గొని స్వయంగా యోగా, ధ్యాన ప్రక్రియలను ప్రదర్శించారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద పిద్దపట్టం మాట్లాడుతూ యోగ మార్గం విద్యార్థులలో ఏకాగ్రతను పెంచితుందని వత్తిడులను జయంచే శక్తి ఇస్తుందన్నారు. యోగ ప్రాధాన్యతనను గుర్తించి ఐఖ్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవంగా ఏటా జూన్ 21వ తేదీన ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా యోగా నృత్యరీతులను విద్యార్థులు ప్రదర్శించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ఆవరణలో వైద్య విద్యార్థులు యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. వారం రోజులుగా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాలు ప్రదర్శనలు వివరాలను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమణరావు వివరించారు.జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ విద్యార్థులను అభినందించారు.

# కూర్మవతారంలో జగన్నాథస్వామి



అగనంపూడి జూన్ 21, ప్రభాతవార్త

జగన్నాథ స్వామి రథోత్సవంలో భాగంగా స్వామివారి కూర్మ అవతారంలో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జేరిపోతుల సోమనాయుడు కమిటీ సభ్యులు సత్యవతి సన్యాసమ్మ మాజీ చైర్మన్ గొల్లవిల్లి వెంకట్రావు ప్రజలు పాల్గొన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్‌సిసి శ్రీరామచంద్రమిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈకార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామచంద్రమిషన్ నిర్వాహకులు పద్మలీల, సుసర్ల రమ, పందిరి రమ గాయిత్రిలు యోగ చేయడం వలన కలిగే ఆరోగ్యపరమైన ఉపయోగాలని ధ్యానం వల్ల కలిగే మానసిక ప్రశాంతత గురించి కళాశాల సిబ్బందికి విద్యార్థిని విద్యార్థులకువివరించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. వి రత్నభారతి డా.ఉమామహేశ్వరరావు, డా. విసుధీర్, డా. టి సామ్యూల్ దేవిడ్ రాజు విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రతినిత్యం యోగా చేయడం వల్ల కలిగే లాభాలను ఆరోగ్యపరమైన విషయాలను తెలిపారు. ఈకార్యక్రమంలో ఐపిఎస్సి ఐ.క్యూ ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ రవిబాబు, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా.సిహెచ్ విష్ణుమూర్తి డా.పిఆర్ వాణి డా. అనురాధ, పద్మ డాక్టర్ లక్ష్మణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం



విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విశాఖపట్నం బుధవారం కళాశాలలో అంతర్జీతీయ యోగ దినోత్సవాన్ని కళాశాల విభాగాలు సంయుక్తంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ జోన్ -1 డా.ఎస్ శోభారాణి యోగ ఆవశ్యకతను విద్యార్థినులకు తెలియజేశారు. ఈకార యక్రమాన్ని ముఖ్య అతిధి గా బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ మెడిటేషన్ ట్రైన్ సీస్టర్ మాధురి విద్యార్థినులకు ధ్యానం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. యోగ డే సందర్భంగా కళాశాల సిబ్బంది విద్యార్థినులు యోగ ఆసనాలు వేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై లక్ష్మి మ ఫిస్టికల్ డైరెక్టర్ కిరణ్మయి లు పుష్పలతా అనురాధ పద్మకుమారి, కోఆర్డినేటర్ కె గీతాంజలి కోఆర్డినేటర్ అరుణ పద్మ ఇతర సిబ్బంది వాలంటీర్లు ఇతర విదా ర్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఐడల్ సౌజన్యకు ఘన సన్మానం

## ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ వార్షికోత్సవం సందర్భంగా సత్కారం



విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవాలు సందర్భంగా బుధవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఇటీవల ఇండియన్ ఐడల్ లో అద్భుతమైన గీతాలు పాడి ప్రథమ స్థానం కైవశం చేసుకున్న సౌజన్య భాగవతులను ఉపకార్ స్వచ్ఛంద సంస్థ అధినేత సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు ముఖ్య అతిథి హాజరై ఘనంగా సన్మానించారు. ఈనేధ్యంలో హింది తెలుగు, తమిళం హిందీ భాషల్లో సినిమా పాటలు ద్వారా ఆయా భాషల చేరువయ్యారు. ఐటీ రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. చెన్నా తిరుమలరావు నేతృత్వంలో సంస్థ దినదిన ప్రవర్తమానమై వర్ధిల్లుతోందన్నారు. దీనిద్వారా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చర్ అసోసియేషన్ కళారంగంలో తన స్థాయి ఎమిటో ప్రపంచానికి చాటి చెప్పిందని కొనియాడారు. మాధురి పాడిన ఉఅను ఉహూ అను వంటిఎంపిక చేసిన చిత్ర గీతాలు ఆలపించి అహూతుల ప్రశంసలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపకార్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సినీ నటుడు కంచర్ల ఉపేంద్ర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, విశాఖ సంగీత కళాకాలు గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.


# గంట్ల తాతారావు సేవలు ప్రశంసనీయం -పలువురు ఘన నివాళి



విశాఖపట్నం, జూన్21, ప్రభాతవార్త

ఎందుర్తి మండలపరిషత్ జిల్లా పరిషత్ లో సుదీర్ఘకాలం పాటు సేవలందించిన గంట్ల తాతారావు మృతి తీరని లోటని పలువురు ప్రముఖులు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన అందించిన సేవలు అభినందనీయమన్నారు. బుధవారం తెల్లవారు జామున అశ్వస్థత కారణంగా తాతారావు (74) మృతి చెందారు. ఈనేపధ్యంలో సింహాచలంలో ఉన్న వారి స్వగృహం నుంచి వరాహపుష్కరణీ వద్ద నున్న శ్మసనావాటికవరకు అంతిమ యాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కార్పొరేటర్లు పివి నరసింహం బల్ల శ్రీనివాసరావు, అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాసరావు జీవీఎంసీ ఉద్యోగుల సంఘం గుర్తింపు సంఘం అధ్యక్షులు ఎమ్ ఆనందరావుతో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, స్థానిక గ్రాస్థులు తాతారావు అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తన తండ్రి మృతిపట్ల ఎంతోమంది ప్రత్యక్షంగా పరోక్షంగా సంతాపం ప్రకటించారని వారందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.


# యోగాతో సంపూర్ణమైన ఆరోగ్యం



జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త

యోగాతో సంపూర్ణమైన ఆరోగ్యం చేకూరుతుందని ప్రముఖ యోగా గురువు సోర్ణపూడి గణేష్ పేర్కొన్నారు. బుధవారం భారత్ వికాష్‌పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాసనాల ద్వారా పొందే ఆరోగ్యంకోసం వివరించారు.ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి ప్రతినిధి ఆర్సీజైన్, ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎంవివి సత్యనారాయణ, బివిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఎం.వి.రాజశేఖర్, బివిపి విశాఖ శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.భాస్కరరావు, ఝాన్సీలక్ష్మీబాయి, శాఖ ప్రతినిధి ఎంఎస్ఎల్ శైలజ,సభ్యులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్ని అంటుతున్న విద్యుత్ చార్జీలు-కరెంట్ కోతలతో అల్లాడుతున్న ప్రజలు



జగదాంబ, జూన్ 21, ప్రభాతవార్త

ఎండ వేడిమికి అల్లాడిపోతున్న ప్రజలకు ఎప్పటికప్పుడు కరెంటుకోతలు భారంగా మారాయి. అంతేకాకుండా ఇటీవల విద్యుత్ బిల్లులు పెరిగిపోవడంతో మరో భారాన్ని మోయలేక సాధారణ మానవుడు ఆందోళనచెందుతున్నారని భారత్‌సమాజ్ డెవలప్‌పార్టీ వ్యవస్థాపకుడు చింతాడ సూర్యం పేర్కొన్నారు.కేంద్రంతో ప్రత్యేక హోదా, విభజన హామీలు అన్ని రాష్ట్రానికి వచ్చినట్టయితే కరెంటు బిల్లులు పెంచాల్సిన అవసరం లేకుండా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.రాష్ట్ర ముఖ్యంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చేదిశగా కృషిసల్పాలన్నారు.అయితే ప్రత్యేక హోదా తెచ్చే భాధ్యత అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపిలపై కూడా ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి విషయంలో చాలా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా నాయకుల,మైనార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జగ్గుపల్లి ఆధ్వర్యంలో నూతన బోరు



ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త

గత రెండు నెలలుగా ఎండలు తీవ్రత కారణంగా జీవీయంసీ 10వ వార్డు పరిధిలోగల శాంతి నగర్లో మంచినీటి కొరత ఏర్పడింది. దీంతో స్థానిక ప్రజలు వార్డు ఇంచార్జ్ జగుపల్లి అప్పలరాజు దృష్టి తీసుకు రావడంతో వెంటనే ఆయన స్పందించి బుధవారం పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి శ్రీను, బుత్ కన్వీనర్ చింత శ్రీను పర్యవేక్షణలో నూతన బోరును వేయడం జరిగింది.

# ఆరుబయటే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

## భయభ్రాంతులకు గురవుతున్న స్థానిక జనం





గాజువాక, జూన్21, ప్రభాతవార్త.

పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం 61వ వార్డులో నిర్మాణమవుతున్న ఓ గ్రూప్ హౌస్‌కు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఆరుబయటే ఏర్పాటు చేసినారు. ప్రభుత్వ స్థలంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎలా ఏర్పాటు చేస్తారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో 108 కూడా రాలేని పరిస్థితి ఏర్పడుతుందని ఒకరిని చూసి మరొకరు ఇలా ఆరుబయట ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసుకుంటూ పోతే అటుగా వెళ్లే వాహనాలకు కూడా ఇబ్బందులు తప్పవని వాపోతున్నారు. పలుమార్లు స్థానిక విద్యుత్ అధికారులకు ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడం లేదని సంభందిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, TATISETT SANTOSHI KUMARI W/o Ijju Naresh R/o 14-14-19/1, Bapuji Colony, New Gajuwaka, Vizag changing my name from Tatisett Santoshi Kumari to Ijju Santhoshi W/o Ijju Naresh henceforth being called as IJJU SANTHOSHI for all purposes.
(Ro.No. 13050)

★ I, HUSSAIN SHARIFF S/o Mahaboob Sharif Mohammad R/o 70-14-4/7F/501, Navya Bhavya Towers, Siddhartha Nagar, Kakinada, changing my name from Hussain Shariff to Mohammad Hussain Shariff S/o Mahaboob Sharif Mohammad henceforth being called as MOHAMMAD HUSSAIN SHARIFF for all purposes.
(Ro.No. 13059)

★ I, CHINTAPALLI DURGA ESWARA RAO S/o Chintapalli Satyanandam R/o 3-65, Main Peta, Ganti Pedapudi, East Godavari, changing my name from Chintapalli Durga Eswara Rao to Chintapalli Durga Eswar Rao S/o Chintapalli Satyanandam henceforth being called as CHINTAPALLI DURGA ESWAR RAO for all purposes.
(Ro.No. 13080)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాశానికి మరో పేరు !

అసిల్‌మెట్ట బ్రాంచ్, తిరుమల ఆర్కేడ్, గ్రౌండ్ ఫ్లోర్, అసిల్‌మెట్ట, విశాఖపట్నం - 530003. ఫోన్.0891-2575588/2575589, E Mail: 105610@pnb.co.in.

## డిమాండ్ నోటీసు

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.05-05-2023

మెస్సర్స్ కైటీ బ్యూటీ ప్రొడక్ట్స్, శ్రీమతి ప్రియ తివారి (ప్రొప్రయిటర్), టోనీ & గై, డోర్ నెం.55-8-32-16, ఎపిఐఎస్ఐబి కాలనీ, హెచ్ బి కాలనీ, ఎపిరాజు స్టాచ్యూ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. శ్రీమతి ప్రియ తివారి, చిరునామా -1: డోర్ నెం.ఎమ్ఐజి II15, వుడా కాలనీ, పెద గంట్యాడ, విశాఖపట్నం - 530044. చిరునామా -2: ఫ్లాట్ నెం.201, సాయి కాంప్లెక్స్, మనోర్ రైస్ మిల్ జావ, పాటిల్ నగర్, వషింద్ ఈస్ట్ దహగాన్, థానే, మహారాష్ట్ర - 421301. శ్రీ సుశీల్ బిసంబర్నాథ్ తివారి, శ్రీమతి పుష్ప తివారి (లేటు సుశీల్ బి తివారి గారి చట్టబద్ధ వారసులు), అమన్ కుమార్ తివారి (లేటు సుశీల్ బి తివారి గారి చట్టబద్ధ వారసులు), విభో సుశీల్ తివారి (లేటు సుశీల్ బి తివారి గారి చట్టబద్ధ వారసులు) చిరునామా -1: డోర్ నెం.18-51-11, ఎమ్ఐజి-406, ఎపి హౌసింగ్ బోర్డు కాలనీ, పెద గంట్యాడ, గాజువాక, విశాఖపట్నం. చిరునామా -2 : డోర్ నెం.18-51-9, ఎమ్ఐజి-408, ఎపి హౌసింగ్ బోర్డు కాలనీ, పెద గంట్యాడ, గాజువాక, విశాఖపట్నం.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

విషయం: మెస్సర్స్ కైటీ బ్యూటీ ప్రొడక్ట్స్, శ్రీమతి ప్రియ తివారి (ప్రొప్రయిటర్) గారు క్యాష్ క్రెడిట్ మరియు టెర్మ్ లోన్స్ (ఖాతా నెం.10564011000680 & 10567011000391) మా అసిల్‌మెట్ట బ్రాంచ్, విశాఖపట్నం నుండి లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, అసిల్‌మెట్ట బ్రాంచ్, విశాఖపట్నం నుండి మీరు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.

| వనెం | సౌకర్యం | పరిధి (రూ.) | 30-04-2023 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | టెర్మ్ లోన్ | రూ. 35,00,000/- | రూ. 32,05,775.48/- |
| 2 | క్యాష్ క్రెడిట్ | రూ. 10,00,000/- | రూ. 9,55,457/- |
| | | మొత్తం | రూ. 41,61,232.48/- |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం తేది.11.04.2023 నాటి లెటర్ సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను తేది.30.03.2023న నిరర్ధక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

తేది.30-04-2023 నాటికి బకాయి మొత్తము రూ.41,61,232.48/- (అక్షరాల నలభై ఒక్క లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై రెండు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.01.05.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

ఆస్తి వివరములు:

శ్రీ సుశీల్ బిసంబర్నాథ్ తివారి గారి పేరున గల ఆస్తులు:

1. సమాన తనఖాలో గల విశాఖపట్నం, గాజువాక, పెద గంట్యాడ, ఎపి హౌసింగ్ బోర్డు కాలనీ, సర్వే నెం.102 వద్ద 624.64 చ॥గ॥ల మొత్తం బ్లాక్‌లో 78.08 చ॥గ॥ల భూమి నందు 1/8 వంతు అవిభాజ్యపు వాటా 541.22 చ॥అ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.18-51-11తో గల ఎమ్ఐజి ఫ్లాట్ నెం.406 నివాస ఫ్లాట్. భవనం ఫ్లాట్ నెం.406నకు హద్దులు : తూర్పు: అపార్ట్‌మెంట్ భూమి, దక్షిణం : అపార్ట్‌మెంట్ భూమి, పడమర : అపార్ట్‌మెంట్ భూమి, ఉత్తరం : ఫ్లాట్ నెం.ఎమ్ఐజి - 405.

2. సమాన తనఖాలో గల విశాఖపట్నం, గాజువాక, పెద గంట్యాడ, ఎపి హౌసింగ్ బోర్డు కాలనీ, సర్వే నెం.102 వద్ద 624.64 చ॥గ॥ల మొత్తం బ్లాక్‌లో 78.08 చ॥గ॥ల భూమి నందు 1/8 వంతు అవిభాజ్యపు వాటా 541.22 చ॥అ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.18-51-9తో గల ఎమ్ఐజి ఫ్లాట్ నెం.408 నివాస ఫ్లాట్. భవనం ఫ్లాట్ నెం.408నకు హద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.ఎమ్ఐజి - 407.

మేము మీకు SARFAESI (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి రూ.41,61,232.48/- (అక్షరాల నలభై ఒక్క లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై రెండు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.
* దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.

ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 21-06-2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## పద్మనాభం ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



పద్మనాభం, జూన్ 21, ప్రభాతవార్త

పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మరియు సిబ్బంది పాల్గొని యోగ కార్యక్రమాలు చేశారు. అనంతరం ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగ విశిష్టత ప్రాముఖ్యత గురించి తెలిపారు.

## భారతీయ ఆధ్యాత్మిక కళ యోగ : గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా

పాడేరు,జూన్21,ప్రభాతవార్త



భారతీయ ఆధ్యాత్మిక కళ యోగ, నేడు విశ్వ వ్యాప్తంగా మన్ననలు పొందడం మన అందరికి గర్వ కారణంమని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమ మాజేశ్వరరావు పేర్కొన్నారు. అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రం కొత్త పాడేరు గ్రామంలోగల బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యాలయంలో ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బీజేపీ గిరిజన కార్యకర్తలతో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ప్రజాలందరికి ముందుగా అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.అలాగే యోగా భారతీయ ఆధ్యాత్మిక కళ, నేడు విశ్వవ్యాప్తిగా మన్ననలు పొందడం మన అందరికి గర్వ కారణమని అందరూ యోగ చేసి సంపూర్ణ ఆరోగ్యంతో జీవిద్దాం అన్ని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, మండల యువ మోర్చా అధ్యక్షులు పాంగి సూర్యారావు, 280వ బూత్ అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు, కిల్లో గణేష్, పాంగి శ్రీధర్, గంగపూజరి దేవేంద్ర, 281వ బూత్ అధ్యక్షులు దూరు గంగాధరం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా యోగా దినోత్సవం

పాడేరు, జూన్ 21,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో కళాశాల మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడమైనది. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల విద్యార్థినీ విద్యార్థులకు మానసిక ఉల్లాసం, ఏకాగ్రతను పెంచుకోవచ్చునని అలాగే ప్రతిరోజు యోగాసనాలు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగా మెంటర్ సాంబమూర్తి యోగా వలన కలిగే ప్రయోజనాలు గూర్చి, ఆసనాలు ప్రాణయం సూర్య నమస్కారాలు మొదలుకు అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థుని విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.టి.ఎన్.రసూల్ ఐక్యూఎస్సి కో-ఆర్డినేటర్ పి కోటేశ్వరరావు అశ్వినీ రెడ్డి డాక్టర్ ఎస్ చంద్రకళ కుమారి సిహెచ్ అనిత వినీల వారజ ఇవి జయలక్ష్మి వి.శంకర్రావు, కె ధర్మారావు సిహెచ్ అచ్యుత్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి రమేష్ జి గౌరీ శంకర్రావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



అరకులోయ, జూన్ 21, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం శ్రీయుత కమిషనర్ కాలిజి యేట్ ఆదేశాల మేరకు కళాశాల జాతీయ సేవా పథ కం యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో అంతర్జా తీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్స్ డా.భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణలు అధ్యక్షత వహించారు. దీనిలో భాగంగా కార్యక్రమానికి ఎస్.కోటకు చెందిన సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిట్రేషన్ వ్యవస్థాపకులు, యోగ శిక్షకులైన బి.రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగ ప్రాము ఖ్యతను తెలియజేసి, ఆసనాలను, ప్రాణాయామం, ప్రాక్టీస్ చేయించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ యోగ భారత ప్రాచీన వారసత్వంలో ఒక భాగమని, ఇది శరీరం, మనస్సు, ఆత్మలను సమతుల్యం చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ సేవా పథకం పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ యోగ మానవాళికి భారత్ ఇచ్చిన బహుమతని, దైనందిన జీవితంలో యోగ భాగం చేసుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మలత మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని యోగ పెంచుతుందని అన్నారు. అనంతరం యోగ గురువు రామకృష్ణను కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఐక్యుఏసి కోఆర్డి నేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డాక్టర్ పుష్పరాజు, జి.సుజాత, పి.సుందరి రాణి, ఏవిఆర్ ప్రసాద్‌రావు, ఎస్.నాగేశ్వరరావు, ఎం.అనితకుమారి, ఎస్.రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

యలమంచిలి, జూన్ 21, ప్రభాతవార్త



యలమంచిలి మండలం ఏటి కొప్పాక గ్రామంలో సచివాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యలమంచిలి జడ్పిటిసి సంధ్యా రాము పాల్గొన్నారు. మెడికల్ సిబ్బంది యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పిటిసి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల కొలెస్ట్రాల్ మైండ్ పీస్ ఫుల్‌గా ఉండడం బీపీ షుగర్‌లో అలాంటి లేకుండా ఉండడం ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగిరెడ్డి అచ్చి నాయుడు మండల కన్వీనర్ ఇన్‌చార్జ్ వి.శ్రీనివాసరావు సచివాలయం కన్వీనర్ దిమిలి రమణబాబు పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణ పిపిఎం రాణి వెలుగు సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



మాడుగుల, జూన్ 21, ప్రభాతవార్త

ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి బాల భాను విద్యాలయం నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ పార్కులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది పుక్కోరాజ్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ విశాఖపట్నం నుండి శంకర్ నారాయణ, శ్రీనివాస రావు, సుబ్బారావు, బాలభాను విద్యాలయం వ్యాయామ ఉపాధ్యాయులు చోడవరపు రమణారావు పాల్గొన్నారు.


## సీతం కళాశాలలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం

మధురవాడ, జూన్ 21, ప్రభాతవార్త



స్థానిక గాజువాక పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సీతం కళాశాల ఎన్.సి.సి విభాగం, సత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్.సి.సి విభాగం ఆధ్వర్యంలో సంయుక్తంగా సీతం కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా, వేదాంత గురువు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన సూర్య నమస్కారాలు, ప్రాణాయామం మరియు వివిధ యోగాసనాలను అందరికీ విపులంగా వివరించారు. యోగా యొక్క రెండు సూత్రాలు యోగః కర్మసు కౌశలం, సమత్వం యోగ ఉచ్యతే మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, పాఠ్య చేయాలని, యోగ మన శరీరాన్ని చురుగ్గా, మనస్సును ప్రశాంతంగా, ఏకాగ్రతతో ఉంచుతుందని దాని వలన మనం పని చేసే ఏ రంగంలోనైనా మన ప్రావీణ్య స్థాయిలను మెరుగుపరుస్తుందని ఆయన నొక్కి వక్కాణించారు. ఈ సందర్భంగా 2(ఏ) ఎన్.సి.సి. బెటాలియన్ సుబేదార్ మేజర్ బోదెల ధర్మశీల మాట్లాడుతూ మన ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రతిరోజు ఆహారం తీసుకుంటామో యోగా చేయాలన్నారు. సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు 2023 యోగా దినోత్సవం థీమ్, యోగ కోసం వసుధైక కుటుంబం గురించి మాట్లాడుతూ అందరూ ఒక్కగా ఉండాలని, సామరస్యంగా జీవించాలని, మొత్తం ప్రపంచం ఒకే కుటుంబంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, సుబేదార్ మేజర్ బోదెల ధర్మశీల, సుబేదార్ జె.చంద్రరావు, ఎన్.సి.సి అధికారులు కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, సి.ఎస్.ఓ.సత్యనారాయణ, పి.డి మహేశ్వరరావు, ఎ.ఎన్.ఓ ఉదయ్, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ సూరపు నాయుడు, సిబ్బంది, ఎన్.సి.సి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో యోగా దినోత్సవం



నర్సీపట్నం, జూన్21, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు పాఠశాల విద్యార్థులచే ఆసనాలు వేయించారు. అలాగే చక్రాసనం వేసి చూపించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) వ్యాయామ ఉపాధ్యాయిని పి.అచ్యుమ్మ హలాసన, సర్వాంగాసనం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ ఇన్‌స్ట్రక్టర్లు దివ్య, సుస్మిత, సచివాలయం ఉద్యోగిని సిహెచ్. భవానీ, యోగా టీచర్ ఎమ్. రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర నినాదంతో ప్రారంభం కానున్న బస్సుయాత్ర

నర్సీపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రతీ నియోజకవర్గంలో వివరించడానికి మీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర అనే నినాదంతో బస్సుయాత్ర చేపట్టిన నేపథ్యంలో 24న నర్సీపట్నం నియోజవర్గంలో మీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర నినాదంతో బస్సుయాత్ర 24న ఉదయం 9.30గం.కు మాకవరపాలెం మండలం రాచపల్లి లో ఉన్న కామేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజ చేసుకుని అక్కడ నుండి బయలుదేరి తెలుగుదేశం పార్టీ ప్రారంభం అవుతుందని ఈ బస్సులో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు, మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు అశోక గజపతిరాజు, పోలిట్ బ్యూరో సభ్యులు, రీజనల్ కో-ఆర్డినేటర్స్, పార్టీ అధికార ప్రతినిధులు, స్థానిక నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడుతో కలిసి యాత్ర నిర్వహిస్తారు. 10గం.మాకవరపాలెం నుండి బయలుదేరి నర్సీపట్నం చేరుకొని 11గం.లకు నర్సీపట్నం నుండి బయలుదేరి.11:30గం.కు నాతవరం మండలం డి.ఎర్రవరం గ్రామం చేరుకుని అక్కడ రైతులతో మాట్లాడుతారు. మధ్యాహ్నం 1.30గం.లకు అక్కడ బయలుదేరి నర్సీపట్నం చేరుకుంటారు. సాయంత్రం 4.30గం.కు నర్సీపట్నం బంగార్రాజు థియేటర్ ఆపోజిట్లో ఉన్న కాళీ స్థలంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించబడునని రాత్రి 8గం. నర్సీపట్నం నుండి బయలుదేరి గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం గ్రామంలో పల్లె నిద్ర చేస్తారు.

## చోడవరంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

చోడవరం, జూన్ 21, ప్రభాతవార్త



9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సంద ర్భంగా చోడవరం వాసవి క్లబ్ వనిత క్లబ్ పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉషోదయ విద్యా సంస్థల నందు మెగా రక్త దాన శిబిరం, ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న ప్రముఖ యోగ గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవియన్ డైమండ్ స్టార్ కేసిజిఎఫ్ శ్రేయోభిలాషి వాసవి దాత గవర్నరు (పులవర్తి సత్య వరహాలరావు), డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ ఎస్ మాధవ (మధు), ఆర్‌సి కందుకూరి నాగేష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి శేష అశోక్, సెక్రటరీ పుట్టా నరేష్, ట్రెజరర్ భోగవిల్లి గణేష్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి సీతారత్న పద్మిని, సెక్రటరీ పుట్టరజని, ట్రెజరర్ పసుమర్తి జానకి, ఐపిసి పూసర్ల రమణమూర్తి, కలగర్ల శేషగిరిరావు, యోగా గురువు పుల్లేటి సతీష్ ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె.రమణజీ పాల్గొన్నారు. అలాగే విశాఖపట్నం యోగచార్య సాంబశివరావు విశాఖపట్నం యోగ నేషనల్ గోల్డ్ మెడల్ విజేత కె.ఉమామహేశ్వరరావు అనకాపల్లి రామచంద్ర మిషన్ యోగ గురువు బి.అప్పారావు తుంపాల యోగ గురువు బి.నర్సింగరావు బి.నాగమణి ప్రముఖ యోగ గురువులకు ఘనంగా సన్మానించారు.

## ఆర్బిఐ తరపున ఆల్ ఇండియా క్విజ్ ప్రోగ్రాం

**జీకేవీధిలో యూకో బ్యాంక్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహణ -పోటీలలో పాల్గొన్న 9 పాఠశాలల విద్యార్థులు -ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుకరించిన యూకో బ్యాంక్ మేనేజర్ మహేష్ బాబు**

గూడెంకొత్తవీధి, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలో ఆర్బిఐ తరపున నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్విజ్ ప్రోగ్రాంను మంగళవారం జీకేవీధి మండల కేంద్రంలో గల ఏకలవ్య విద్యాలయంలో యూకో బ్యాంక్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా క్విజ్ ప్రోగ్రాం పరీ క్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో 9 పాఠశాలల నుండి 18 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. ఫలితాల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరి చిన గూడెంకోలనీ, ఆర్వినగర్, సీలేరు పాఠశాలల విద్యార్థులకు జీకేవీధి యూకో బ్యాంక్ మేనేజర్ మహేష్ బాబు నగదును అందజేశారు. పోటీ పరీక్షలలో సత్తా చాటి విద్యారంగంలో రాణించి భవిష్యత్తు కు పునాదులు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సి పాల్ రమణరావు, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## చీకటిపుట్టు పాఠశాల ఉపాధ్యాయుడు మృతి



హుకుంపేట, జూన్ 21, ప్రభాతవార్త

గతం పంచాయితీ చీకటిపుట్టు పాఠశాల ఉపాధ్యాయుడు కొర్ర మార్కండేయులు బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం బాగా క్షీణించడంతో మంగళవారం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఉపాధ్యాయుని పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో విశాఖపట్నం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతి చెందిన ఆయనను తన సొంత గ్రామమైన గూడా గ్రామనికి తరలించి దహన సంస్కరాలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘ నేతలు అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హుకుంపేట వైస్ ఎంపీపీ చూడు పెల్లి కొండలరావు, వివిధ సంఘం నాయకులు కృష్ణారావు, ఎంఈఓ బాబురావు మృతదేహానికి నివాళులర్పించారు.

## హుకుంపేటలో జగనన్న సురక్ష కార్యక్రమం

హుకుంపేట, జూన్ 21, ప్రభాతవార్త



హుకుంపేట పంచాయితీ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సర్పంచ్ వెంకటపూర్ణిమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల్లో జారీ చేసే సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వనున్నారని తెలిపారు. కుల, నివాస, ఇన్కమ్, డిఓబి, డెత్, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యారేజ్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్ అప్డేట్, కొత్త రేషన్కార్డు, రేషన్ కార్డు నమోదు, కౌలు గుర్తింపు కార్డులు వంటివి ఫీజు లేకుండా ఈ నెల 24వ తేదీ నుంచి నెల రోజులు ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. దీనిని గ్రామంలోకి తీసుకుని వాలంటర్స్ వెళ్ళాలిని అలాగే గృహ సారధులు, కన్వీనర్లను కలుపుకొని ఈ కార్యక్రమంనికి ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలని తెలిపారు. సచివాలయంలో పరిధిలోని ఉన్న ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రదీప్ విఆర్వో కొండబాబు కన్వీనర్‌లు, సచివాలయం సిబ్బంది, వాలంటర్స్, వార్డ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవం

మోతుగూడెం/చింతూరు, జూన్ 21, ప్రభాతవార్త




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీ య యోగా దినోత్సవం సందర్భంగా యోగా శిక్షణ, అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రతి ఏటా జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామ న్నారు. యోగా ప్రాముఖ్యత ప్రపంచ వ్యాప్తంగా అందరికీ తెలిసిందన్నారు. యోగాసనాలు క్రమం తప్పకుండా చేస్తే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా చెయ్యడం ఎంతో అవసరమన్నారు. సరైన ఆరోగ్యకరమైన జీవన శైలిని సాధించేందుకు యోగా గొప్ప సాధనమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ శరీరా నికి సమతుల్యత కల్పించడం ఆరోగ్యకరమైన శరీరాకృతి జీవక్రియను మెరుగుపరచడం అలసటను తగ్గించడం వంటి సాధారణ సమస్యల నుండి హృదయ స్పందన రేటును నియంత్రించడం అధిక రక్త పోటు గుండెపోటు మధుమేహం, ఒత్తిడి స్థాయిలను తగ్గించడం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఏస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.హారతి అధ్యాపకులు జి.వెంకటరావు అప్పనమ్మ, శకుంతల శైలజ నాగమోహన్ రావు రాజబాబు శ్రీదేవి, రమేష్ సాయికుమార్ ఇమ్మానియేలు అలివేలు విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## మనస్తాపంతో యువతి మృతి

మోతుగూడెం, జూన్21, ప్రభాతవార్త

చింతూరు మండలం మోతుగూడెం గ్రామపంచాయితీ పరిధిలో వున్న ఒడియాక్యాంప్ గ్రామంలో నివసిస్తున్న కొరా దుంబు సనా దంపతులకు చెందిన నాలుగొవ కుమార్తే కోరాపూర్ణిమ(15) బుధవారం మృతి చెందినది. మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారంగా మంగళవారం రాత్రి సమయంలో ప్రక్కనున్న బంధువుల ఇంటిలో టీవి చూస్తూ ఉండిపోయిందని అప్పటి వరకు ఎందుకు ఇంటికి రాకుండా ఇక్కడే వుండి పోయావని తండ్రి మందలించాడని అనంతరం ఇంటికి వచ్చిందని ఉదయాన్నే తల్లిదండ్రులు పొలంలో నాగలి దున్నేందుకు వెళ్లారని ఆసమయంలో ఇంటిలో వున్న (వివిధ వ్యాధులకు సంబంధించిన మాత్రలు) టాబ్లెట్లను నూరి మింగివేసిందని దాంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిందని అన్నారు. మోతుగూడెం ఏపి.జెన్‌కో ఆసుపత్రికి సి.ఎస్.ఆర్ అంబులెన్స్‌లో తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం కొసం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధృవీకరించారన్నారు. శవ పంచనామ నిర్వహించి తల్లిదండ్రు లకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై పట్టాభి సీతారామయ్య హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యావతారంలో జగన్నాథుడు

చోడవరం, జూన్ 21, ప్రభాతవార్త



చోడవరంలో ప్రారంభమైన శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా రెండో రోజైన బుధవారం స్వామి వారు ముత్యావతారంలో భక్తులకు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి దేవస్థానంలో ఉపాలయంగా జగన్నాథ స్వామి కొలువై ఉన్నారు.

## పెదగూడ పంచాయితీలో జగనన్న సురక్ష కార్యక్రమం



ముంచంగిపుట్టు, జూన్ 21, ప్రభాతవార్త

పెదగూడ పంచాయితీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు స్థానిక సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లకు, గృహ సారధులు సచివాలయ కన్వీనర్లకు ఈనెల 24 నుండి నెల రోజులు ప్రతి పంచాయితీలో జరిగే కార్యక్రమంలో అవగాహన చేస్తూ ప్రతి ఒక్క లబ్ధిదారులకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వచ్చేనెల 6న మన పంచాయితీలో జరగబోతుంది కాబట్టి ఏ ఒక లబ్ధిదారులు కూడా నష్టపోకుండా చూడాలని సూచించారు. ఈనెల 24వ తేదీ నుండి వచ్చే నెల ఒకటో తారీకు వరకు ప్రతి ఒక్క వాలంటీరు, గృహసారథులు సచివాలయ కన్వీనర్లు డోర్ టు డోర్ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ప్రతి ఒక్కరికి తెలియపరిచారు. ఈ ఒక్క కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాబురావుతో పాటు స్థానిక ఎంపిటిసి గణపతి, సచివాలయం కన్వీనర్, అరకు నియోజకవర్గ కో-కన్వీనర్ కూడా దాసు సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ముంచంగిపుట్టు, జూన్ 21, ప్రభాతవార్త



మంచంగిపుట్ మండలం పెదగూడ పంచాయితీలో చెట్టిపాల్గుణ ఆధ్వర్యంలో మూడు నెలల క్రితం గడప గడప కార్యక్రమం నిర్వహించడం జరిగిన విషయం తెలిసిందే? ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటు వంటి గడపగడప కార్యక్రమంలో భాగంగా మన పెద్దగూడ పంచాయతీలో సిసి రోడ్లకు సంబంధించి రూ.20లక్షలు వ్యాయామంతో ప్రతి గ్రామానికి సిసి రోడ్ ఉండాలనే సంకల్పంతో స్థానిక సర్పంచ్ మండి బాబురావు, గూడ మాలిపుట్ గ్రామానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో మన పంచాయితీలో 20 లక్షలు వ్యాయామం విడుదల చేయడం ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, అరకు శాసనసభ్యులు చెట్టిపాల్గుణకి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. 23 పంచాయితీలో పెద్దగూడ పంచాయతీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిధులు, ప్రతి ఒక్క లబ్ధిదారులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి విషయంలో దూసుకుపోతుందని గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మండి బాబురావుతో పాటు గ్రామస్తులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడవరంలో వాకర్స్ ఆధ్వర్యంలో యోగ డే



చోడవరం, జూన్ 21, ప్రభాతవార్త

చోడవరం వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం బుధవారం జరిగింది. కో-ఆపరేటివ్ కాలనీలో గాంధీ విగ్రహం నుంచి ప్రధాన రహదారి మీదుగా స్వయంభూ విఘ్నేశ్వరుడు ఆలయం వరకు వెళ్లి అక్కడి నుంచి మళ్లీ గాంధీ విగ్రహంనకు అవగాహన ర్యాలీ జరిగింది. ఆరోగ్యమే మహా భాగ్యం, ఆసనాలు వేద్దాం, ఆరోగ్యంగా ఉందాం, నడవండి, అందరినీ నడిపిద్దాం అనే నినాదాలు చేశారు. యోగా ఆవశ్యకత గురించి యోగా గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి అర్రే శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పి.వి.రమణ మూర్తి మాట్లాడారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, ఉపాధ్యక్షుడు గుడివాడ అప్పారావు, సంయుక్త కార్యదర్శులు మనోహర్, క్లబ్బు కోశాధికారి తటవర్తి సూరిబాబు, పైడారావు, పిఎస్ కె.గుప్త, సుగ్గ అప్పలరాజు, రామకృష్ణ, నాగూర్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో యోగ డే వేడుకలు

మాడుగుల, జూన్ 21, ప్రభాతవార్త



ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా బుధవారం మాడుగుల మండలం వంటర్లపాలెం అమృత సరోవర్ చెరువులపై యోగా ఉపాధి హామీ కూలీలతో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఉపాధి కూలీలతో యోగాసనాలు వేయించి యోగ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ పిఎస్ వి ఎల్ మీనా కుమారి, ఏపీ వరహాలు బాబు, గ్రామ సర్పంచ్ అల్లాడ నాగేశ్వరరావు సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డొకర శ్రీనివాసరావు తెలిపారు. ఈ యోగా దినోత్సవ ప్రోటోకాలను పాఠశాల హిందీ ఉపాధ్యాయులు, యోగా గురువైన టి.ఎస్.వి.ప్రసాదరావు సుమారు 400 మంది విద్యార్థులతో చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల యోగ గురువు టి.ఎస్.వి. ప్రసాదరావు మాట్లాడుతూ భారతదేశానికి పుట్టినిల్లు అయినటువంటి యోగ నేడు ప్రపంచ దేశాల్లో ఎంతో ప్రతిష్టను చాటుతుందని తెలిపారు. ఈ సంవత్సరం మానవత్వం కోసం యోగా అనే థీముపై వరల్డ్ యోగ వేడుకలు జరుగుతున్నాయని అదే విధంగా యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన, భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసం, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె.అప్పలనాయుడు, చంద్రశేఖర్, సూర్యనారాయణ, తారకేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు జి.ప్రసాదరావు, ప్రభావతి, విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

భీమునిపట్నం, జూన్ 21, ప్రభాతవార్త



శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు శాంతి పూర్వక సమాజాన్ని నిర్మించడం యోగాతోనే సాధ్యమని జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు. బుధవారం డైట్‌లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ యోగ అభ్యాసం చేస్తూ అనుసరించడం వలన మానవులలోని అశాంతి తొలగుతుందని సమాజ హితవు కోసం పనిచేసే లక్షణాలు అలవాడతాయని, ఇతరులలో మంచితనాన్ని చూడగలిగే దృక్కోణం ఆవిష్కారమవుతుందని ఆయన అన్నారు. ప్రపంచ కాలుష్య కారకాల పైన విరక్తి కలిగి కాలుష్య రహిత వాతావరణాన్ని సృష్టించాలనే ఆలోచన యోగ ద్వారా కలుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా డైట్ అధ్యాపకులతో పాటు ఛాత్రోపాధ్యాయులు వివిధ భంగిమల యోగాను ప్రదర్శించారు. యోగ అధ్యాపకుడు ఎస్.త్రినాధరావు, దీక్ష కో-ఆర్డినేటర్ గొట్టేటి రవి, టెక్నాలజీ ఎం.మహా లక్ష్మి, సి.ఎ.సోమయాజులు, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

## ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంపతుల పేరున వైసీపీ నాయకుల ప్రత్యేక పూజలు



పీఎం పాలెం, జూన్ 21, ప్రభాతవార్త

ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ పూజలు చేయడం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పోతిన పైడిరాజు, పోతిన రాంబాబు, కె.అరుణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

చింతపల్లి,జూన్ 21, ప్రభాతవార్త



భారతీయ ఆధ్యాత్మిక కళ యోగ నేడు విశ్వవ్యాప్తంగా మన్ననలు పొందడం మనందరికీ గర్వకారణమని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలతో కలసి యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా భారత సంస్కృతిలో ఒక భాగమన్నారు. మనదేశంలో 5వేల ఏళ్ల నుండి యోగా నిర్వహిస్తున్నారన్నారు. యోగా అనేది వ్యాయామం కాదని, అది తనువు, మనసును, ఆత్మను ఏకం చేసే సాధనమన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే యోగాసనాలు చేయడం వలన శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక వికాసం కలుగుతుందన్నారు. కండరాల బలహీనతలను తొలగించి శరీరం దృఢంగా ఉంచడంలో సహాయపడతాయన్నారు. సుఖమైన నిద్ర కలుగుతుందన్నారు. తద్వారా ఒత్తిడి దూరమవుతుందన్నారు. జీవితంలో యోగా ఒక దినచర్యగా చేసుకోవాలన్నారు. శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు కొండలరావు, వసతి గృహ నిర్వహాకురాలు నూకరత్నం, వ్యాయామ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 23 నుంచి చైతన్య రథయాత్ర

యలమంచిలి, జూన్ 21, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే బస్సు యాత్ర ఈనెల 23 నుండి ప్రారంభమవుతుంది భవిష్యత్ గ్యారెంటీ చైతన్య రథయాత్రలో భాగంగా రాంబిల్లి మండలం గోకువాడ రెగ్యులేటర్ కట్టు బోలు అసంతృప్తిగా నిలిచిపోయిన బ్రిడ్జిని మురకాడ బ్రిడ్జిని గ్రామాల రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు రాంబిల్లి మండలం పార్టీ ప్రెసిడెంట్ వసంతవాడ దినబాబు. గురువారం ఎలమంచిలి మండలం ఏటుకొప్పాక గ్రామ దేవత అయిన బండి మాంబ ఆలయం వద్ద నుండి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని ఈ బస్సు యాత్ర రూట్‌ను పరిశీలిస్తున్నామని నియోజవర్గం ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పునరావాసం కల్పించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి

**సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు -రాష్ట్రవ్యాప్తంగా 26న పోలవరం నిర్వాసితుల సంఘీభావ దినం -నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి రావాలి**




కూనవరం, జూన్ 21, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పునరావాసం కల్పించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, పునరావాసం పూర్తి చేయకుండా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం రాష్ట్రానికి కూడా అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విలీన మండలాలలో పోలవరం నిర్వాసితుల పోరు కేక మహా పాదయాత్ర రెండో రోజు కూనవరం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా కూళ్ల పాడుగ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26వ తేదీన పోలవరం నిర్వాసితుల సంఘీభావ దినంగా రాష్ట్ర వ్యాప్తంగా పాటించనున్నట్లు తెలిపారు. పోలవరం నిర్వాసిత ప్రాంతాలు గత పది సంవత్సరాలుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కడతామని తీసుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, ఇచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు కట్టబెడుతుందని అన్నారు. కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వటంలో ఉన్న ప్రేమ నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో లేదంటూ విమర్శించారు. పునరావాసం కోసం కొన్ని గ్రామాల్లో కట్టిన ఇండ్లు నివాసయోగ్యంగా లేవని విమర్శించారు. గతేడాది వచ్చిన వరదలు కాంటూరు లెక్కలకు తప్పుగా నిరూపించాయని అన్నారు. గత ఏడాది వరదలతో గ్రామాలు మునిగిపోయి సర్వస్వం కోల్పోయారని అంటూ ప్రభుత్వం ఎటువంటి సహాయం కూడా అందించలేదని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ఆదేశాలు పాటిస్తారో, ప్రజల బాగోగులు చూస్తారో జగన్ ప్రభుత్వం ఆలోచించుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటే మీకు పుట్టగతులు ఉంటాయని ఆయన నిశితంగా విమర్శించారు. అలాగే ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, జనసేన పార్టీలు నిర్వాసితులకు ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కేవలం డ్యాం ఎత్తు గురించే అడుగుతున్నారని అన్నారు. నిర్వాసితుల గురించి టిడిపి మరియు జనసేన పార్టీలు వాసవాలు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు చెబుతున్నట్లు 75 శాతం ప్రాజెక్టు పనులు తాను పూర్తి చేస్తానని చెప్పుకుంటున్నారని, కానీ వాస్తవానికి పూర్తి అయ్యింది. 22శాతం మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లెక్క అని ఆయన అన్నారు. డ్యాం 75 శాతం పూర్తి చేసి ప్రాజెక్టు 75 శాతం పూర్తి అయిందని చెప్పడం విడ్డూరం అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతం గురించి నిర్వాసితుల గురించి ఏమాత్రం పట్టడం లేదని అన్నారు. ఆయన పర్యటనలో ముస్లింలకు, సోదరులకు అండగా ఉంటానని చెబుతున్నారని, ముస్లింలను నామరూపాలు లేకుండా చేసి మరణకాండ సృష్టించిన బిజెపితో చేతులు కలిపి ఆయన మైనార్టీలను, దళితులను ఏమాత్రం ఉద్ధరిస్తారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. బిజెపితో తెగ తెంపులు చేసుకున్న తర్వాత మైనార్టీల గురించి మాట్లాడాలని ఆయన అన్నారు బిజెపి రోడ్డు మ్యాప్ ను అనుసరించి నడుస్తున్న వ్యక్తి పవన్ అన్నారు. స్వతంత్రయం లేకుండా వ్యవహరిస్తున్నారని పవన్ కళ్యాణ్ వైఖరిని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు మోడీని చూసి భయపడుతున్నారని, రాష్ట్ర ప్రజల వైపు ఈ పార్టీ చూడాలని అన్నారు. నిర్వాసితులకు సమస్యల పరిష్కారం కోసం అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సిపిఎం నాయకులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, యర్రంశెట్టి శ్రీనివాసరావు, పాయం సీతారామయ్య, కొమరం పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్లాస్ రూమ్లు సిద్ధం చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూన్21, ప్రభాతవార్త

నాడు-నేడు మొదటి విడత పనులు పూర్తైన పాఠశాలలలో డిజిటల్ క్లాస్ రూములను సిద్ధం చేయాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, గిరిజన సంక్షేమ, ఇంజినీరింగ్, డిఆర్డిఎ అధికారులు, ఏమ్పిడిఓలతో నిర్వహించిన సమీక్షలో కలక్టర్ మాట్లాడుతూ, ఎంపిక చేసిన ప్రాధమిక పాటశాలలకు స్మార్ట్ టివిలు, ఉన్నత పాటశాలలకు ఇంటరేక్టివ్ ఫ్లాట్ పేనల్స్ ప్రభుత్వం అందిసుతుందని అందుకు తగిన ఇంటర్నెట్ కనెక్టివిటి, ఎలక్ట్రికల్ కనెక్టివిటీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో పంపిణీ చేయాలని, విద్యార్థులకు పంపిణీ చేసిన బూట్లు సైజులో హెచ్చు తగ్గులుంటే వెంటనే యాప్‌లో అప్లోడ్ చేసి వాటిని రిప్లేస్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఏంటో డబ్బు ఖర్చు పెట్టి పంపిణీ చేస్తున్న బూట్లు సైజులో తేడా వల్ల విద్యార్థులు ధరించకపోతే డబ్బు వృధాతో పాటు, క్రమశిక్షణ లోపించే అవకాశముందన్న విషయం గుర్తించాలని సూచించారు. అదేవిధంగా యూనిఫారం మెటీరియల్‌తో విద్యార్థులకు యూనిఫారం కుట్టించటానికి మండలాల వారీగా టైలర్లను గుర్తించి వెంటనే పనులు అప్పగించి సకాలంలో 15 రోజుల్లో విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులు పాటశాలలకు యూనిఫారంలో హాజరు అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఎంఇఓ, ఎటిడబ్ల్యుఓ, ఎంపిడిఓ, ఎపిఎం లు కమిటీగా మండల స్థాయి స్టోర్ పాయింట్ వచ్చిన జగనన్న విద్యా కానుక కిట్లను వెంటనే సంబందిత పాటశాలలకు పంపడంతో పాటు వెంటనే విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. పంపిణీలో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించిన ప్రధానోపాధ్యాయులను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కలక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయులు బయోమెట్రిక్ హాజరు వేయాల్సిందేనని కలక్టర్ స్పష్టం చేశారు. నాడు-నేడు పనులలో నాణ్యత పాటించాలని, ముఖ్యంగా మేజర్ అండ్ మైనర్ మరమ్మత్తులను జూన్ పదవ తేదీ లోగా, విద్యుత్ పనులు జూన్ 15వ తేదీలోగా, టాయిలెట్ల పనులను 20వ తేదీలోగా, త్రాగు నీరుపనులను 25వ తేదీలోగా పూర్తి చేయాలని కలక్టర్ దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా విద్యుత్, త్రాగు నీరు, టాయిలెట్లను అభివృద్ధి చాయాలని ఆదేశించారు. ఎంపిడిఓలు తరచూ సమీక్షలు నిర్వహించి లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. సహాయ కలక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా విద్యాశాఖాధి కారి షేక్ సలీం భాష, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కొండల రావు, డిఆర్డిఎ పిడి వి.మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపిడిఒలు, ఎటిడబ్ల్యుఓలు, ఎంఇఓలు, పాల్గొన్నారు. చింతూరు, రంపచోడవరం డివిజన్ల అధికారులు ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ విధానంలో పాల్గొన్నారు.

# రాజకీయం తగదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తన ఫ్యామిలీ కిడ్నాప్ ఘటనను రాజకీయం చేయడం తగదని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ అన్నారు. బుధవారం మధ్యాహ్నం లాసన్స్ బే కాలనీలో ఉన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిడ్నాప్ ఘటనపై వస్తున్న విమర్శలపై పూర్తి స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఫ్యామిలీ కిడ్నాప్ పక్కా పథకం ప్రకారమే జరిగిందన్నారు. ఈ నెల 12న తెల్లవారు జామున కిడ్నాపర్లు ఇంట్లోకి వచ్చారని చెప్పారు. హేమంత్, రాజేష్‌లు రౌడీ షీటర్లని, జైలులోనే ప్లాన్ వేసుకొని కిడ్నాప్ ఎపిసోడ్‌ను నడిపించారని అన్నారు. డబ్బుల కోసం కొందరు ప్రముఖులను సైతం కిడ్నాపర్లు ఫోన్ చేయించారని అన్నారు. కిడ్నపర్ల అనుమానం రాకుండా పక్కదారిన వ్యవహరించడం వలనే సమాచారం రాలేదని స్పష్టం చేశారు. కిడ్నాపర్లు తన భార్య, కుమారుడుతో పాటుగా జీవిని నిర్బంధించి, నరకం చూపించి, చావును పరిచయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాపర్లు గంజాయి తాగుతూ చాలా దారుణంగా ప్రవర్తించి తమ కుటుంబ సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేశారని అన్నారు. బాధితులకు జరిగిన అన్యాయం గురించి మాట్లాడడం మానేసి విమర్శలు చేస్తూ రాజకీయం చేయడం తగదన్నారు. ఇందులో ఎటువంటి రాజకీయ కారణాలు, రియల్ ఎస్టేట్ లావాదేవీలేమీ లేవని స్పష్టం చేశారు. తానెప్పుడూ హేమంత్‌తో మాట్లాడలేదని, కావాలిస్తే తన ఐదేళ్ల ఫోన్ రికార్డ్ పరిశీలించుకొంటే నిర్ధారణ అవుతుందన్నారు.

### కొద్ది గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు....

మూడు రోజుల పాటు రెక్కీ నిర్వహించి తన కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేశారని విశాఖ ఎంపీ ఎంవీవీ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటి వరకు ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. రాజేష్‌పై 45 కేసులు, హేమంత్‌పై 12 వరకు కేసులు నమోదయ్యాయని అన్నారు. పోలీసులు కిడ్నాప్ ఘటన జరిగిన రెండు గంటల్లో ట్రేస్ అవుట్ చేశారన్నారు.

### సీబీఐ విచారణకు ఆదేశిస్తే సహకరిస్తా...

ఎంటైర్ కిడ్నాప్ ఎపిసోడ్‌పై సీబీఐ విచారణ జరిపించాలని విశాఖ ఎంపీ ఎంవీవీ అన్నారు. సీబీఐ విచారణకు ఆదేశిస్తే తాను పూర్తిగా సహకరిస్తానని తద్వారా కిడ్నాపర్లు ఇంట్లో ప్రవేశించిన నాటి నుండి బయటకు వెళ్ళే వరకు అన్ని బయటికి వస్తాయన్నారు. ఈ కిడ్నాప్ వెనుక మరే ఇతర కోణం వుందా అని మీడియాలో కథనాలు రావడం బాధగా ఉందన్నారు. రూ.వెయ్యి కోట్లు లావాదేవీలు జరిగాయని అంటున్నారని, తన ఆస్తి మొత్తం రూ.వెయ్యి కోట్లు ఉండవన్నారు. వందల నిర్మాణాలు చేపట్టానని, ఎక్కడా చెడ్డ పేరు రాలేదన్నారు. తనపై ఒక్క కన్జూమర్ కేసు కూడా లేదన్నారు. వ్యాపార విషయంలో ఏదో రకంగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విశాఖలో వ్యాపారం చేయడం వల్ల ఏదో పేరు వస్తుందని, అందుకే తాను తెలంగాణలో వ్యాపారం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

### విశాఖలో రక్షణ లేదనడం కరెక్ట్ కాదు..

విశాఖలో రక్షణ లేదనడం కరెక్ట్ కాదని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ అన్నారు. నేరాలు, మత ఘర్షణలు వంటివి అన్నీ ప్రభుత్వ హయాంలో జరిగాయని, జరుగుతానే ఉంటాయన్నారు. విశాఖ ప్రశాంత నగరమని ఇక్కడ ఎలాంటి నేరాలు, ఘోరాలు జరగడం లేదన్నారు. ప్రశాంతంగా వుండే విశాఖలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరమన్నారు.

### రాజకీయం చేయొద్దు...

కిడ్నాప్ ఘటనను రాజకీయం చేయొద్దని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఎర్ర గంగిరెడ్డి తో తనకు లావాదేవీలు ఉన్నాయనడం బాధాకరమన్నారు. రఘు రామకృష్ణంరాజు గారి కుక్కతో సమానమని, ఏమి మాట్లాడుతున్నాడో తెలియడన్నారు. ఒక ఎంపీ ఫ్యామిలీ కిడ్నాప్ అయి ఇబ్బందుల్లో వుంటే రఘు రామకృష్ణం రాజు అలా మాట్లాడటం దారుణమన్నారు. తనను విశాఖ వదిలి పోవాలని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ విష్ణు కుమార్ రాజు తనపై ప్రెస్ మీట్ పెట్టి, తిరిగి తన ఆఫీసుకి పరామర్శకు వస్తానని కబురు పంపారని తెలిపారు. చంద్రబాబు నాయుడు మాట్లాడటం కూడా హాస్యాస్పదమని, అతని పాలనలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. పవన్ కల్యాణ్ చక్కగా మాట్లాడారని,తప్పు చేసిన వారిని ఎన్‌కౌంటర్ చేసేయాలన్నట్లు తెలిపారు. మనస్పూరంతో మాత్రమే ప్రభుత్వంకి చెడ్డ పేరు రాకూడదనే ఉద్దేశంతో హైదరాబాద్‌కి షిఫ్టింగ్ అవుతున్నట్టు పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధికి కానీ, వైసీపీ ప్రభుత్వం సుపరి పాలన విషయంలో కానీ తన వలన చెడ్డ పేరు వస్తుందని ఎవరూ అనకూడదనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బిల్డర్లు తనను రోల్ మోడల్‌గా భావిస్తుంటే, మీడియా మాత్రం వక్రీకరిస్తున్నదని ఆరోపించారు. తప్పుడు ప్రచారాల వలన మనస్పూరానికి గురయ్యే విధంగా వదిలి పోవాలనుకొన్నట్లు తెలిపారు. మీడియాలో రాతలు రాసే వాళ్ళు కిడ్నాప్‌పైన బాధితులు చనిపోవాలని అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు.

# మారండి..లేదంటే నోఛాన్స్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తప్పు చేస్తే తప్పించుకోలేరని, పద్ధతి మార్చుకోకపోతే తాట తీస్తానని విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ రౌడీ షీటర్లను హెచ్చరించారు. విశాఖ నగరంలో రౌడీషీటర్ల ఆగడాలు పెరిగిపోవడంతో స్వయంగా ఆయనే రంగంలోకి దిగారు. బుధవారం పోలీస్ బ్యారెక్స్ ఏఆర్ గ్రౌండ్‌లో ఏ కేటగిరి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో 280 మంది 'ఏ' కేటగిరీ రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. రౌడీ షీటర్‌లకు స్ట్రిక్ట్ వార్నింగ్ ఇచ్చామని చెప్పారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ప్రతి ఆదివారం రోజు రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. బెయిల్‌పై బయటకి వచ్చిన వారు మళ్లీ నేరాలకి పాల్పడితే బెయిల్ క్యాన్సిల్ చేసేలా చూస్తామని సీపీ వెల్లడించారు.

### సత్ప్రవర్తనతో మెలగండి...

రౌడీ షీటర్లకు పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ లాస్ట్ ఛాన్స్ ఇచ్చారు. పద్ధతి మార్చుకొని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఇంకా రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తూ ప్రతీ వారం స్టేషన్లలో కౌన్సిలింగ్ ఇస్తున్నా ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదనీ, రౌడీలు, సస్పెక్టులు, పాత నేరస్తుల కదలికలపై ఎల్లవేళలా పోలీసుల దృష్టి ఉంటుందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించకుండా వెంటనే పీడీ యాక్ట్, నగర బహిష్కరణ ఉంటాయన్నారు. ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలి లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### నిరంతర నిఘా ఉంటుంది...

తప్పులు చేస్తే తిప్పలు తప్పవని రౌడీలను సిపి త్రివిక్రమ వర్మ హెచ్చరించారు. సీసీ కెమెరాలు, రక్షక్, బ్లూ కోట్స్, స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ వంటి అనేక బృందాలతో సంసిద్ధముగా పోలీసులు ఉంటారని, కాబట్టి ఎవరైనా నేరం చేసినచో తప్పించుకొనే అవకాశమే లేదన్నారు. కావున మంచి మార్గంలో ప్రయాణించడం ఉత్తమన్నారు.

### నేర ప్రవృత్తి వీడి.. ఉత్తమ జీవితం గడపండి...

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో అనేక వ్యాపారాలు, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రౌడీ షీటర్లకు సిపి త్రివిక్రమ వర్మ హితబోధ చేశారు.. చెడు మార్గాలలోకి వెళ్లకుండా ఉండాలని తెలిపారు. చెడు నడత, నేర ప్రవృత్తి వీడి తమ తమ తల్లిదండ్రులు, భార్యా పిల్లలతో కలిసి ఉత్తమ జీవితం గడపాలని తెలిపారు. మంచి వృత్తి ఎంచుకొని, చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలిగితే ఎటువంటి సహాయం చేయడానికైనా నగర పోలీసు శాఖ ముందుంటుందని రౌడీ షీటర్లకు సీపీ త్రివిక్రమ వర్మ హామీ ఇచ్చారు.

### లాస్ట్ చాన్స్ ఇస్తున్నా.. మారండి...

రౌడీ షీట్, సస్పెక్టు షీట్ హోల్డర్లకు లాస్ట్ ఛాన్స్ ఇస్తున్నానని, మారకపోతే ఇక ఛాన్స్‌లు ఉండవని సీపీ హెచ్చరించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తేఉపేక్షించబోమన్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బహిష్కరణ విధించడం కూడా జరుగుతుందని తెలిపారు.

# గ్రీన్ ఛానెల్ ద్వారా అవయవాల తరలింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రెండు ఆసుపత్రుల మధ్య అవయవాలను సకాలంలో చేర్చడానికి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. నగరంలో ఎప్పుడూ రద్దీగా ఉండే హనుమంతవాక విమ్స్ ఆసుపత్రి నుంచి షీలానగర్ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ వరకు ఏర్పాటు చేసిన ఈ గ్రీన్‌ఛానల్‌కు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో సదరు అవయవాలను సురక్షితంగా గమ్యస్థానానికి సకాలంలో చేర్చారు. ట్రాఫిక్ ఏసిపి రాజీవ్ పర్యవేక్షణలో గ్రీన్ ఛానల్‌తో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా అవయవాలను సకాలంలో చేరవేసినందుకు నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ వర్మ చూపిన చొరవకు నగర ట్రాఫిక్ పోలీసులకు అవయవ గ్రహీత కుటుంబ సభ్యులు, నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జూలై 2న సింహాచల గిరి ప్రదక్షిణ

**భక్తులకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**

**-గిరి ప్రదక్షణ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్**

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామి వార్షిక గిరి ప్రదక్షిణ, ఆషాఢ పౌర్ణమి జూలై 2,3 తేదీలలో జరుగునున్న దృష్ట్యా అధికారులు పటిష్ట ఏర్పాట్లను గావించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గిరి ప్రదక్షణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించేందుకు సింహాచల దేవస్థానం, జివిఎంసి, పోలీసు, ట్రాఫిక్, ఆర్టీసీ, అగ్నిమాపక, రెవెన్యూ వైద్యారోగ్య తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలంలో జులై 3వ తేది సోమవారం ఆషాడ పౌర్ణమి సందర్భంగా నాలుగో విడత చందన సమర్పణ జరుపబడునని అన్నారు. ఈ సందర్భంగా ముందు రోజున జూలై 2న సింహాచల క్షేత్రంలో లక్షల సంఖ్యలో భక్తులు గిరిప్రదక్షిణ సేవా నిర్వహించబడునని పేర్కొన్నారు. జులై 2వ తేది ఆదివారం ఉదయం నుండి భక్తులందరూ సింహగిరి చుట్టూ సుమారు 32 కిలోమీటర్లు దూరం గిరి ప్రదక్షణ ప్రారంభించి అడవివరం జంక్షన్ మీదుగా సెంట్రల్ జైలు, విశాలాక్షి నగర్, జోడుగుల్ల పాలెం, ఎంవిపి కాలనీ డబుల్ రోడ్డు మీదుగా వెంకోజీపాలెం, మాధవధార, ప్రహ్లాదపురం గోశాల మీదుగా తిరిగి స్వామివారి కొండ దిగువ తొలి పావంచా చేరుకుంటారని అన్నారు. గిరిప్రదక్షిణ రోజున సుమారు డబ్బై వేల మంది భక్తులు, ఆషాడ పౌర్ణమి రోజున లక్ష మందికి పైబడి భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గిరి ప్రదక్షణ సందర్భంగా దేవస్థానం వారిచే కొండ చుట్టూ 25 స్టాల్స్ షామియానాలతో ఏర్పాటు చేయబడునని, ప్రతి స్టాల్ నందు టేబుల్స్, కుర్చీలు వాటర్ డ్రమ్ములు, సౌండ్ సిస్టం, లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయబడునని చెప్పారు. అన్ని స్టాల్స్‌ల తగిన మందులతో మెడికల్ క్యాంపు, ఒక ఎఎన్ఎమ్, ఆశ కార్యకర్త షిఫ్ట్ పద్దతిలో ఉండాలని, ప్రథమ చికిత్స కిట్స్ అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. తగినన్ని అంబులెన్స్‌లు ప్రభుత్వ, ప్రైవేటు సహకారంతో అందుబాటులో ఉంచాలన్నారు. పారిశుధ్యం, టాయిలెట్స్ ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అదనపు సిబ్బందిని నియమించి నిర్వహించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. గిరి ప్రదక్షణ ప్రయాణ మార్గంలో తగినంత లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదే విధంగా ప్రతి స్టాల్ వద్ద జీవీఎంసీ శాఖ వారు మొబైల్ టాయిలెట్లు, మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఉన్నారు. భక్తులకు సేవలు, ఆహార ప్రసాదాలు అందించు స్వచ్ఛంద సంస్థలు ముందుగా దేవస్థానం అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. దేవస్థానం అధికారులు స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రణాళికబద్ధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్ల నిర్వహణ, భక్తుల రద్దీని నియంత్రించుటకు దేవాలయ ప్రాకారంలో గల ముఖ్యమైన ప్రదేశాలలో విధి నిర్వహణ కొరకు భక్తుల సేవలకు దేవాదాయ శాఖ అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయంలో నిత్య దర్శనానికి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఈవో భ్రమరాంబకు తెలిపారు. దేవస్థానం అధికారులు తమ సిబ్బందిని ప్రతిచోట కార్యక్రమానికి ఆరు గంటల ముందుగానే ఉండేటట్లు ప్రణాళిక చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో భక్తులకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. గిరి ప్రదక్షణ జరుగు రెండు రోజులు ప్రదక్షణ మార్గంలో గల లిక్కర్ షాపులు, బార్లు మూసివేయబడునని కలెక్టర్ వెల్లడించారు. ఈపీడీసీఎల్ అధికారులు గిరి ప్రదక్షణ జరుగు మార్గంలో ఎక్కడ కూడా పవర్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. భక్తులకు ఆషాడ పౌర్ణమి రోజున ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిరంతరాయంగా అన్న ప్రసాదం ఏర్పాట్లు చేయబడునని అన్నారు. దేవాదాయ శాఖ, పోలీస్, రెవెన్యూ, జివిఎంసి, హెల్త్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఎటువంటి అంతరాయం, ఆటంకాలు లేకుండా విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ గిరిప్రదక్షిణకు పోలీసులతో పాటు ఎస్‌డిఆర్ఎఫ్, మెరైన్ పోలీసులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పాత గోశాల, గోపాలపట్నం నుంచి వచ్చే వాహనాలకు పాత గోశాల తరువాత అనుమతి లేదని తెలిపారు. శొంత్యం నుంచి వచ్చే వాహనాలకు అడవివరం వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. అడవివరం నుంచి తొలి పావంచా చేరే భక్తులు కోనేరు మీదుగా కలశం జంక్షన్ చేరి అక్కడ నుండి రావాలని సూచించారు. గిరి ప్రదక్షణ దారి మార్గంలో భక్తులకు ఉచిత ప్రసాదాలు అందించే దాతలు హనుమంతవాక, జోడుగుళ్ల పాలెం దారిలో ఇరుకు మార్గం కారణంగా ఏర్పాట్లు చేయవద్దని తెలిపారు. జోడుగుళ్ల పాలెం వద్ద సముద్ర అలల ఉధృతి అధికం కారణంగా స్నానాలకు అనుమతి లేదన్నారు. లుంబిని పార్క్ దగ్గర స్నానాలకు ఏర్పాట్లు చేసామని తెలిపారు. భక్తులు రెవిన్యూ, పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఇన్‌చార్జి ఇ.ఓ భ్రమరాంబ మాట్లాడుతూ ఈ ఏడాది జరిగే వార్షిక ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. దర్శనానంతరం భక్తులను ఉచితంగా కొండ పైకి, క్రిందకు దించేందుకు దేవస్థానం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తుందని ఆమె తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సింహాచల దేవస్థానం ఈవో భ్రమరాంబ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, దేవాదాయశాఖ సిబ్బంది, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వేంపాడులో యోగా పోటీలు

నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాయంత్రం వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ, వికాసతరంగణి ఆధ్వర్యంలో బాల, బాలికలకు, మహిళలకు యోగా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వేంపాడు హైస్కూల్ హెచ్ఎం నర్సింగరావు ఈ పోటీలను ప్రారంభించారు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా వేంపాడు హైస్కూల్ పీడీ రామ్కుమార్, యోగా టీచర్ దవరసింగి రాంబాబు వ్యవహరించారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ యోగా టీచర్ కె.పార్వతీదేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. పోటీల్లో గెలుపొందిన వారికి యోగా డే సందర్భంగా బుధవారం బహుమతులు, సర్టిఫికెట్ల ప్రదానం చేస్తామని చెప్పారు. వికాసతరంగణి ప్రతినిదులు సుజాత, పద్మావతి, కె.కృష్ణమూర్తిరాజు పాల్గొన్నారు.

# యోగా నిత్యజీవితంలో భాగం కావాలి : నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

యోగ నిత్య జీవితంలో భాగస్వామ్యం కావాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ విశ్వనాథంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, నిత్యజీవితంలో యోగ భాగస్వాము చేసుకోవాలని ప్రస్తుత జీవిత ప్రయాణంలో ప్రతి ఒక్కరు ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిడి, నిరాశ, నిస్పృహలతో బాధపడుతూ తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. దీని వలన ఎన్నో ఆనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ రుగ్మతల నుండి విముక్తి పొందడానికి యోగ ఒక ఉచిత సాధనమని, కావున యోగా సాధన ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని, యోగా వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. మన ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభించారని, ఈ కార్యక్రమం ఈరోజు 9వ సంవత్సరం దేశ, విదేశాల్లో నిర్వహిస్తున్నందుకు గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటామని, యోగా శక్తి, సామర్థ్యాల గురించి అవగాహన కల్పించడానికి ఈ రోజు ప్రాముఖ్యత కలిగి ఉందని వివరించారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి కూడా యోగాకు ఉందన్నారు. యోగా అనేది కొన్ని వేల సంవత్సరాల నాటి భారతీయ ఆధ్యాత్మిక సాధన అని, ప్రపంచానికి భారతదేశం అందించిన ఒక గొప్ప వరం అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగ ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకుంటున్నారని, ప్రాచీన ఋషులు మనకు అందించిన ఈ యోగా సాధన విశ్వవ్యాప్తం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. తదుపరి వివిధ యోగా సంస్థలు నిర్వహించిన యోగ సాధన ప్రక్రియలో మేయర్, జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి, వివిధ యోగా సంస్థల విద్యార్థులు తదితరులు పాల్గొని యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు, ఆయుష్ వైద్యాధికారులు, పతాంజలి, ఆర్ట్ ఆఫ్ లివింగ్, నేచర్ క్యూర్, పుష్పాంజలి, ఆంధ్ర యూనివర్సిటీ యోగా విలేజ్, వివిధ స్వచ్ఛంద సంస్థల నుంచి పాల్గొన్న ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడండి : కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపు దారులు తమ ఆస్తి పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 మొదటి అర్ధ సంవత్సరంకు చెల్లించాల్సిన ఆస్తి పన్నులపై వడ్డీ లేకుండా చెల్లచడానికి ఈ నెలాఖరు వరకే గడువుందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జూలై 1 నుంచి పన్ను బకాయిలపై రూ.100కి రూ.2 వంతున వడ్డీ పడుతుందని కమిషనర్ తెలిపారు. మహా విశాఖ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన ఆస్తి పన్నులు, ఖాళీ జాగా పన్నులు జూన్ నెల 30వ తేదీ లోపు మొదటి అర్ధ సంవత్సరమునకు వడ్డీ లేకుండా చెల్లించవచ్చున్నారు. అలాగే నీటి చార్జీలు, భూగర్భ మురికి నీటి చార్జీలు కూడా చెల్లించాలని తెలిపారు. పన్నుల చెల్లింపుదారులందరూ నిర్ణీత సమయంలోపల పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం : డాక్టర్ సుజాత

ఎస్.రాయవరం, జూన్ 21, ప్రభాతవార్త



ప్రతీరోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటుగా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయుష్ విభాగం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని కొరుప్రోలు గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ భరత దేశంలో పుట్టిన యోగా ఇప్పుడు ప్రపంచమంతా విస్తరించిందని, హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగమైన యోగాని శాస్త్రీయంగా క్రోడీకరించిన ఆద్యుడు పతంజలి క్రీస్తు పూర్వం 100వ శకం నుండి 500వ శకం ఈ రచన జరిగినట్లు శాస్త్రం చెపుతుందని వేదాలు, పురాణాలు, రామాయణ, భాగవతాల్లో యోగా ప్రస్తావన ఉన్నదని ఆమె అన్నారు. యోగము అంటే సాధన అని సాధన ద్వారా మనసుని, శరీరాన్ని అదుపులో ఉంచడం వల్ల మనిషి ఆరోగ్యం బాగుంటుందని, ప్రతీ ఒక్కరు యోగా చేయడం వల్ల మెదడు, గుండె జబ్బులు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు శంకర్ మాట్లాడుతూ యోగాసనాలలో అనేక వేల ఆసనాలు ఉన్నప్పటికీ 84 ఆసనములను ముఖ్య ఆసనాలుగా పరిగణించారని, అలాగే ఎనిమిది ప్రాణాయామాలు శాస్త్రంలో పొందుపరిచారని, ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో యోగాసనాలు వేయించి, వాటి ప్రాముఖ్యత తెలిపారు. అనంతరం యోగా శిక్షకులు శంకర్, బి.వి. రమేష్, సుధలను శాలువతో సత్కరించారు. ఎంపిటిసి వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ప్యాక్స్ అధ్యక్షులు చేకూరి శ్రీరామ చంద్ర రాజు, పిడి సత్యన్నారాయణ, ఫార్మాసిస్ట్ భీశెట్టి రామకృష్ణ, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# పండుగలా.. యోగా డే

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని అనేక గ్రామాలు, పాఠశాలల్లో బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం ఒక పండుగలా జరిగింది. వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ, వికాస తరంగణి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా డే కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేశ్ కుమార్, సర్పంచ్ ఏడిద నూకరత్నం, డీసీఎంఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు అయినంపూడి మణిరాజు, అవతారంరాజు, దశరథరాజు, హెచ్ఎం నర్సింగరావు, వికాస తరంగణి చీఫ్ కో ఆర్డినేటర్ సుజాత తదితరులు యోగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. యోగా ఇన్స్ట్రక్టర్లు పార్వతీదేవి, రాంబాబు పర్యవేక్షణలో బాలబాలికలు చేసి న యోగాసనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో పీడీ రాం కుమార్, ఎంఎలెచ్పీ మణి, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### టోల్ ప్లాజా వద్ద...

వేంపాడు టోల్ ప్లాజా వద్ద మేనేజర్ కృష్ణ, ఐఎంటీ మేనేజర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా టోలాజా సిబ్బందికి యోగా, ధ్యానం, ప్రాణాయామం వల్ల కలిగే ప్రయోజనాల గురించి నేషనల్ యోగా అవార్డు గ్రహీత రాంబాబు వివరించారు. పలు ఆసనాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. ఈ మండలంలోని చినదొడ్డిగల్లు హైస్కూల్లో హెచ్ఎం కవిత ఆధ్వర్యంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు యేడిద వెంకట రమణ, ఉపాధ్యాయులు విజయ, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పిల్లలకు యోగా శిక్షణ ఇచ్చారు.

# సాంకేతిక లోపం ఆగిపోయిన రిజిస్ట్రేషన్లు

**-పడిగాపులు పడ్డ క్రయవిక్రయదారులు**

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



భూముల అమ్మకాలు కొనుగోలుకు సంబంధించిన విక్రయదారులకు రిజిస్ట్రేషన్ విషయంలో వచ్చిన సాంకేతికంగా లోపం కారణంగా బుధవారం రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి కార్యాలయానికి వచ్చినవారు ఏ క్షణము కంప్యూటర్లు పనిచేస్తాయని ఆలోచనతో రాత్రి వరకు ఎదురు చూశారు. ప్రధానంగా కొంతమందికి సంబంధించిన వారి కి ఈ కేవైసీ అవ్వక రిజిస్ట్రేషన్‌కు ఆటంకం ఏర్పడినట్లు గుర్తించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఈ పరిస్థితి చోటు చేసుకుంది. పలువురు క్రయవిక్రయదారులు ఈ కేవైసీ అవ్వక ఇబ్బందులు ఎదురయ్యాయి. తీరా ఆరా తీస్తే రాష్ట్రం మొత్తం సాంకేతిక లోపం తలెత్తడంతో అన్ని కార్యాలయంలోనూ ఇదే పరిస్థితి ఎదురయింది. తరచూ ఇదే పరిస్థితి ఎదురవుతుండడం వల్ల కార్యాలయానికి వచ్చినదారులు క్రయవిక్రయదారులు తరుచు ఇబ్బందులు పడుతున్నారు. దానివల్ల ఈ కేవైసీ లోపం వల్ల రిజిస్ట్రేషన్ నిలిచిపోయాయి దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులను సంప్రదించగా సాంకేతిక లోపం వలన ప్రధానంగా ఈ కేవైసీ పనిచేయడంతో పరిస్థితి ఎదురవుతుందని చెప్పారు. అయినప్పటికీ దారులు మధ్యాహ్నం వరకు ఎదురు చూశారు. ఆ తరువాత ఒక గంట పని చేసి మరలా సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో క్రయదార్లు ఇబ్బందులకు గురయ్యారు. తరచూ సమస్యలు తలెత్తడంతో ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేయించుకోగలుగుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అమలాపురంలో తోటలు దగ్ధం

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురంలో యూక్లిప్టస్ తోటలు దగ్ధమయ్యాయి. లక్షలాది రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది. ఎరుపల్లి చిన్నబ్బాయి అనే రైతుకు సంబంధించిన రెండు ఎకరాల యూక్లిప్టస్ తోట ఉంది బుధవారం తెల్లవారుజామున ఏ విధమైన ప్రమాదం సంభవించిందో తెలియదు రైతు ఉదయానికి వెళ్లి సరికి తోట మొత్తం అగ్నికి బూడిద కనిపించడంతో గగ్గోలు పెట్టాడు. ఈ అగ్ని ప్రమాదం ఏ విధంగా సంభవించిందని ఆరా తీయగా ప్రమాదపు పరిస్థితులను గుర్తించలేకపోయారు. రైతు చిన్నబ్బాయి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు ఫిర్యాదు చేస్తున్నానని, సుమారు 10 లక్షలు అష్ట నష్టం సంభవించిందని తెలిపారు. కొద్ది రోజుల్లో తోట కట్ చేయాల్సిందని చెప్పారు.



# ఆకట్టుకున్న యోగాసనాలు

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా మండలంలోని నక్కపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున యోగాసనాలతో ఆకట్టుకున్నారు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రాంగణంలో పలు యోగాసనాలు వేసి విన్యాసాలు చేశారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## 30 నుంచి జులై 10 వరకు కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలు

### రోజుకు 3 సెషన్లలో పరీక్షల కొనసాగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సంప్రదాయక డిగ్రీ,పీజీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాల్లోని పీజీ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023 పరీక్షలను ఈ నెల 30 నుంచి ప్రారంభించనున్నారు. జులై 10 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ 3 సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు మరొక సెషన్.. సాయంత్రం 4.30 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మూడో సెషన్‌ను నిర్వహించనున్నారు. మొత్తం 56 సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం పీజీ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఉస్మానియా,కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ మహిళా, శాతవాహన, పాలమూరు, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. మే 12నుంచి జూన్ 20 దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే.



బుధవారం చేగూరు కన్హాశాంతివనంలో జరిగిన యోగాలో పాల్గొన్న కేంద్ర మంత్రులు వీరేంద్ర కుమార్, సహాయమంత్రి నారాయణ స్వామి

## ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా

### ఏకకాలంలో మూడువేల మంది దివ్యాంగులతో సామూహిక ప్రదర్శన

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్

**నందిగామ జూన్ 21,ప్రభాతవార్త :** ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా అని కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డిజిల్లా నందిగామ మండలం చేగూరు కన్హా శాంతివనంలో బుధవారం దివ్యాంగజన్ సామూహిక యోగ ప్రదర్శనలో భాగంగా కన్హాశాంతి వనంలో 16 రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 3వేల మంది దివ్యాంగులతో ప్రదర్శన చేసి చరిత్ర సృష్టించారు.ఇందులో దేశ వ్యాప్తంగా దృష్టిలోపం,వినికిడి లోపం లోకో మోటర్ల వైకల్యం మేదో మరియు అభివృద్ధి వైకల్యాలు ,ఆటిజం,సేరిబ్రల్ పాల్సీ తలసేమియా వంటి వైకల్యాలున్న వారితో సామూహిక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దివ్యాంగజన్ చేసిన ఈ సామూహిక యోగా ప్రదర్శనలో ఏకకాలంలో దేశవ్యాప్తంగా చేసినట్లు చెప్పారు.ఈ ప్రదర్శన భారతదేశానికి గర్వకారణమన్నారు.యోగా సమాజంలో శాంతి సామరస్యాన్ని బిన్నత్వంలో ఎకత్వానికి దోహదపడుతుందని కేంద్ర సహాయ మంత్రి ఎ.నారాయణ స్వామి అభిప్రాయపడ్డారు.ఒకే చోట పెద్ద ఎత్తున దివ్యాంగులు సామూహిక యోగ ప్రదర్శన చేయడంతో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు,ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు డిపార్ట్‌మెంట్‌లో మూడు రికార్డులను సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది.యోగ దినోత్సవంలో పాల్గొన్న దివ్యాంగులకు పత్రాలను అందజేయడంతో పాటు దృష్టి వినికిడి లోపం ,అంగవైకల్యం కల్గిన 200 మందికి సహాయ ఉపకణాలను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఈపిఐడీ డైరెక్టర్ రాంకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి సురేష్ రెడ్డి కారును అడ్డుకున్న ఆరిజన్ డైరీ నిర్వహాకురాలు శేజల్

### ఆడ కూతురు బాధను పట్టించుకోరా?

### సురేష్ రెడ్డి కాళ్లు పట్టుకున్న శేజల్ సన్నిహితులు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాత వార్త:** ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్ బుధవారం ఢిల్లీలో బిఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి కారును అడ్డుకొని తన బాధను వ్యక్తపరిచింది. ఒక ఆడపిల్ల నెలరోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నన్ను లైంగికంగా వేధించాడని, నాకు న్యాయం చేయాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతూన్నరని తెలిపింది. అందరికి న్యాయం చేస్తున్నామనే తెలంగాణ ప్రభుత్వం నా గోడు మాత్రం వినిపించడం లేదని ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని, ఒక ఆడ కూతురుకు న్యాయం చేయలేకపోతుందని తన ఆవేదనను తెలిపింది. ఇది వరకే జాతీయ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేశానని, పోలీసుల దగ్గరికి వెళితే పట్టించుకోవడం లేదని నాకు న్యాయం ఎవరు చేస్తారని శేజల్ ఎంపీనా ప్రశ్నించింది. ఆమె సన్నిహితులు మాట్లాడుతూ ఇప్పటికే రెండు మూడుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆమెను కాపాడుకోవడం చాలా కష్టంగా ఉందని న్యాయంచేయాల్సింది పోయి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు తెలుసుకున్న ఎంపీ సురేష్ రెడ్డి అధికారులతో మాట్లాడుతానని మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## పిసిసి అధికార ప్రతినిధులు, మీడియా కో ఆర్డినేటర్లను నియమించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** టిపిసిసి అధికార ప్రతినిధులు, టిపిసిసి మీడియా కో ఆర్డినేటర్‌లను ఆ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అధికార ప్రతినిధులుగా కత్తివెంకట స్వామి, సత్యం, మహేష్ కొనగాల, హర్షవర్ధన్‌రెడ్డి, నిజాముద్దిన్, స్రవంతిరెడ్డి, భవానిరెడ్డి, బౌరి సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, దామోదర్ ఆవెలి, జ్ఞానసుందర్, రాజశేఖరరెడ్డి, బండి సుధాకర్‌గౌడ్, సామ రాంమోహన్‌రెడ్డి, కత్తి కార్తీకగౌడ్, సంధ్యరెడ్డి, బాలకృష్ణ, యోగేష్‌రెడ్డి, వెంకట రామన, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, లింగంయాద్ రవిచంద్ర, దయాకర్, కృష్ణతేజ, జహీర్, వెంకట రత్నం, ఆచారి, ఉదయ్ చంద్ర, వెంకటనాయక్‌లను నియమించారు. మీడియా కో ఆర్డినేటర్‌లుగా వచన్ కుమార్, శ్రీకాంత్‌యాదవ్‌లను నియమించారు.

## బొడ్రాయి మీద ప్రమాణం చేయి..గ్రామ దేవత మీద ఒట్టు వేయి

### మంత్రి కెటిఆర్‌కు సవాల్ విసిరిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలలో డబ్బు, మద్యం పంచబోమని బొడ్రాయి మీద ప్రమాణం చేయి, నీ పాలన మీద నమ్మకమే ఉంటే పోలీసుల సాయం తీసుకోనని గ్రామ దేవతల మీద ఒట్టు వేయి అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. తెలంగాణ సొమ్ముతో సొంత ఖజానా నింపుకుని దేశ రాజకీయాలనే కొనేంత కాజేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకోవడం లేదట, ఓటర్లకు డబ్బు, మద్యం పంచట్లేదట, చిన్నదొర చెప్పిన ఈ దశాబ్దపు పెద్ద జోక్ అన్నారు.ముందుగానే ప్రశ్నించే గొంతులను హౌజ్ అరెస్టులు చేయించేటోడు, అడ్డం పొడుగు మాటలు చెప్పే పిచ్చోళ్లు కాదు తెలంగాణ ప్రజలు, అన్నం పెట్టే రైతులకు బేడీలు వేసి, చంటి బిడ్డలు తల్లులు అని చూడకుండా, జైళ్లకు పంపిన హింసాత్మక పాలన మీద అన్నారు. పోలీసు వ్యవస్థను మీ బానిస వ్యవస్థగా మార్చారు.

## ఉష్ణోగ్రతలపై ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశాం

### కేంద్ర మంత్రి విడియో కాన్ఫరెన్స్‌లో హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ ముందస్తుగా అప్రమత్తమై ప్రజారోగ్య సంరక్షణ కోసం ద్విముఖ వ్యూహం అనుసరించిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవల్సిన చర్యలపై ఏడు రాష్ట్రాల ఆరోగ్య శాఖమంత్రులు, విపత్తు నిర్వహణ అధికారులతో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి పాల్గొన్నారు. రాష్ట్రంలో మార్చి మొదటి వారంలోనే సమీక్ష నిర్వహించామని.. జిల్లాకు ఇద్దరు చొప్పున వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారి ద్వారా సబ్ సెంటర్, పీహెచ్‌సీ సహ అన్ని ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందికి జిల్లాస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పబ్లిక్‌హెల్త్ రెస్పాన్స్, హాస్పిటల్ రెస్పాన్స్ వ్యవస్థలను సంసిద్ధం చేసినట్టు చెప్పారు. తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగామన కలిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ సహా అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన



బుధవారం కేంద్రమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న హరీష్ రావు

మందులు అందుబాటులో ఉంచడంతోపాటు.. అన్ని చర్యలను తీసుకుంటున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ సకాలంలో అప్రమత్తం చేయడం వల్ల అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత వేగవంతం అవుతుందన్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి రాష్ట్ర ప్రజలకు సూచించారు.

## నూతనంగా 300 అమ్మఒడి వాహనాలు

### కొత్తగా మరో 204 అంబులెన్సులు

### 108, 102 పార్థివ దేహాల వాహనాలపై సమీక్షించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించేందుకు అధిక బడ్జెట్‌ను కేటాయించినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించే 108, 102, అమ్మఒడి వాహనాలు, పార్థివ వాహనాల పని తీరు, నిర్దేశించిన సమయంలో అందించాల్సిన సేవలపై మంత్రి హరీష్ రావు సమీక్షించారు. కొత్తగా 300 అమ్మ ఒడి వాహానాలను కొనుగోలు చేసి వాటిని జులై మొదటి వారంలోగా ఉపయోగం లోనికి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 102 వాహనాల పనితీరు ప్రశంసిస్తానని మంత్రి తెలిపారు. అలాగే కాలం చెల్లిన 108 వాహనాల స్థానంలో కొత్తగా కొనుగోలు చేస్తున్న 204 అంబులెన్స్‌ల కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రస్తుత, పాత అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌లు పేషంట్లకు మెరుగైన సేవలు అందించడంతోపాటు పేషంట్‌ని త్వరగా ఆసుపత్రికి చేర్చి వైద్యం అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణించిన వారి పార్థీవ దేహాల తరలింపు కోసం ఉపయోగిస్తున్న పార్థీవ వాహానాలు 34 అదనంగా మంజూరు చేసుకొని వాటి సేకరణ, బ్రాండింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకొని అవి కూడా జులై చివరి నాటికి వాడకంలోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు

### జిల్లాలో 183 పాఠశాలలను మన ఊరు మన బడి ద్వారా ఆధునీకరించాం

### వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



బుధవారం చిన్నమందడిలో మన ఊరు మన బడి పథకంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి,జూన్21,ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిలపాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మన ఊరు మన బడి కార్యక్రమంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను సౌకర్యాలను అందిం చేందుకు రాష్ట్రంలో 7వేలకు పైగా పాఠశాలలను మన ఊరు మన బడి పథకంలో మొదటి విడతలో ఎంపిక చేయడం జరిగిందని వనపర్తి జిల్లాలో 183 పాఠశా లలను మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దమందడి మండలం బుగ్గపల్లి తండా, అనకాయపల్లి తండా, దొడగుంటపల్లి, చిన్నమందడి, ముందరితండా, చికిరిచెట్టుతండా, వీరాయిపల్లి, స్కూల్ తండా , వెల్టూరు గ్రామాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించిన పాఠశాల భవనాలను ఆరోగ్య ఉప కేంద్రాలను , అంగ న్వాడీ, వంట గదులను , గ్రామ పంచాయతీ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మంత్రి నిరం జన్‌రెడ్డి ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పలు వేసి సమాధానాలు రాబట్టారు. 9 ఏళ్ల తెలంగాణలో అన్ని విజయాలే అని ఒకనాడు కరెంటు లేదు కానీ నేడు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంచీనీళ్లు, పంటలు అమ్ముకునేం దుకు రహదారులు లేక ఇబ్బందులకు గురయ్యేవారని , నేడు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఎలాంటి సమస్య లేకుండా సమస్యలను పరిష్కరిస్తు న్నామని ఆయన అన్నారు. గతంలో వైద్యానికి నోచుకోలేని ప్రజలు నేడు జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటుతో పాటు 600 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రూ.25 లక్షలతో నిర్మించిన చిన్నమందడి పాఠశాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి,జిల్లా గొర్రెలపెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, డైరెక్టర్ నాగేంద్రం యాదవ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు రాజప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక దివస్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యం అనే అంశంపై స్వామి బోధమయానంద ప్రసంగించారు. వ్యక్తి తనను తాను ఎలా నిర్బంధిం చుకుంటున్నాడో, దాని నుంచి ఎలా బయట ప డాలన దానిని తెలియచేయడమే ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యమని ఆయన తెలిపారు. ప్రపంచానికి యోగా పరిచయం చేసింది మనదేశమేనని ఆయన అన్నారు. యోగా వ ల్ల అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, మన ఆరోగ్యం చక్కగా వుంటుందని ఆయన తెలిపారు. యోగా అనేది ధ్యానం మాత్రమే కాదని, ఆత్మశుద్ధి కూడా వుండా లని అన్నారు. దీనివల్ల మానసికంగా శారీరకంగా మనం మరిం బలోపేతం అవుతామని స్వామి తెలిపారు. ప్రస్తుత సమాజంలో మతం అనే దాని అర్థాన్ని ఆందోళనక రంగా మార్చారని, ఆంగ్లంలో దీనికి అపార్థం కలిగేలా అర్థం వస్తోందని ఆయన ఆవేదన చెందారు. మతం అంటే భారతీయ భాషల్లో తత్వం, ధర్మం అనే అర్థమని స్వామి వివరించారు. అయితే ప్రతీ మతంలోనే వ్యత్యాసాలున్నాయని, వీటిలో ట్రూత్ అనేది తత్వమని ఆయన విపులీకరించారు. అధికారులు విధి నిర్వహణలో నిత్యం విధి నిర్వహాణో ఎంతో ఒత్తిడితో వున్నా రోజుకు కనీసం అరగంట అయినా ఆధ్యాత్మికంతో గడపాలని ఆయన సూచించారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం నేడు అన్ని రంగాలలో దూసుకు పోతుందంటే అందుకు పక్కా ప్రణాళికలతో వ్యవహరించడమే కారణమని తెలిపారు. తెలంగాణ తొమ్మిదేళ్ల అభివృద్ధిలో పోలీసుల పాత్ర కూడా వుందని ఆయన తెలిపారు. మనదేశ సంస్కృతి మనకు గుర్తింపు తెచ్చిందని, ఈ పరంపరను కొనసాగించడంలో రామకృష్ణ మఠం లాంటి సంస్థ లు చేస్తున్న కృషిని డిజిపి ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమి డైరక్టర్ సందీప్ శాండిల్యా, పోలీసు సంక్షేమ విభా గం అదనపు డిజిపి అభిలాష్ బిస్ట్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ సందర్భంగా డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజ రైన రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానందకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన డిజిపి అంజనీ కుమార్

## బక్రీద్ పండుగ పురస్కరించుకుని కొత్వాల్ ఉన్నతస్థాయి సమీక్ష

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తేదీన జరగనున్న బక్రీద్ పండగను పురస్కరించుకుని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం నాడు పోలీసు సహా ఇత ర విభాగాల అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగకు అన్ని సర్కారీ విభాగాల అధికారులు పక్కాగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా జంతు వధశాలలు నిబంధనల మేరకు వ్యవహరించాలని, ఆరోగ్యం తో వున్న జంతువులనే వధించాలని, అనారోగ్యంతో వున్న వాటిని చంప రాదని ఆయన కోరారు. జంట నగరాలు, శివార్లలో 24 గంటల పాటు చెక్ పోస్టులు సవ్యం గా పనిచేయాలని, అక్రమంగా ఎక్కడా పశువులను తరలించకుండా చూడాలని, ఇదే సమయంలో ఎవరూ చట్టాలను అతిక్రమించకుడా చూడాలని ఆయన ఆదేశించారు. ఇలా చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆ యన ఆదేశించారు. ఇదే సమయంలో జంతు వధశాలల్లో శానిటైజేషన్ సవ్యంగా వుండేలా చూడాలని ఆయన కోరా రు. బక్రీద్ వేళ మసీదుల వద్ద భద్రత పెంచాలని, ఇదే సమయంలో సోషల్ మీడియాపై నిఘా వుంచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), జాయింట్ సిపిలు పరిమళ హన్నా నూతన్ (పరిపాలనా విభాగం) శ్రీనివాసులు (సాయుధ బలగం), సైబరాబాద్ జాయింట్ సిపి సత్యనారాయణ, బల్దియా అదనపు కమిషనర్ ప్రియాంకతో పాటు రవాణా, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌విఎస్ దవాఖానలో ఇడి దాడులు

### మెడికల్ కళాశాలలోనూ సోదాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 21, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానతోపాటు మెడికల్ కళాశాలలోనూ ఈడీ సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచే ఈడీ అధికారులు రైడ్ ప్రారంభించారు. ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ, డెంటల్, నర్సింగ్ కళాశాలలోనూ అధికారులు సోదాలు చేశారు. ఈమేరకు ఎంబీబీఎస్ సీట్లు, పీజీ సీట్లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఈడీ అధికారులు 13 బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎస్‌వీఎస్ బ్రాంచుల్లో కూడా దాడులు చేపట్టారు. 6 జిల్లాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించగా అందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానలో సోదాలు నిర్వహించి కళాశాల నిధులు, సీట్ల వ్యవహారానికి సంబంధించి అవకతవకలు జరిగాయన్న అనే నేపథ్యంలో ఆరుగురు అధికారులు తనిఖీ చేపట్టినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా ఇటీవలే హైదరాబాద్‌లో మూడు




రోజుల పాటు ఈడీ అధికారులు ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డికి సంబంధించిన ఇండ్లు, ఆఫీసులు, కంపెనీలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు సేకరించగా, రాష్ట్రంలో మళ్లీ బుధవారం ఈడీ సోదాలు నిర్వహించడంతో కలకలం రేగింది.

## స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారి సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాధన కోసం వారు చేసిన కృషి అజరామరమైనది అని సిఎం అన్నారు. జయశంకర్ ఆకాంక్షించిన మహోజ్వల తెలంగాణను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సమాజం ఆవిష్కరించుకుంటున్నదనీ, ఇది గర్వించదగ్గ సందర్భంగా సిఎం పేర్కొన్నారు. ఇటువంటి చారిత్రక సందర్భంలో ప్రొఫెసర్ జయశంకర్ ఉండి వుంటే ఎంతో సంతోషించే వారనీ, వారు లేకపోవడం బాధాకరమనీ సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ సార్ ఆకాంక్ష, తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిలో నిత్యం ప్రతిబింబిస్తూనే ఉంటుందని, తెలంగాణ అమరుల స్ఫూర్తితో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## సిఎం కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణకు రూ.1,68,647 కోట్ల రూపాయలను మించి రూపాయి ఎక్కువ ఇచ్చినట్లుగా నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి కెటిఆర్ మూడు రోజులు నుంచి ఏం చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మా బిజెపి నాయకులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు మీ ముందు ఉంచారన్నారు. మీరు చెప్పిన రూ.1,68,647 కోట్లు కాదు, టాక్స్ డివల్యూషన్ ఫండ్ 1,78 వేల కోట్లు కేవలం ఎనిమిది సంవత్సరాలకన్నారు. అదీ కాకుండా రూ.4,98,531 కోట్ల రూపాయలు అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో తెలంగాణాకు ఖర్చుపెట్టిందన్నారు. ఈ విషయాలన్ని రుజువు చేశాం. మరి మంత్రి కెటిఆర్ ఎందుకు రాజీనామా చేయాలేదని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ విషయంలో మంత్రి కెటిఆర్ ఫెయిల్యూర్ అని మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చెప్పారని, మంత్రి రాజీనామా చేయాలేదన్నారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహిస్తూ ఐటి మంత్రి రాజీనామా చేయాలని, మ్యాన్‌హోల్‌లలో పసి ప్రాణాలు పోయినా మున్సిపల్ శాఖ మంత్రిగా ఎందుకు రాజీనామ చేయలేదని ప్రశ్నించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గురువారం జరిగే అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో అమర వీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్‌లను, వివిధ విభాగాల అధికారులను ప్రభుత్వం సిబ్బందిని సిఎస్ అభినందించారు. ప్రతిగ్రామంలో ఉదయం 11గంటలకు సమావేశమై అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలన్నారు. ఈ సందర్భంగా అమరుల సంస్మరణ తీర్మానం, అదేవిధంగా రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తు, కార్పోరేషన్‌లు, జిల్లా పరిషత్‌లలో నిర్ణీత ఫార్మాట్‌లో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమావేశంలో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను ప్రస్తుతించాలన్నారు.

## జిహెచ్‌ఎంసి కార్యాలయంలో మేయర్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, సిసిపి దేవేందర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో ఎస్ఆర్ నగర్ నారాయణ విద్యార్థుల అపూర్వ ప్రతిభ

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** దేశంలోని పేరుగాంచిన ఐఐటీ కాలేజీల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్ఆర్ నగర్ జోన్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో అదరగొట్టారు. వివిధ కేటగిరీల్లో ఏ సాయిశ్రీశాంత్ 54వ ర్యాంక్, పప్పుల యశ్వంత్ 278వ ర్యాంక్, న్యూ సంజయ్ నాయక్ 565వ ర్యాంక్, మహమ్మద్ అబ్దుల్ ముఖీత్ 591వ ర్యాంక్, చందలూరి సాయి సాత్విక్ 668వ ర్యాంక్, ఆర్ దేవేందర్ 695వ ర్యాంక్, రఖీబ్ అన్సారీ 1043వ ర్యాంక్, కెమంద అబీష్ 1265వ ర్యాంక్, జాదవ్ కుమార్ రాజ్‌వంశీ ఠాకూర్ 1666వ ర్యాంక్ సాధించారు. అలాగే ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సాయి శశాంక్ గుటూరి 1140వ ర్యాంక్, పి సోలోమన్ రత్నేష్ 2293వ ర్యాంక్, హర్షల్ ఆనంద్ షా 2535వ ర్యాంక్, సాయి కౌశిక్ సాధు 3832, కెతక్షిల్ రెడ్డి 4147వ ర్యాంక్ సాధించారు. అలాగే అన్ని కేటగిరీల్లో 3000 లోపు 14 ర్యాంకులు, 5000 లోపు 23ర్యాంకులు, 10వేల లోపు 31 ర్యాంకులు సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంకా నారాయణ విద్యా సంస్థల డీన్లు జి శ్రీనివాసరెడ్డి,వెంకటపతిరాజు,ఏజీఎం బాలాజీకుమార్,శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు మొక్కుబడిగా నిధులు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** హిందుగాళ్లు, బొందు గాళ్లు అంటూ నానా దుర్భాషలాడిన సిఎం కెసిఆర్ యాదాద్రి ఆలయాన్ని పెట్టుబడి పేరుతో అభివృద్ధి చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. వేములవాడ, అలంపూర్ జోగుళాంబ, ధర్మపురి, కొండగట్టు, బాసర, కొమ్మురవెల్లి, భద్రాద్రి ఆలయాలకు మొక్కుబడిగా నిధులు కేటాయించారని బండి సంజయ్ అన్నారు. ట్విట్టర్ వేదిక స్పందించిన ఆయన కోట్లకు కోట్లు ఇస్తాననే మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని పక్కన పెడుతూ ఈ ధర్మాన్ని తిట్టేవారిని తలపైకెత్తుకుంటావని విమర్శించారు. ఆత్మసాక్షిగా కూడా అబద్దాలే చెప్పే నీకు ఆధ్యాత్మికత ఎక్కడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇక గొర్రెల పంపిణీ వేగవంతం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం అమలు చేస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయనుంది. ఈ నెల 9వ తేదీన ప్రారంభించిన గొర్రెల పంపిణీ రెండో విడత కార్యక్రమం ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం, ఎండ తీవ్రత, వడగాల్పులు వంటి ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఈ పంపిణీ కార్యక్రమం వెనుకబడి పోయింది. ఈ నెల 9వ తేదీన తెలంగాణలోని 99 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 2,528 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. మరో రెండు మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాకతో ఉష్ణోగ్రతలు తగ్గనున్నందున రానున్న వారం పది రోజుల్లో గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. రెండో విడతలో గుర్తించిన 3 లక్షల 38 వేల మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయా జిల్లాలలోని లబ్దిదారులకు పక్క రాష్ట్రాల నుండి గొర్రెలను కొనుగోలు చేసి పంపిణీ చేయనుంది.

# అనాథ తల్లులకు ఆమె అమ్మ..



తనకు అమ్మలేని లోటుని పూడ్చుకోవడం కోసం ఎంతోమంది అనాథ తల్లులని చేరదీశారామె! వాళ్లకోసం నగలు కుదువపెట్టారు. అవి చాలక ఆస్తుల్నీ అమ్మేశారు. బంధానికి మించిన అందం లేదని నమ్మి కౌన్సెలింగ్ ద్వారా భార్యాభర్తల మధ్య దూరాలనీ తగ్గిస్తున్నారు. ఆవిడే కొమరగిరి సామ్రాజ్యం..

తల్లిదండ్రులిచ్చే ఆస్తులు కావాలి కానీ.. వాళ్లకి ఒక ముద్ద అన్నం పెట్టడం భారం అని భావించే వాళ్లెంతో మంది. వయసు మీదపడిన వారిని..సొంత వాళ్లే చీదరించుకోవడం చూస్తున్నాం. అలాంటిది ఏ ఆధారం లేని పెద్దవాళ్లని అక్కున చేర్చుకుని, సొంత పిల్లలకంటే ఎక్కువగా ప్రేమను పంచేవాళ్లని చూస్తే మెచ్చుకోకుండా ఎలా ఉంటాం! తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా మంగపేటకి చెందిన సామ్రాజ్యం ఐదేళ్ల వయసులో తల్లిని కోల్పోయారు. అక్కాచెల్లెళ్లు ఎంతగా ప్రేమని పంచినా తల్లిలేని లోటుని మాత్రం పూడ్చలేకపోయారు. ఏడో తరగతితోనే నా చదువు ఆగిపోయింది. 13 ఏళ్లకే కొమరగిరి కేశవరావుతో పెళ్లయ్యింది. మాకు ఐదుగురు పిల్లలు. మావారికి ఊళ్లోనే దుస్తుల వ్యాపారం. పిల్లలను పెంచుకుంటూనే దూరవిద్యలో పదోతరగతి చదువుకున్నా. ఆయన ప్రోత్సాహంతో పేదలకు తోచిన సాయం చేస్తూ వచ్చా. పిల్లలు పెద్దయ్యాక ఒక ఎన్‌జీవో ప్రారంభించి పేదలకు సేవ చేస్తానంటే మా వారు వెన్నుతట్టా'రంటారు సామ్రాజ్యం.

**పదెకరాల అమ్మి...** సాయం చేయడానికి పిల్లలు.. పెద్దలు ఏంటి అని భావించిన సామ్రాజ్యం ముందుగా 'మారి' సంస్థతో కలిసి స్థానిక గొత్తికోయ పిల్లలకు చదువు చెప్పారు. ఇందుకు బోర్ నర్సాపురంలోని తన ఇంటినే పాఠశాలగా మార్చారు. మంగపేట, ఏటూరు నాగారం మండలాల్లో ఐదు పాఠశాలలు నిర్వహించి దాదాపు 250 మంది చిన్నారులకు ఐదేళ్ల పాటు చదువు చెప్పించారు. ఇప్పుడా పిల్లల్లో ఎంతోమంది ఉద్యోగాలు సాధించారు. 'మా ఇంట్లోనే పాఠశాలతో పాటు వృద్ధాశ్రమాన్నీ ఏర్పాటు చేశా. మొదట్లో ఐదుగురు చేరారు. ఆ తర్వాత మంగపేటలోని మా ఇంటి అవరణలోకి ఈ వృద్ధాశ్రమాన్ని తరలించా. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఇతర ప్రాంతాల వృద్ధులను చేరదీసి సేవలు చేస్తున్నా. ప్రస్తుతం 34 మంది ఉన్నారు. వారికి మూడుపూటలా నేనే స్వయంగా వంట చేసి పెడతాను. కొంత మంది వాళ్ల పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకలు మా ఆశ్రమంలో చేసుకుని.. భోజనాలు పెడతారు. అప్పుడు తప్ప మిగతా రోజుల్లో నేనే వండుతాను. వీళ్లలో కొందరు మధుమేహం, పక్షవాతం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వారికి చికిత్సలు చేయిస్తున్నా. వయోభారం కారణంగా కొంతమంది ఇక్కడే ప్రాణాలు విడిచారు. బంధువులు రాని వాళ్లకు నేనే అంత్యక్రియలు చేస్తా. ఈ నిర్వహణకు నెలకు రూ.లక్ష ఖర్చవుతుంది. ఆ డబ్బుని మావారు, పిల్లలే సర్దుతున్నారు. అయినా కొన్ని సందర్భాల్లో నా నగలు, మాకున్న 10 ఎకరాల పొలం కూడా అమ్మాల్సి వచ్చిందని చెబుతారు సామ్రాజ్యం.



**వాళ్లు విడిపోకూడదని...** ఆశ్రమంతోపాటే మహిళామండలినీ ప్రారంభించారు. సామ్రాజ్యం. భార్యభర్తల మధ్య సఖ్యత లేనప్పుడు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి రాజీ కుదురుస్తారు. ఇంతవరకూ వెయ్యికి పైగా కౌన్సెలింగ్‌లు ఇచ్చారు. పేద జంటలకు పెళ్ళిళ్లు చేస్తారు. 'మాది ఏజెన్సీ ఏరియా కావడంతో చుట్టుపక్కల ఏ ఆపద వచ్చినా మా మహిళా మండలికే వస్తారు. అధికారులు, నాయకులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తా. ఒంట్లో సత్తువ ఉన్నంత వరకు సేవ చేస్తూనే ఉంటాను. ప్రభుత్వ సాయమూ తోడైతే బాగుంటుంది. మరింత మందికి సేవ చేసేలా అన్ని వసతులతో ఆశ్రమాన్ని విస్తరించాలన్నది నా కల అంటున్నారు సామ్రాజ్యం. ❑



సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకుని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు

## హెయిర్ డై మచ్చలు పోవాలంటే..

- వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంతమవుతుంది.
- నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. స
- దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగిస్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బు పోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షియల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.



- అయితే ప్రస్తుతం చర్మానికి అంటినా వెంటనే తొలగిపోయే హెయిర్ డైలు కూడా వస్తున్నాయి. సాధ్యమైనంతవరకు ఇలాంటి వాటిని ఎంచుకోవడం మంచిది. ❑

## పాదాలు మెచ్చే వెండి మేజోళ్లు..








అందెల పెట్టిన మగువ పాదాలు ఎంతందంగా ఉంటాయో కదా! అదే పాదమంతా నింపితే ఇంకెంత అందమో అని ఆలోచించినట్టున్నారీ తరం అమ్మాయిలు. వయ్యారి నడకలకు వెండి జోళ్లు ధరించి అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. అందానికి హుందాతనాన్ని జోడించిన ఈ మేజోళ్ల ఫ్యాషన్‌మీకూ నచ్చిందా? మరెందుకు ఆలస్యం ప్రయత్నించండి మరి.















## ఉమ్మనీరు పెరిగేందుకు ..

గర్భిణుల్లో ఉమ్మనీరు తగ్గితే చాలా ప్రమాదం. శిశువు కదిలేందుకు ఇబ్బంది అవుతుంది. కాబట్టి కొన్ని ఆహార మార్పులతో ఉమ్మనీరుని పెంచొచ్చంటున్నారు వైద్యులు..

- ఉమ్మనీరు స్థాయిలను పెంచాలంటే తగినన్ని నీళ్లు తాగాలి. పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. వీటితో వేగంగా ఉమ్మనీరు అభివృద్ధి చెందుతుంది.
- నీరు అధికంగా ఉండే దోసకాయలు, పాలకూర, బ్రకోలీ, టొమాటో, క్యాలీఫ్లవర్, క్యారెట్ వంటివి తినాలి. వీటితో శరీరానికి సరిపడా నీరు సమృద్ధిగా అందుతుంది. పుచ్చకాయ, ద్రాక్ష, దానిమ్మ, స్ట్రాబెర్రీ లాంటి పండ్లల్లో నీరు అధికంగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే సరి.
- కొబ్బరి నీళ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వికారాన్ని తగ్గించి అజీర్తి సమస్యలను దూరం చేస్తాయి.



ఉమ్మనీరుని వృద్ధి చేయటమే కాకుండా శిశువు ఎదుగుదలకు కూడా ఉపయోగపడుతాయి. అన్నింటికంటే ముందు డాక్టర్లను సంప్రదిస్తే అవసరాన్ని బట్టి తగిన మందులు సూచిస్తారు. ❑

### చెలి చిట్కా

గులాబ్ జామ్ పాకం మిగిలిపే అందులో న బ్రెడ్డు ముక్కలు వేయండి. పాకం వృథా కాదు.. కొత్త వంటకం రెడీ!



## మెంతి పరోటా



**కావలసినవి :** మెంతికూర– మూడు కట్టలు, సెనగపిండి – అరకప్పు, గోధుమపిండి – ఒక కప్పు, ఇంగువ – చిటికెడు, కారం – అర టీస్పూన్, నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు, పచ్చిమిర్చి – రెండు, కొత్తిమీర – ఒక కట్ట, ఉప్పు తగినంత.

**తయారీ :** మెంతికూరను శుభ్రంగా కడిగి కట్ చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో సెనగపిండి, గోధుమపిండి తీసుకోవాలి. అందులో మెంతి కూర, ఇంగువ, కారం, తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, తగినంత ఉప్పువేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పరోటాలుగా చేసుకుంటూ పెనంపై నెయ్యి వేస్తూ కాల్చాలి. రెండు వైపులా బాగా కాల్చిన తరువాత వేడివేడిగా సర్వ్ చేసుకోవాలి.

## వ్యథ

## మరణ భయం తగ్గించవచ్చు

**ప్రశ్న:** ఎప్పుడూ, సరదాగా, చలాకీగా ఉండే మా అమ్మ ఆరు నెలల నుంచి మౌనంగా ఉంటోంది. నిరంతరం నలుగురి మధ్య ఉండే ఆమె ఇప్పుడు ఒంటరిగా ఉంటోంది. రోజంతా పడక గదిలోనే గడుపుతున్నది. ఆకలి తగ్గిపోవడం వల్ల అన్నం తినడం తగ్గించి వేసింది. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా ఉంటున్నది. కారణం అడిగితే చెప్పదు ఏమీ లేదంటూ దాటవేస్తుంది. నడుము నొప్పివల్ల పడుకునే ఉంటున్నాను అంటుంది. అప్పుడప్పుడు గుండెల్లో దడ, వల్లంతా చమటపట్టడం జరుగుతున్నది. వారంలో రెండుమూడుసార్లు కళ్ళు తిరుగుతున్నాయి. ఆమెకు పదేళ్ళ నుంచి మధుమేహం, రక్తపోటు ఉంది అయితే క్రమబద్ధంగా మందులు వాడుతున్నందున నియంత్రణలో ఉన్నాయి. ఇటీవల డాక్టరు అన్ని పరీక్షలు చేసి శారీరక ఆరోగ్య సమస్యలు ఏవీ లేవని చెప్పారు. ఆమె ఏదోమానసిక సమస్యతో బాధపడుతున్నదని, సైకాలజిస్టుకు చూపమని సలహా ఇచ్చారు. నేను ఆమెను అపురూపంగా చూసుకుంటున్నాను. నా భర్త నాలుగేళ్ళ క్రితం చనిపోయారు. ఉన్న ఒక కూతురు పెళ్ళి చేసుకుని అత్తారింటికివెళ్ళిపోయింది. కాబట్టి ఒంటరిగా ఉన్న నాకు మా అమ్మే తోడుగా ఉంటోంది. మా నాన్న ఏడాది క్రితం మరణించారు. మా తమ్ముడు అమెరికాలో స్థిరపడ్డాడు. కాబట్టి మా అమ్మకు నేను తప్ప ఎవరూ లేరనే చెప్పాలి. నేను మా అమ్మను తల్లిలా కాకుండా దేవతలా చూసుకుంటున్నాను. ఉదయం నిద్రలేచినప్పటినుంచి రాత్రి నిద్రపోయే వరకు ఆమె సేవలో తరిస్తున్నాను. అయినా ఆమెకు మానసిక సమస్య ఏమిటో ఎందుకు వచ్చిందో అర్థం కావడంలేదు. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. మావారు కూడ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించారు. ఇద్దరికీ ఇల్లు ఉన్నాయి. కాబట్టి పెన్షన్, అద్దెలు కలిపి రెండు లక్షలు వస్తాయి. ఇంట్లో పని చేయడానికి పని మనిషి ఉంది. కారు, డ్రైవరు ఉన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రేమగా చూసుకునే నేను ఉన్నాను. అయితే ఆమెలో గూడుకట్టుకున్న సమస్య ఏదో అర్థం కావడం లేదు. నా వయస్సు 52 సంవత్సరాలు మా అమ్మ వయసు 70 ఏళ్లు. ఈ వివరాలను బట్టి ఆమె మానసిక సమస్య ఏమై ఉంటుంది. పరిష్కార మార్గాలు ఏవి అన్న దానిపై అవగాహన కల్పించగలరు. **- ఒక సోదరి, నెల్లూరు**



**జవాబు :** అమ్మా, ఈ బాధ అర్థమయ్యింది. మీరు అందించిన వివరాలను బట్టి ఖచ్చితంగా ఇదీ సమస్య అని చెప్పలేము. వ్యక్తిగతంగా మాట్లాడి, పరిశీలించి, ప్రశ్నలు వేసి, పరీక్షలు చేస్తే తప్ప స్పష్టంగా సమస్య అర్థంకాదు. అయితే వివరాలను పరిశీలించి విశ్లేషిస్తే మీ అమ్మ డిప్రెషన్‌తో బాధపడుతున్నదని, ఏదో ఆందోళనకు గురౌతున్నదని భావించాలి. ఒంటరిగా ఉండటం పరధ్యానం ఆకలిమందగించడం, ఎక్కువగా మాట్లాడక పోవడం లాంటివి డిప్రెషన్ లక్షణాలు. కాగా గుండె దడ, శరీరమంతా చెమట పట్టడం, కళ్ల తిరగడం లాంటివి ఆందోళన (మాంగ్జయిటీ) లక్షణాలు ఒక్కోసారి ఇవి ఎక్కువ కావడాన్ని ప్యానిక్ డిజార్డర్ అని కూడ అంటాము. ఆమెకు ఎలాంటి ఆర్థిక, కుటుంబ సమస్యలు లేవు. అపురూపంగా చూసుకునే మీరు ఉన్నారు. మధుమేహం, రక్తపోటు నియంత్రణలో ఉన్నాయి. కాబట్టి ఆందోళన చెందడానికి, దిగులు పడటానికి అవకాశం లేదు. మానసిక ఒత్తిడి, డిప్రెషన్ దరి చేరకూడదు. సహజంగా అందరం ఇలాగే ఆలోచిస్తాము. అన్ని సౌకర్యాలు ఉండి, ఆదరించే మనుషులు ఉన్నప్పుడు దిగులు, బాధ ఎందుకని భావిస్తాము. అయితే మనుషులను బాధపెట్టే అంశాలు అనేకం ఉంటాయి. వయస్సును బట్టి, పరిస్థితులనుబట్టి, పరిసరాలను బట్టి, శారీరక లక్షణాలను బట్టి ఆలోచిస్తే సమస్య స్ఫురిస్తుంది. దానికి అనుబంధ అంశాలను అడిగి తెలుసుకుంటే నిర్ధారణ చేయవచ్చు. మీ అమ్మను మరణ భయం వెంటాడు తుండవచ్చు. దీనిని తనటోఫోబియా అంటారు. సహజంగా వృద్ధాప్యంలో అందరిలోను ఏదో ఒక దశలో మరణ భయం ఉంటుంది. యువతలు, మధ్య వయస్సు వారిలోను ఎప్పుడో ఒకప్పుడు ఈ భయం కలిగే ఆస్కారం ఉంటుంది. అయితే వృద్ధాప్యంలో ఎక్కువ మందిలో ఈ సమస్య కనిపిస్తుంటుంది. ఒంటరిగా జీవితం గడుపుతున్నవారిలో, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. సంపద, సౌకర్యాలు ఎన్ని ఉన్నప్పటికి ఒంటరి తనం మానిషికి శాపంలా మారుతుంది. మీ అమ్మకు మీరు తోడు ఉన్నప్పటికి భర్తలేని లోటు బాధిస్తుంటుంది. అలాగే కన్నకొడుకు దూరంగా ఉన్నాడు. వయస్సు మీరడం వల్ల సామాజిక సంబంధాలు కూడ తగ్గిపోతాయి. క్రమంగా గౌరవ మర్యాదలు క్షీణిస్తాయి. అలాగే తన వయస్సు వారు చనిపోవడం లాంటి వార్తాలు మనసునుకలచి వేస్తుంటాయి. ఇవన్నీ వెరసి ఒత్తిడిని పెంచుతాయి. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల భయం ఆందోళన, ఫోబియా, డిప్రెషన్ లాంటివి ఆవహిస్తాయి. కాబట్టి మీ అమ్మ మరణ భయం వల్ల ఆందోళన, డిప్రెషన్‌కు గురైనట్టు భావించవలసి ఉంది. ఆమెను సైకాలజిస్టుకు చూపడం మంచిది. అతను వివరాలు తెలుసుకుని, అవసరాన్ని బట్టి కౌన్సెలింగ్ చేస్తారు. సహజంగా ఇలాంటి సమస్యలకు కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి (సిబిటి) చేస్తారు. అలాగే ఉపశమన పద్ధతుల ద్వారా ఒత్తిడిని తగ్గిస్తారు. జీవనశైలిలో తగిన మార్పులు సూచిస్తారు. మరీ ఎక్కువగా ఉంటే సైకియాట్రిస్టును కలిసి మందులు వాడవలసి వస్తుంది. మరణాన్ని తప్పించలేక పోయినా మరణ బయాన్ని తగ్గించవచ్చని గుర్తించండి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

## అంతే ప్రాప్తి



ఆధ్యాత్మికం

**ఆ రోజు మార్చి** 10, 1811వ సంవత్సరం ఇంకా భిక్షకు బయలుదేరని సాయి ఉన్నట్టుండి కోపోద్రిక్తులై తన కఫ్నీని పెకెత్తి చూపుతూ ఏం చూడాలి, నేను ఒక ఫకీరును. నా వద్ద ముందర.. వెనుక.. ఉన్నాయి' అన్నారు. అలా ఎందుకన్నారో ఎవరూ గ్రహించలేకపోయారు. సాయి నిద్రించే చావడికి కర్టిస్ సాహెబ్ ( ఆరోజులలో మధ్య భారత కమిషనర్), వారి భార్య శ్రీమతి కర్టిస్, మెక్లీన్ (నెటివ్ అసిస్టెంట్) మొదలైన వారు వచ్చారు. వారు వస్తున్నట్లు ముందుగా సమాచారం లేదు. షిరిడీలో ఏమైనా రాజకీయాలు జరుగుతున్నాయా అని తెలుసుకోవటానికి వచ్చినట్లున్నది వారు అంటారు నీలకంఠరావు. జోగ్లేకర్ ఆ ఆంగ్లేయుల వెంట వచ్చాడు. నీలకంఠరావు కూడా వారితోఉన్నాడు. వారు వచ్చిన సమయానికి బాబా ముఖం కడుగుకుంటున్నారు. ఆ తరువాత మామూలుగా భిక్షకు బయలుదేరాడు. బాబా చావడి ముందుకు రాగానే శ్రీమతి కర్టిస్ చావడి నుండి దిగి వచ్చి బాబాకు గౌరవపూర్వకంగా వారి సాంప్రదాయం ప్రకారం చేతులు జోడించి మీతో మాట్లాడాలి అని అన్నది. అంటే ఆమె సాయి వద్ద తన హోదాను చూపుకోలేదు.



సాయి అర్ధ గంట అగు అన్నారు. ఆమె అలానే నిరీక్షించింది. బాబా భిక్షపూర్తిచేసుకుని తిరిగి వెళ్లబోతున్న సమయంలో మరల వచ్చి అడిగింది. ఒక్క గంట ఆగు అని సాయి మరల చెప్పారు. అది సాయి బాబి అల్పాహారం తీసుకునే సమయం. గమనించ వలసిన విషయం ఏమిటే . పై రెండు సందర్భాలలోనూ తనతో మాట్లాడటానికి అధికారులు వచ్చినారని పొంగిపోలేదు. రోజు వారి దిన చర్యను తరువాత పూర్తి చేయవచ్చని వాయిదా వేయలేదు సాయి. కానీ ఆ వచ్చిన వారికి సమయం ఎక్కువ లేదు. అందు వలన వారు సాయిని కలవకుండానే వెళ్లిపోయారు. జోగ్లేకర్ రూ.2/-, మెక్లెన్ రూ.5/-, కర్టిస్ దక్షణగా సాయికి సమర్పింపుమని నీలకంఠరావుకు ఇచ్చారు. సాయి ఆ దక్షిణను మొదట నిరాకరించినా తరువాత తీసుకుని అక్కడున్న ఒక పేద వానికి ఇచ్చారు. షిరిడీలో ఏం లభిస్తుంది. ఎలా లభ్యం చేసుకోవాలో నీలకంఠరావు ఆ కర్టిస్ దంపతుకలు లేఖ ద్వారా (సాయిబాబా అనుమతితో) తెలియచేశారు. నీలకంఠరావును సాయి ఆశీర్వదించాడు. ఏది ఏమైనా షిరిడీ ప్రవేశము, సాయినాథుని దర్శనము శుభప్రదములే!



**- యం.పి.సాయినాథ్**







**ఈవెంట్ పిక్స్: ఇంటర్నేషనల్ యోగాడే లో సెలబ్రిటీలు**


# 'సలార్' ముచ్చట్లు




పాన్ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన తాజా చిత్రాల్లో ఇక తదుపరి రిలీజ్‌కు సిద్ధమైన చిత్రం సలార్.. ఈ సెన్సేషనల్ ఫ్రాంచైజ్‌ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తు న్నారు. ఈసినిమాపై తాజాగా మరికొన్ని ఇంట్రెస్టింగ్ అంశాలు బయటకు వచ్చా యి.. ఈచిత్రం యాక్షన్ ఎలి మెంట్స్‌తో ఫిల్ అయి ఉందని తెలిసింది. హాలీవుడ్ సెన్సేషనల్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్ టైప్ ఫీస్ట్‌ను ఈ చిత్రం అందించనుందని టాక్.. ఈ చిత్రం కచ్చితంగా ప్రతి ఒకకరి అంచ నాలు, ఊహలకు అందని విధంగా ఉండబోతోతుందని మేకర్స్ తెలి పారు.. ఈసినిమాను డార్క్ సెంట్రిక్ థీమ్‌లో తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఐమ్యాక్స్ వెర్షన్‌లో మూవీ లవర్స్‌కి నెక్స్ట్ లెవల్ ట్రీట్‌ను అందిస్తుందని సమాచారం.. పవర్‌ప్యాక్డ్ ఎలిమెంట్స్‌తో సలార్ ఇపుడు రాబోతోందని అంటున్నారు. సెప్టెంబర్‌లో ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నాని 30వ మూవీ 75శాతం చిత్రీకరణ

ఇటీవల 'దసరా' మూవీతో పెద్ద హిట్ అందుకున్న నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం యువ దర్శకుడు పౌర్యువ్‌తో కలిసి తన కెరీర్ 30వ చిత్రాన్ని చేస్తున్న సంగతి విదితమే.. సీతారామం ఫేం మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెర్స్ బ్యానర్‌పై మోహన్




చెరుకూరి, విజేందర్‌రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. యువ సంగీత దర్శకుడు హేషం అబ్దుల వాహాద్ స్వరాలు సమకూరుస్తు న్నారు.. ఈమూవీ ఇప్పటికే దాదాపుగా 70శాతం వరకు పూర్తి చేసుకుంది.. తదుపరి షెడ్యూల్‌ను కూనూరులో నిర్వహించనున్నారు. ఆగస్టు నాటికి ఈ మూవీ షూట్‌ను పూర్తిచేయనున్నారు. ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీని అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి క్రిస్మస్‌కానుకగా డిసెంబర్ 25న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# 'యానిమల్' టీంతో రష్మికమందన్న

బాలీవుడ్ హీరో రణబీర్‌కపూర్ హీరోగా నేషనల్‌క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'.. టిసిరీస్ ఫిలిమ్స్, భద్రకాళి పిక్చర్స్, సినీ1 స్టూడియోస్ ఈ మూవీని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. పాన్ఇండి యా మూవీగా భారీస్థాయిలో తెర కెక్కుతోంది.. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల కానుంది.. అనిల్ కపూర్, బాబీ డియోల్, త్రిప్తి డిమ్రి, అమృత పూరి, శక్తికపూర్,సురేష్ ఒబె రాయ్, సౌరభ్ సచ్‌దేవా, బిపిన్ కర్కి తదితరులు నటిస్తున్నారు. తాజాగా యానిమల్ మూవీలో తన పార్ట్ షూటింగ్ పూర్తిచేసుకున్న రష్మిక యూనిట్ సభ్యులతో కలిసి సెట్స్‌లో దిగిన ఫటోలు తన సోషల్‌మీడియా అకౌంట్స్ ద్వారా పోస్ట్ చేసింది.. యానిమల్ టీంతో కలిసి పనిచేసిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేనిదని పేర్కొంటూ హార్ట్ ఎమోజీ పోస్ట్ చేసింది.. ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.



# సిద్ధు జొన్నలగడ్డ వాయిస్ ఓవర్‌తో బాగ్ సాలే..

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం బాగ్‌సాలే.. నేహా సోలంకి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రణీత్‌బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈచిత్రంతెరకెక్కింది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ గంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై7న భాగ్‌సాలే విడుదల కానుంది.. ఈసినిమా నుంచి తాజా అప్‌డేట్‌ను యూనిట్ ప్రకటించింది.. 'వరల్డ్ ఆఫ్ భాగ్ సాలే'ను ప్రేక్షకులకు స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పరిచయం చేయబోతున్నారు. ఆయన వాయిస్ ఓవర్‌తో భాగ్‌సాలే చిత్ర నేపథ్యాన్ని వివరించబోతున్నారు. కథలో హీరో ఎందుకు ఛేజింగ్ చేస్తున్నాడు.. దానివెనుకున్న కారణాలు సిద్ధు వాయిస్‌లో ఆసక్తికరంగా చెప్పబోతున్నారు.. భాగ్‌సాలే ప్రపంచం ఎలా ఉండనుంది అనేది జూలై7న థియేటర్లలో చూడాలని యూనిట్ కోరింది.



# సుడిగాలి సుధీర్ 'గ్రేటెస్ట్ ఆల్ ఆఫ్ టైమ్స్'



ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న చిత్రం జి.ఒ.ఎ.టి. 'గోట్'.. దివ్య భారతి నాయకిగా నటిస్తోంది. ఈచిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతా కంపై చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల నిర్మిస్తున్నారు.. ఇటీవల హైదరాబాద్‌లో ఈచిత్రం తొలిషెడ్యూల్‌ను పూర్తిచేసు కుంది.. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఇటీవల విడుదల చేసిన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. రీసెంట్‌గా హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్‌ను పూర్తిచశామన్నారు. ఈషెడ్యూల్‌లో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించామన్నారు. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. టెకి ్నకల్‌గా కూడ ఈచిత్రం చాలా ఉన్నతస్థితిలో ఉంటుందన్నారు. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈచిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుందని అన్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# శ్రీయరెడ్డి ఆసక్తికర కామెంట్స్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ హీరోగా యంగ్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'ఓజి'.. ఈ సినిమా నుంచి ఒక్కో అనౌన్స్‌మెంట్ నెక్స్ట్ లెవల్‌కు తీసుకొస్తోంది. స్పెషల్ ఎడిషన్ అయిన నటి శ్రీయరెడ్డి తాజాగా ఒక విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు వైరల్‌గా మారాయి. ' మొదట ఈసినిమా కత విందా అనేటపుడు రెగ్యులర్ కమర్షియల్ స్టోరీ ఏమో విని నో చెప్పేద్దాం అనుకున్నా..' కానీ సుజీత చెప్పిన 5 నిముషాల్లో ఒకే చెప్పానని పేర్కొంది.. మొదట ఈ కథ నా రోల్ బాగా ఎగ్జయిట్ చేయ గా, తర్వాత ఈ సినిమా కల్యాణ్‌గారి కోసం ఒకే చేసేశానని ఆమె పేర్కొంది.. ప్రస్తుతం సలార్ మినహా మరో సినిమా ఏదీ కమిట్ అవ్వకూడదనుకున్నానని, కాగా ఓజి కంటెంట్ ఈచిత్రాన్ని ఒప్పుకునేలా చేసిందని తెలిపింది.. అమ్మడు కామెంట్లు ఇపుడు వైరలై కూర్చున్నాయి.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'ఉక్కుసత్యాగ్రహం'



ప్రముఖ నటుడు సత్యారెడ్డి హీరోగా నటిస్తూ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నత్న చిత్రం 'ఉక్కుసత్యాగ్రహం'.. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతున్న ఈచిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు స్టార్ట్‌చేసింది.. ఈచిత్రంలో గద్దర్ కీలకపాత్రలో నటిస్తున్నారు.. ఈచిత్రం ద్వారా గాజువాక పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరచియం అవుతోంది.. వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మేఘన, స్టీల్ ప్లాంట్ పోరాట కమిటీ నేతలు అయోధ్య రామ్, ఆదినారా యణ, వెంకట్రావు, ప్రసన్నకుమార్, కెఎస్‌ఎన్‌రావు, పల్నాడు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, హనుమయ్య , అప్పికొండ అప్పారావు , దాదాన్న, సింగ్ తదితరులు నటించారు. హీరో, దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ, నాడు స్టీల్ ప్లాంట్ సాధన కోసం పోరా టం, నేడు పరిరక్షణ కోసంజరుగుతున్న పోరాటాల ఇతివృత్తాంతంతో రూపొందించామన్నారు.. రియాలిటీకి దగ్గరగా యువతరాన్ని ఆలోచింపజేసేవిధంగా ఈచిత్రం ఉంటుందన్నారు. గద్దర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, సత్యారెడ్డి, మజ్జి దేవిశ్రీ అద్భుతమైన పాటలు రాశారు.. శ్రీకోటి సంగీతం హైలెట్‌గా ఉంటుంది. త్వరలో ఆర్కేబీచ్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తామన్నారు.

# 'భీమదేవరపల్లి బ్రాంచ్' ఒక మేలుకొలుపు



ప్రజలకు మంచి చేస్తున్నట్టుగా కన్పించే ప్రభుత్వాలు, అవి సంకల్పించిన పథకాలు కొన్ని సందర్భాల్లో ప్రజల జీవితాలను బాగుచేయటానికి బదులు వారి జీవితాలతో చెలగాటమాడుతాయి అనుకున్నదొకటి జరిగింది వేరకొటి అన్నట్టుగా కేంద్రం ప్రారంభించిన ఓ పథకం ఓ గ్రామంలో ఓ పేదవాడి జీవితాన్ని , ఆ కుటుంబాన్ని ఏవిధంగా విపత్తుల పాలు చేసింది.. వారి ప్రశాంతమైన జీవితాలను ఏవిధంగా అల్లకల్లోం చేసిందీ అనే ఇతివృత్తాంతంతో రూపొందించిన చిత్రం భీమ దేవరపల్లి బ్రాంచ్ అని మేకర్స్ తెలిపారు. యువ దర్శకుడు రమేష్ చెప్పాల దర్శకత వ్ంలో కీర్తిలత బత్తిన, రాజా నరేంద్ర నిర్మించిన ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పంపూఇణీ చేస్తున్న భీమదేవరపల్లి బ్రాంచి చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతూ, ఉత్కంఠ భరితంగా మలుపులతో ఉంటుందన్నారు. నిర్మాత కీర్తిలత మాట్లాడుతూ, జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని నిర్మించామని తెలిపారు. మా చిత్రం ద్వారా ప్రజలు కాస్తయినా జాగ్రతపడతారని, పథకాల పేరిట ఎదుర్కొంటున్న కొన్ని సమ స్యల సుడిగుండాల్లోచిక్కుకుని జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుకోండా పథకాల పట్ల పరిజ్ఞానం పెంచుకుంటారనే సదుద్ధేశ్యంతోనే ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ప్రముఖ వర్ధమాన నటీ నటులు, నూతన నటులు ఈచిత్రంలో నటించారని, అన్నివర్గాలప్రేక్షకులను ఆలరించే ఉంటుందని అన్నారు.


# 'సామజవరగమన' హోలా రే హోలా.. గీతం

హీరో శ్రీవిష్ణు, సామజవరగమన మూవీతో హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించటానికి సిద్ధంగా ఉన్నారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై ఎకె ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు.. ఈచిత్రం టీజర్, ప్రమోషనల్ కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చింది.. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ నటిస్తోంది.. తాజాగా ఈచిత్రం నుంచి హోలా రే.. హోలా.. అనే పాటను విడుదల చేశారు.. గోపీసుందర్ ఈ పాటన క్యాచీ బీట్స్‌తో ఆకట్టుకునేలా మెలొడిగా కంపోజ్ చేశారు. శ్రీమణి సాహిత్యం అందించారు.. పాటలో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. ఈచిత్రానికి భాను భోగవరపు కథను అందిం చారు.. నందు సవిరిగాన సంభాషణలు అందిం చారు. దర్శకుడు రామ్ అబ్బరాజు ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది..



# హిట్ దర్శకుడితో మరోసారి వర్క్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ధమాకా.. బెజవాడ ప్రసన్న కుమార్ కథ అందించారు.. ఈ మూవీ బాక్సాఫీసు వద్ద పెద్ద విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం టైగర్ నాగేశ్వరరావు, ఈగిల్‌సినిమాల్లో రవితేజ నటిస్తున్నారు. కాగా మరోవైపు తనతో గతంలో డాన్‌శీను, బలుపు, క్రాక్ సినిమాలు తీసిన గోపీచంద్ మలినేనితో రవితేజ మరో మూవీకి రెడీ అవుతున్నారు. తాజాగా ధమాకా దర్శకుడు త్రినాధరావు నక్కినతో కూడ మరో మూవీ చేయటానికి సిద్ధమైనట్టు తెలిసింది. దిల్ రాజు భారీఎత్తు ఈచిత్రాన్నినిర్మించనున్నారని, ఈ మూవీకి త్రినాధరావు స్వయంగా కథను అందిస్తున్నారని సమాచారం. ఈక్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు త్వరలో అధికారికంగా వెలువడనున్నాయి.



# పాన్‌ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్'

స్టార్ హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధానపాత్రలో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్' ప్రముఖ నటి మంజువారియర్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. అనఘ హీరోయిన్‌గా నటిస్తోంది. .ఈసినిమా పూజా కార్యక్రమాలు బుధవారం జరిగాయి. ఈసినిమా ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ కొన్ని వారాల క్రితం విడుదలైన అద్భుతమైన స్పందనను అందుకుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికిమను ఆనంద్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్‌కుమార్ ఈభారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మిస్టర్ ఎక్స్ యాక్షన్ సన్నివేశాలను భారతదేశం, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తారని తెలిపారు. ఈచిత్రం తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.



## ఎల్ఐసి ఆధ్వర్యంలో రోగులకు సేవలు



ఇచ్ఛాపురం, జూన్ 21, ప్రభాతవార్త

స్థానిక ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రోగులకు సేవలందించారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో వైద్యసేవల కోసం వచ్చిన రోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్రూటీలు, వాటర్ బాటిళ్లు అందజేశారు. వైద్యు లు డాక్టర్ పాతిర్ల దేవేంద్రరెడ్డి, సాయికిరణ్‌లు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎం ఎస్ఆర్ మూర్తి, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఎం.వి.కృష్ణ కుమార్, కె.వాసు, శివశంకర్‌లు పాల్గొన్నారు.

## టి.బరంపురం ఆలయంలో బోరుబావికి శంకుస్థాపన

ఇచ్ఛాపురం, జూన్ 21, ప్రభాతవార్త



మండలం టి.బరంపురం పంచాయతీ గ్రామదేవత అమ్మవారి ఆలయంలో బోరుబావిని శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన బోరుబావికి భూమిపూజ చేశారు. సర్పంచ్ కారంగి త్రినాథరెడ్డి, సచివాలయం కన్వీనర్ తిప్పన ధనుంజయరెడ్డి, దక్కత నర్సింహులు, దక్కత వాసు, దూపాన నారాయణ, దక్కత మోహనరావు, నగిరెడ్ల మాదయ్య, ఏదూరు కేదారి, ఏదూరు నారాయణ, కాళిదాసు, లింగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జూన్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగదా దినోత్సవం సందర్భంగా ఐకెపి కార్యాలయం ఆవరణలో ఆయుష్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ జెన్నా, ఎపిఎం ప్రసాద్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. బాహుదానది తీరం పతాంజలి యోగాశ్రమంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, సిఐ ఈశ్వర్‌ప్రసాద్, డాక్టర్ ప్రేమ్‌కుమార్ జెన్నా, సర్వేయర్ తవిటినాయుడులు యోగా నిర్వహించారు. ఈదుపురం జిల్లా పరిషత్ కంద్రవార్డు పాఠశాలలో హెచ్ఎం భాస్కర్‌పాడి, పీఈటీలు శ్రీనివాస్, మోహనరావుల ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలు వేయించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో యోగా దినోత్సవం సందర్భంగా స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో యోగాసనాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సురేఖ, శ్రీధర్, పద్మజ, శాంతిపాత్రో, సునీత, తనూజ, స్నేహ, గుణవతి, మీన, తదితరులు పాల్గొన్నారు. కొఠారిలో అమృత్‌సర్ పథకం కింద మంజూరైన ఉపాధిహామీ చెరువు పనుల్లో జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, ఎపిఓ భాస్కరరావు, ఉప్పాడ రాజారెడ్డిలు మేట్లు, కూలీలతో యోగాసనాలు వేయించారు.

## రణస్థలం సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్‌లు

రణస్థలం, జూన్ 21, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలకు గత 18నెలలుగా రిజిస్ట్రేషన్ల స్టాంపు డ్యూటీల్లో పంచాయతీలకు రావాల్సిన సీనరేస్ డబ్బులు సర్పంచ్‌ల ఖాతాల్లోకి జమ చేయాలని కోరుతూ రణస్థలం, లావేరు మండలాల వైఎస్సార్‌సీపీ, తేదేపా, బీజేపీ సర్పంచ్‌లు బుధవారం రణస్థలం సబ్ రిజిస్ట్రార్ కె వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోయారని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకం కారణంగా సర్పంచ్‌లకు దక్కవలసిన కనీస గౌరవం కూడా దక్కడం లేదని వారు ఆవేధన వ్యక్తం చేశారు. పంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించుకోవడంతో పంచాయతీల అభివృద్ధి మరింత కుంటుపడుతోదని సర్పంచ్‌లు వాపోయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆర్గనైజర్ కార్యదర్శి, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు, తిరుపతిపాలేం, వేల్పురాయి సర్పంచ్‌లు ఆకుల రవి, బాలి శ్రీనివాసరావు, పైడిభీమవరం, వి.ఎన్‌పురం, తాళ్లవలస సర్పంచ్‌లు ప్రతినిధులు రౌతు శ్రీనివాసరావు, కలిశెట్టి రామారావు, దేశెట్టి తిరుపతిరావు, రణస్థలం ఎంపిటీసీ మజ్జి వెంకటరమణ, ఎందువ రమణ పాల్గొన్నారు.

## మానవ శరీరాన్ని ఎల్లప్పుడూ చైతన్యపరిచేది యోగా




శ్రీకాకుళం, జూన్ 21, ప్రభాతవార్త

శ్రీకాకుళం నగరంలోని స్థానిక పిఎన్ కాలనీలో గల న్యూసెంట్రల్ స్కూల్ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యువ టూరిజం క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ యోగా గురువు పి.వైకుంఠరావు ఆధ్వర్యంలో విద్యార్థులు యువ టూరిజం క్లబ్ సభ్యులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగా గురువు వైకుంఠరావు మాట్లాడుతూ మానవ మేధస్సుని మానవ శరీరాన్ని ఎల్లప్పుడూ చైతన్యపరిచేది యోగా మాత్రమేనని అందువల్ల ప్రతి ఒక్కరు ఈ యోగాపై అవగాహన పెంచుకోవాలని, క్రమం తప్పకుండాయోగాను అభ్యసించాలని ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు యోగా నేర్చుకుంటే వారి మేధస్సు ఎల్లప్పుడూ చైతన్యవంతంగా ఉంటుందని జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవిలు యోగా గురువు వైకుంఠరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీ ఎం.వెంకటరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వీరఘట్టం అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలి

### మండల సమావేశంలో ఎంఎల్‌సి పాలవలస, విక్రాంత్

వీరఘట్టం, జూన్ 21, ప్రభాతవార్త



వీరఘట్టం మండలం అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలని, అందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడు వుంటుందని ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వీరఘట్టం మండలం అభివృద్ధిలో పరుగులు తీయాలని ఇందుకు కార్యాచరణ ప్రణాళికలు అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాల్లో వీరఘట్టం ముందంజలో ఉండాలన్నారు. విద్యుత్ అవసరాలు పెరుగుతున్న దృష్ట్యా వీరఘట్టంలో మినీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన అంచనాలను తయారు చేయాలని ఎఇ బాలాజీని ఎంఎల్‌సి విక్రాంత్ ఆదేశించారు. ఎక్కడా విద్యుత్ కొరత రాకూడదని ఇందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి కనబర్చాలన్నారు. వ్యవసాయశాఖ పనితీరుపై వ్యవసాయ శాఖాధికారి సౌజన్య మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు సిద్ధం చేశామని కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. అయితే కొన్ని చోట్ల గోడౌన్ల సమస్య వుందని, దీన్ని అధిగమించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపి తమకు సహకరించాలన్నారు. వైద్యశాఖపై వీరఘట్టం పిహెచ్‌సి వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ 5 బెడ్స్ ఉన్న పిహెచ్‌సి 50 బెడ్స్ సిహెచ్‌సిగా ప్రమోట్ చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. వైద్యంపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. బిటివాడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నితీష మాట్లాడుతుండగా ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు అడ్డు తగులుతూ బిటివాడ పిహెచ్‌సి నిర్వహణ, పనితీరు ఎంతో బాగుందని, అయితే అక్కడ వసతి సమస్య వుందని దీనిపై ఎంఎల్‌సి విక్రాంత్ చొరవ చూపాలని అభ్యర్థించారు. గృహనిర్మాణ శాఖ ఎఇ వినోద్ మాట్లాడుతూ ప్రస్తుతం జగనన్న లేఅవుట్లలో పాటు మరో రెండు రకాల స్కీంలు అమలు అవుతున్నాయన్నారు. వీటిపై అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చి నివృత్తి చేశారు. తహశీల్దార్ చందక సత్యన్నారాయణ రెవెన్యూశాఖపై మాట్లాడుతూ 41 రెవెన్యూ గ్రామాల్లో 32 గ్రామాల్లో రీసర్వే జరుగుతుందన్నారు. ఇంత వరకు 10 గ్రామాలలో రీ సర్వే పూర్తి కాగా మరో 22 గ్రామాల్లో వివిధ దశల్లో వుందన్నారు. డిసెంబర్ నెలాఖారు నాటికి మండలంలో సర్వే పూర్తి చేసేందుకు ప్రణాళికాలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ వి.భార్గవ్, ఎంపిడిఓ జి.జయంత్ ప్రసాద్, పశువైద్యాధికారి డాక్టర్ పి.చైతన్య శంకర్‌తో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత పోటీ పరీక్షలు

మందస, జూన్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రమైన మందస ఎంఆర్‌సిలో మండల విద్యాశాఖాధికారి మడ్రిపాటి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆర్‌బిఐ అక్షరాస్యత పోటీ పరీక్షలు నిర్వహించింది. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 20 మార్కులకు నిర్వహించిన ఈపోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కొత్తపల్లి, మందస, జి.ఆర్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులు ప్రైజ్‌మనీని కనీసం చేసుకున్నారు. ప్రైజ్‌మనీ వారియొక్క అకౌంట్‌లో వేస్తామని యూనియన్ బ్యాంక్ మేనేజర్ చిరంజీవిలు యూనియన్ బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిలో కలుపు నివారించే 'నొవలెక్ట్' ఆవిష్కరణ

ఎచ్చెర్ల, జూన్ 21, ప్రభాతవార్త

వరి పొలాల్లోని బ్రాడ్లీఫ్, గడ్డి కలుపు మొక్కలను నియంత్రించడానికి గ్లోబల్ ప్యూర్-ప్లే అగ్రికల్చర్ కంపెనీ కర్టెవా అగ్రి సైన్స్ 'నొవలెక్ట్'ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా కర్టెవా అగ్రిసైన్స్ దక్షిణాసియా అధ్యక్షుడు రవీందర్ బల్లెన్ మాట్లాడుతూ డైరెక్ట్ సీడెడ్ రైస్ (డిఎస్ఆర్)తో సమర్థవంతమైన కలుపు నిర్వహణలో నొవలెక్ట్ రైస్ హెర్బిసైడ్ ప్రత్యేకమైన కలయిక రిన్స్కర్‌యాక్టివ్ చాలా ప్రయోజనకరంగా ఉందన్నారు. ఇది అనుకూలమైన టాక్సికాలజీ, ఎకోటాక్సికాలజీ ప్రొఫైల్‌ను కలిగి ఉందన్నారు. రైతులకు సహాయపడే అధునాతన సస్యరక్షణ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. పంట ఉత్పాదకతను సమర్థవంతంగా నిర్వహించడానికి, కలుపును నిరోధించడానికి వరి సాగులో రైతులకు దీర్ఘకాలిక, పర్యావరణ అనుకూల నియంత్రణకు అందించడానికి నొవలెక్ట్ తాజా సాంకేతికత అన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత క్విజ్ పోటీల్లో బ్రాహ్మణతర్లా విద్యార్థుల ప్రతిభ

పలాస, జూన్ 21, ప్రభాతవార్త



పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జెడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున విద్యార్థులు బి.హేమంత్, ఎస్.ప్రణీత్‌సాయిలు పలాస ఎంపీడీఓ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై స్థానిక యూనియన్‌బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన రిజర్వ్ బా ్యంకు ఆఫ్ ఇండియా మండలస్థాయి క్విజ్‌లో ద్వితీయ స్థానం సాధించి నాలుగువేలు నగదు గెలుచుకున్నారు. ఈ విద్యార్థులకు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కొయ్యల శ్రీనివాసరావు మార్గదర్శిగా వ్యవహరించారు. బహుమతులను పలాస మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాసరావు, సత్యం చేతుల మీదుగా అందుకున్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ

నందిగాం, జూన్ 21, ప్రభాతవార్త

నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

టెక్కలి, జూన్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాకిపల్లి, శ్రీకాకుళం జిల్లా ఆయుష్ విభాగం నుంచి ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.వివేకానంద, డాక్టర్ ఉమాగౌరీ, ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ జిహెచ్‌డి తెంబూరు, డాక్టర్ మోహనరావు ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ జిహెచ్‌డి సంతబొమ్మాళి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ యోగా కార్యక్రమం జరిగింది. యోగా ఇన్‌స్పెక్టర్లుగా పి.లక్ష్మీనారాయణ, గౌతమి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు జగదీశ్వరరావు, దాలయ్య, చిన్నారావు, నారాయణరావు, ఋషి, మురళీకృష్ణ, జ్యోతి, భారతి, మోహిని, దుర్గారావు, వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణరావు పాల్గొన్నారు.

## జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

సోంపేట, జూన్ 21, ప్రభాతవార్త

సోంపేట పట్టణంలో గల పెద్దపల్లివీధి, చిన్నపల్లివీధిలో జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరంలో ముఖ్యఅతిథిగా సోంపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి పాల్గొన్నారు. ఈ వైద్యశిబిరాన్ని గ్రామ ప్రజలు సందర్శించి వైద్యులచే ఆరోగ్య సూచనలు, సలహాలు తీసుకుని వారికి తగిన మందులు తీసుకుని సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంనకు వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు దొండపాటి శ్రీను, మేనేజర్ పిఆర్ఓ గోపి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపురంలో జగనన్న సురక్షపై అవగాహన

సంతబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గోవిందపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో సచివాలయం పరిధిలోని ప్రతి ఇంటిని జల్లెడ పట్టి వారి సమస్యలు గుర్తించాలని సచివాలయం సిబ్బందికి, గృహ సారథులకు సర్పంచ్ సూచించారు. వచ్చే నెలలో మండలస్థాయి అధికారులతో చేపట్టనున్న కార్యక్రమంలో ప్రతి ఇంటి సమస్యలు తీర్చాల్సి ఉందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావు, సచివాలయం (వైసీపీ) కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

బూర్జ, జూన్ 21, ప్రభాతవార్త

మండలంలోని బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్‌వి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో వ్యాయామ ఉపాధ్యాయులు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులచే అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నిల్చుని చేయి ఆసనాలు, తడాసనం, తరాసనం, కటి చక్రాసనం వృక్షాసనం, అర్ధచక్రాసనం, కోణాసనం, ఉత్కటాసనం, త్రికోణాసనం, కూర్చిని వేసే ఆసనాలు వజ్రసనం,, వక్రాసనం,, వృష్టాసనం, శశాంకాసనం, మండుకాసనం, బోర్లాపడుకునే ఆసనాలు శలభాషనం, మకరాసనం, భుజంగాసనం, సర్పాసనం, ధనురాసనం, వెల్లకిలా పడుకునే ఆసనాలు ఉత్తాన పాదాసనం, చేతు బందాసనం, పవనముక్తాసనం, నౌకాసనం, చక్రాసనంతో పాటు ప్రాణాయామం, మెడిటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కెంబూరి వెంకటరమణ, సిరాపు మోహనరావు, పైడి రామచంద్రరావు, సనపల చంద్రశేఖరరావు, దార స్వాంబాబు, కొత్తకోట నరసింహమూర్తి, దొకర మహేష్‌కుమార్, పామోటి కిరణ్‌కుమార్, మామిడి మురళీకృష్ణ, కింజరాపు రాజేశ్వరి, గిరిజాల వాణికుమారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బోరుబావికి మరమ్మతు పనులు

కొత్తూరు, జూన్ 21, ప్రభాతవార్త

కొత్తూరు మండలం వంశధార నిర్వాసిత గ్రామమైన మెట్టూరు బిట్ 1లో స్థానిక సర్పంచ్ అదపాకల శంకరరావు ఆధ్వర్యంలో పాడైపోయిన బోరుబావికి మరమ్మతు పనులు జరిగాయి. ఈ మేరకు సర్పంచ్ అదపాకల శంకరరావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో వేసవి తాపానికి గురౌతూ నీటి కష్టాలు పడుతున్న ప్రజల ఇబ్బందులు తెలుసుకుని తక్షణమే మరమ్మతు పనులు చేపట్టిన సర్పంచ్ పనితీరుకు గ్రామస్తుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. పంచాయతీ పరిధిలో నిత్యం ప్రజల సమస్యలు కష్టాల పట్ల తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సేవలు అందిస్తున్న సర్పంచ్ శంకరరావు పనితీరుకు పంచాయతీ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెల్పడం విశేషమని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. కార్యక్రమంలో మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు, బోరుమెకానిక్‌లు కె.సింహాచలం, సత్యన్నారాయణ తదితరులు ఉన్నారు.

## రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

నరసన్నపేట, జూన్ 21, ప్రభాతవార్త

మండలంలోని లుకలాం, ఉర్లాం అర్‌బికె కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి కె.సునీత ఆధ్వర్యంలో వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఇబ్బందిపడకూడదన్న ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు పంపిణీకి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రతి రైతు కేంద్రంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆమె అన్నారు. సబ్సిడీపై 30 కేజీలు వరి విత్తనాలను 840కు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పోలాకి నరసింహమూర్తి, చింతు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు కేరళ పాఠశాల విద్యార్థి ఎంపిక

ఆముదాలవలస, జూన్ 21, ప్రభాతవార్త

బుధవారం విడుదలైన నవోదయ ఎంట్రన్స్ ఫలితాల్లో కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కోచింగ్ తీసుకుంటున్న సతివాడ ఉదయ్‌కుమార్ నవోదయ 6వ తరగతికు ఎంపికయ్యారు. ప్రతి సంవత్సరం మన కేరళ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌కు నవోదయ ఫలితాల్లో విజయం సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, మేనేజ్‌మెంట్ హర్షం వ్యక్తం చేశారు.

## కౌలురైతులు భూసాగు హక్కు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

మెళియాపుట్టు, జూన్ 21, ప్రభాతవార్త

తహశీల్దార్‌కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ వ్యవసాయ అధికారులకు, కౌలు రైతుల భూసాగు హక్కుపత్రాలు మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. భూమి లేని, ఇతర కౌలు రైతులు తాము సాగు చేస్తున్న భూమి కొరకు భూసాగు హక్కుపత్రాలు పొందేందుకు మీ దగ్గరలో ఉండే రైతు భరోసా కేంద్రం అధికారిని లేదా రెవెన్యూ అధికారుల్ని సంప్రదించి భూసాగు హక్కుపత్రాలు, రైతు హక్కుపత్రాలు పొందవచ్చని తహశీల్దార్ తెలిపారు. భూయజమానులు భూసాగు హక్కుపత్రాలకు కౌలు రైతులకు సహకరించ గలరని దీని వలన ఎటువంటి నష్టం యజమానులకు ఉండదని ఈ సందర్భంగా తెలిపారు. ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, మండల వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు పల్లి యోగి, గ్రామరెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


## పలాస రైల్వేస్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని తక్షణమే ప్రారంభించాలి

### డిఆర్‌ఎంకు లేఖ రాసిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు

పలాస, జూన్ 21, ప్రభాతవార్త

పలాస రైల్వేస్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని తక్షణమే ప్రారంభించాలని డివిజన్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం)ను కోరినట్లు శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈ బ్రిడ్జి ప్రారంభించకపోవడంతో ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఈ బ్రిడ్జిని ప్రారంభించాలని ఇప్పటికే పలుమార్లు డిఆర్‌ఎంకు లేఖ రాసానని గుర్తు చేశారు. ఇటీవల డిఆర్‌ఎంతో ఫోన్‌లో సంభాషించానని త్వరితగతిన ఈ బ్రిడ్జిని ప్రారంభించాలని కోరితే రథయాత్ర అయిన తర్వాత ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు ఎంపీతో కలిసి రైల్వేస్టేషన్‌లలో పర్యటించి ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని డిఆర్‌ఎం హామీ ఇచ్చారని తెలిపారు. తాళ్లభద్ర రైల్వేగేట్ స్థానంలో ఆర్‌యుబి నిర్మించాలని విన్నవించినట్లు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రజా రవాణా సౌకర్యార్థం తక్షణమే ఈ రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డివిజన్ రైల్వే మేనేజర్‌ను కోరినట్లు రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

## జిల్ సేవలు అభినందనీయం : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



ఆముదాలవలస, జూన్ 21, ప్రభాతవార్త

శ్రీకాకుళం నగరంలోని జిల్ ఫౌండేషన్ సేవలు రోజురోజుకి విస్తరిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం పట్ల దృష్టి సారించిన ప్రతినిధులు తనదైన శైలిలో సేవలందిస్తున్నారు. నిరుపేదలకు ఆహారం, వేసవిలో మజ్జిగ సరఫరా, రక్తదాన శిబిరాలు ఇలా అభాగ్యులను ఆదుకుంటూ తనదైన ముద్ర వేసుకుంటుంది. ఆ సంస్థ ప్రతినిధి సాయి అందిస్తున్న సేవలకు గాను అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి మన్ననలు పొందుతున్నారు. అంతర్జాతీయ యోగాడే నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ నుంచి మెమోంటోను, ప్రశంసలు అందుకున్నారు. యోగా పట్ల యువత ఆసక్తి చూపేలా చైతన్యం తీసుకు రావాలని కలెక్టర్ సూచించారు. సాయి చేస్తున్న సేవలు పట్ల ఆయుష్షు విభాగం నుంచి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సత్యసాయి, డాక్టర్ ప్రియాంక, శివ ప్రసాద్, పొదుగు చరణ్, జెసిఐ గ్రీన్ సిటీ మణిశర్మ ఉన్నారు.




## రెయ్యి బోడమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న పేరాడ

నందిగాం, జూన్ 21, ప్రభాతవార్త

నందిగాం మండలం పెంటూరు గ్రామసమీపంలోని రెయ్యిబోడమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, నందిగాం మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, గోవిందపురం సర్పంచ్ పాలిన చిరంజీవి, ఎంపీటిసి సభ్యులు అంబోడి విష్ణు, వైఎస్సార్‌సీపీ నాయకులు కురమాన ఉత్తంకుమార్, అట్టాడ సీతారాం, బాలకమోహన్, పిన్నింటి అజిత్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, దీనబందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫైనాన్షియల్ అవేర్‌నెస్ ప్రోగ్రాం

పలాస, జూన్ 21, ప్రభాతవార్త

పలాసలో బేంకర్స్ పాఠశాల విద్యార్థులకు ఫైనాన్షియల్ అవేర్నెస్ కార్యక్రమంను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్‌బిఐ ఆదేశాల మేరకు స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ యవ్వారి లలిత వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించారు. మొబైల్‌లో ఫోన్ చేసి ఓటిపిలు ఎవరు అడిగినా చెప్పొద్దని, తల్లిదండ్రులకు గ్రామస్తులకు కూడా అవగాహన కల్పించమని మేనేజర్ విద్యార్థులను కోరారు. అనంతరం క్విజ్‌పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలాస మండల విద్యాశాఖాధికారులు, ఎంపిడిఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

టెక్కలి, జూన్ 21, ప్రభాతవార్త

టెక్కలి మండలం సీతాపురం గ్రామ సమీపంలో బుధవారం ట్రైన్ కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఒడిశా రాష్ట్రానికి చెందిన సిద్దేశ్వర మండల్ (30) అనే యువకుడు ట్రైన్ కింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు రైల్వేపోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## వంద మంది విద్యార్థులకు స్వర్ణామృత ప్రాశన

సంతబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త

మండలంలో నౌపడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, సీతానగరం ఎంపీ యుపి పాఠశాలలో 100 మంది విద్యార్థులకు బుధవారం వికాస తరంగణి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాశన 16 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఇవ్వబడునని తెలిపారు. ఈ ఔషదం విద్యార్థులకు ఇవ్వడం వలన మేధాశక్తిని పెంపొందింపజేస్తుందని, అరుగుదల పెరిగి శారీరకత్వార్ఘృత పెంపొందిస్తుందని గ్రహదోషాలను నివారిస్తుందని శారీరక, మానసిక ఆరోగ్యానికి కాపాడుతుందని, రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, మాటలు సరిగా రాని పిల్లలకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి రెండు చుక్కలను నౌపడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్, దాతలు అంధవరపు వైకుంఠరావు అండ్ సన్స్, గిన్ని నర్సింహమూర్తి దంపతులు వేశారు. వికాస తరంగిణి సభ్యులు వాడరేవు వాసుదేవరావు, నడిమింటి తిరుపతి, విద్య కమిటీ చైర్మన్ రిక్క బాబ్జి, నీలాపు లింగరాజు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ

పాతపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పాతపట్నం నందు మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల జిల్లా సమన్వయ అధికారి ఎన్.బాలాజీ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. డార్మెటరీ, మెస్, బాత్రూమ్స్‌ను తనిఖీ చేశారు. స్కూల్‌లో నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా పిల్లలకు జీవీకే కిట్స్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్.వి.కృష్ణతార, దుప్పలవలస ప్రిన్సిపల్ డి.దేవేందర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

కోటబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎల్ఐసి శాటిలైట్ ఆఫీస్ (బ్రాంచ్) బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. సంస్థ మేనేజర్ వెంకటరావు పర్యవేక్షణలో బ్రాంచ్‌కు వచ్చిన ఏజెంట్లుకు, పాలసీదారులకు స్థానిక ఎల్.వి.ప్రసాద్ విజన్‌సెంటర్‌లో ఆప్తామిస్ట్రిస్ట్ దివ్య కంటి పరీక్షలు చేసి తగు సూచనలు ఇచ్చారు. అలాగే గిరిజ నర్సింగ్ ఆసుపత్రి వైద్యుడు నిరంజన్ మధుమేహ పరీక్షలు జరిపి తగు మందులు అందజేశారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని నినాదాలు చేశారు. అలాగే స్థానిక కోర్టు ఆవరణలో సిబ్బంది, న్యాయవాదులు, ఉపాధిహామీ సిబ్బంది పలు ప్రైవేటుపాఠశాలల్లో ఈ యోగాను చేశారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు పిరియా చంద్రశేఖర్, గడ్డేసు, ముత్యాలు, చంద్రరావు, పాలసీదారులు, స్థానికులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

కంచిలి, జూన్ 21, ప్రభాతవార్త

కంచిలి మండలం జలంత్రకోట జంక్షన్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందినట్లు కంచిలి ఎస్సై బాలరాజు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం పట్నాయక్ కాలనీలో నివాసం ఉంటున్న పసుపురెడ్డి శ్యామలరావు (41) కవిటి మండలం రాజపురం గ్రామంలో తాత్కాలిక ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు. ఎప్పటి వలె బుధవారం ఉదయం తమ గ్రామం నుంచి స్కూటీపై వెళ్తుండగా జలంత్రకోట జంక్షన్ వద్ద బూరగాం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బుడ్డ లక్ష్మినారాయణ అతి వేగంగా ట్రాక్టర్‌ను నడుపుతూ అజాగ్రత్తగా హారన్ కొట్టకొండా సిగ్నల్ ఇవ్వకుండా జలంత్రకోట వైపు తిరగడంతో ఉపాధ్యాయుడును గుద్దించడంతో ఉపాధ్యాయుడు తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఉపాధ్యాయుడు అన్నయ్య పసుపురెడ్డి రామారావు ఫిర్యాదు మేరకు కంచిలి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉపాధ్యాయుడు మృతి చెందడంతో రాజపురం మోడల్ పాఠశాలలో విషాదం నెలకొంది.

## మండలస్థాయి క్విజ్ పోటీల్లో పెద్దదూగాం

జలుమూరు, జూన్ 21, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మండలస్థాయిలో రిజర్వుబ్యాంక్ ఆఫ్‌ఇండియా గైడ్‌లైన్స్ ప్రాప్తికి క్విజ్‌పోటీని బుధవారం నిర్వహించినట్లు ఎంఇఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ఏడు ఉన్నతపాఠశాలల నుంచి ఇద్దరు విద్యార్థులు చొప్పున 14 మంది విద్యార్థులు ఏడుగురు ఉపాధ్యాయులు క్విజ్‌లో పాల్గొనడం జరిగింది. ఈక్విజ్ నిర్వహణ ఇన్విజిలేటర్‌గా సిఆర్‌పి వైకుంఠరావుని నియమించినట్లు తెలిపారు. యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎం.వెంకటరమణ క్విజ్‌లో ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారికి రూ.5000, 4,000, 3000 నగదు రూపంలో సర్టిఫికేట్స్ కూడా అందివ్వడం జరిగింది. ప్రథమ స్థానంను జెడ్పీహెచ్ఎస్ పెద్దదూగాంకుచెందిన బి.నందిని, టి.మోహిని, ద్వితీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ ముఖలింగంనకు చెందిన జి.జ్యోత్స్న, జ్యోత్స్న పండా, తృతీయ స్థానంను ఎపిఎంఎస్ కరవంజినకు చెందిన వి.ఢిల్లీశ్వరరావు, జి.మహేష్‌కు దక్కింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐ.వేణుగోపాలరావు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహకాలు

కవిటి, జూన్ 21, ప్రభాతవార్త

ఉత్తమ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ప్రోత్సాహకాలు మరింత ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలలకు పేరు ప్రఖ్యాతలు తేవాలంటూ కోరిన సంఘటన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. బుధవారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1979-80 సంవత్సరాలకు సంబంధించిన పూర్వ విద్యార్థులు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022-23 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గుడియా హేమలత, పిల్లి భార్గవి, పి.సాత్విక్‌లకు ఆర్థిక ప్రోత్సాహకాలను సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా అందించే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ లక్ష్మణరావు మాట్లాడుతూ గత మూడేళ్లుగా 1979-80 సంవత్సరంకు సంబంధించిన పూర్వ విద్యార్థులు కవిటి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న సంఘటన ఆనందదాయకమన్నారు. ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు మరింత ఉత్తమ ఫలితాలు సాధించి పూర్వ విద్యార్థుల ప్రోత్సాహకాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ఆరంగి మధు,పాండవ చంద్రశేఖర్, బెందాళం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పూడి నీలాచలం, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములు, మాజీ ఉషోదయ అధ్యక్షులు పొల్లాయి లక్ష్మణమూర్తి,ఆరంగి త్రివిక్రమరావు, చంద్రశేఖర్, పూర్వ విద్యార్థుల ప్రతినిధులు రామారావు, పాండవ రామారావుతో పాటు బెందాళం రామకృష్ణ, పలువురు పాల్గొన్నారు.

## క్విజ్ విజేత బొరివంక

కవిటి, జూన్ 21, ప్రభాతవార్త

ఆర్‌బిఐ సౌజన్యంతో కవిటి మండలంలో 8, 9, 10 తరగతులకు నిర్వహించబడిన క్విజ్‌పోటీల్లో బొరివంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆర్‌బిఐ సౌజన్యంతో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎల్.ఎన్.మిత్ర క్విజ్‌పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిని బొరివంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉదయ్, శ్రీకర్‌లు ద్వితీయ బహుమతిని ఎపి మోడల్ స్కూల్ రాజపురం రోహిత్, దిలీప్, తృతీయ బహుమతిని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటికి చెందిన త్రిలోచన, పవిత్రలు సాధించారు. విజేతలకు ఎంఇఓ ధనుంజయ మజ్జి, హెచ్ఎం చంద్రశేఖర్, చైర్మన్ మొగిలిపురికృష్ణారావు, ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు, శిరీష, నాగరాజు, జ్యోతికుమారి, అరుణ, బహుమతులు అందించారు.

22-6Pg10:Layout 1 6/22/23 12:24 AM Page 1





## ఎమర్జింగ్ ఆసియాకప్ భారత్ మహిళలదే!

**హాంకాంగ్, జూన్ 21:** ఆసియా స్థాయిలో మొట్టమొదటిసారిగాజరిగిన ఎమర్జింగ్ ఉమెన్ ఆసియాకప్‌ను భారత్ ఏ టీమ్ సొంతంచేసుకుంది. హాంకాంగ్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి మరీ భారత్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. పొట్టిఫార్మాట్‌లోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 20 ఓవర్లలో 127/7 స్కోరుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాను 96 పరుగులకే ఆలౌట్‌చేసింది. 19.2ఓవర్లలోనే బంగ్లాను ఔట్‌చేసింది. శ్రేయాంక పాటిల్ 13 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసింది. మన్నత్ కశ్యప్ 20 పరుగులతో మూడు వికెట్లు, కనికా అహూజా 23 పరుగులతో రెండు వికెట్లు తీసి బంగ్లాదేశ్‌పతనాన్ని శాసించారు.

## భారీగా తగ్గించిన టీమిండియా స్పాన్సర్‌షిప్ ధర

### బిసిసిఐ షాకింగ్ నిర్ణయం



**న్యూఢిల్లీ:** టీమిండియా లీడ్‌స్పాన్సర్ హక్కులకోసం బిసిసిఐ టెండర్లు పిలిచింది. ఈనెల 26వ తేదీవరకూ కొనుగోలుచేసే ఛాన్స్ ఇచ్చింది. ఈక్రమంలోనే లీడ్‌స్పాన్సర్ హక్కులకు కనీస ధరను 350 కోట్లకు నిర్ణయించింది. టీమిండియా ఆడిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో స్పాన్సర్‌లేకుండానే భారత జట్టు ఆడింది. గత స్పాన్సర్‌గా ఉన్న బైజూస్ చెల్లించిన దానికంటే ఇది తక్కువ అని తెలుస్తోంది. భారత జట్టు స్వదేశంలో ఆడే ఒక్కోమ్యాచ్‌కూ రూ.5.07 కోట్లు బైజూస్ చెల్లించేది. అదే కనుక ఐసిసి ఎసిసికి సంబంధించిన టోర్నీల్లో అయితే మ్యా చ్‌కు 1.56 కోట్లు చెల్లించేది. కానీ ఈ సారి మాత్రం స్పాన్సర్‌షిప్ హక్కుల కనీసధరను బిసిసిఐ బాగా తగ్గించింది. బిసిసిఐ నిర్ణయాన్ని యాడ్‌మార్కెట్‌నిపుణులు స్వాగతిస్తున్నారు. మార్కెట్‌పరిస్థితులకు అనుగుణంగానే బిసిసిఐ నిర్ణయాలు తీసుకుందని హర్షం ప్రకటించారు. ఇటీవలే టీమిండియా టూల్‌కిట్ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్‌తో బిసిసిఐ ఒప్పందంచేసుకుంది. ఐదేళ్లపాటు ఈఒప్పందం అమలులో ఉంటుంది. ఈ క్రమంలోనే లీడ్‌స్పాన్సర్‌గా కూడా ఎక్కువ కాలం ఉండే సంస్థతోనే ఒప్పందంచేసుకోవాలని బిసిసిఐ భావిస్తోంది. అందుకే ఈ లీజుమొత్తం కనీసధరను భారీగా తగ్గించిందని చెపుతున్నారు.

### యాషెస్ సిరీస్‌లో రెండు జట్లపైనా

# ఐసిసి వేటు!




**ఎడ్జ్‌బాస్టన్:** యాషెస్ తొలిటెస్టులో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా రెండు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈమ్యాచ్‌లో

### చెరో రెండుపాయింట్లు కోత, మ్యాచ్‌ఫీజులో 20% జరిమానా

ఓడిన ఇంగ్లండ్‌తోపాటు గెలిచిన ఆసీస్‌కు కూడ ఆఐసిసి షాక్ ఇచ్చింది. స్లోఓవర్‌రేట్‌కారణంగా ఇరుజట్లకు ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఖాతానుంచి రెండుపాయింట్లు కోత విధించింది. ఇరుజట్ల ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 40శాతం కోతవిధించి జరిమానాగా ప్రకటించింది. రెండు జట్లు తమకు కేటాయించిన టైమ్‌లో రెండు ఓవర్ల చొప్పున తక్కువవేసారు. స్లో ఓవర్‌రేట్‌కు వీరికి ఐసిసి షాక్ ఇచ్చింది. ఐసిసి ఎలైట్ ప్యానల్ రిఫరీ ఆండిపైక్రాఫ్ట్ నిర్ణయాన్ని ప్రకటించారు. ఐసిసి ఆంక్షలకు ఇరుజట్ల కెప్టెన్లు అంగీకరించడంతో ఇక వాదనలు ఉండవు. ఐసిసి నియమావళి 2.22 ప్రకారం నిర్ణీత గడువులోగా ఒక ఓవర్ తక్కువగా వస్తే ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 20శాతం కోత విధిస్తారు. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ నిబంధనల్లోని నియమావళి 16.11.2 ప్రకారం నిర్ణీత సమయంలో ఒక ఓవర్ తక్కువేస్తేఒక పాయింట్‌కోతవిదిస్తారు. యాషెస్ తొలిటెస్టులో ఇరుజట్లు చెరో రెండు ఓవర్లు తక్కువ వేయడంతో వాటిఖాతాల్లోనుంచి రెండేసి పాయింట్లు కోతవిధించింది. ఇపుడు ఆస్ట్రేలియా ఖాతాలో పదిపాయింట్లు, టెస్టు హోదా ఉన్న జట్లలోని తొమ్మిదిజట్లలో ఇంగ్లీష్ జట్టు చివరిస్థానంలోనిలిచింది. ప్రస్తుతంమైనస్ రెండుపాయింట్లతో ఇంగ్లీష్‌జట్టు ఉంది.


### గర్ల్‌ఫ్రెండ్‌తో రొనాల్డో

## లివిన్ రిలేషన్ కాంట్రాక్ట్

**లిస్బన్:** అంతర్జాతీయ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో అర్జెంటీనా మోడల్ జార్జినా రెడ్రిగెజ్‌తో రిలేషన్‌లో ఉన్న సంగతి వైరల్ అయిన సంగతి తెలిసిందే. 2016 నుంచి వీరి బంధం కొనసాగుతోంది. అయితే వారిద్దరు వివాహ బంధంలోకి మాత్రం రాలేదు. కానీ వారికి ఐదుగురు పిల్లలు. ఈమధ్యకాలంలో వారు విడిపోతారంటూ వార్తలు గుప్పుమన్నాయి. తన సంపదను కాపాడుకోడానికి ఫుట్‌బాలర్ చట్టపరంగా ఏర్పాట్లుచేసుకున్నారు. ఆ ఒప్పందం కింద వారు విడిపోతే నెలనెలా జార్జినాకు భరణం చెల్లించాలి. ఆ భరణం కింద ఆమె మిగతా జీవితకాలం మొత్తం నెలకు 1.09 లక్షల డార్లుచొప్పున చెల్లించాలి. విడిపోయే సమయంలో ఈ మొత్తం మరింతపెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా విలాసవంతమైన ఇంటిని ఇచ్చేలా ఆ ఒప్పందంలో రాసుకున్నారని సమాచారం. ఐయామ్ జార్జినా పేరిట నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లో కూడా ఆమె నటించింది. అందులోకనిపించిన ఇల్లే ఆమెకు రొనాల్డో ఆమెకు ఇస్తాడని ప్రచారం జరుగుతోంది. అలాగేతన పిల్లలతో ఆమె బంధం కొనసాగించేందుకు వీలుంటుంది. ఫుట్‌బాల్ చరిత్రలో రొనాల్డో అరుదైన రికార్డుసాధించాడు. 200 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన మొదటి ఆటగాడిగా రికార్డుసొంతంచేసుకున్నాడు. ఇదిలా ఉంటే గత ఏడాది



అల్‌నజర్‌క్లబ్ రొనాల్డోతో ఏకంగా ఏడాదికి 200 మిలియన్ యూరోలతో ఒప్పందంచేసుకుంది. దీనితో ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా చరిత్రసృష్టించాడు.



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ముంబయిలో యోగా సాధన చేస్తున్న సచిన్ టెండూల్కర్

## కొవిడ్ వ్యాక్సిన్‌కే షేన్‌వార్న్ మరణం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్‌వార్న్ చనిపోవడానికి ఆయన తీసుకున్న కరోనా వ్యాక్సిన్ కారణమని భారత మూలాలున్న యుకె కార్డియాలజిస్టు డాక్టర్ అసీమ్ మల్హోత్రా ఆస్ట్రేలియా వైద్యుడు డాక్టర్‌క్రిస్‌నీల్ పేర్కొన్నారు. వార్న్ చనిపోవడానికి తొమ్మిదినెలల ముందు కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్ తీసుకున్నాడు. థాయిలాండ్‌లో హటాన్మరణం చెందిన షేన్‌వార్న్ గుండె రక్తనాళాలు సంకోచించడంతో మరణించాడని అప్పట్లో వైద్యులు పేర్కొన్నారు. పోస్టు మార్టంలో 52 ఏళ్ల వార్న్‌కు గుండెజబ్బు ఉందని అసీమ్ మల్హోత్రాతోపాటు డాక్టర్ క్రిస్‌నీల్ వెల్లడించారు. జబ్బులు వేగంగాపెరగడానికి కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్ కారణం అవుతోందని, అప్పటికే గుర్తించని స్వల్పగుండెజబ్బులున్నవారిలో ఇది ఎక్కువగా ఉందని వారన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుడు 52ఏళ్ల వయసులోనే చనిపోవడం అసాధారణ అంశమని డాక్టర్ మల్‌హోత్రా పేర్కొన్నారు. ఫైజర్‌కు సంబంధించిన కొవిడ్ వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న కొద్దినెలల్లోనే మానాన్న కూడా గుండె సంబంధిత సమస్యలు ఎక్కువయ ఇచనిపోయారని మల్హోత్రా చెప్పారు.

## ఐసిసి ర్యాంకర్లలో జోరూట్ నంబర్‌వన్!



**దుబాయి:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులోఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. కానీ ఇంగ్లండ్ బ్యాటర్‌జోరూట్ మాత్రం ఇద్దరు ఆసీస్ బ్యాటర్లను వెనక్కి నెట్టేశాడు. మొదటి టెస్టులో సెంచరీ సాధించిన జోరూట్ తాజాగా ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోకి వెళ్లాడు. ప్రస్తుతం 887 పాయింట్లతో జోరూట్ తొలిర్యాంకుఉలో ఉంటే ఇప్పటివరకూ నంబర్‌వన్‌గా ఉన్న మార్నస్ లబుషేన్ 877 పాయింట్లతో రెండుస్థానాలు దిగజారి మూడోర్యాంక్‌కు పడిపోయాడు. ట్రావిస్‌హెడ్ 873 పాయింట్లతో ఒకస్థానం కిందకు దిగి నాలుగో ర్యాంకులోకి చేరాడు. ఐపిఎల్ సందర్భంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న కేన్ విలియమ్సన్ 883 పాయింట్లతో అనూహ్యంగా రెండుస్థానాలు మెరుగుపడి రెండోర్యాంక్‌లోకి వచ్చాడు. ఇక భారత్‌నుంచి పదో ర్యాంక్‌తో రిషబ్‌పంత్ 758 పాయింట్లు, టాప్‌టెన్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌పై ఆసీస్ తొలి టెస్టు విజయం సాధించడంతో స్మాన్ ఖవాజా 836 పాయింట్లతోకీలకంగా పనిచేసాడు. రెండుస్థానాలు మెరుగుపరుచుకుని ఏడోస్థానంలోకి వచ్చాడు. ఇక బౌలర్ల జాబితాలో స్వల్పమార్పులువచ్చాయి. టీమిండియా బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్ ఓలీ రాబినసన్ 802 పాఇయంట్లు, ఆసీస్ స్పిన్నర్ నాథన్ లయన్ 799 పాయింట్లతో వరుసగా ఐదారుస్థానాల్లోకి వచ్చారు. భారత ఆటగాడు రవీంద్ర జడేజా బౌలర్లజాబితాలో తొమ్మిదోస్థానం, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

# టాప్ ఎయిర్‌లైన్స్‌లో విస్తారా, ఇండిగో

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్రపంచవ్యాప్తంగా టాప్ 100 ఎయిర్‌లైన్స్ జాబితాలో రెండు భారతీయ విమానయాన సంస్థలు చోటు దక్కించుకున్నాయి. విమానయాన సంస్థలు విస్తారా, ఇండిగో మాత్రమే ఈ లిస్ట్‌లో ఉండడం విశేషం. టాప్ 100లో 49వ ర్యాంకు సాధించిన ఇండిగో మూడవ ఉత్తమ తక్కువ ధర విమాన యాన సంస్థగా ఎంపికైంది. టాటా గ్రూపు నేతృత్వంలోని ఎయిరిండియా 10 అత్యంత మెరుగైన విమానయాన సంస్థల జాబితాలో 9వ స్థానంలో ఉంది. స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డుల ప్రకారం 2022లోని 20వ ప్లేస్ నుంచి నాలుగు స్థానాలు పెరిగి మరీ విస్తారా 16వ స్థానానికి చేరింది. అటు ఇండిగో గతసంవత్సరం 45వ స్థానం నుంచి రెండు స్థానా లు పెరిగి 43వ స్థానానికి చేరింది. టాప్100 ఎయిర్ లైన్స్‌కు స్కైట్రాక్స్ ఈ అవార్డులను ఇచ్చింది. అలాగే 20 'ప్రపంచపు అత్యుత్తమ ఎయిర్ లైన్ క్యాబిన్ క్రూ 2023' జాబితాలో కూడా విస్తారా 19వ ప్లేస్ కొట్టేసింది. అంతేకాకుండా ఆసియాలోని టాప్ 10 ఎయిర్‌లైన్స్ జాబితాలో విస్తారా 8వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ఎయిర్‌లైన్ స్కైట్రాక్స్ టాప్ 20 ఎయిర్‌లైన్స్ జాబితాలో వరుసగా రెండవసారి స్థానం పొందింది విస్తారా. అలాగే వరుసగా మూడో యేడాది



కూడా 'బెస్ట్ ఎయిర్‌లైన్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఆసియా' అవార్డును, ఇండియా దక్షిణాసియాలో 'ఉత్తమ క్యాబిన్ క్రూ'గా మూడవ సారి గెలుచుకుంది. దీంతోపాటు 'వరల్డ్స్ బెస్ట్ ఇన్‌ఫ్లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ 2023' విభాగంలో 20వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల నుంచి వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డ్స్‌లో ఓటు వేయగా, మొత్తం 20.23 మిలియన్ల ప్రయాణికుల నుంచి ఓట్లువచ్చాయి. విస్తారా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ఈ అవార్డులు తమ సేవలు, కస్టమర్ల నమ్మకంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మెరుగు పరిచే లక్ష్యంతో తమని మరింత ఉత్తే జితం చేస్తామన్నారు. తమ ఉద్యో గులు, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ టీమ్‌లు, ఎనిమిదేళ్ల ప్రస్తానంలో విశేష కృషికి గుర్తింపుగా నిలిచామని పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఇంట్రాడే లో సెన్సెక్స్ 250 పాయింట్లకుపైగా పెరిగి 63,588 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి సెన్సెక్స్ 195.45 పాయింట్లు పెరిగి 63,523.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.15 పాయింట్లు పెరిగి 18,856.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.03 వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, టిసిఎస్, విప్రో, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు క్షీణించాయి. లూపిన్ తయారు చేసిన ఓ కీలక ఔషధానికి అమెరికా ఎఫ్‌డిఎ ఆమో దం తెలిపింది. దీంతో కంపెనీషేరు విలువ ఇంట్రాడే లో 7శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.41 శాతం పెరిగి రూ.874.80 పాయింట్ల వద్ద నిలిచింది.

## బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నో

**శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 21:** ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌పై ఆ సంస్థ ఉద్యోగులు కోర్టు కెళ్లారు. 2022 సంవత్సరానికి బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించినందుకు శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. వాస్తవానికి పూర్తి బోనస్‌లో 50శాతం చెల్లింపులు చేస్తామని ట్విట్టర్ తొలుత హామీ ఇచ్చింది. ఆ మొత్తాన్ని కూడా చెల్లిం చేందుకు ట్విట్టర్ నిరాకరించడంతో ఉద్యోగులు కోర్టు కెళ్లారు. ట్విట్టర్‌ను ఎలాన్‌మస్క్ చేజిక్కించుకోక ముందే ఈ చెల్లింపులు చేయాల్సి ఉంది. మస్క్ చేతికి వచ్చాక ట్విట్టర్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నా యి. దాదాపు 75శాతం మంది ఉద్యోగులు సంస్థను వీడారు. ఇందులో మెజారిటీ ఉద్యోగులను సంస్థ తొలగించగా, మరికొందరు రాజీనామా చేశారు. అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయం కూడా భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ఉద్యోగులు బోనస్ గురించి ప్రస్తావించగా, అందుకు ట్విట్టర్ నిరాకరించింది. దీంతో ప్రస్తుతం ట్విట్టర్లో పనిచేస్తున్న, 2023 తొలి త్రైమాసికంలో పనిచేసిన ఉద్యోగులంతా కోర్టుకెళ్లాలని నిర్ణయించారు. ట్విట్టర్ మాజీ డైరెక్టర్ మార్క్ షోబింగర్ నేతృత్వంలో ఈ దావా వేశారు. పరిహారం చెల్లింపులు, ప్రయోజనాల వంటి వ్యవహారాలు ఆయన చూసేవారు. బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించడంతో షాబింగర్ తన ఉద్యోగం నుంచి వైదొలగారు.

## భారత్‌లో మస్క్ పెట్టుబడులు!

**వాషింగ్టన్, జూన్ 21:** ప్రస్తుతం అమెరికా టూర్‌లో ఉన్న ప్రధాని మోడీ టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌ను కలిశారు. ఎలక్ట్రిక్ కార్లతయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న టెస్లా ఇండియాలో ఇన్వెస్ట్ చేసేం దుకు ప్రయత్నిస్తామన్నారు. పైగా తాను భారత ప్రధాని మోడీకి అభిమానినని మస్క్ అన్నారు. టెస్లా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో ఉందా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, టెస్లా భారతదేశంలో ఉంటుందని, వీలైనంత త్వరగా దీనిని పూర్తి చేస్తామని విశ్వసిస్తున్నట్లు ఎలాన్‌మస్క్ బదులిచ్చారు. అలాగే వచ్చే యేడాది ఇండియాను సందర్శించాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో ప్రధాని మోడీ సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ సమీప భవిష్యత్తులో ఏదైనా ప్రకటన చేయవచ్చని ఆశిస్తున్నట్లు చెప్పారు. సౌర శక్తి, స్థిర బ్యాటరీ ప్యాక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా



స్థిరమైన ఇంధన భవిష్యత్తు కోసం భారతదేశానికి బల మైన సామర్థ్యం ఉందని మస్క్ తెలిపారు. అలాగే ప్రధాని మోడీ భారత అభివృద్ధిపై నిజంగా శ్రద్ధ వహి స్తున్నట్లు కొనియాడారు. స్పేస్‌ఎక్స్ యజమాని మస్క్ తన స్టార్ లింక్ సేవలను భారతదేశానికి విస్తరించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని చేరువ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇటీవల స్పేస్ ఎక్స్ ప్రతినిధులు భారత టెలికం మంత్రిత్వ శాఖతో చర్చలు జరిగినట్లు టెక్ క్రంచ్ పేర్కొంది. దీనికి ముందు 2021లో స్టార్ లింక్ సంస్థ తన వ్యాపారాన్ని భారతదేశంలో రిజిస్టర్ చేసుకుంది. అయితే కమర్షియల్ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతులు మంజూరు కాలేదు.

*మాకు మరో చాయిస్ ఉండదు..*

భారత్ ప్రధాని మోడీతో భేటీ అనంతరం ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదేశంలో అయినా స్థానిక ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణం గా పనిచేయడం తప్ప మరో మార్గం ఉండదన్నారు. భారత్‌లో రైతులు ఆందోళన చేస్తున్న సమ యంలో ట్విట్టర్ కంటెంట్ విష యంలో తమకు ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చిందని తాము చెప్పి నట్లుగా నడుచుకోకుంటే భారత్‌లో ట్విట్టర్‌ను బ్యాన్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం వార్నింగ్ ఇచ్చిందంటూ ట్విట్టర్ మాజీ సిఇఒ జాక్ డోర్సే చేసిన ఆరోపణలపై తాజాగా ఎలాన్ మస్క్ స్పందించారు. 'ట్విట్టర్‌కు ఎలాంటి చాయిస్ ఉండదు. స్థానిక ప్రభుత్వాల ఆదేశాలను పాటించాల్సిందే. అంతకు మించి మనం ఏమీ చేయలేం. వాటిని అమలు చేయకుంటే మూసివేసుకోవడం ఖాయం' అని వ్యాఖ్యానించారు. మోడీతో మీటింగ్ సందర్భంగా టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉందని చెప్పారు. వచ్చే యేడాది తాను భారత్‌లో ప్రకటించ బోతున్నట్లు తెలిపారు.

# వాణిజ్యం

## ఒఎల్‌ఎక్స్‌లో ఉద్యోగాల కోత..


**నెదర్లాండ్, జూన్ 21:** నెదర్లాండ్‌కు చెందిన ప్రోసస్ కంపెనీ క్లాసిఫైడ్స్ వ్యాపార విభాగ మైన ఒఎల్‌ఎక్స్ గ్రూప్ ప్రపంచవ్యాప్తం గా 800 ఉద్యోగాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. తమ గ్రూప్‌నకు చెందిన ఒఎల్‌ఎక్స్ ఆటోస్ కార్యకలాపాలను కొన్ని దేశాల్లో మూసివేస్తున్న నేపథ్యంలో లేఆఫ్స్‌ను ప్రకటించినట్లుగా తెలుస్తోంది. ఆమ్‌స్టర్‌డామ్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుం డగా కంపెనీ ఇటీవలే ఉద్యోగాల కోత గురించి బాధిత ఉద్యోగులకు తెలియచేయడం ప్రారంభించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఒఎల్‌ఎక్స్ ఆటోస్ వ్యాపారం నుంచి నిష్క్రమించడానికి వ్యూహాత్మక నిర్ణయం తీసు కున్నాం. అప్పటి నుంచే సంభావ్య కొనుగోలుదారులు, పెట్టుబడి దారుల కోసం అన్వేషిస్తున్నాం' అని కంపెనీ టెక్‌క్రంచ్ సంస్థకు ఇ-మెయిల్ ద్వారా పంపిన ప్రకటనలో తెలిపింది. అర్జెంటీనా,




మెక్సికో, కొలంబియాలో కంపెనీ తన కార్యకలాపాలను మూసి వేసింది. ఒఎల్‌ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 30కిపైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో ప్రోసస్ సంస్థ తన క్లాసిఫైడ్స్ వ్యాపారం ఒఎల్‌ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 11,375 మంది ఉద్యోగులను కలిగిఉన్నట్లు పేర్కొంది.

## నంబర్ వన్ కంపెనీగా టాటా పవర్

**ముంబై, జూన్ 21:** దేశంలో అత్యంత ఆకర్షణీయ కంపెనీ గా టాటా గ్రూప్‌నకు చెందిన టాటా పవర్ నిలిచింది. ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఈ విషయంలో రెండో అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలవగా, టాటాగ్రూప్‌నకే చెందిన టాటాస్టీల్ మూడోస్థానంలో నిలిచింది. ఈ మేరకు హెచ్‌ఆర్ సర్వీస్ ప్రొవైడర్ ర్యాండ్‌స్టాడ్ ఇండియా 'ర్యాండ్ స్టాడ్ ఎంప్లాయిర్ బ్రాండ్ రీసెర్చి 2023' పేరిట వార్షిక నివేదికను వెలువరించింది. ఆర్థిక పరిపుష్టి, మంచి పేరు, ఉద్యోగంలో ఎదిగేందుకుఉన్న అవకాశాలు వంటివి టాటా పవర్‌కు అగ్రస్థానంలో నిలబెట్టేందుకు దోహదం చేశాయని నివేదిక పేర్కొంది. 2022లో ఈ కంపెనీ 9వ ర్యాంకు సాధించింది. అమెజాన్,టాటాస్టీల్ ఈ విషయంలో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్, శాంసంగ్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఐబిఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థలు టాప్-10లో చోటు




దక్కించుకున్నాయి. స్టార్టప్ కంపెనీల్లో బిగ్ బాస్కెట్ అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1.63 లక్షల మంది పై ర్యాండ్‌స్టాడ్ ఈ సర్వే నిర్వహించింది. 32 మార్కెట్లు, 75శాతం గ్లోబల్ ఎకానమీని కవర్ చేస్తూ సర్వే చేసింది. భారత్ విషయానికి వస్తే, ఉద్యోగి కంపెనీని ఎంచుకునే ముందు వర్క్-లైఫ్ బ్యాలెన్స్, కంపెనీకున్న పేరు, ఆకర్షణీయ వేతనం, ఇతర ప్రయోజనాల వంటి అంశాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటున్నారని నివేదిక తెలిపింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. మరో పని చేసుకోవడానికి, అదనపు ఆదాయం సమకూర్చుకోవడానికి అనుమతిస్తే ఆ కంపెనీకే జై కొడతామని 91శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రిలయన్స్‌కు ఆర్‌బిఐ ప్రత్యేక అనుమతి

**ముంబై, జూన్ 21:** దేశంలోని ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిధుల విషయంలో ప్రత్యేక ఆమోదాన్ని పొందింది. రిజర్వ్ బ్యాంకు నుంచి పొందిన అనుమతి ప్రకారం గత సంవత్సరం వ్యాపార విస్తరణ కోసం సేకరించిన 3 బిలియన్ డాలర్ల కంటే అదనంగా 2 బిలియన్ డాలర్ల నిధులను రిలయన్స్ గ్రూప్ కలిగి ఉండేందుకు అనుమతి లభిం చింది. నిర్ధేశించిన పరిమితుల కంటే ఎక్కువ మొత్తాన్ని నిలుపుకునేందుకు రిలయన్స్ గ్రూప్ భారతీయ రిజర్వ్ బ్యాంకును ఆశ్రయిం చడంతో తాజా




పరిణామం చోటు చేసుకుంది. ఈ డబ్బును రిలయన్స్ ఇండస్ట్రీస్ వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, న్యూ ఎనర్జీ టెలికం వ్యాపారాలకు విస్తరించడానికి ఉపయోగించాలని చూస్తోంది. కంపెనీకి బలమైన క్రెడిట్ రేటింగ్‌తో పాటు నగదు ప్రవాహాలు ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులు మార్చిలో తిరిగి రుణ ప్రక్రియలో పాల్గొనాలని కోరుకు న్నాయి. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకింగ్ సంస్థలు ఎక్కువ ఆసక్తి చూపు తున్నట్లు వెల్లడైంది. కాబట్టి కంపెనీ అవసరమైన దానికంటే ఎక్కువ మొత్తంలో నిధులను నిలుపుకోవాలని నిర్ణయించుకుంది. అయితే ఇలాం టి పెంపునకు రిజర్వ్ బ్యాంకు అనుమతులు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదని తెలుస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ఈ నెల ప్రారంభంలో అను మతులు వచ్చాయి. చట్ట ప్రకారం ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్ లపై ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక వ్యక్తి లేదా కంపెనీ ఆర్థిక సంవత్సరానికి 750 మిలియన్ డాలర్ల వరకు నిధులను పొందవచ్చు. ఈ పరిమితికి మించి విదేశాల్లో డబ్బును సేకరించేందుకు కంపెనీలు సెంట్రల్ బ్యాంకు నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.